బుద్ధిరాజు పేరయప్రధానవిరచిత

సాత్త్విక బ్రహ్మవిద్యావిలాసనిరసనము.

బ్రహ్మశ్రీ కల్లూరి - వెంకటరామకవివర్యవిరచిత

వంశముక్తావళీసహితము.

ఇది

మాతృకాప్రత్యనుసారమ్ముగా

బ్రహ్మశ్రీ ములుకుట్ల - విశ్వనాథశాస్త్రులవారిచే

సరిచూడబడి

రాజమహేంద్రపురవాస్తవ్యులును బ్రహ్మశ్రీ

మహారాజశ్రీసంపన్నులునుఅగు

నందివాడ - భైరవమూర్తిగారిచేత

లోకోపకారంబుగ

పిడుగు - సుబ్బరామయ్యఅండుసన్ గార్ల

శారదానిలయ ముద్రాక్షరశాలయందు

అచ్చుకూర్పించి ప్రకటింపబడెను.

చెన్నపట్టణము.

౧౮౯౯ సం॥ ఏప్రల్ నెల.

శ్రీ రస్తు.

వంశముక్తావళీవిషయసూచిక.

వంశముక్తావళీవిషయసూచిక సమాప్తము.

సాత్వికబ్రహ్మవిద్యావిలాసనిరసనగ్రంథవిషయసూచిక.

సాత్వికబ్రహ్మవిద్యావిలాస
నిరసనవిషయసూచిక
సమాప్తము.

శ్రీరస్తు.

వంశముక్తావళి.

ఇది

రాజమహేంద్రవరమందలి టౌనుస్కూలులో

సంస్కృతోపాధ్యాయుండగు

కల్లూరి - వేంకటరామశాస్త్రిచే

రచింపఁబడి

మ-రా-రా-శ్రీ అడివి శ్రీరామపంతులవారిచేతను

చన్నపురి

పిడుగు-సుబ్బరామయ్య అండ్ సన్ గారి

శారదానిలయ ముద్రామందిరమున

భద్రముద్రాక్షరములచేత

ముద్రితమయ్యెను.

శాలివాహనశకాబ్దములు ౧౮౧౦ సర్వధారిసం॥

మాఘమాసము.



మ॥ వినుఁడీ వేంకటరామనామమునన్ బేర్ఖాంద్రు
మా పెద్దల । ర్చన చేభానునిబండికల్లుతమయూర
న్శిల్పఁగాఁజాలియా । ఘనుకూర్మిన్ గొనుటన్
మహార్యమహితుల్ల ల్లూరివారైరి మే।లన నేనుం
దునుఁగోటిలింగభువినిష్ఠా పేరిటన్ బేర్వ్యడన్॥

శ్రీరస్తు.

వంశముక్తావళీప్రారంభః.

పరబ్రహ్మణేనమః.

౧॥శా॥ శ్రీవాణీశిబిరాభఁగుంభములురంజిల్లంగవీనుల్పతా । కావ
త్రంబులనెన్నఁగామదపయఃకాసారసంభిత్తిమైఁ । బోవం
జూచుర్ఝురంబొనాఁగఁగరముంబొల్పొందఁగానద్భుత గ్రావం
బోయనిపించువిఘ్నపతిపేర్రాజోత్తముంబ్రోవుతన్ ॥

౧॥ మూలగ్రంధకర్తచేతనే కష్టస్థలముల వ్యాఖ్యానము సంక్షిప్త
ముగా రచింపఁబడును.

శ్రీవాణీ...రంజిల్లగన్ = లక్ష్మీసరస్వతుల శిబిరములకాం
తివంటికాంతిలో, కుంభస్థలములుప్రకాశింపఁగా, వీనుల్ ... నెన్నఁ
గా=చెవులుధ్వజవస్త్రములను పోలియుండఁగా, మదపయః...పొ
ల్పొందఁగా=మదోదకసరస్సులగూడికచేఁపోవుచున్నప్రవాహమో
యనునట్టుతుండముప్రకాశింపగా, అద్భుత...విఘ్నపతి=వింతయగు
పర్వతమో అనిపించెడు విఘ్నేశ్వరుఁడు లక్ష్మీసరస్వతులను,
విజయమును, పావనత్వమును, ఒసంగి రక్షించుగాక అని స్ఫురిం
చుచున్నది.

౹౹మ౹౹ ఫణితవ్యాంతజటోదయంబునుమహాపర్ణా [illegible] తంబున్ ఫణి
డ్గణసేవ్యంబునుస్వచ్ఛశీతకరమున్ గాంతో త్తమస్కం [illegible] నుక
బ్రణిహా తేష్టవినాయకంబునయియావాలస్రవద్వారిచేఁ।
బ్రణుతంబౌశివచందనద్రుమముపేరాజో త్తముంబ్రోవుతన్॥

౹౹ ఈపద్యమునందు శివునకును, చందనవృక్షమునకును పోలిక, కావున విశేషణములు రెండుపక్షములను అన్వయించును- మొదటిది శివపరార్థము, రెండవది, చందనవృక్షార్థము.

ఫణిత...దయంబును=స్తుతింపఁదగినకొనలుగల జటలవృద్ధిగలవాఁడు, స్తుతింపఁదగినకొనలుగలవేళ్లయుత్పత్తిగలది, మహాపర్ణాఁశ్రితంబున్=పూజ్యురాలగు పార్వతిచేపొందఁబడ్డవాఁడు,గొప్పాకులచే నాశ్రయింపఁబడ్డది, ఫణీడ్గణసేవ్యంబును=సర్పశ్రేష్ఠములచేతను, ప్రమథగణములచేతను సేవింపఁదగ్గవాఁడు, సర్పశ్రేష్ఠములసమూహముచే సేవింపఁదగ్గది, స్వచ్ఛశీతకరమున్=నిష్కళంకుఁడగుచంద్రుఁడుగలవాఁడు, అచ్చచలువనుచేయునది, కాంతోత్తమస్కంధమున్=భార్యయొక్కశ్రేష్ఠమగుమూపుగలవాఁడు (అనఁగా అర్ధనారీశ్వరుఁడుగాన, ఒకమూపుభార్యదిఅని తాత్పర్యము,)సుందరమగుశ్రేష్ఠమగుప్రకాండము (అడుగుబోదెగలది) ప్రణిహా...వినాయకంబును=ప్రణిమిల్లుటయందునిష్టుఁడగు విఘ్నేశ్వరుఁడుగలవాఁడు,వాలఁగొరెడుపక్షిశ్రేష్ఠములుగలది, ఆవాల...వారిచేన్=అల్లతలవెండ్రుకలయందుఁ బారుచున్న జలముచే (గంగాధరుఁడు అనితాత్పర్యము) పాదునందుఁబారుచున్నజలముచే) ఈయర్థమందు "ఆవాలము" పాదు

౩॥మ॥ కనఁగావింతయనంగమూర్తినలమంగాఁజాలినయ్యగ్గియా।
రనిచోనీరసమొందుస్థాణువునుస్పర్శంబొందియేపర్వతా।
వనిరాడ్వ్యాళలతపల్లవప్రకృతిశోభంగూర్చెనోయాలతా।
గ్రణిచింతామణిధన్యఁజేయుతనుబేర్రాజోత్తమామాత్యునిన్॥

౩॥ ఈపద్యమునందు పార్వతికిని చింతామణిలతకును, సాంబమూర్తికిని శుష్కించినకట్టెకును ఉపమానోపమేయము- మొదటఁ బార్వతీపరార్థము, రెండవది చింతామణిపరార్థము.

వింత ..య్యగ్గి=ఆశ్చర్యమగుమన్మథస్వరూపమును ఆక్రమింపఁ జాలినయాయగ్ని,శివనేత్రాగ్నియనిభావము(పా-ప)ఆశ్చర్యమనున (ట్రికర్ట)స్వరూపమందు ఆవరింపసమర్థమయిననిప్పు(చిం-ప), ఆరనిచో=వెల్గుచుండఁగా, స్పర్శంబొందిఅనుచోటికినన్వయము, నీరస...స్థాణువును=శృంగారహీనుఁడగుశివుని(పా-ప), శుష్కించినమొద్దును (చిం-ప) పర్వతా...లత=హిమవత్కుమారియనెడులత (లతలకుస్త్రీలకునుపమానోపమేయముప్రసిద్ధము) హిమవత్పర్వతమందుమొలిచినతీగె (చిం - ప) పల్లవ...శోభన్=విటస్వభావుని శోభను (పా - వ) చిగుర్చుస్వభావముగలదానిశోభను(చిం-ప) అనగా మండుచున్నయగ్గిగల రసహీనస్థాణువునకుఁ బల్లవశోభఁ గూర్చినదిగావున, చింతామణిలతయనిభావము. హిమవత్పర్వతమందు మహిమగల యోషధులున్నవని ప్రసిద్ధమైనవిషయమే.

౪॥ఉ॥ దీప్తదివాకరేందులనుదివ్వెలవెల్గెడుచక్రవాళప।
ర్యాప్తవసుంధరావలయరంగముపైబహుతారమౌక్తిక।
వ్యాప్తనభోవితానమునువాసిగఁగూర్చిసమస్తభూతపా।
త్రాప్తి [illegible] ముల్॥

౪॥ దీప్త…ఇందులు=ప్రకాశించు సూర్యచంద్రులు, చక్ర…రంగముపై=చుట్టుకొండచే వ్యాప్తమగు భూవలయమనెడిరంగస్థలముపై, బహు…వితానమును=బహునక్షత్రములనెడిముత్యములతోఁ గూర్పఁబడిన యాకాశమనెడి మేలుకట్టును; సమస్త…ఆప్తిని=సర్వజంతువులనెడి పాత్రములు (ఆడెడివారు) లబ్ధిచే ; సూత్రధారుఁడు = జగన్నాటకసూత్రధారుఁడని భావము.

౫॥ మ॥ ప్రథితస్వాన్వయగోళులైతమరుసూర్యాచంద్రముల్ నాన్
దిశా । గ్రథితంబైనగవాళిఁగుండినులకర్థస్ఫారకుల్గాఁగప్రా ।
త్పథమందుంతునృసింహదీక్షిత గురుంభాష్యాబ్ధిసర్వంకషున్ ।
బృథుమేధాచులుకీకృతాఖిలకలున్వీరావధానింగురున్ ॥

ఈపద్యమందుసగోత్రులగుగురువులప్రార్థన.

౫॥ ప్రథితస్వాన్వయగోళులు=ప్రసిద్ధమగు నావంశమనెడు గోళముగలవారు; (అనఁగా సూర్యచంద్రులుఖగోళమందున్నట్టునావంశగోళమందున్నారనిభావము); సూర్యచంద్రముల్ =ఇచ్చట, దేవతాద్వంద్వేచ, అనుసూత్రముచేఆనజ్ఞువచ్చినది. దిశాగ్రథితంబు=దిగంతవ్యాప్తమగు ; (కిరణవాక్పక్షమందుసమానార్థము) ; ఆపంచైవహాలంతానామ్;అనుటచేదిశాశబ్దముఆకారాంతము; గవాళిన్=వాక్సమూహముచె(గురుపక్షము) (కిరణసమూహముచే); (సూ - చ); కుండినులకు=కౌండిన్యసగోత్రులకు;ఇచ్చట"అగస్త్యకౌండిన్యయోరగస్తికుండినచ్" అనుసూత్రముచేకుండినులనిరూపము;అర్థస్ఫారకుల్=(గ్రంథముల) అర్థము తెలియఁజేయువారు;(గురుపక్షము) ; ద్రవ్యము

లుకనబఱుచువారు, (సూ - చ): ఇచ్చటణ్యంతంబగుస్ఫురధాతువునకు "చిస్ఫురోర్ణౌ" అనుసూత్రమునాత్వము; భాష్యాకమున్ = భాష్యసముద్రమః యావత్తుతరచినట్లు; ఖిన్న వంశసంభూతుడనియాధ్వన్యర్థము; ఇచ్చట "సర్వకూలాభ్రకరీషేషుకషః" అనుసూత్రమునఖచ్చురాఁగాముమాగమప్రాప్తిచేసర్వంకషఅనిరూపము; పృథు... కలున్ = గొప్ప మేధచేపుడిసిలింపఁబడినసమస్తవిద్యాసముద్రముగలవాఁడు। ఇచ్చట, అఖిలానికానివారీణిలాతిగృహ్ణాతీతిఅఖిలకలః; "ఆతోనుపసర్గేకః" అనుసూత్రమునకప్రత్యయము; సముద్రఇతిధ్వన్యతే; అనఁగాసముద్రమును,అగస్త్యుఁడుత్రావినట్లువిద్యలనుఅనాయాసముగాగ్రహించెనని తాత్పర్యము.

౬॥ మ॥ ధ్వనితాంతప్రతిపర్వవర్ధితరసోదంజన్మహాభారతా।
బ్ధినిస్వజ్ఞానతరిందరించుచుస్వయంతీర్ణఃపరాన్ తారయే।
త్తనులోకోక్తిస్ఫురింపనాంధ్రవిషయవ్యాప్తాఖిలార్థంబుసే।
సినసాంయాత్రికులందలంచెదవచఃసింధుందరింపింపఁగాన్॥

ఈపద్యమందుభారతమాంధ్రీకరించినకవులకుసముద్రపు
వర్తకులకునుపమానోపమేయము.

౬॥ ధ్వని...అబ్ధిని = అలంకారములచే వ్యాప్తమయినట్టియు, ప్రతిపర్వమందువృద్ధిపొందిన శృంగారాదిరసములచే ప్రకాశించునట్టియు అనిభారతార్థము. శబ్దముచేతవ్యాప్తమయినట్టి, ప్రతిపర్వదినమందుపొంగినజలముచేతప్రకాశించునట్టియు, అనిఅబ్ధిపక్షము। స్వ...తరించుచు = తమతెలివియనెడుమోడచేదాటుచు; ఆంధ్ర...అర్థంబు = ఆంధ్రమందు విస్తరింపింపఁబడిన

యర్థముగలది(భారత) ; ఆంధ్రదేశమందువిస్తరింపఁజేయఁబడ్డ వస్తువులుగలది ; అని (అబ్ధిపక్షము) ; సాంయాత్రికులు=ఓడ వర్తకులు ; వచస్సింధుః=వాక్కులనెడుసముద్రమును;

తా॥ భారతము తెనిగించినందున తమరుమాత్రమే తరించుటకాక, అందుమూలమునసులభముగాబోధించి యితరులనుగూడఁగృతకృత్యులను జేసిరనిభావము.

౭॥ వ॥ అనియిష్టదేవతా స్మరణంబును, సుకవిస్తుతియును, ఒనర్చి ప్రసన్నాంతఃకరణుండనై సన్నిధిఁగూర్చుండు సమయంబున.

౮॥ సీ॥ రాజితభూరిగోత్రసముఁడౌనెవ్వాఁడుభవముచేమూర్తివై
భవముచేత। రాజనామాన్వర్థరంజకుండెవ్వాఁడునయముచేస
కలలోకోన్నయముచేత। సర్వజ్ఞసత్క్రియాసాధకుండెవ్వాఁడు
యమముచే। దనమహౌదార్యముచేత। కల్పితమాధుర్యకం
ఠుడౌనెవ్వాఁడుద్రాక్షచేశుభదరుద్రాక్షచేత॥

౯॥ తే॥ సర్వగోత్రోద్ధరణుఁడన్నసౌమ్యకీర్తి। వాహిన్యైభువిదైవవ
సాహమహిమఁ। బ్రబలునెవ్వఁడాయట్టిపేరాజమంత్రి।యధిక
కౌతుకముననుండునవసరమున॥

౮॥ భవముచేః=జన్మముచేత;మూర్తివైభవముచేతః=దేహసౌష్ఠవముచేత;రాజిత...సముఁడు=ప్రకాశించు గొప్పవంశమునకుతగినవాఁడు (అనగావంశమునకు తగినవాఁడు పుట్టినాడని భావము) ; భూరిగోత్రమనగా బంగారుపర్వతముఁగాన, ప్రకాశించుమేరువుతోసమానుఁడు (దేహౌన్నత్యసువర్ణతాదులచేమేరువునుబోలినవాడనిభావము);(కాంత్యామేరురివస్థితఃఅనికాళిదాసుదిలీపమహారాజునువర్ణించెను, నయముచే=నీతి

చేతను, సత్కళోన్నయముచే=యోగ్యమగువిద్యలనెడు చం ద్రకళలయతిశయముచేతను, రాజా...రంజకుండు=తన పేరు లోనున్నరాజశబ్దమును బొందినయర్థమును ప్రకాశింపచేయు వాఁడురాజశబ్దమును సార్థకపఱచెనని భావము, రాజశబ్దము నకు,చంద్రుడుకూడనర్థమున్నది. (అనగా రాజనీతిమంతుడును చంద్రునింబోలెనాహ్లాదకుండును) యమముచే=నియమము చేత,తనమ హాత్మ్యముచే=తనయాపచ్ఛక్తిచేతను,సర్వ జ్ఞ...సాధకుండు=ఈశ్వరపూజనొనర్చువాడునుసమస్తపండి తులసత్కార్యములనెరవేర్చువాడును,ద్రాక్షచే=ద్రాక్షామ ద్యముచేతను,శుభదరుద్రాక్షచేత,కల్పిత...కంఠు=రచింపఁబ డినమాధుర్యముగలవాఁడు, ఇచ్చట కంఠశబ్దమునకుకంఠ స్వర మంచులక్షణ, "ద్రాక్షాద్రాక్షారభావంభజతిసముచితం" అనిసాహిత్యరత్నాకరమందువాక్కునకుద్రాక్షామద్యమునకు నుపమానముచెప్పఁబడెను,ద్రాక్షయుంబోలె,కంఠస్వరముమ ధురమనిభావము.మాధుర్యశోభావహమగుననియర్థము, రు ద్రాక్షధారియనిభావము, సర్వ...ద్ధరణుఁడు=సర్వవంశమును ద్ధరించువాడు,సమస్తభూమినెత్తినవాడు(ఆదివరాహపక్షము) దైవ...మహిమన్=దైవమగువరాహమూర్తిలీల, అదృష్టము చేత శ్రేష్ఠములగు రోజులప్రభావముచేతననియుఁదోచుచున్న ది, ఈయర్థమందు, వర—అహన్=వరాహఅని "రాజా హస్సఖిభ్యష్టచ్" అను సూత్రముచేత,అకారాంతమయ్యెను.

౧౦॥సీ॥ మాలిన్యశూన్యమాననీయకాచపాత్రలు నీటిపైబుద్బు దములనంగ । కుడ్యమందునమర్చుకస్తూరి,పుత్తికలెల్లజలజం

తుధర్మంబు వెలువరింప। కుట్టిమంబున వెల్గునట్టి యాదీపంబు
నౌర్వాగ్నివిస్ఫూర్తిననుకరింప । వఱచినట్టితివాసిపలురం
గులుంగూడిమణిమరీచులతోడనై తిసలుప ॥ తే ॥ సితసు
ధాపుష్కరంబులఁజేసిమంట। పంబుక్షీరాబ్ధిశయనాభిపద్మ
గర్భవాసకమలాసనుని తేజఃప్రౌఢివలన । విష్ణుపదియఁబ
యస్సులు వెలుపడిన। సంకుచితదుగ్ధవారిధిచాయఁదెగడ॥

ఈపద్యమందు కచ్చేరిచావడి, చిన్నయాకారము (size) లోని
కిఁ దెచ్చిన పాలసముద్రముగా, ఉత్ప్రేక్షింపఁబడినది.

౧౦॥ కాచపాత్రలు = గులేబులు మొదలగువస్తువులు బుద్బుద
ములు = నీటిబుగ్గలు (అనగా చావడిగులేబులు సముద్రపు
నీటిబుగ్గలన్నట్టున్నవి,) కుడ్యమందు = గోడయందు, కూర్మి
పుత్రికలు = ప్రేమాస్పదమగు బొమ్మలు (సముద్రపక్షము
న) ఆడుతాబేటిముద్దుపిల్లలు (అనియుతోచుచున్నది), జలజం
తుధర్మంబు=నీటిజంతువులగుణమును॥ లడయోర భేదాత్ ''
జడజంతుధర్మంబు (అనియుతోచుచున్నది) : ప్రాణములేని
జంతుగుణము, కుట్టిమంబు=చప్టానేల, సిత ... పుష్కరంబు
ల = తెల్లనగుగచ్చనెడుపాలను, ఆకాశమనునీటెని,ఇచ్చటసు
ధాపుష్కరశబ్దార్థములుశ్లిష్టరూపకములు, సంకుచిత...ధారి
త=చిన్నయాకృతిలోనికివచ్చినపాలసముద్రము (అనఁగాసము
ద్రశాయియగు విష్ణునాభిపద్మమందు బ్రహ్మయున్నాడుగావు
న అతనివాహనమగు హంస, నేర్పుచే వేఱుపఱచిన నీరువలె
కచ్చేరి చావడి యాకాశమును, పాలవలె చావడిగచ్చునుఉ
న్నవియనిభావము.

౧౧॥ తే॥ అందునొక రేయిబుధులుతన్నాశ్రయింప।

ప్రాపించుసత్కీర్తిగేరుచుండి।

శేషశయ్యనుడిగ్గిన శేషశాయి।
యనఁగఁ దేనియలొలుకఁ గాననియొనన్ను॥

౧౧॥ బుధులు = విద్వాంసులు, దేవతలును (శేషశాయిపక్షమున) అనఁగా దిందు శేషునివలెను, ఈయన శేషశాయివలెనుఉండె ననిభావము.

౧౨॥ మ ॥ చతురాస్యుండవు నాభిభూతుఁడవు నీ చారిత్ర మెన్నంగ
భారతి చేపట్టినవాఁడవంచునొక కార్యం బందు ముదింబుచుం।
డితి శైవంబొకగ్రంథమందు మొదటన్ గీర్తించి మావంశసం।
తతి యో వేంకరామపండిత వరాధన్యంబుగాఁ జేయవె॥
ఈపద్యమందు కవికి బ్రహ్మసామ్యము ధ్వనించుచున్నది.

౧౨॥ చతురాస్యుండవు = నేర్పుపలుకులుగలవాఁడవు, ఆస్యశబ్దమందు వాక్కర్థమయినప్పుడులక్షణ, యద్వా, ఆస్యేభవం = ఆస్యం = వాక్కు-శరీరావయవముగానయత్ప్రత్యయము రాఁగా, హలోయమామనుసూత్రమునయలోపము. నాలుగు మోములుగలవాఁడనియుదోఁచుచున్నది, నాభి ..ఎన్నంగ = నీచరితగణింపఁగా, అనింద్యుఁడవు (అనింద్యచరిత్రుఁడవు అనిభావము) ఇచ్చుటనిషేధార్థకనశబ్దముతోనై కథామొదలగురూపములందుఁబోలె, సహసుపా అనుసూత్రమున సమాసము. పొక్కిలియందుపుట్టినవాఁడవని యుదోఁచుచున్నది. (బ. ప) భారతి...వాఁడవు = సరస్వతినిన్ను చేపట్టినదనియర్థము, ఇచ్చట "కర్మాదులకుకర్తృత్వవివక్షయందు" అనుసూత్రము, సరస్వతి చెయిపట్టినవాఁడవనియు దోఁచుచున్నది- (పాణిగ్రహణముచేసికొనుట) ఒక కార్యంబందున్ = ఒకపనిచెప్పె

దను, నీతోనని శేషపదము, ముద్రించుచుండితి=అచ్చువేయిం
చుచుంటి, వంశ్యంది గాదిగాన యత్రప్రత్యయము. ధన్య. ధన
గణంలబ్ధా అనుసూత్రము- ఈశబ్దమునకిచ్చట కృతార్థతలా
క్షణికార్థము.

౧౩॥ మఱియునది సాత్వికబ్రహ్మవిద్యావిలసన నిరసనమను నా
మధేయంబునఁ గర్ణరసాయనంబై వరగుచుండు- ఈశ్వరప్ర
భావప్రతిపాదకంబులగు పెక్కు-గ్రంథంబుల న్యంబులున్న
ను, పుణ్యక్షేత్రంబులలో వారాణశియుంబోలె నిదినామె
డఁ గరంబభీష్టతమంబు. కావుననీవలన నాగ్రంథామృతంబు
శ్రోత్రపేయంబు గావించుకొనవలతుననిన, సకలబ్రహ్మాండ
వ్యాపకుండైనను పరమేశ్వరునకుఁ గైలాసనివాసంబ నవర
తం బాశాస్యంబుగావున నదియట్టిదేకాని బ్రహ్మాదులకైన
ను వచింపనశక్యంబగు నాపురారాతి ప్రభావంబతిశయంబు
గావాక్రువ్వ నేనెంతవాఁడ. అయిననుజహ్నుకుమారికి నా
త్మీయ వారిపూరంబున నే యర్ఘ్యపాద్యంబు లొసంగునట్టు
లాభవానీపతికటాక్షవీక్షణ లబ్ధంబగువచః పుంజంబాతని పు
ణ్యచరిత్ర నే వివరింపంజూచి వినియోగించుకొనియెద, మఱి
యు మదభీష్టంబొండుగలదు. తమయుల్లంబున వెల్లి విరియు
కరుణారసోల్లాసకల్లోలిని యస్మద్యథాముఖీనమైసదావర్తి
ల్లం బ్రార్థించెదనని మహాప్రసాదంబంగీకరించి తదీయవంశ
కథోపోద్ఘాతంబునకుఁ గూటస్థునన్వేషింపనించుక కాలంబు
స్తిమితమీనంబగు హ్రదంబునుంబోలె నిమీలితనయనంబుల
నిశ్చలహృదయవృత్తినై ధ్యానించి సర్వలోకపథాతయగు నా

సరస్వతీ వల్లభునభివర్ణింపఁ గల్గెనుగదాయని మనమున నువ్వి ళ్లూరుచునిట్లనఁదొడంగితి.

౧౩॥ యథాముఖేన = ముఖప్రతిబింబదర్పణము- నాకభిముఖమై యనియర్థము, యథాముఖసమ్ముఖస్యదర్శనః ఖః అనిసూత్ర ము, యథాముఖీనస్సీతాయాః పుప్లవేబహూలోభయర్ణా అ ని మారీచవర్ణనమందుభట్టి, హ్రదము=మడుగు.

౧౪॥ సీ ॥ ఎవఁడేతండ్రికి ద్భునుదొల్చికొని నచ్చఁబొడిచెనింతకు మొట్టమొదట నెవఁడు । భూజనుల్ దాతనాఁబొక్కిలిఁబం గారుపెట్టుకపుట్టె నే వేల్పుపెద్ద । నలుగడఁదలవాకిళులశుద్ధి సేయనై మవరాలు సెల్లు నేదొరకు నెపుడు। తానాసఁజేకొం చుఁదగుహంసవిడనాడ కాలోకగమనుఁడై యలరు నెవఁడు॥

౧౫॥ తే॥ అతనిముఖవర్ణమునఁద త్తదంశలంది।
నందివాడాఖ్యవంశంబునందుఁబుణ్య।
నరులుముక్తాఫలంబులనంగఁజాలి।
జననమొందిరి పెళ్లంద్రుజనులు పొగడ॥

ఈపద్యమునందు బ్రహ్మనుకూటస్థునిగా నెంచి యాతనిగుణ ములుశ్లేషార్థములవల్ల ఈవంశస్థులకు సాధింపబడును.

౧౪॥ ఎవ... మొట్టమొదట, విష్ణునాభిపద్మమందు పుట్టినవాడనుట (తండ్రికినతిప్రేమాస్పదుఁడనియానుదోచుచున్నది) ఇచ్చట తండ్రిశబ్దముతల్లికికూడనుపలక్షణము, తాతయని దాతయని రెండువిధములపదవిభాగము, తాత=బ్రహ్మ, దాత=త్యాగి (రెండవయర్థము) పొక్కిలి...పుట్టెను, (హిరణ్యగర్భుఁడ నుట) ఆగర్భశ్రీమంతుడనియాఁదోచుచున్నది) నలుగడతల

వాకిళులనే=నాల్గువైపులముఖములను, శుద్ధిసేయనే= పవిత్రముసేయుటకు, అయిదువరాలు = ముత్తైదువ(సరస్వతి) (తలవాకిళ్లుశుద్ధిసేసినప్పుడెల్ల నయిదువరాలగుననియు తోచుచున్నది) ఆసఁజేకొంచు=అభిలాషతో, తగు...గమనుఁడు=హంసవాహనమునువదలక, అల్లభువనసంచారి, తా, నాసఁజేకొంచు=ముక్కు-పట్టుకొని, హంస...ఆడక=శ్వాసవదలక, ఆలోకగమనుఁడు= పరబ్రహ్మను పొందినమనస్సుగలవాఁడు- "ఆలోకగ" అనుచోట "అన్యత్రాపిదృశ్యతే" అనడప్రత్యయము(సమాధిచేఁబ్రహ్మధ్యానము చేయువాఁడని యుఁదోఁచుచున్నది) అతనిముఖవర్ణమున = బ్రాహ్మణవర్ణమున "బ్రాహ్మణోస్యముఖమాసీత్" ॥ శ్రుతి,తత్తదంశలు= పూర్వోక్తములగు నయ్యాయంశములను (తలిదండ్రుల కతిప్రేమాస్పదత్వము, ఆగర్భశ్రీమత్త్వము, మహాభోగానుభవమును, బ్రహ్మధ్యానమునుఅనిభావము) వంశమునందు= కులమునందు, వెదురనియుధ్వనించుచున్నది, ముక్తాఫలంబులు=ముత్యములు, అనఁగావంశమునందు ముత్యములుపుట్టుటసహజమనితాత్పర్యము.

౧౬॥ తే॥ అట్టివంశంబుధర్మాత్మమమలగుణము।
చెన్నుమీఱంగదానసుశ్రీకపచుఁడు।
కరమువీరార్యుఁడుదయంబుగాంచిప్రబలె।
హతపరాక్రముఁడైలోకులబ్రమొంద॥

ఈపద్యమునసూరనకి, వీరన్నగారికిని, ఉపమానోపమేయతగావునరెండర్థములు.

౧౬॥ అమలగుణము = నిష్కళంకగుణములుగలది,(వంశపక్షము), మంచినారిగలది (ధనుఃపక్షము), ధర్మాత్మము=పుణ్యస్వరూపము, ధనూరూపము, వంశంబు = కులము, వెదురు, దాననే=ఆవంశమందు, అట్టిధనూరూపమగు వెదురుచేతను, సుశ్రీకవచుఁడు = సొంపగుపలుకులుగలవాఁడు, శేషాద్విభాషేతి కప్, నకపి,అనిహ్రిస్వమురాదు, శోభావహమగుకవచముగలవాఁడు (శూ - ప), ఇచ్చటగంధసింధురమన్నట్టు శ్రీశబ్దము నకన్వయము, యద్వాపుల్లింగకవచశబ్దముతోబహువ్రీహియగుసు శ్రీశబ్దమున వీరార్యుఁడు=వీరన్నగారు, ఇచ్చట (వీరకన్వయము,అర్యుఁడు), శూరుఁడగుప్రభువు " అర్యస్స్వామివైశ్యయోః" అనిసూత్రము, ఉదయంబు=జన్మమును, వృద్ధిని(శూ - ప) హతపరాక్రముఁడు = కొట్టఁబడ్డవిక్రమముగలవాఁడు, హతశౌర్యుడుప్రబలుటయాశ్చర్యమనివిరోధము,కొట్టివేసిన పరులయక్రమములు గలవాఁడని యాభాసము.

౧౭॥ సీ॥ రాజమహేంద్రపురంబు భాగంబున నేఫస్టుకలెక్టరై ప్రణుతిఁగాంచి । ప్రముఖుఁడౌ బెంజమీన్ బ్రాన్ఫిలుదొరగారుస్థితియుతుండైయాటి తేటియున్న । గోపవర్ణముకన్నఁగొంచెపువర్ణంబులోజనించుటయాత్మలోనఁదలచి । యవతారవశవర్తిమై తెల్ల । చాటినవిష్ణుదేవతనాఁగవెలిగెఁదోప॥

౧౮॥ తే॥ తాఁబ్రపంచముఖంబునఁదనరిభూతి।
సర్వమంగళాస్పదతలుచాలమెఱయ।
నమలసుప్రతీకాకృతినధివసించి।
ధరణిఁదేజరిల్లెశిరస్థ చారుఁడనఁగ॥

౧౭॥ స్థితియతుండు=ఉనికి చేస్థిరుఁడు (విష్ణుపక్షమునపరిపాలనచే సర్ణీతుఁడనియు స్ఫురించుచున్నది), ప్రపంచముఖంబున=లోకముఖమందు (అనగాలోకమందు) ప్రకృష్టములయినయాయి దుముఖములచేతననియు ధ్వనించుచున్నది, భూతి ... స్పద తలు = ఐశ్వర్యమునకును, సమస్తకల్యాణములకునుస్థానమగుట, అణిమాద్యష్టైశ్వర్యములకును, పార్వతికిని, స్థానమగుట (శివునిపక్షము), అమలసుప్రతీకాకృతి=సుందరావయవములుగలదేహమును, స్వచ్ఛమగుసుప్రతీకమను నేనుఁగుయొక్క దేహమును,(శి-ప), అధివసించి=ఎక్కి,(శి-ప) శిరస్థదారుఁడు=శిరసునందున్నభార్యగలవాఁడు, ఈశ్వరుడనిభావము.

తా॥ నామమాత్రమునకే కలెక్టరుగాని యీయన యేపరిపాలన చేసెనని భావము.

౧౮॥ తే॥ భోగిశేఖరుఁడైనతామున్నుకీనక్కఁ।
బుడమిబ్రహ్మోత్తమునియర్చలెడపినట్ల్తి।
రట్టుమాన్చకయార్జించెఁబ్రబలయశము।
నవనిబ్రహ్మోత్తమార్చలనాచరించి॥

౧౮॥ భోగిశేఖరుఁడు=భోగవంతులలోశ్రేష్ఠుఁడు,సర్పములుశిరోభూషణముగాగల, ఈశ్వరుఁడనిస్ఫురించుచున్నది,బ్రహ్మోత్తమునియర్చలు, ఇచ్చట, ఉత్, తమః=ఉత్తమాఃఅనిసాంతముమీద తత్సమము, అజ్ఞానవంతుఁడైన బ్రహ్మపూజలు, ఈశ్వరస్వరూపముసూచి రాఁజాలుదుమనివిష్ణువును, బ్రహ్మయుశపథముసేసి మూలమును, విష్ణువును, శిరస్సును బ్రహ్మయు పరిశీలింపఁజిరకాలమును మనము సేసినాన సమర్థులు

కారైరి, విష్ణువుయథార్థముగా నామహేశ్వరుని యెదుట, తనయసమర్థతను, మనవిసేసెను, బ్రహ్మజూచితి ననియస త్యమాడఁగా, భూమియందు బ్రహ్మకుఁ బూజార్హత లేకపో గాక యనిశపించెనన్న పురాణగాథయిచ్చట స్మరింపఁద గ్గది, అసత్యముపలికినాడుగాన, అజ్ఞానవంతుఁడనికవితాత్ప ర్యము, బ్రహ్మోత్తమార్చలు = బ్రాహ్మణశ్రేష్ఠులపూజలు, మిక్కిలిబ్రాహ్మణపూజయొనర్చెనని భావము.

౧౯॥ క॥ వెరవరితనమ్మునఁగలె।
క్కరుగాఁదగిమొగలితొట్టుఖండమ్మునఁదా।
స్థిరుఁడై సామ్యాల్సిక్కన్న।
ద్దొరగారాపైనఁగొన్నిరోజులపిదపన్॥

౨౦॥ క॥ గురుతమహిమవంతుఁడునా।
సరసులచేశ్లాఘ్యుఁడౌచుస్వయముగనాస।
ద్వరుఁదనదుహితమనంచా।
దరమునవరియింపఁబిల్చెఁదనతావునకున్॥

ఈపద్యమందు దొరగారుతనయొద్దకువీరన్నగారి నిశిరస్థదా రుగా పిలిపించుకొనుటయు, హిమవంతుడు కన్యాదానార్థ ము ఈశ్వరుని పిలుచుటయు రెండర్థములు స్ఫురించును.

౨౦॥ గురుతన్ = గౌరవముతో, మహిమవంతుఁడునాన్ = ప్రభావ ముగలవాఁడనునట్టు, రెండవయర్థమందు, గురుతమహిమవం తుఁడు అనిఏకపదము = గొప్పవాడగుహిమవంతుఁడనునట్టు, సరసులచే = రసికులచేత, చెలువులచేతను (రెం) ఆసద్వ రున్ = అల్లసత్పురుషశ్రేష్ఠుఁడగువీరన్నగారిని, ఆయోగ్యుఁడగు

పెండ్లికుమారుని, తనదుహితమనంబు = తనుయిష్టపడిన మనస్సు, తనకొమార్తెమనస్సు(రెం - అ).

౨౧॥ చ॥ మనుగుడుపాదిగాఁగలుగు మాన్యపుఁగార్యములొప్పచు
న్నచో।దినములుగొన్ని వేడ్కఁగడ తేర్చుచుఁ బూర్వపుఁజెల్మి
రాజరా।జనగరిమండలాధికృతిశాలమునందుశిరస్థదారుఁడై।
ఘనతవహించిమించెనలకాపురమెన్నడువీడకుండుచున్॥

ఈపద్యమందునుబూర్వసందర్భముగా రెండర్థములుస్ఫురించును.

౨౧॥ మనుగుడుపు=భూమియొక్క-అనుభవము. ఈయనచ్చటశిరస్థదారుగానున్నప్పుడు సుభిక్షముగానున్నదనుట, క్రొత్తల్లుఁడత్తవారియింటఁ జేయుభోగము అనియు తోచుచున్నది, మాన్యపుఁగార్యములు=పొలములపనులు, పూజ్యమగుపనులు (రెం - వ) పూర్వపుఁజెల్మిక=వెనుకరాజనరేంద్రపురమునపనిచేసినమక్కువతో, బాల్యస్నేహమున, అర్థాంతరము, (కుబేరునకు నీశ్వరునకు స్నేహము ప్రసిద్ధము), రాజరాజనగరిని = రాజరాజనరేంద్రపట్టణమందు, నామైకదేశేనామగ్రహణమ్మను సూత్రమున నిచ్చటనీయర్థము, కుబేరునిపట్టణమందనియు నర్థాంతరము, మండలాధికృతిశాలమునందు=జిల్లాకోర్టునందు, " ఆజ్ఞప్తోస్మి అధికరణభోజకైః, " అనిమృచ్ఛకటికయందు వ్యవహారమంటపమును అధికరణమనిచెప్పెను, అధికరణం=విచారాలయః అనివ్యాఖ్య, అధికృతి శాలమన్నచోఁగూడఁ బదద్వయ సమభివ్యాహారమందు, ఆయర్థము వాచ్యమగును, " విభాషాసేనాసురా[illegible] అనుసూత్రమునశాలాశ

ద్దమునపుంసకము, భూమండలమందునధికపుణ్యాత్ముఁనియిం
టను, ప్రకరణముంబట్టి (కుబేరునియింటననితోఁచుచున్నది);
శిరస్థదారుఁడు=ఆయధికారముగలవాఁడు, శిరసునగంగను
ధరించినయీశ్వరుఁడు. అలకాపురము=అల్లరాజనరేంద్రపు
రమందు కాపురము, అలకాపట్టణమును,

౨౨॥ క॥ సకలోత్తమాంగుఁడాతం।
డకుటిలచిత్తుండుభద్రమాంబికవల్లన్।
బ్రకటితవైభవుగుర్రా।
జకుమారున్శక్తిధరునిసౌమ్యునిగాంచెన్॥

౨౨॥ సకలోత్తమాంగుఁడు=సమస్తముకు మేలయిన యవయవము
లుగలవాఁడు, (శివునిపక్షమునందు) చంద్రకళతోఁగూడినశిర
సుగలవాఁడు, భద్రమాంబికవల్లన్=భద్రమ్మవల్లను, (భద్ర
మ్మయను పార్వతియందని యుస్ఫురించుచున్నది) గుర్రాజ
కుమారున్=గుర్రాజనుపుత్రుని, గుర్రాజనుకుమారస్వామి
ననియుస్ఫురించుచున్నది, శక్తిధరుని=సమర్థుని, శక్తియను
నాయుధమునుధరించినవానిని, (కుమారస్వామిపక్షమున,)
సౌమ్యుని=శాంతుని, సోమపుత్రుడనఁబోవువానిని(కు, ప,)
ఇచ్చట "వటుముపనయేత్" అనునట్లుసంధర్భించుకొన
వలెను.

౨౩॥ క॥ ఆతఁడాత్మావైయనునా।
శ్రుతిపండితకోటికెల్లస్ఫురియింపంగా।
పితృకాలంబుననేసం।
తతమునసిస్సెంట్శిరస్థదారుండయ్యెన్।

౨౪॥ చ॥ కరకరిఁ దానుదాతయొకకంట నెయర్థిలిఁజూచునాకలె।
క్ష్తరులభుజద్వయంబయనఁగా । దగికాలముఁ కొంతయే
గసం । భరమునమండలాధికృతి మంటపమందు శిరస్థ
దారుఁడై । నరులశుభంబులారయదినంబులుగొన్నియు
నేగఁబిమ్మటన్॥

౨౪॥ ఒకకంట నె=సమానదృష్టినే.

౨౫॥ మ॥ కరమెలూరనుమండలంపుమున సద్ధానిశ్చితుండైనయో।
ద్ధరణంబేర్పడఁగొన్నియేళ్లమరఁజేయఁజూచితర్వాతశం।
కరపాదాంబుజచింతనైకపరుఁడై కాలంబునెల్లంజరా।
మరణాతీతయశశ్శరీరమును సంపాదించెసర్వంసహా॥

౨౬॥ సీ॥ బలిమిహేలాపురీ ప్రముఖశైవక్షేత్రముల నాత్మభక్తి
విస్ఫూర్తినెగడ । మహనీయరుద్రాక్షమంటపంబులుపే
ర్మిస్థాపించెఁగీర్తిపుంజంబుతోడ । లలితరుద్రాక్షకల్యా
ణమంటపయోగ్య మలరీతినందివాహనముఁతోడ । స్వా
మికింబెదపాటి సోమేశ్వరునకెంతొ యతిభక్తితోను
పహారమిచ్చె॥

౨౭॥ తే॥ మఱియుఁబుణ్యహేలాపురీమణినివాసు।
డైనజ్వాలాపహారీశునంఘ్రియొద్ద।
నందివాహనమర్పించినమ్రుడైన।
యతనిజన్మంబుగొనియాడనలవియగునె॥

౨౭॥ హేలాపురి=ఏలూరు, అలరీతినందివాహనము=ప్రసిద్ధమైన
యిత్తడినందివాహనము, ఉపహారము=కానుక.

౨౮॥వ॥సత్వప్రకృతుమైలెలక్ష్మీభవానీయువరాజ్ఞులనందగిభాసిల్లురా
జ్యలక్ష్మమ్మల్లమాంబానామధేయాత్త్మియువాధూటులందు.

౨౮॥ సత్వప్రకృతులు=సత్వగుణస్వభావముగలవారు, శుద్ధసత్వప్రధానయగు ప్రకృతివంటివారనియానర్థాంతరము, ఇందునవారికినెక్కుడుజ్ఞానవతీత్వమును, భర్తకునీశ్వరోపమానమును ధ్వనించుచున్నది, యువరాజ్ఞులన్నచో రాజ్ఞీశబ్దముతోయువతీశబ్దమునకుసమాసముగానటచ్ ప్రత్యయమురాదు, శ్రీమాతా శ్రీమహారాజ్ఞీయన్నచోటువలెనూహించుకోఁదగ్గది - వధూటి=యౌవనవిశిష్టురాలు.

౨౯॥ తే॥ అష్టలోకపాలాంశలనైనవాఁడు।
గాననతనికిబుద్ధులకల్మిదిశల।
నేలఁజాలినవెరవులనెఱిఁగినట్టి।
యష్టపుత్రులుపుత్రీద్వయమ్ము వొడమ॥

అష్టాభిర్లోకపాలానాం। మాత్రాభిర్నిర్మితోనృపః అనుశాస్త్రము॥

సుబ్రాజుగారు దిక్పాలకాంశనుబుట్టినందువనే, దిక్కులనేలజాలినకుమారులనుగనెననిభావము.

౩౦॥ ఆ॥ రాజ్యలక్ష్మినాఁగరంజిల్లునలభార్య।
కడుపునంజనించుకొడుకులెల్ల।
పూర్ణమూర్తిపుణ్యపుంజంబులోనాఁగ।
శ్రౌత్రలౌకికత్వశాలియశులు॥

౩౦॥ శ్రౌత్ర...యశులు=శ్రోత్రియత, లౌకికత్వములచే బ్రకాశించుకీర్తిగలవారు, శ్రోత్రియశబ్దమునకు, “హాయనాంతయువాదిభ్యోఽణ్” అనుసూత్రమున, అణ్ప్రత్యయమురాఁగా,

శ్లో॥ శ్రోత్రియస్యయలోపశ్చ అన్వయలోపము, లోకః ప్రయోజనమస్యలౌకికః, ప్రయోజనమితిఠక్॥

వ॥ కులమహీధరాయమానులగు సకుమారులందఱిలో,

౩౧॥ సీ॥ ఆనందవనముఖ్యయాత్రాసుకృతి సత్యమూర్తియౌ భైరవమూర్తిమంత్రి। నిర్మలజ్ఞానధునీగాహిచిత్తుండు మల్లిఖార్జుననామమంత్రివరుఁడు। ఆత్మస్వరూపుఁడౌ నాత్మీయజనకుసత్యజ్ఞానములునాఁగ నలరుచుండ। అచ్ఛిన్నమౌతదీయానందరాజీసముద్రమౌ మఱి వీరభద్రమంత్రి॥

౩౨॥ తే॥ మహిమవాటిల్లసంపదమహినటించి।
సమ్మదంబునఁబుత్రరత్నమ్ముఁబడసి।
బ్రహ్మమందుస్వరూపసంబంధమునను।
లీనుఁడయ్యెనుదానసమానవృత్తి॥

౩౧॥ టీ॥ సత్యము, బ్రహ్మజ్ఞానము, ఆనందము, క్రమముగాసహజధర్మములుగాఁగల, భైరవమూర్తి, మల్లిఖార్జున, వీరభద్రమంత్రులను, పరమాత్మస్వరూపుఁడౌ తమతండ్రియొక్క సత్యజ్ఞానానందములనుగాను ప్రేక్షించుచున్నాఁడు - ఆనందవనముఖ్య= కాశి రామేశ్వరము మొదలగు, అలరుచుండ=ప్రకాశించుచుండ, జీవించుచుండఁగాననిభావము బ్రహ్మమందు...వృత్తి=పరమాత్మలోనైక్యమయ్యెననిభావము, ఇతనిని బ్రహ్మానందమునకు,పోల్చుటచేదోషరహితుడనిస్పష్టమగుచున్నది.

౩౩॥ మ॥ ప్రథితుండాతనిపుత్రసత్తముఁడుసుబ్రహ్మణ్యసన్మంత్రి

[illegible] పట్టమ్మద్వంద్వసంద

శ్రీయన్ । వ్యథమానాత్ములతోడు నీడజనకుండానం
దరూపాత్ముఁడు । నల్పార్థకల్పస్మిత శీలశాలితమహాం
కంబొచువగ్గిల్లెడున్॥

౩౩॥ సుబ్రహ్మణ్య మంత్రికి నైసర్గికమైన చెలువవ్వను, "ఆత్మా వైపుత్రనామాసి" అనుశ్రుతిచిత్తమున స్మరించి, ఆత్మానం దస్వరూపుఁడైన తండ్రియానందాంశ సంబంధమైనట్టు తేప్రి క్షించుచున్నాడు, సత్పథసంచారి = సన్మార్గవర్తి। రామలిం గ...సందర్శి = రామేశ్వరయాత్రచేసెననియర్థము, వ్యథ మాన...నీడ=భీతాత్ములకుసహాయుఁడు, అల్ప...శాలిత= కొద్దిగానవ్వుటకుహేతువైనస్వభావముతో ప్రకాశించుటచే. మహాంకంబు=గొప్పగురుతు.

౩౪॥ సీ॥ పూర్వోక్త భైరవమూర్తిసన్మంత్రిగర్భాద్య మణిసుంద
రాంబపుత్రి । చెలువవాడాన్వయసింధురాకాకైర వాప్తుం
డురాజత్కళాస్వాంతుడు। దేవభూదేవభక్తిపరుండునైనసీతా
రామమంత్రికిందరుణియగుచు । రామేశ్వరాదియాత్రలుదా
నుభర్తయున్ సల్పిరోహిణినానెసంగుచుండి॥

౩౫॥ తే॥ యార్యమోగాధికశ్రీమహార్యమహితు।
మంగళాప్తసగవిబుధమహిమదాయు।
నాకలితసమబుద్ధిసుధాశరోక్తి।
భర్తసేవించుచుండునప్పరమసాధ్వి॥

౩౪॥ టీ॥ ఈకారాంతమణీ శబ్దంబునుగలదు, సురరాజమణీశ్యా మస్థిరావరసుతావతిః అని సాహిత్యరత్నాకరము, కళా= విద్య, చంద్రకళ, ఆర్య=పెద్దలు, బృహస్పతియును, పెద్దల

సహవాసముగలవాడని తాత్పర్యము, గురుసంబంధము చం
ద్రునికిశుభమనిజ్యోతిశ్శాస్త్రము, మహార్యమహితున్ = గొ
ప్పరాజులచేపూజితుడు, అర్యమ, హితున్ = సూర్యునికిమి
త్రుని, మంగళాప్తున్=శుభప్రదమిత్రులుగలవాని, కుజునకు
మిత్రుని, కవిబుధమహిమదాయున్=కవీశ్వరులకు పండితు
లకు పూజనిచ్చువానిని అనిభావము, శుక్రబుధులకు ప్రభా
వమునిచ్చువానిని, "చంద్రగ్రిహేణసహితౌ,బుధశుక్రౌగురూ
పవమా" అని జ్యోతిశ్శాస్త్రము, ఆకలితసమబుద్ధిన్=ఒప్పున
ట్టిసమబుద్ధిగలవానిని, చంద్రునకు శత్రుగ్రహములు లేరనిజ్యో
తిశ్శాస్త్రము, సుధాకరోక్తిన్=అమృతమునకు స్థానమగుప
లుకులుగలవానిని, సుధాకరుడని శబ్దముకలవానిననియు దో
చుచున్నది.

౩౬॥ వ॥ మఱియు భ్రమరాంబానామధేయయగు మల్లిఖార్జున
మంత్రికుమారీ రత్నంబు.

౩౭॥ తే॥ కాశికాముఖతీర్థముల్ గనియావీర।
లక్ష్మీదేవ్యంబమఱిధవళగిరినిల్పి।
నట్టిసత్రిముజరుపుచునమలకీర్తి।
వడయునామెకుఁగోడలైవఱలుచుండి॥

౩౮॥ ఈదృశపుత్రిలుపౌత్రులు।
శ్రీదౌహిత్రులుసమృద్ధిఁజెన్నారమనో।
మోదతరంగితమైగం।
గోదంచితరాజ్యలక్ష్మియుల్లసిల్లంగన్॥

౩౯॥ ఆ॥ రత్నగర్భనాఁగఁబ్రథనెమ్మిఁగాంచిన।
యల్లపెద్దభార్యమల్లమాంబ।
ప్రీతిమీఱఁగఁగన్నపీరలక్ష్మీదేవి।
సుబ్బరాయమంత్రిసుగుణతంత్రి॥

౩౯॥ టీ ॥ నెమ్మిన్=శాంతముచె, రత్నగర్భనాఁగన్ = భూమి దేవియనునట్టు రత్నములవంటి సంతతిగనియెనుగాన సుఖము గా రత్నగర్భయని కీర్తిసంపాదించెననియు దోఁచుచున్నది. సుగుణతంత్రి=సుగుణపరివారముగలవాఁడు.

౪౦॥ వ॥ వారిరువును లక్ష్మీకువలయాప్తుల లీలదినదిన ప్రవర్ధమా నులగుచుండనంతఁ గొంతకాలంబునకునక్కమారికృత్తివెం ట్యన్వయాలంకారియు, నచ్యుతగుణుండునగు సుబ్బరాయా మాత్యునకీఁబడినదై.

౪౦॥ అచ్యుతగుణుండు=నిర్దోషగుణములుగలవాఁడు, విష్ణుమూర్తి యొక్క వర్తనవంటి వర్తనగలవాఁడనియు దోఁచుచున్నది.

౪౧॥ ఆ॥ దేహళీప్రదత్తదీపంబుభాతిని।
బుట్టినిల్లుమఱియుమెట్టినిల్లు।
లలితసౌవసుకరలక్షణంబులనామె।
మేరమీఱునట్టుమెఱయజేసె॥

౪౧॥ దేహళీ—దీపంబు = గడపనందుంచబడనదివ్వె, లలిత...ల క్షణంబులన్=సుందరమయినట్టియు, తనయొక్కఅనాయాస లభ్యమగుగుణములచే, స్వశబ్దముమీదశైషికాణ్ణురాగా॥ద్వా రాదీనాంచ" అనుసూత్రమున, ఐజాగమప్రాప్తిచె, సౌవ, అ నురూపము, యద్వా, సువసుకరలక్షణములె సౌవసుకరలక్షణ

ములు=యోగ్యమయినట్టియు, భాగ్యకరములగు లక్షణముల చేత, యోగ్యమగు కాంతిగల కిరణములను చిహ్నములచేత, (దీ - ప).

తా॥ గడపమీదనుంచిన దీపములోపల వెలుపల వెలుఁగిచ్చినట్లు, జన్మించినకులము, అత్తవారికులము ప్రకాశింపఁ జేసెనని భావము.

౪౨॥ వ॥ మఱియు.

౪౩॥ శా॥ వేదోక్తవ్రతశీలఖ్యాతవిలసద్విజ్ఞానయావీరల।
శ్రీమద్దేవ్యంబప్రయాగముఖ్యసుకృతక్షేత్రాటనాఖండపు।
ణ్యాదానంబెసఁగంగశ్రీధవళిగిర్యాఖ్యంబురిన్ సత్రమా।
మోదింపన్ జనులెల్లనిల్పిజగముంబూరించుకీర్తింగనెన్॥

టీ॥ పుణ్యాదానంబు=పుణ్యప్రాప్తి,

౪౪॥ తే॥ భూమిలోనశేషశ్రీలుపొదలుచుండఁ।
బ్రబలిపొగడొందునాసుబ్బరాయమంత్రి।
అబ్ధిమేఖలదేవిఁగైసేసెఁదనదు।
కీర్తికంచుకమాకల్పపూర్తిసేయ॥

ఈపద్యమందు "సుబ్బరాయుడుగారు" అను నామధేయము నుబట్టి, శేషునిపరముగా రెండవయర్థము స్ఫురించును.

౪౪॥ అశేషశ్రీలు=సమస్తసంపదలు, రెండవయర్థమందు, భూమిలోనన్, శేషశ్రీలు అని పదవిభాగము, శేషునిశోభలు, కీర్తికంచుకము=యశస్సనురవిక, ఇదికట్టువస్త్రమునకుఁగూడనుపలక్షణము, ఆకల్ప=వేష

౪౫॥ క॥ కలినిఁన్వలపించిసుణం।
బులరాజనరేంద్రనామపురమందుసుమం।
గలమండలధర్మసభా।
స్థలిహెడ్డసిస్టెంట్మెరస్థదారుండగుచున్॥

౪౬॥ శా॥ నిద్దంబౌసభయందునీనగరి నేనేటిబ్రిజెస్ట్రారుగా।
సుద్దండంబగుశక్తిఁజూపిసమహెూద్యోగంబుభాసిల్లనా।
పెద్దాపూరమలాపురప్రభృతినీవృన్మండలక్ష్మోణులన్।
ఖద్దిందోషములెల్లచోట్లమునసద్గానుండిఖండించుచున్॥

౪౭॥ మ॥ తనచంద్రోపమకీర్తితోడవెలయిందన్మండలంబెల్లహో।
యనముల్కొన్నిగతింపఁగా సదరమీనాభిఖ్యుఁడైయొప్పుచో।
జనులెల్లంబొగడంగఁదేల్చెశ్రుతులన్సంతోషనీరాకరం।
బునఁదాఁబుణ్యజనాత్మహారియగుచున్మూర్తిప్రభావంబునన్॥

౪౭॥ టీక॥ సదరమీనాభిఖ్యుడై = సదరమీననెడిపేరుగలవాఁడై, బిరుదుకలవాడై,యఃఫలితార్థము, దరశబ్దమునకుశంఖ మునర్థము, ఇదిచక్రమునకుఁగూడనుపలక్షణము, అభి ఖ్య=శోభ, శంఖచక్రములతోగూడిన మత్స్యావతార విష్ణువుశోభవంటిశోభగలవాఁడై యనియు నర్థాంతర ము, శ్రుతుల్ = కర్ణములను, వేదములను అర్థాంతరము, పుణ్యజనాత్మహారి=రాక్షసదేహమునశింపఁజేసినవాఁ డు(సోమకాసురుని) పుణ్యాత్ములకు మనోహరుఁడు.

౪౮॥ మ॥ ప్రణతస్వాంతులకాత్మరూపధరుఁ డారామేశ్వరస్వా మిపావనపాదాంబుజముల్గనంగలిగి సుబ్రహ్మణ్యదే

వ్రతి । వృను శ్రీరాజనరేంద్రపట్టణమున కా సంధించివు
కైృకమూ। ర్తినినాగ్గించినయాతఁడీజగతి వర్ణింపంగ
సామాన్యుఁడే॥

౪౮ ॥ టీక ॥ "దద" అనునది, దదాతిదధాత్యోర్విభాషా అను
సూత్రమున శ ప్రత్యయాంతరూపము.

౪౯। ఉ ॥ అంబుజపత్రసన్నిభదృగంచిత పేరమ దేపపూర్ణ మో।దం
బమరందదీయసహధర్మిణివై శ్రుతి పేయసచ్చరి । త్రం
బునుసంగ్రహించివసుధన్మనుచుండనతండుపద్మనా।భాం
బను జేకొనెఁ కదుసుతార్థితరూపవతిం ద్వితీయఁగాన్ ॥

౪౯॥ టీక॥ కడుసుతార్థితన్=అధికమగుపుత్రవాంఛతో, అనఁగా
జ్యేష్ఠభార్యయగు పేరమ్మగారికి సంతతి లేదనుట, రూప
వతిన్, ఇదియత్రాకృతి స్త్రగుణాయనుటం జేసి సుగు
ణవతీత్వమునకుఁగూడనుపలక్షణము.

౫౦॥ తే॥ గురుశుచితగంగమించున త్తరుణియందు।
నతఁడుగుణరత్ననిధిసముద్రాధికారి।
కూర్మిమీఱఁగఁగాంచెనుగువలయాప్త।
మధురలక్షణుఁ బేర్రాజమంత్రిచంద్రు॥

౫౦॥ టీ॥ గురుశుచి=గొప్పపవిత్రత, తగంగ=ఒప్పఁగా, గురు
శుచితన్=గొప్పపవిత్రతచే, గంగ = భాగీరథిని అని
యుఁదోచుచున్నది, సముద్రాధికారి= ముద్రతోఁగూడిన
యధికారముగలవాఁడు, నకర్మధారయాన్మత్వర్థీయ
ముననిషేధము, "కృష్ణసర్పవానవల్మీకః" అనుభా

ష్యప్రయోగముంజేసి, కవులును, శాస్త్రవ్యాఖ్యాతలు ను బాహుళ్యముగాఁబ్రయోగించుచున్నారు, "కోకప్రీతి చకోరపారణపటుజ్యోతిష్మతీలోచనే" అనిమురారి, లాదేశేషు వాసరూపవిధిర్నాస్తిఅను పరిభాషావ్యాఖ్యలో "ఆదేశకృతవైరూప్యవత్సులాదేశేషుసనాస్తీత్యర్థః" అనినాగేశభట్టారకుడు "ఏకదేశినైధి,కరణె" అనిపాణినియును, సముద్రాధికారి=సముద్రునకుమనోవ్యధను చేయువాడుఅనియు నర్థాంతరము, కృఞోహేత్విితటప్రత్యయమును, వాసరూపన్యాయమునః తాచ్ఛీల్యణినిప్రత్యయముబాధించెను, సముద్రునిమించినవాడనిభావము, యద్వా, సముద్రఇవఅధికురుతేసముద్రాధికారీ, సముద్రుఁడువలె సర్వోత్కృష్టుఁడైనవాఁడు, "కర్తర్యుపమానే" అనుసూత్రమువణిని ప్రత్యయము, కూర్మి=ప్రేమ, భూమియందలితరంగము (అర్థాంతరము) కువలయాప్తుక్=భూమండలమునకునాప్తుని,కలువలకుమిత్రుని,(చంద్రపరార్థము) మధురలక్షణుక్=సుగుణవంతుని,చూడఁ, దగినకళంకముగలవానిని, (చంద్రపరార్థము) "మలినమపిహిమాంశోర్లక్ష్మలక్ష్మీంతనోతి" అనిశాకుంతలమందుఁగాళిదాసుకళంకమును, చంద్రునికిశోభాకరముగాఁ జెప్పెను.

౫౧॥ సీ॥ అతనికిశౌర్యస్థైర్యమెమందుఁడాఁడుచోనుడుపుఁ డచ్చట
గూడనుడువులేల। సురకవుల్ క్రమముగాఁగోణమందుం
డు చోనాత్మభాగ్యసమృద్ధియడుగనేల। విగ్రహంబునఁ

జాలవెన్కఁజలోనుండి కుజగతితస్గుచోఁగొఱతలేల।
సహబుధుండినుఁడెంతొస్వగృహంబు సూచుచోఁబ్రజ్ఞా
ర్థవైభవాభావమేల॥

౨౭॥ తే॥ ఇందుమందిరముదయంబునొందజనన।
మందియాకారగుణములన్యోన్యమమర।
ఘనతసర్వజనాహ్లాదకంబునగుచు।
ధరణిఁబేర్రాజమంత్రిరత్నంబుతనరు॥

ఈపద్యమందు పేర్రాజమంత్రిశౌర్యాదిసమృద్ధివర్ణించుచోజా
తకయోగపరముగా స్థానాంతరముదోచును.

౨౦॥ శౌర్యహైన్యము=శౌర్యగుణమునకులోపము, శౌర్యస్థానమ
గు దశమభావమునకు లోపము, "వీర్యస్థానంచసత్కర్మభా
వోయందశమస్స్మృతః" అని జ్యోతిశ్శాస్త్రము, మందుఁడు=
మూర్ఖుఁడు, శనియును, ఆడుచోన్=పలుకఁగా, సంచరింపఁ
గా; ఉడుపుఁడు=చాలింపుఁడీ; జనులనుగూర్చి చెప్పుచున్నా
డు; సందర్భానుసారముగా నుడువులుకర్మ; చంద్రుఁడునుఅ
ర్థాంతరము; అచ్చటఁగూడన్—ఆశౌర్యవిషయమైకూడ, నిస్సం
దేహవిషయమని భావము; ఆశౌర్యస్థానమైన దశమమం
దు; కూడన్=కలిసియుండగా; మందుఁడాడుచోనతనికి శౌ
ర్యహైన్యమే; అచ్చటఁగూడ నుడువులేల; ఉడుపుఁడు; అని
మొదటియర్థమందన్వయక్రమము; సందేహములేనివిషయము
లో; ఎవఁడైన మూర్ఖుఁడు, అతఁడు శౌర్యవంతుఁడు గాడ
నిపలికి నంతమాత్రమున; నతని శౌర్యగుణమునకు లోపములే
దని భావము, శనిసంచరించుచుండఁగా అచ్చటనే యాశని

తో చంద్రుఁడు కలిసి యుండఁగా, నాశౌర్యభావమునకు లోపము లేదని భావము; దశమమందు శనిచంద్రసమాగమము శౌర్యార్జిత మహాభాగ్యాదులకుఁ గారణమని జ్యోతిశ్శాస్త్రిము, ప్రిమాణములు గ్రంథవిస్తర భయమువలన వ్రాయఁబడవు, గురుకవులు=బృహస్పతిశుక్రులు, గొప్పకవులును (అర్థాంతరము); క్రిమము...దుండుచో = పంచమనవమముల యందుండఁగా ననియర్థము, పార్శ్వమందుండఁగానని (యర్థాంతరము), ఆత్మభాగ్య...వల=ఎంతో భాగ్యసమృద్ధియుండకపోయినయెడల, కవులు పార్శ్వములఁదుండరని భావము, ఆత్మభాగ్యసంజ్ఞలుగల పంచమనవమములు శుభారూఢములైనందున, ఆభావములసమృద్ధికి సందేహము లేదని భావము; విగ్రిహంబునన్ = విరోధమందు, శరీరస్థానమందును, చాలవెనకంజలోనుండి; చాల=సందేహించి, వక్రించియనియును, వక్రిగ్రిహము బలీయమని జ్యోతిశ్శాస్త్రిము, కుజగతి=దుష్టలోకము, దుర్మార్గులనుట, కుజగ్రిహసంచారమును, తగ్గుచోన్ = మరలుచుండఁగా, భూమిదరికి రాఁగా, నీచనుబొందగానని భావము, యద్వా, బహురుణాత్పతి తాతు వక్రాయనుటచే, వక్రిగ్రిహముయొక్క లిప్తాది గతితక్కువగానుండుననియుఁ జెప్పవచ్చును, కర్కటకలగ్నమై యక్కడఁ గుజుఁడుండి, దశమమందు శనిచంద్రులుండుటవల్లనీచభంగరాజయోగముగలైనని భావము, సహబుధుండు = పండితులతోఁగూడునట్టి, ఇది ప్రిభువునకు సహజధర్మవర్ణన, బుధగ్రహంబుతోఁ గూడినట్టియు, ఇనుఁడు=ప్రభువు సూర్యుఁడును,

స్వగృహంబుసూచుచో = తనయింటికివచ్చిచూచుచుండఁగా, అనఁగా రాజులుదర్శనము తనయింటికేవచ్చి యిచ్చుచుండఁగా, అతని ప్రజ్ఞాధనసంపదలకుఁగ నక్కఱలేదని భావము, తనయిల్లగు సింహము చూచుచుండఁగానని యర్థాంతరము; కుంభమందు రవిబుధు లున్నారనుట, ద్వితీయాధిపతియైన సూర్యుఁడు; ప్రజ్ఞాధనకారకుఁడైన బుధునితోఁ గలిసి తనభావమును జూచుటవల్ల, ఆభావమునకుఁ బ్రాబల్యమని తాత్పర్యము, ఇందు, మందిరము=ఇహలోకమందు, గృహము, అర్థాంతరమందు ఇందుమందిరమని యేకపదము, కర్కటకక్షేత్రము, ఉదయంబు = వృద్ధిని, లగ్నమును, అనఁగాకర్కటకలగ్నము కాఁగానని భావము, సప్తగ్రహమతంబున రాహుకేతువులు చెప్పబడలేదు, ఆకార...అమరఁగా, "యత్రాకృతిస్తత్రగుణాః" అనుశాస్త్రముచొప్పున పరస్పరము శోభింపగా.

౨౩॥ తే॥ పుడమియడుగంటునాకులభూధరములు।
స్థైర్యగుణముననతనికిసాటురావు।
స్వీయపక్షవిరోధియైచెలగునట్టి।
వజ్రమతనికిభూషగాఁబరిణమించు॥

౨౩॥ టీ॥ పుడమి...భూధరములు=భూమియడుగుననున్న యల్లకులపర్వతములు, కృంగినట్టియు, వ్యాకులమగు పర్వతములనియుఁ దోచుచున్నది, స్వీయపక్షవిరోధి = తమపక్షములను ఖండించునదైనట్టియు, [illegible] శత్రువైనట్టియును,

వజ్రము=రవ, వజ్రాయుధమును, భూషగాన్=అలంకారముగా, ధైర్యశాలియు, వజ్రఘటితాలంకారములుధరించుననియు భావము.

౫౪॥ సీ॥ రాజమహేంద్రవురంబునన్ డిస్ట్రిక్టుమునసబుకోర్టులో ముందుగాను ప్లీడరైమిక్కిలి పేరొందునికాకినాడసబార్డినేటుకోర్టునసమకట్టి। యచటనీయుద్యోగమందునే ప్రబలింపకలకటర్ జేహెయాపుగారుపిలిచి । కోరికహెడ్మెజస్ట్రీరియల్ మున్షిగాఁదనయొద్దనుంచంగఁదనరుచుండె॥

౫౫॥ తే॥ తనరిపీఠికాపురముపెద్దాపురంబు।
తునితణుకుయర్నగూడెమ్ముఁదొట్టిపెక్కు।
గ్రామములఁదహశీల్ దారుగావసించి।
వర్ధమానేందుభాతిఁదాఁబ్రబలియిపుడు॥

౫౬॥ మ॥ తనపెద్దల్మునుసర్వభూతియశముల్ స్థాపించినచ్చోటరా । జనరేంద్రోత్తమునన్నపాదికవులున్ శ్లాఘించినచ్చోటము। క్తినిదానంబగుకోటిలింగమహియా క్తింజెందినచ్చోటఁజ। ల్లనిపేరాజసుధాకరుండుతహశీల్దారౌచువర్ధిల్లెడున్॥

తా॥ఆపద్యమందలి వర్ణన వల్లయీగ్రంథ నేతృనకుఁగూడకీర్తియు, కవి, శ్లాఘయు, పుణ్యార్జనయు సిద్ధించుచుండుటకు శంకలేదని భావము.

౫౭॥ స్రగ్ధర ॥ వృత్తం ॥ ధరఁబేరాజాభిధామాత్యవరుఁడు తహశీల్దారుగానుండదుర్గా । గ్రరతస్వాంతప్రిచర్యల్ ఖలజనవితతుల్ గర్వనిర్వాపనమై । సుచార్యంబుల్ దొలంగన్

గుహకమహాములుంగూటసాక్ష్యంబుమాయున్ । చరితానిం
ద్యంబులౌతజ్జనపదజనముల్ సాంద్రమానందమొందుర్॥

౫౭॥ టీ॥ కుహకమహాములు=కపటులయుత్సవములు, చరితానిం
ద్యంబులు=అనింద్యచరిత్రిగలిగినట్టియనియర్థము,

౫౮॥ శా॥ పారంపర్యనుఖండమై యెసఁగసుబ్బారాయ విశ్వేశ్వ
ర॥శ్రీరామేశ్వర నారసింహసుతులర్ శ్రీపద్మనాభాంబఁబు।
శ్రీరత్నమ్మతఁడేపురర్ శిశులఁబ్రీతింగాంచెశ్రీచెల్లమాం।
బా రామామణియందుమూర్తసుకృతభ్రాంతిప్రదాకారులన్॥

౫౮॥ టీ॥ పారంపర్యము, వంశావళి, మూర్త ... ఆకారులర్=
మూర్తిమత్తగు పుణ్యముల భ్రమనిచ్చుచున్న యాకా
రములుగలవాడు,

౫౯॥ తే॥ అట్టిపుత్రిలురాజవిద్యాదులందు।
బహుళనైపుణమేర్పడఁబరిఢవిల్లి।
సంతతిపరంపరాగతైశ్వర్యములను।
బెంపునొందుచుదన్నుసేవింత్రుగాక॥

౬౦॥ వ॥ మఱియునతండీవిధమునఁబాలఁడలిముద్దుపట్టియగునా
కలుములజవరాలు తనరూపరేఖాదులకువలచిచుట్టుచు
ట్టునఁదిరుగుచుండి బహువిశ్వాసముతోనున్నను, సర్వ
లోకపాలకుండును, చతుర్ముఖజనకుండును, అశేషసం
పదగలవాఁడునగువిష్ణువంతవానినోటను పాలముంచిన
నీవేనీటముంచిన నీవేయని యాపించి తానొనర్చినట్టెల్ల
నలవునుసమ్మతించి ప్రిపత్తిరవనాప్పించుకొన్న భాశి

క్షీరాకరంబను నామమాత్రనమధురంబగు తనపుట్టినింట శేషసంపదకువలపించికన్నుగప్పుచోనావ్యామోహంబుఁ దప్పించుకొనఁగా నల్లశంబరారాతి జనకునకుఁగూడనిజ ముగానవతారమంతయుఘటమగుచున్నదని లేసిపోసివి యామెయందునెంచిరియో, లేకసచ్చిదానందమూర్తియు, నసంగుఁడు నగు నాపరమేశ్వరుండు, అర్ధనారీశ్వరత యు, అష్టైశ్వర్యసంపన్నతయు, స్మరహరతయు, మ హాతపస్వితయు, మొదలగుపరస్పరవ్యధికరణధర్మంబు లఁ దనయందు సామానాధికరణ్యంబుఁ జేసికొనియుం డుటకుఁ గతంబేమియని పరిశీలించి యాకిశోర చంద్ర శేఖరుండు భక్తోద్ధరణ పరాయణుండు గావున తనసే వకుల విద్యావశగులు గాకుండఁదాను నిదర్శనంబుగాఁ దలఁచిజనకుడు పుత్రులకుంబలెగ్రంథిభిదాకుశలత నభ్య సింపజేయనిట్లుండెనని మూలముట్టుగాఁదనమనస్సునకు సమన్వయించుకొనిరియో. భోగాదులననుభవించుచుండి యు, బాహ్యాభ్యంతరంబులగురాగవిరాగంబులనంటియు నంటనియట్లుండుచుండి దేవదేవుండగు నామహాదేవుని యందే తనహృదయగ్రంథి సడలగింపజేయుచుండుట యేకాక యనేకవారంబులు కాశీగయాది పుణ్యతీర్థా టనంబులొనర్చె నందుగొన్నిటినభివర్ణించెద.

౬౦॥ టీ॥ పాలముంచిన... భాతి=క్షీరశాయిత్వమునుబట్టియిట్లా రోపింపఁబడియె, నామమాత్రన=నామముచేత నెమధుర

మగునపుడు, అనుభవించుటకుఁ జెప్పవలసినదేమని పేరు

నకేకాని, అనుభవములోవట్టిదనియుఁదోచుచున్నది, శేషసంపదకు=శేషశయ్యాసంపత్తికి, పుట్టినింటివారు, అనుభవింపగా మిగిలినభాగ్యమునకుననియు దోచుచున్నది,కనుగప్పుచో=నిద్రతేఁగా మోసపుచ్చుచోననియు ధ్వని, శంబరారాతిజనకునకుఁగూడ = మాయకునాది కారణమగుశంబరాసురునిశత్రువు (మన్మథుఁడు) తండ్రి యగువిష్ణువునకును, మాయాజయమందునెక్కువ ప్రజ్ఞ గలవాఁడనిభావము, అవతారము=దుర్లభమనియు దోచుచున్నది, లేనిపోనివి=నేరములు, తనయందునేవిధమగు వ్యామోహము కల్పింపనియప్పుడే యనుట,విష్ణువుయొక్క క్షీరశయనావతారాదులకు లక్ష్మీవ్యామోహము కారణము గాదుగాన నిజముగాలేనిపోనివియని భావము, గ్రంథిభిదా=భోగాదుల ననుభవించుచుండియు వ్యామోహములేకుండ పరమార్థమందు బుద్ధినిలుపుట, "న ద్వేష్టిసంప్రవృత్తాని।ననివృత్తాని కాంక్షతి। ఉదాసీన। వదాసీనఇతిగ్రంథిభిదోచ్యతె ॥ అని వేదాంతపంచదశి, హృదయగ్రంథి=మనోముద్ర,నియతమగుమనస్సు, లక్ష్మీకటాక్షముసంపూర్ణముగాని తనకినున్నను, ఐశ్వర్యవ్యామోహమునంజేసిపరమార్థకాలక్షేపమునుమానకయాంతర్యంబున నీశ్వరప్రార్థన సేయుచు, పుణ్యతీర్థాటనము మాటిమాటికిఁజేయుచుండుననిభావము, లోకములో సామాన్యులకు లక్ష్మీవ్యామోహము, అనుభవసిద్ధమే,

౬౧॥ సీ॥ ఇరుమాఱుకాశికాపురయాత్రసేవించివిశ్వనాథునివనో
వీథిఁగొలిచి । వారద్వయమ్మయోధ్యాశామదర్శింప
నామహాక్షేత్రమందడుగుపెట్టి। దరిసేరిశివరాత్రిదక్షిణ
తారకున్ రామలింగస్వామిఁబ్రణుతిసేసి। జనకప్రతిష్ఠి
తాభినుత సుబ్రహ్మణ్యదీపోత్సవంబు వర్ధిల్లుచుండ॥

౬౨॥ తే॥ వలయుకేదారమును సర్వవాహనమ్ము । నిచ్చినుతి
యొనుభద్రాచలేశురాము । నాత్మఁగొలిచిసాలగ్రా
మహారమిచ్చి । ధన్యుఁడైనట్టియతఁడుసామాన్యుడెట్టు॥

౬౧॥ టీ॥ దక్షిణతారకున్= భారతవర్షముయొక్క దక్షిణతీరము
గలవానిని,దక్షభజ్ద్భ్యస్త్రీశబ్దస్యతారభావోవా అనితీర
శబ్దమునకుతారాదేశము, ఉపకరించునట్టి, తారకమం
త్రముగలవానిననియు,దక్షిణంయథాతథాసంసారసము
ద్రంతారయతీతి దక్షిణతారకః, సంసారసముద్రమును
నేర్పుగాదాటించువానిననియుఁ జెప్పవచ్చును, కేదా
రము=పొలము.

షష్ఠ్యంతములు.

౬౩॥ క॥ ఏవంవిధగుణఖనికిన్ । జైవాతృకశేఖరోపచారార్జితల।
క్ష్మీవిభ్రాజనికిన్సం । భావితశర్వోత్తమాంగమండనధు
నికిన్ ॥

౬౩॥ టీ॥ జైవాతృక...జనికిన్=ఈశ్వరపూజచేత సంపాదింపఁ
బడ్డలక్ష్మీకటాక్షోత్పత్తిగలవానికిని, సంభావిత...ధుని
కిన్=[illegible] గలవానికి.

౬౮॥ క॥ భీగత్యభిశుక్రునకున్ । భోగానుభవప్రభావభూశకుని
కన్ । ధీగతసర్వాతీతా । నాగతసీవృన్మహాక్రియాచక్రు
నకున్.

౬౮॥ టీ ॥ భీగత్యభిశుక్రునకున్ = భయసంచారమునకు ఎదురు
చుక్కైనవానికి, భయము, ఇతనివైపునకు రాలేదనుట,
ధీగత...చక్రునకున్ = బుద్ధిని పొందినభూత, భవిష్యత్తు
లను, తాలుకాగ్రామముల గొప్పకార్యములసమూహ
ముగలవానికి, తాలూకాలో భూత, భవిష్యత్కార్య
ములుకన్నులకు గట్టినట్టుఉండునని భావము.

౬౯॥ క॥ కుహనాపటుమర్మానస । గహనాంతర్మర్మభేదిఘన
హుంకృతికిన్ । మహదైశ్వర్యప్రదపుణ్యహరార్చాబద్ధ
మానసాహంకృతికిన్.

౬౯॥ టీ। కుహనా... హుంకృతికిన్ = కపటమందుసమర్థులైన
వారియొక్క, యడవివంటిచెడుమనస్సులోని మర్మము
భేదించుగొప్పహుంకారముగలవానికి, హుంకారమా
త్రమున వారిచెడుపన్నుగడలు భేదిల్లునని భావము, మహ
ద...హంకృతికిన్ = మహద = ఐశ్వర్యఅని పదవిభాగ
ము, ఉత్సవముచేయు నైశ్వర్యమునిచ్చునట్టియు పుణ్య
ప్రదమగుశివపూజనువీడని మనస్సుయొక్క యభిమాన
ముగలవానికి, (శివపూజను రెండుమార్లువర్ణించుట శివ
పూజయందు సెక్కువ యభిమానముగలవాడని తోచు
టకు [illegible] త్ర్యము జేసెను, ఆశక గలవారు జ

న్మాంతరభేదమునుగీకరించి సార్థకముసేయవచ్చును పూర్వజన్మశివపూజచేసినప్పుడు ఐశ్వర్యముకలిగెననియొక దానిభావము, ఇప్పుడుగూడశివపూజాధురంధరుఁడని రెండవదానిభావము.)

౬౬॥ క॥ సురధరణీధరశోభా। గరిమప్రతివాదిభూతశాయోన్నతికిన్। పరివృతభీవినయపుర । స్సరసంవాదానుజీవిసంహతినతికిన్.

౬౬॥ టీ ॥ సుర . . . ఉన్నతికిన్ = సువర్ణకాంతిచే మేరుపర్వతమునుమించిన దేహముగలవాఁడనియు ఆజానుబాహువనియుభావము, పరివృత . . . నతికిన్ = చుట్టునుఁడి, భయభక్తిపూర్వకముగా పలుకునట్టి నౌకరులసమూహముయొక్క జోహారులుగలవాఁడు, నౌకరులుభయభక్తులతో నమస్కరింతురనిభావము.

౬౭॥ క॥ ప్రణయోపాస్యప్రతిభా। గణబాలవ్యోమమణికిఁగవికులచింతా । మణికింబేర్రాజగ్రా। మణికింబూజిత సుధాంశుమౌళిరమణికిన్.

౬౭॥ టీ ॥ ప్రణయ . . . మణికిన్ = స్నేహముతో నారాధింపఁదగిన ప్రభాసమూహముచేబాలసూర్యునివంటివానికి, బాలసూర్యునివలె స్నేహముచే, సేవింపఁదగినవాడనుట, పూజిత . . . రమణికిన్ = పూజింపఁబడుచున్న పార్వతిగలవానికి, “పూజిత” అనుచో, “మతిబుద్ధిపూజార్థేభ్యశ్చ” అనుసూత్రమున వర్తమానార్థమందు క్తప్రత్యయము.

ఇది శ్రీమేఘసందేశాంధ్రీకరణచాతురీధౌరేయ సరస్వతీస్తనంధయవిధేయ శ్రీకల్లూర్యన్వయమండలగంగాసాగరాయమానకామసోమదేవీ, వేంకటశాస్త్రిగర్భచంద్రాయితవేంకటరామనామధేయప్రణీతంబగు టీకాసహిత వంశముక్తావళి,

౬౮॥ వ॥ అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాశీర్వచించి నేవినిపింపంబూనిన సాత్త్వికబ్రహ్మవిద్యావిలసన నీరసనంబను మాహేశ్వర గ్రంథశిరోమణికిం బ్రారంభంబెట్టిదనిన.



శ్రీగురుభ్యోనమః.

సాత్త్వికబ్రహ్మవిద్యావిలాసనిరసనము.

❀ పరమేశ్వరాదిదేవతాస్తుతి. ❀

శ్రీకంఠోగ్రముమాసహాయము త్రినేత్రస్ఫారమత్యంతశాం।
తాకారంబుసమస్తసాక్షిజగదంతర్యామిలింగోద్భవా । ఖ్యాకబ్ర
హ్మముబ్రహ్మమాధవపరిత్రాతీతమూర్థాంఘ్రియ । స్మాకీనో
రుమనోరథవ్రతతినిచ్చుంగూచుఁగాకెప్పుడున్॥ ❀ ❀

స్రగ్ధర॥ షట్త్రియ్యాంగాదివిద్యాచయదురధిగత స్వప్రభా
వాబ్ధిఫేన । షట్త్రింశత్తత్వపాళీజనురవన తిరస్కారదక్షున్ బుభు
క్షా । తృట్త్రీనాసాజరాంతాదివికృతరహితున్ దేవినస్మత్ప్రబంధ।
ద్విట్త్రాసారిష్టదాత్రిన్ త్రిణయనరమణిన్ వేడ్క భావింతునాత్మన్॥

స్రగ్ధర॥ ప్రణుతింతున్మత్ప్రబంధప్రకటమృదుతరగ్రంథసందర్భ
సంధు । క్షణసిద్ధ్యర్థంబువిఘ్నక్షపణచణ చమత్కార కార్యాగ్ర
గణ్యున్ । గణనాథున్భక్తగేహాంగణగణిత లసత్కల్పకల్పాభిర
మ్యున్ । క్షణదానాథార్ధభాగోత్కటమకుటధరుం జారుసౌవ
ర్ణవర్ణున్॥ ❀ ❀ ❀ ❀

సీ॥ పరుషవాదివిరించిపంచమవదనంబు చిదిమెనెవ్వఁడునఖ
శిఖరమునను [illegible] స్తంబెవ్వఁ

డడ్డకట్టె। మదపంచజనపంచవదనాభిగర్వనిర్వాపణక్రియనెవ్వఁడే పుచూపె। దక్షాధ్వరధ్వంసనక్షాంతినెవ్వాఁడు త్రుంచివైచెనుశివ ద్రోహిసురల। నట్టిపరమేశ్వరాజ్ఞాపహారకాను। శాసనోగ్రభై రవనందిశరభవీర। భద్రులనుభద్రమూర్తులఁబ్రణుతిసేతు। మతకృ తగ్రంథపరిపంథిమథనకృతికిఁ॥ ౧॥ ❋ ❋ ❋

సీ॥ ధరఁజతుర్వేదతాత్పర్యసంగ్రహకర్త హరదత్తనాచార్యవ రుదలంచి।పరమశివాద్వైతపరనీలకంఠాఖ్య ఘనభాష్యకారుశ్రీకం ఠుఁబొగడి। కాళహస్తివిలాసఘనతరగ్రంథాఢ్య శ్రీకాళహస్తిదీ క్షితునిమెచ్చి। శ్రౌతలింగవివేకరాద్ధాంతసంధాతనాగదేవునిసూ క్తినయములెంచి। మేదినిశివార్కమణిదీపికాదిబహుళశైవశాస్త్ర నిర్మాణకర్మావధాన। దక్షుసాక్షాచ్ఛివాష్టమతనువనంగ। వెల యునప్పయదీక్షితవిభునుతింతుఁ॥ ౨॥ ❋ ❋ ❋

సీ॥పరవాదిజీమూతపవనోగ్రమూర్తులఁబండితారాధ్యులఁబ్రస్తు తించి। బసవరాజీయాఖ్యభాష్యకారునిఁబాలకురికిసోమారాధ్యగు రునిఁగొలిచి।శైవరత్నాకరశాస్త్రసంయోజనదక్షుజ్యోతిర్నాథుఁ దలచిమ్రొక్కి। వీరమాహేశ్వరాచారసంగ్రహకర్తఘనునీలకంఠ నాగన్నఁబొగడి। మరియువీరమాహేశ్వరమతసమృద్ధ। రణరణాం గణోదగ్రశాత్రవమతోక్తి। ఖండనోదగ్రయుక్తియుక్ఛాస్త్రశ స్త్రి। శైవవిద్వద్భటశ్రేణిసన్నుతించి॥ క॥పినపాటిలింగగురునో, పినపాటినుతింతువిమతభీకరమతినీ। యనపాటిశైవులేరీ। యనపా టితశిష్యదురితుఁడైనమహాత్ముఁ॥ సీ॥ బొందితోఁకైలాసమునకునే

గ్రంథముపుట్టినగ్రామము.

గినయట్టి పాలంకవిశ్వేశవంశజుండు। సకలమహామంత్రషట్కశ్రీ దక్షుఁడాసోమనాథునిపుత్రసూనుసుతుఁడు।నెమహాగ్నిష్టోమయా

గాదికర్తయగు నాగనాథాత్మజనందనుండు । సాక్షాదఘోరేశసా
హ్యావతారమగు పర్వతారాధ్యరాట్పౌత్రమసుతుండు। మరియుంగా
ప్పనాగన్నమల్లనలకు। భాగినేయభావ్యయ్యగుర్వనలజనకుం।
కామాపతి యివ్వటూర్యన్వయుండు । గుర్వమాంబాత్మజుండు
రగురువరుండు ॥ శా ॥ లోకారాధ్యనిరూఢనామభిరుదశ్లోకప్రౌ
ారావనాస్తోకప్రాభవునివ్వటూరికులపాథోధీశభేశున్నృపానీక
ప్రాప్తహయేభగోకనకమాణిక్యాగ్రహారాదిరమ్యైకైశ్వర్యదలం
సమద్గురునివీరారాధ్యచూడామణిన్॥ సీ॥ లింగోద్భవాజస్రరంగ
త్సవకర్తసంగీతసాహిత్యచణమనీషు । పరదారసోదరప్రథితో
భిరుదాంకుశరణాగతత్రాణకరణధుర్య । నిరతాన్నదానసంతృ
ప్తాఖిలాతిథి బంధురక్షణకళా బంధురాత్మ। సత్యవాదాదిమసా
్వభౌమసమానుసత్యధీశార్చనాసక్తియుక్త। చందవోలీపురీస్వా
మ్యసంపదాఢ్య । మాచిరాజాన్వయోద్వహ మాచిరాజనందను
పెద్దనామాత్యనాథుసంభృ । తాస్మదీయమోక్షైకమునభినుతిం
తున్ ॥ మ ॥ వమితోచ్ఛిష్టపదానుభూత్యపహృతస్వాన్యాంతర
జ్ఞానతత్కుమతాలకర్కశతర్కకర్కశతరక్షుద్రప్రలాపంబులాగ
మతన్మార్థతదర్థబోధకసుధీకంఠీరవంబుల్మదిన్ । సముపేక్షింతు
రుగాస్వతంత్రపరతంత్రస్ఫారపారీణతన్ ॥ క ॥ ఇష్టసురనతియు
నగతి । శిష్టకవిప్రార్థనంబు శ్రీగురునుతియున్ । దుష్టనిరాకృతి
యునువి । స్పష్టముగా జేసిసత్ప్రబంధచికీర్షన్॥ సీ॥ కలహించి
బ్రహ్మోచ్యుతులుశంభులింగంబురూపంబుగానలేరేపురమున । సిద్ధ
శైలేరిజగత్ప్రసిద్ధిగా సనకసనందనప్రముఖులేనగరమునను। తపము
చేమెప్పించిత్రిపురారిసఖుండమ్యైశ్రీదుండునేపుటభేదనమున । జై
లగిబౌద్ధులజయించె ... సవండితారాధ్యులేపట్టణమున।

యబ్రహ్మణో రూపంత్రైసున్నామ యాసంప్రవర్తితా। అన్యాచ
త్వాధ్యా సంస్థాపయతి మేజగత్ । భూత్వా నారాయణో
న్నాథో జగన్మయః । తృతీయా మహతీశక్తిర్నిహంతీ సకలం
తామసీమేసమాఖ్యాతా కోపాద్రుద్రాఖ్యరూపిణీ । అన్ని, పు
గ్యపంచమాధ్యాయము. తమసా కాలరుద్రాఖ్యం రజసా
డజం । సత్త్వేనసర్వగం విష్ణుం । నిర్గుణత్వే మహేశ్వరం ।
త్యపురాణము. "సతస్మాదధికం కించిత్తత్త్వం తద్విద్ధి శాంకరం ।
వమూర్తయస్తిస్రో బ్రహ్మవిష్ణుహరాభిదాః"। అనుశాసన
"సఏషభగవాన్రుద్రః సర్వతత్త్వాదిరవ్యయః। సోఽసృజద్దక్షిణాద
ద్బ్రహ్మాణం లోకసంభవం। వామపార్శ్వాత్తథా విష్ణుం లో
ర్థమీశ్వరః। హృదయాత్కాలరుద్రాఖ్యం సర్వసంహారక
కం" । అని, శ్రీవిష్ణుపురాణము. తతః కాలాగ్నిరుద్రోఽసౌ భూ
సర్వహరోహరిః। శేషాహిశ్వాససంభూతః పాతాళాదిప
థ। అని, బ్రహ్మోత్తరఖండము. యస్యాంశాత్తామసోజ
రుద్రః కాలాగ్నిసంజ్ఞికః । అని, అష్టమస్కంధ సప్తమాధ్యా
మందు, "విషసంహారావసరే ప్రజాపతయః। "త్వమేవసర్వ
ఈశ్వరో బంధమోక్షయోః । తంత్వామర్చంతి సకలాః ప్ర
ర్తిహరంగురుం। గుణమయ్యాస్వశక్త్యాచ సర్గస్థిత్యంతయో
ధత్సేయయాసదృగ్భూమన్ । బ్రహ్మవిష్ణుశివాభిధాం। అ
న్ని స్పష్టముగా ఆదిత్యపురాణషట్పంచాశదధ్యాయము,
హారుద్రం ప్రతినందికేశ్వరవచనము. "నరకాణామధోభాగే
యత్తత్ప్రతిష్ఠితం। దశకోటిప్రవిస్తీర్ణం శాతమదంశుభ
యస్యార్ధ... కోటియోజనమానతః। జ్వా

బాకులందివ్యంసర్వలోకభయంకరం । ప్రాకారాట్టాలకైర్యుక్తం
గోపురైస్తోరణైర్యుతం । రక్తనీలసమానాభై ర్భీమఘోషైర్దు
రాసదైః।ద్రుతంరుద్రసహస్రైస్తు సింహరూపైర్మహాబలైః।తస్మిన్
పురేస్థితోయాసౌ రుద్రః కాలాగ్నిసంజ్ఞికః । నియమ్యాః స్యకం తేజః
ప్రీత్యర్థంతేధునాగతః । ధౌతచామీకరాభాస శ్చందనాగరుగం
ధయుక్ । నీలకంఠస్త్రినేత్రశ్చ వృషకేతుర్మహాబలః । ద్వీపిచర్మ
పరీధానః పంచవక్త్రేందుభూషణః । అనంతమేఖలాధారీ కుండ
లీకృతతక్షకః। దశబాహుర్మహాతేజాః పీనవక్షామహాహనుః। ప్రి
యాదధినిఘోర్షాషో రక్తనీలమహాతనుః । ఆగతః సౌమ్యరూపేణ
వదేవసమీపతః । పశ్యైతంమృదుభావేన దేవదేవజగత్పతే।అని
నుక విష్ణుపురాణమందున్న తామసరుద్రుడు సాత్వికరుద్రుడు
అనీ రెండుప్రకారములుగలరని తెలిపెను. ప్రథమాంశాష్టమా
ధ్యాయము. "కథితస్తామసస్సర్గో బ్రహ్మణస్తే మహామునే।రుద్ర
సర్గంచవక్ష్యామి తంమేనిగదితంశ్రుణు" అని పూర్వాధ్యాయ
మందు,తస్యక్రోధసముద్భూత ఇత్యాది, "సముత్పన్నస్తథారుద్రో
మధ్యాహ్నార్కసమప్రభః" అని తామసరుద్రసర్గము చెప్పినాడు
గనుక, కథితస్తామసస్సర్గః అనెను. తంరుద్రసర్గంవక్ష్యామి।
అనగా అందుకంటే విలక్షణమైన సాత్వికరుద్రసర్గము చెప్పెన
నుట. ఆలాగే శ్రీధరాచార్యులటీక. పూర్వాత్తామసాద్రుద్రస
ర్గాదన్యోయంకుమారసర్గాంతర్భూతః సాత్వికోరుద్రసర్గః త
మిమంశ్రుణ్వితి సంబంధః । ఆలాగే తృతీయస్కంధైకాదశాధ్యా
యము. "ఇత్యాదిష్టస్సగురుణాభగవాన్నీలలోహితః। సత్వాకృతి
స్వభావేన ససర్జాత్మసమాః ప్రజాః।రుద్రాణాంరుద్రసృష్టానాం

సమంతాద్గ్రసతాంజగత్ । నిశమ్యసంఘశో యాథం ప్రజాపతి
త। అలంప్రజాభిఃసృష్టాభి రీదృశీభిస్సురోత్తమ। మయాసహదః
భిర్దిశశ్చతురుభిరుల్బణైః" అని నీలలోహిత రుద్రునికి సత్త్వగు
జెప్పెను. అదిగనుక యిక్కడ నవతరించినక్రోధజనితుడైన
రుద్రుడు తామసుడు. బ్రహ్మప్రార్థనచేతనవతరించి అష్టమూ
దాక్షాయణిని వివాహమైన నీలలోహితరుద్రుడు సాత్త్విక
పరమశివుడైన మహారుద్రుడు త్రిగుణాతీతుడు. అలాగే, శ్రు
"అఘోరేభ్యోథ ఘోరేభ్యో ఘోరఘోరతరేభ్యః" అని అఘో
రేభ్యః అనగా శాంతములైన సాత్త్విక రూపములనుట, ఘో
భ్యః అనగా భయంకరములైన రాజస రూపములనుట, ఘోరే
ఘోరతరేభ్యః, అనగా మిక్కిలి ఉగ్రములైన తామస రూ
ములనుట, ఈలాగె ద్వాదశస్కంధము మార్కండేయః, "నమ
శివాయసత్త్వాయశర్వాయప్రాకృతాయచ । రజోజుషేథ
రాయ నమస్తుభ్యం తమోజుషే । అని, గనుక నయ్యేవే య
ణాభిమానులైన బ్రహ్మ విష్ణు రుద్రులు ముగురున్నగాక న
గోవాడు శివుడని మాండూక్యోప నిషత్తు చెప్పెను. "ఏకాత్మ
త్యయసారం శివంశాంతమద్వైతం చతుర్థం మన్యంతే"
మూర్తిత్రయమునకు కారణమైనశివుడు గుణత్రయాతీతుడ
క తామసుడుకాడు, తదుక్త తత్ప్రతిపాదకాగమ పురాణా
న్నితామసములు గావు, ఇవెకావు సకలశ్రుతి స్మృత్యాదు
ప్రమాణములె, యమస్మృతి, "వేదాః ప్రమాణం స్మృతయః
మాణం ధర్మార్థయుక్తం వచనం ప్రమాణం । యస్యప్రమా
నభవేత్ప్రమాణం కస్తస్యకుర్యాద్వచనం ప్రమాణం" ఋ
న్నమోహశాస్త్రకారులుగారు, విష్ణుపురాణము, సప్తర్ష
ధమనవః ప్రజానాం పతయస్తథా । సదాచారస్య వక్తారః
రశ్చమహాత్మకాః । అనిగనుకనే విజ్ఞానేశ్వర

శ్రౌతస్మార్తవ్యాఖ్యానకారులు యీతామసాదివ్యపదేశమంగీ
కరించి పురాణాదులందు గ్రాహ్యాగ్రాహ్య చింత చేసినవారు
గారు, సకల పురాణాదివచనములున్ను సాధారణముగానే అం
గీకరించినారు, అదిగనుక పురాణాదులకు సాత్త్వికత్వా దివ్యప
దేశమభిమాన మాత్రముగా తెలిసికొనదగినది, అయితే శ్రుత్యా
దివచనములకు పరస్పరవిరోధము ఘటించి నప్పుడు ప్రామాణ్యా
ప్రామాణ్యనిర్ణయ మేలాగున నిర్వహింపవలెనంటే, స్మృతిక
ర్తలే తెలిపినారు, లోకాక్షిస్మృతి, "శ్రుతిస్మృతివిరోధేతుశ్రు
తిరేవగరీయసీ । అవిరోధేసదాకార్యం స్మార్తంవైదికవత్తథా।
స్మృతేర్వేదవిరోధేన పరిత్యాగోవిధీయతే । తథైవలౌకికంవా
క్యంస్మృతిబాధాంపరిత్యజేత్" బృహస్పతిస్మరణ, "వేదాదుపనిబ
ద్ధత్వాత్ప్రామాణ్యం నమనోస్మృతం । మన్వర్థవిపరీతాతుయా
స్మృతిస్సానశస్యతే । యీలాగే పూర్వమీమాంస యందున్ను, "వి
రోధేత్వనపేక్ష్యం స్యాదసతిహ్యనుమానకం । అనంగా శ్రుతి
స్మృతి విరోధము గలుగుచుండగా వక్తృప్రామాణ్యము నపే
క్షించనటువంటి వేదవాక్యము ప్రమాణము, వేదవిరోధము లేకు
న్నట్టాయె నామూలశ్రుత్యనురూపకమైన స్మృతివాక్యముప్ర
మాణమనుట. అదిగాక తామసత్వాది హేతువులు గల్పించి
పురాణములు దూషింపరాదనే చెప్పివున్నది. విష్ణుస్మృతి, పురా
ణంమానవోధర్మస్సాంగో వేదశ్చికిత్సితం । ఆజ్ఞాసిద్ధానిచత్వారిన
హంతవ్యానిహేతుభిః । ఇంతమాత్రమేకాదు, హేతువులుగల్పిం
చిదూషించినందుకు ప్రత్యవాయమున్ను చెప్పివున్నది. మనుస్మృ
తి, యోవమన్యేత తేతూభే హేతుశాస్త్రాశ్రయాద్ద్విజః । సనా

ధుభిర్బహిష్కార్యో నాస్తికో వేదనిందకః । యమః, ప్రత్రై ప్రణీతాని ధర్మశాస్త్రాణి వై పురా । తాన్యేతాని ప్రమాణాని నహంతవ్యాని హేతుభిః । యస్తాని హేతు భిర్హన్యాత్ తమసి మజ్జతి ॥ ... ...

ఇతి, శ్రీమత్సనాతనసాధునాతన వీరశైవపాశుపతగణసంస్మ సౌరభసంవాసితచేతస్సమాహిత శ్రీమదివటూరివీరభద్ర గురుభద్రపాదారవిందవందనానందమకరందబిందుకం దళిత శ్రీమద్గురులింగోద్భవభజనధురీణతాపరిణతా ప్రతిమప్రతిభావైభవధౌరేయబుద్ధిరాజయ్యనప్ర ధానతనూభవపేరయనామధేయసూరిప్రణీ తంబైన, స్వాత్త్విక బ్రహ్మవిద్యావిలాసనిర సనసమాఖ్యగ్రంథంబునందు తామస త్వనిరసనంబను ప్రథమప్రకరణము

స మా ప్త ము.



శ్రీశివాయనమః.

—(*)—

బ్రహ్మత్వసంగ్రహనిరసనము.

శ్రీమంతునాద్యునక్షరు । సోముబరబ్రహ్మనంత శూన్యుని
సృష్టిస్థేమాత్యయవర్తనకే । లీమహితాత్ముందలంతు లింగోద్భ
వు... ... ... (*)

తర్వాత బ్రహ్మత్వప్రతిపాదనముచేసికొన్నారేమనిన ఈలా
గున గుణత్రయవిభేదమాత్రమేనా బ్రహ్మత్వలక్షణమునకు విశేష
ధర్మములుకలవాఅంటే, కలవు. బ్రహ్మప్రతిపాదక సాత్త్వికశా
స్త్రములకు గుణముకలదేకదా తత్ప్రతిపాదితవస్తువేకదా సగుణ
నిర్గుణబ్రహ్మము సగుణప్రతిపాదకమైనప్పుడు సత్వమున్ను నిర్గు
ణప్రతిపాదకమైనప్పుడు హేయగుణరహితశుద్ధసత్వమున్నుగదా
ప్రతిపాద్యము. త్రైగుణ్యవిషయావేదాః । అన్నారుగనుకఅనిన్ని
ఇదిగాక వైదికకర్మాద్యంతములందున్ను వేదాంద్యంతములందున్నే
దేవతప్రతిపాదింపబడుచున్నదో, బ్రహ్మరుద్రాదిచేతనాత్మక జగ
త్సృష్టిస్థితిలయములకు కర్తయెవ్వడో అడడేబ్రహ్మగావలయును.
అందుకు వైదికకర్మానకు మొదలు సంకల్పము దానికి మొదలు,
శ్రీగోవిందగోవింద శ్రీమహావిష్ణోరాజ్ఞయాఅని చెప్పవలయునుగనుక
ను, వేదము, “ అంభస్యపారేభువనస్యమధ్యే ” అనిన్ని, “ శ్రీభ
గవతోమహాపురుషస్య శ్రీమదాదినారాయణస్య అచింత్యామితశ
క్త్యాభ్రామ్యమాణస్యమహాజలౌఘమధ్యేషు” అనిన్ని, ఆతర్వాత

సంధ్య, సంధ్యకు మొదలు, కేశవాయనమః । అని, మృజ్జలంగ
నొకట నూర్ధ్వపుండ్రముధరించి కేశవాదినామములచేత వా
తుదను "కేశవంప్రతిగచ్ఛతి" అని చెప్పవలయునుగనుకను, ఆ కే
నామనిర్వచనము హరివంశమందు, రుద్రవాక్యము ॥ శ్లో ॥
త్రిబ్రహ్మణో నామ ఈశోహంసర్వదేహినాం । ఆవాంతవా
సంభూతౌ తస్మాత్కేశవనామవాన్ । అని, దేవతాధిక్యప
గనుకను ద్రవ్యశుద్ధిచేసేటప్పుడు, అపవిత్రఃపవిత్రోవా ।
పుండరీకాక్షు స్మరణచేయవలెగనుకను, దేహాత్మశుద్ధులు, చే
ప్పుడు "మృజ్జలాభ్యాంకృతంబాహ్యమాంతరంవిష్ణుచింతనాత్"
అన్నారుకనుకను నిత్యకర్మమైన సంధ్య పరబ్రహ్మ వాచక
పరమాటగంటిమే, ఈసంధ్యామధ్యమందున్న గాయత్రిభర్గ
నబట్టి కొందరు రుద్రపరమందురు, అదిగాదువిష్ణుపరమేగనుక
ఔపాసనాద్యశ్వమేధపర్యంతమైన హవ్యకవ్యాదులందుల క
త్వభోక్తృత్వాదులు విష్ణుశేషమేకనుకను, దేవపూజా ప్రస
మందున విష్ణుమూర్తి అయిన సాలగ్రామమే ముఖ్యము గను
అతిథిపూజాసమయమందు "అభ్యాగతస్స్వయంవిష్ణుః" అన
గనుకను, అని, ఇత్యాదిలౌకికసాంకేతికార్వాచీన ప్రస
లందుల విష్ణుప్రశంసాప్రసంగము బ్రహ్మత్వలక్షణముగా
షించికొని, ఇత్యాది సకలవైదిక కర్మానుష్ఠానము విష్ణుప
నుక, విష్ణువే పరబ్రహ్మమని నిర్ణయించికొన్నారు, ఇ
వరసనె ఉత్తరములు చెప్పుచున్నారము. సత్యజ్ఞానానంద
పమై అనిర్వాచ్యపదమై అపరోక్షజ్ఞానలభ్యమైన పరబ్రహ్మ
లక్షణమునకు, అనిత్యములై వ్యావహారికధర్మములైన ల
ర్మాధిపత్యాదులు లక్షణములుగావు. సర్వదేవతాసాధారణ
గనుక, అసాధారణధర్మమైయుండవలెను- లక్షణమనంగాను
దిధర్మములు, విష్ణ్వితరదేవతలందున్నుగలవుగనుక

వలెనంటె- కపీనాం, అని, విద్వాంసులమతమందు విష్ణువు పరబ్రహ్మ మనినిశ్చయమాయెను- బ్రహ్మవాదినోవదంతి। అని, బ్రహ్మవేత్తల మతమందు శివుడు పరబ్రహ్మమని నిర్ణయమాయెను-ఇందులనవక్తృ ప్రామాణ్యబలాబలనిర్ణయమేలాగంటె - విద్వత్సుకృతబుద్ధయః। కృతబుద్ధిషువక్తారోవక్తృషుబ్రహ్మవాదినః। అని, తారతమ్యజ్ఞాపక శ్రుతియందు విద్వాంసులకంటె బ్రహ్మ వేత్తలత్యంతమధికులనిచె ప్పెగనుక విద్యన్నిర్ణయముకంటె బ్రహ్మవిన్నిర్ణయము బలవం తము గనుక శివుడెబ్రహ్మమని నిశ్చయమాయెను-అది గనుకయ్యేవె దోక్తిణపర్వం- శ్లో॥ పార్థేనసహధర్మాత్మాగృణన్ బ్రహ్మసనాతనం। అని, పద్మపురాణపంచమాధ్యాయము- ‹‹యఏకఃశాశ్వతోదేవోబ్ర హ్మవంద్యస్సదాశివః'' అని, భాగవత చతుర్థస్కంధే బ్రహ్మవా క్యం-॥ శ్లో॥ జానేత్వామీశవిశ్వస్య జగతాంయోనిబీజయోః। శక్తేఃశివ స్యచపరంయత్త్వంబ్రహ్మసనాతనం। అని, మరిన్ని అక్కడనె- ఉపవిష్టం దర్భమయ్యాంబృస్యాంబ్రహ్మసనాతనం । అష్టమస్కంధసప్తమా ధ్యాయె‹‹త్వంబ్రహ్మపరమంగుహ్యం'' అని, నవమస్కంధే। రుద్రస్త్వా త్మాశరీరిణాం। అని, విష్ణుపురాణం॥ శ్లో ॥ అర్థనారీనరవపుః ప్రచం డాతిశరీరవాన్। విభవాత్మానమిత్యుక్త్వాతంబ్రహ్మంతర్దధేతతం। అనివున్నవిగనుకఅయితె‹‹నారాయణః పరంబ్రహ్మతత్త్వంనారాయ ణఃపరః'' అనిశ్రుతిన్ని భారతమందు॥ శ్లో॥ పరమంయోమహద్బ్రహ్మ పరమంయఃపరాయణం। అనిన్ని భాగవతము, బ్రహ్మేతిపరమాత్మేతిభ గవానితిశబ్ద్యతె। అనిన్ని, ఇత్యాదిప్రమాణాంతరములచేత విష్ణువెబ్ర హ్మమని నిర్ణయమాయెగదాఅంటె యీశ్రుతివాక్యముముఖ్యవృ త్తిని నిరుపాధికత్వముచేత నారాయణుడు బ్రహ్మమని నిర్దేశింప వచ్చినదిగాదు- మరేమంటె గౌణవృత్తిని బ్రహ్మత్వాదిపరమేశ్వ రధర్మమారోపించి స్తుతిచేసుట, యెటెవలెనంటె, నారాయణఃప రంబ్రహ్మేత్యాది వాక్యములు కూచిరుద్రములోనివి ఆకూచిరుద్ర

ముషడ్విధతాత్పర్యనిర్ణయముచేత శివప్రశంసాపరము అ
వరుసనేతాత్పర్యముపరిశటముచేసేము "అణోరణీయాన్
మహీయ్యానాత్మాగుహాయాంనిహితోస్యజంతోః।తమక్రతుః
వీతశోకోథాతుః ప్రసాదాన్మహిమానమీశం" అని, ఈశశబ్ద
భురీశఃపశుపతిః।అని,నిఘంటువశాత్తుశివునియందు రూఢిగను
పక్రమ వాక్యమందు నుత్పత్తిశిష్టమై శివప్రశంస వుండెను.
హ్యేషరుద్రః।అని,ఉపసంహార వాక్యమందున్ను శివప్రశంస
చెను- ఈలాగున నుపక్రమోపసంహారతాత్పర్యము. శివైకప
మై గనుక తన్మధ్యగతవాక్యములన్ని శివప్రశంసాపరములే
గినవి- విశ్వాధికోరుద్రోమహర్షిః, అనిన్ని, యఃపరస్సమహే
రః।అనిన్ని, ఊర్ధ్వరేతంవిరూపాక్షం। అనిన్ని,ఇత్యాదిప్రచుర
శంసాకథనములున్నవి గనుక నిదిఅభ్యాస తాత్పర్యమనిపించె
ను - ఈవిశ్వాధికాదిలక్షణములు మరొకప్రమాణముచేత ప్ర
ములుగావు గనుక అపూర్వమనిపించికొనును - పరామృత
ముచ్యంతిసర్వేఅనిఫలముచెప్పెను- సహస్రశీరుషందేవం అ
రాయణప్రశంసఅర్థవాదతాత్పర్యమనిపించికొనును "యస్మా
నాపరమస్తికించిత్" అన్నదిఉపపత్తిఅనిపించెను-యీలాగున
గతాత్పర్య నిర్ణయముచేతకూచిరుద్రముశివపరముగనుక
డనితరదేవతాధిక్యప్రసంగముగూడదు అయితె సహస్రశీరు
నేనారాయణప్రశంసే ఉపక్రమవాక్యశిష్టమవును ఈశరుద్రో
లన్నినారాయణపరముగానె వ్యాఖ్యానముచేతురంటె మహి
మీశం అని విశ్వాధికోరుద్రో అని యఃపరస్సమహేశ్వరః।
యీలాగున నన్యసాధారణమైన రుద్రశబ్దాదులుత్పత్తి శిష్టమై
క్రమతాత్పర్యము నరికట్టుకొనియుండగా తర్వాతనుత్పన్న శిష్ట
ననారాయణాదిశబ్దముల కవకాశములేదు యిందుకుదాహరణ
పూర్వమీమాంసయందు ద్వితీయాధ్యాయద్వితీయపాదమం

‘‘గుణాశ్చపూర్వసంయోగేవాక్యయోఃసమత్వాత్’’అని, తప్తేపయ
సిదధ్యాత్తంచయతెనంవైశ్వదేవమమీక్షతివాజిభ్యోవాజినం।అని,
విధించినశ్రుతివిధానమందు సత్పత్తివిశిష్టమైన ఆమిక్షారూపగుణ
ముచేతనుత్పన్నశిష్టమైన వాజినంక్షణగుణానకు బాధచెప్పబడ్డది.
విస్తరముగా నక్కడచూచికొనేది. ఇటువలనే మొదలనున్నమహే
శ్వరునివిడిచి తర్వాతనున్న నారాయణుని కుపక్రమాదితాత్పర్య
ములుగల్పింపగూడదు. అదిగనుకయ్యేవెలందునవర్ణించిన ఉపా
స్యత్వోపాసనాదిధర్మములన్ని మహేశ్వరాధీనములాయెను-యే
లాగంటే, అణోరణీయ్యాన్నే ఉపక్రమణవాక్యమందు - జంతు
మాత్రహృదయమధ్యమందల్లా ఈశశబ్దవాచ్యుడైనపరమాత్మవున్నా
డనిన్ని ఆయనఅనుగ్రహమువలన సకలదుఃఖనిర్ముక్తుడైనవాడౌకుం
చున్నా ఆయననుగనునని తర్వాత, సప్తప్రాణాఃప్రభవంతిఅన్నది
మొదలుకొని పూర్ణంపురుషేణసర్వంఅన్నది తుదగా సృష్ట్యాదిప్ర
వృత్తిధర్మస్వరూపమువర్ణించి తదనంతరమందు, నకర్మణాన
ప్రజయాఅనేవాక్యమందునివృత్తిధర్మప్రశంసకుప్రారంభించితద
నుగుణమైన ఉపాసనచెప్పెను- యీఉపాసనకధికారులెవరంటే
‘‘పరేణనాకంనిహితంగుహాయాంవిభ్రాజదేతద్యతయోవిశంతి’’ అ
ని, యతులనిచెప్పెను-ఈఉపాసనకుఫలమేమంటే, పరామృతాత్పరి
ముచ్యంతిసర్వే।అని, మోక్షముచెప్పెను - ఉపాసింపదగినవస్తువే
దంటే, హృత్పుండరీకంపురమధ్యసగ్గ్స్థం।అనేవాక్యములచేత విర
క్తులైనయతులహృత్కమలమువర్ణించితన్మధ్యభాగమందువెలిగెడి
వస్తువని ఉనికిస్థానముతోగూడాచెప్పెను. ఆవస్తువుపేరేమంటే,
‘‘యోవేదాదౌస్వరఃప్రోక్తో వేదాంతేచప్రతిష్ఠితః’’ అనువాక్యమం
దు, మహేశ్వరుడనిచెప్పెను-ఈలాగింతపర్యంతమున్ను ఉపాసనా
లక్షణమున్నుఉపాస్యుని సాధారణోపాసకులను ఉపాసనాఫల
మున్నేర్పరచి తర్వాత నర్థవాదప్రసంగమందు విశేషోపాసకులను

ముఖ్యసన్నిధానస్థానములున్న కొన్నివర్ణించెను యేమన్న
స్రశీరుషం దేవంఅనేవాక్యమందు మొదల నుపాసక శ్రేష్ఠు
రాయణునిస్తుతించె నేమనిన, నారాయణఃపరంబ్రహ్మతత్వంనా
ణఃపరః। నారాయణఃపరంజ్యోతి రాత్మా నారాయణఃపరః। ఉ
పాస్యుడైనమహేశ్వరునిధర్మములైన, బ్రహ్మత్వాద్యుత్కృ
రోపణచేతస్తుతించి తర్వాత, పద్మకోశ ప్రతీకాశగ్ హృదయ
మ్యధోముఖం అనేవాక్యములచేత నతని హృత్కమలమువ
తన్మధ్యమందు పరమాత్ముడైన మహేశ్వరుడున్నాడని ము
ధానము చెప్పెను. మరిన్నాతర్వాత, "ఆదిత్యోవాఎషఎతన్మ
తపతి" అనే వాక్యమందు ఆదిత్యుని నతనిమండలమును వర్ణి
తన్మధ్యమందు హిరణ్యరూపాది విశిష్టుడైనరుద్రుడున్నా
పెను తర్వాత నీలాసున నుపాస్యుడైన మహేశ్వర శబ్దవా
రూపమెటువంటిదంటె పంచబ్రహ్మ మంత్రములచేత ప
ఋతగ్ంసత్యంపరంబ్రహ్మ పురుషం కృష్ణపింగలం అను వా
దుత్రిలోచనుడైన కృష్ణపింగలరూప విసిష్టుడైన అర్ధనారీ
నిచెప్పెను ఇది కృత్స్నగ్రంథ తాత్పర్యార్థముగనుక
గున మొదటనుంచి తుదదాకాసాంగముగా శివప్రశంసా
ఉపనిషత్తునడుమనుపాసకోత్కర్షపరమైన నారాయణః
హ్మఅని అర్థవాదవాక్యము బ్రహ్మత్వసాధకమైన ప్రమాణ
దు-అయితే ఇకనొకశంక - సహస్రశీరుషం అను వాక్యమే
క్రమమవునంటే నుపసంహారవాక్యగత విరూపాక్షాది శబ్ద
ముగలిగియున్నది- ఇదిగాక పూర్వానువాకోక్తోపాసనా
దులుపయోగించక పోచున్నవి గనుకనదిగూడదు, అయితే నీవు
చినసహస్రశీరుషత్యనువాకమందు-ఆత్మా నారాయణఃపర

నిర్దేశించెగనుక తుదను "పరమాత్మా వ్యవస్థితః|" అని గనుకను హృత్కమలమధ్యమందు నుపాస్యత్వముచేత నధివసించిన పరమాత్మపదవాచ్యుడు నారాయణుడేఅవునంటే నిది కేవలము అపహాస్యాస్పదశంక యేలాగంటే హృదయము నారాయణునిది గనుక తనహృత్కమలాంతర వహ్నిశిఖామధ్యమందు తానేఉండు నంటే తనభుజముమీద తానే యెక్కి గంతులువైచునన్నట్టువలెనే ఉండును గనుక అయితే యీవర్ణించినహృదయము నారాయణునిదైనందు ప్రమాణమేమంటే ప్రకరణవశమయ్యేవే,అన్వయమందుప్రమాణము,పూర్వముయతిప్రకరణమందు జెప్పినహృదయము యతులదైనట్టువలెనున్ను ఆదిత్యప్రకరణమందు వర్ణించిన మండలము ఆదిత్యసంబంధముగా నన్వయించినరీతినిన్ని నారాయణప్రకరణమందున అభేదముగా వర్ణించిన హృదయము నారాయణునిది గాక మరెవరిదగును, దర్శపూర్ణమాస ప్రకరణమందు జెప్పిన "సమిధోయజతి" అనేవాక్యముచేత విహితమైన ప్రయాజలు దర్శపూర్ణమాసాంగముగా నిర్ణయించినట్టువలెను-అదిగనుక నారాయణుడుపాస్యుడుగానేరడు. పాసకుడేసిద్ధము - అయితే నారాయణుడుపాసకుడని యీప్రకరణమందు వాక్యములేనిదే ఉపాసకుడని నిర్ణయించేటందుకు ప్రమాణమేమంటే, వాక్యసామర్థ్యసిద్ధమే ప్రమాణము. యేలాగంటే, నారాయణు డుపాసకుడు గాకుంటే నారాయణహృత్పద్మమధ్యగత వహ్నిశిఖాంతరాళమందు నునికిసంభవింపనేరదుగనుక పూర్వోత్తరవాక్యార్థతాత్పర్యముచేతనయ్యేవేఉపాసకుడనినిశ్చయింపబడెను-ఆలాగే పూర్వమీమాంసకులసంకేతవాక్యం॥"యత్రయత్రతుసందిగ్ధేవాక్యశేషోనవిద్యతే।తత్రసామర్థ్యసిద్ధేనవిందాత్తైనైవనిర్ణయః।యద్దైవవా

కృప్రతిపత్తిహేతుస్తదైవసామర్థ్యమపిశ్రుతీనాం।" అన్నారు
అదిగాక నక్కుడనయ్యేవే "నారాయణఃపరోధ్యేతా" అ
శేషప్రమాణమున్నది. ఋగ్వేదమందు "తవశ్రియమరుతాస
రుద్రయత్తేజనిమచారు చిత్రంపదం యద్విష్ణో రుపమన్యధా
నపాసీగుహ్యంకో నామగోనాం।" అని, విష్ణువు శివలింగపూ
తే, విష్ణుపదమిచ్చెనని చెప్పెగనుక నయితే "ఇతిహాసపు
భ్యాం వేదంసముపబృంహయేత్ । బిభేత్యల్పశ్రుతాద్వేదో
యంప్రతరిష్యతి।" అని, పాద్మోత్తరభాగవచనముగలదుగను
వలెనే సహస్రశీర్షంఅనేవాక్యమునకు నేము వ్యాఖ్యా
నరీతినే పురాణాద్యుపబృంహణమున్ను గలగజెలిపేము.
దగతసూతసంహితయందున, ధ్యానస్వరూపకధనప్రకరణ
సూర్యమండలాంతస్థితమూర్త్యాదిధ్యానలక్షణము లుప
తర్వాత, "అథవాహంహరిస్సాక్షాత్సర్వజ్ఞఃపురుషోత్తమః
స్రశీర్షాపురుషస్సహస్రాక్షస్సహస్రపాత్। విశ్వంనారా
దేవశ్చాక్షరఃపరమఃప్రభుః। ఇతిధ్యాత్వాపునస్తస్యహృదయ
జమధ్యమే।ప్రాణాయామైర్వికసితేపరమేశ్వరమందిరే।అష్ట
దళోపేతెవిద్యాకేసరసంయుతె । జ్ఞాననాళమహాత్కం
వేనప్రబోధితె । విశ్వార్చిషంమహావహ్నిం జ్వలతంవిశ్వ
ఖం।వైశ్వానరంజగద్యోనింశిఖాతన్వినమీశ్వరం।తాపయంతం
దెహమాపాదతలమస్తకం। నివాతదీపవత్తస్మిన్దీపితంహవ్య
నం।నీలతోయదమధ్యస్థాద్విద్యుల్లెఖేవభాస్వరం। నీవారశూ
పంపీతాభాసంవిచింతయేత్ । తస్యవహ్నిశిఖాయాంతుమధ్యే
కారణం।పరమాత్మానమానందంపరమాకాశమీశ్వరం।
త్యంపురుషంకృష్ణపింగలం। ఊర్ధ్వరేతంవిరూ

విశ్వరూపంమహేశ్వరం। నీలగ్రీవంస్వమాత్మానంపశ్యంతంపాపనాశనం। బ్రహ్మవిష్ణుమహేశాద్యై ర్ధ్యేయంధ్యానవివర్జితం। సోహమిత్యాదరేణైవధ్యాయేద్యోగీశ్వరేశ్వరం । అయముక్తోమహామార్గోనిగమాంతైకసంశ్రితః।" అని, అయితేనుపాసకుడైనమాత్రాన నిటువంటిస్తుతిసంభవించునాఅంటే, సజాతీయప్రత్యయప్రవాహీకరణవిజాతీయప్రత్యయతిరస్కరణరూపధ్యాతృధ్యేయవివేకరహితసమాధిలక్షణధ్యానావస్థచేత భావనచేసినయోగి గనకభ్రమర కీటకన్యాయమున తానున్నుపాస్యుడైనశివుడువలెనే పరమాత్మ- పరబ్రహ్మ- పరతత్వము- పరంజ్యోతి - అనబడును. బ్రహ్మవేద బ్రహ్మైవభవతి। అన్నారుగనుక, విష్ణువు యోగిఅయినందుకున్నీశ్వరాంశమైనందుకు న్నీశ్వరోపాసకుడైనందుకున్ను వచనాంతరములుదెలిపేము. గీతలందు విశ్వరూపదర్శనకాలమందు, భగవద్వాక్యము॥ "నహిమాంశక్యసేద్రష్టుమనేనైవస్వచక్షుసా। దివ్యం దదామితేచక్షుః పశ్యమాంయోగమైశ్వరం" ఐశ్వరమనంగానిది, తద్ధితాంతపదమెటువలెనంటే, ఈశ్వరగోచరం। అనే సమాసమందు, శేషే। అని, పాణిని సూత్రవశాత్తుఅణ్ప్రత్యయవిధానముచేత నీశ్వరశబ్దముమీద గోచరార్థమందు, అణ్ప్రత్యయయోగముచేసితే, ఐశ్వరంఅని శబ్దసిప్పత్తిగలిగెగనుక నీశ్వరగోచరమనంగా, నీశ్వరోపాసనాలబ్ధమైనటువంటిదనుట- ఇటువంటియోగము విశ్వరూపమును, పశ్య-చూడుమని, తన ఉపాసకత్వమే తెలుపుటగాబలికెను- మరిన్ని ఆగీతలందే ఊర్ధ్వమాలమనేఅధ్యాయము॥ "తమేవచాద్యంపురుషంప్రపద్యే। యతఃప్రవృత్తిఃప్రసృతాపురాణీ। తానాదిపురుషుడైన రుద్రునిభజింతుననిపలికెను- కూర్మపురాణమందు, నీశ్వరవాక్యము॥ ఏషయోగీశ్వరశ్శార్ఙ్గమమైవాంశోనసంశయః। అని, ద్రోణపర్వం ॥ వ్యాసాశ్వత్థామసంవాదమున వ్యాసవచనము ॥ "తాభ్యాంలింగేర్చితః శంభుస్త్వయాచార్యాం

విశేషతః। '' అని, తాభ్యాంఅనంగా ఆకృష్ణార్జునులకే
నుట అదిగనుక నారాయణఃపరోధ్యాతా । అని, శివఏకో
అనిన్ని శ్రుతులెరేపేర్పాటుచేసినవి అయితే నికనొకచరమ
లదు- తస్యాఃశిఖాయామధ్యేపరమాత్మావ్యవస్థితః।అని,సబ్ర
వఃసహరిస్సేంద్రస్సోక్షరఃపరమస్స్వరాట్ । అనెగనుక బ్ర
హరీంద్రాదులకన్న నిరతమైనదేవతపరమాత్మగావలెగాని
న్నగానేరడనితోస్తున్నదంటే నిది శాస్త్రమార్గము తెలియ
ఈశివశబ్దము బ్రహ్మాద్యధికారిసాహచర్యపరానబట్టి గౌణ
తసంహారకర్తైన కాలరుద్రపరముగాని పరమశివపరముగ
నుక ఈమూచిరుద్రమందు శివుడుపాస్యుడున్ను నారాయణు
సకుడున్ను అని,సమర్థించబడెను ఉపాసకోత్కర్షమ్యో
స్యోత్కర్షగనుక శివప్రకర్షార్థమై నారాయణఃపరంబ్ర
ద్యర్థవాదవాక్యములచేతస్తుతించినారు గనుక యీవాక్య
ష్ణుపరబ్రహ్మత్వనిర్ణయమందు ప్రమాణములుగావు- యిది
తరహస్యవేత్తలైన విద్వాంసులు మాధ్యస్థబుద్ధిచేతనూ హిం
గినది అదిగనుక- హరౌపరస్మిన్ పురుషే।అని, ఉపక్రమించి
హ్మేతిశబ్దోయం భగవత్యేవపద్యతె । అనేగారుడపురాణాది
ములున్ను పూర్వోక్తభారతాదివాక్యములున్ను ఇత్యాదిప్ర
త్యుదాహృతవాక్యములెన్నిగలిగినా నారాయణఃపరంబ్రహ్మే
ర్థవాద శ్రుతిననుసరించిన లక్షణములుగా దెలిసికొనేది-
భూవాచకశ్శబ్దోణశ్చనిర్వృతివాచకః । తయోరైక్యం
హ్మకృష్ణఇత్యభిధియ్యతె,''అనేనామనిర్వచనప్రసంగమన్నె
కమె, అదెటువలెనంటె,శాంతిపర్వమందు నామనిర్వచనా
నుందు భగవద్వాక్యములష్టషష్ఠిశతతమాధ్యాయము(కృ
దనీంక్ర ... వర్ణో ... కృష్ణవర్ణశ్చ

త్తస్మాత్కృష్ణోహమర్జున। అని, తనశరీరం నీలవర్ణముగనుక కృ
ష్ణుడనెనామముగలిగెనని గనుక ఇదిగాక,, బృహత్త్వాద్బృంహణ
త్వాచ్చబ్రహ్మేతిప్రోచ్యతేబుధైః। గుణయోగాద్ధిసత్త్వేతుబ్రహ్మశ
బ్దఃప్రయుజ్యతే। యస్మిన్ ప్రయుజ్యమానేతుగుణయోగఃసుపుష్కలః,
తత్రైవముఖ్యవృత్త్యాయమన్యత్రహ్యుపచారతః। అని, గారుడపురాణ
మందు యెక్కడగుణపూర్తిగలిగియుండు నక్కడముఖ్యవృత్తిచేత
బ్రహ్మశబ్దము ప్రవర్తించును యెక్కడ నిరూపాధికైశ్వర్యాదిగుణ
సామగ్రిచాలదక్కడ నౌపచారికమైన గౌణవృత్తినివర్తించునుఅని,
బ్రహ్మత్వనిర్ణయమునకు, గుణయోగము హేతువుగాజెప్పెను-
ఆహేతులక్షణము శివునియందే నిరుపాధికముగా నుపయోగించి
నది అందుకు గుణసమూహములో శ్రేష్ఠగుణములు,"ఐశ్వర్యస్యస
మగ్రస్య వీర్యస్యయశసఃశ్రియః। జ్ఞానవైరాగ్యయోశ్చైవ షణ్ణాం
భగఇతీరితః" అని భగశబ్దవాచ్యములైన ఐశ్వర్యాదిగుణములారు-
ఇవి నిరూపాధికత్వముచేత శివునందుగలుగుటకు ప్రమాణము॥ శ్వే
తాశ్వతరోపనిషత్తు। తమీశ్వరాణాంపరమంమహేశ్వరం। అని, స
ర్వస్యప్రభుమీశానం। అని, తైత్తిరియ్యాం। యఃపరస్సమహేశ్వరః- అని,
అథర్వశిరస్సు। సర్వైశ్వర్యసంపన్నఃశంభుః। అని, సౌప్తికపర్వమందు
కృష్ణవాక్యము "నూనంసదేవందేవానాం ఈశ్వరేశ్వరమవ్యయం"
అని, శివనిఘంటున- ఈశానః ఈశః ఈశ్వరః మహేశ్వరః। అని,
శివపర్యాయనామములుగానెపఠించినారు యీలాగైశ్వర్య యో
గముచేతనెవ్వరైనానేమి ఈశ్వరులనిపించుకొందురో వారికల్లాశి
వుడెఈశ్వరుడని శ్రుత్యాదులందు విధిమంత్రార్థవాదములచేత ని
ర్ణయమైనది గనుక అణిమాద్యైశ్వర్యగుణప్రవృత్తి తెలుపుడాయె
ను ఇకను "మృగన్నభీమముపహత్తుముగ్రం" అనెశ్రుతిసిద్ధమైన ఉగ్ర
శబ్దముచేతవీర్యగుణముప్రకటమాయెను ఆలాగే భాగవతచతుర్థ
స్కంధము బ్రహ్మవాక్యము "నాహంనయజ్ఞానచయస్యయాయం,

యే దేజో వా జామునయశ్చ సత్వం । విదుః ప్రమాణంబలవీర్య
వా।తస్యాత్మతంత్రశ్చనఉద్విధిత్సేత్।అని,నసన్ నచాసత్ఛి
కేవలః। అని, శ్రుత్యుక్తశివనామముచేత యశోగుణములు తె
డాయెను నిశ్శేషకల్యాణగుణవాదత్వము గనుక ఆలాగే పురా
చనము“అథవా శేషకల్యాణగుణైకఘన ఈశ్వరః । శివఇత్యుచ్య
ద్భిఃశివతత్వార్థవేదిభిః” అదిగనుక కల్యాణగుణాంతర్భూత
నకీర్తిని శివశబ్దము ప్రకటముచేసుననుట - ఆలాగే చతుర్థస్క
ము”యద్వ్యక్షరంనామగిరేరితంన్ఱణాంసకృత్ప్రసంగాదఘ
హాంతితత్।పవిత్రకీర్తింతమలంఘ్యశాసనంభవానహోద్వేష్టి
శివేతరః। అని, పవిత్రకీర్తిఅనంగా నిరుపాధికస్వతస్సిద్ధకీర్తిమ
డనుట రామాయణమందు - శ్రీమతఃశితికంఠస్యకీర్తిం హిమదుః
మా।అని యిక ఋగ్వేదమందు“శ్రేష్ఠజాతస్యరుద్రస్యశ్రియాసి
మ స్తపనాంవజ్రబాహో।అని శ్రీమత్వం చెప్పెను-యిందుకు పబ్ర
ణము॥ శ్రీమతఃసితికంఠస్య అనే రామాయణవాక్యము, యిక
జ్ఞశబ్దము జ్ఞానమును జెప్పుచున్నది - శ్వేతాశ్వతరోపనిషత్తు॥
ధ్యాయమందు రెండోమంత్రము ॥ యేనావృతంసత్యమిదంసర్వ
లకాలోగుణీసర్వవిద్యః।అని, జ్ఞానవైరాగ్యములు కూర్మపు
ము॥ యస్తుయోగంతథామోక్షమిచ్ఛేతజ్ఞానముత్తమం।సోర్థ
దైవ్యవిరూపాక్షం।అని, స్మృతి। ఈశ్వరాదాజ్ఞానమిచ్ఛేత్।
కామారిశబ్దము వైరాగ్యగుణమును చెప్పుచున్నది - అష్టమస
ము॥ విరక్తస్తస్యదృతెపుమాన్।అని, ఈలాగున షాడ్గుణ్యసం
కిన్ని శివునియందే అనన్యసాధారణము గాకలదు-అదిగను శ్వే
మంత్రోపనిషత్తు, ఆరో అధ్యాయము ఆరోమంత్రము॥ధర్మావ
పాపనరంభగేశం।అని- మూడో అధ్యాయమందు పదోమంత్ర
“సర్వాననశిరోగ్రీవః సర్వభూతగుహాశయః సర్వవ్యాపీస
వాన్ తస్మాత్సర్వగతఃశివః” అని భగవత్పూజ్యపాదులవారు మునిశ్రే

చెను- యింతమాత్రమే కాదు- శాంతిదాంత్యాద్యశేషకల్యాణగుణసామగ్రిన్ని శివునందే కలదు ఆలాగే పురాణవచనము॥ శ్లో॥ కల్యాణంసకలంచాస్తి పరమాత్మాశివోయతః। నాస్తియద్యదకల్యాణం। అని, అయితే ఇది పరమైశ్వర్యేఅని - ఇంద్రశబ్దముచేత నింద్రునందున్న, శ్రీపత్యాదిశబ్దములచేత విష్ణువందున్నైశ్వర్యప్రాప్తిగనుపించివున్నదిగదాఅంటే నవునైనాగాని ఆగుణములు వారికి శివోపాసనాలబ్ధములుగానిశివుఃకివలె స్వతస్సిద్ధములుగావు- అందుకుప్రమాణము॥ ఋక్సంహితయందు,"తవశ్రియేమరుతోర్జయంతిరుద్రయత్తేజనిమచారుచిత్రంపదం యద్విష్ణోరుపమన్యథాయి తేనపాశేగుహ్యంనామగోనాం" అని, యిందుకర్థము. హేరుద్ర- చారు।ప్రకాశించున్నటువంటి, చిత్రం।నానారూపములుగలటువంటి, తవ।నీయొక్క, జనిమ।మహాలింగరూపమును మరుతః।దేవతలు, శ్రియే।ఐశ్వర్యముకొరకు, మర్జయంతి। అభిషేకాదిపూజలు సేతురనుట,అని- పూర్వభాగవాక్యముచేత సకలదేవతా సాధారణపూజచెప్పి ఉత్తరవాక్యముచేత విశేషలక్షణము తెలుపుచున్నది. తేన। పూర్వోక్తమైన అయిశ్వర్యార్థమై దేవతలచేత పూజగానే శివలింగముచేతను, ఉపమత్।ఉపసమీపేమాలక్ష్మీఃయస్మిన్ తత్ ఉపమత్ అనంగా సర్వదాఅనపాయి అయిన లక్ష్మిగలిగినటువంటి - యత్।ప్రసిద్ధమైనటువంటి, విష్ణోః।విష్ణువుయొక్క-పదం ఆధిపత్యమును-న్యథాయి-ఉనుపబడెను - ఇదిగారణానబట్టండి గోనాం। వేదములకు, గుహ్యం।రహస్యభూతమైనటువంటినీవు, పాసే।రక్షిస్తున్నావు, అని- ఇందుకితిహాసపురాణోపబృంహణము ॥ బ్రహ్మకైవర్తె॥ "రాధ్రింసమభ్యర్చహిలింగమాద్యా,శిలామయంచారుహరిస్తుభక్త్యా।సుదుర్లభంవైష్ణవమాద్యమగ్ర్యమవాప్తవానేషపరంప

దంమహత్ । పరాశరపురాణం॥ రౌద్రలింగం మహావిష్ణుర్భర్తా
ద్ధశిలామయం। చారుచిత్రంసమభ్యర్చ్యలబ్ధవాన్ పరమంపదం॥
లక్ష్మీఃసమాఖ్యాతామహావిష్ణోస్తువల్లభా । యస్యలింగంసమభ్యా
సంపూజ్యంసర్వచేతనైః॥ బ్రహ్మాసర్వజగత్కర్తాయస్యలింగా
నేనతు। అని, యస్యలింగంసమభ్యర్చ్య మరుతఃసకలాఅపి। ల
తఃశ్రియంప్రాణానాం సపూజ్యాఃసర్వచేతనైః। అని, కాశీఖండ
ము, విష్ణువాక్యము॥ తత్ప్రసాదాదహంచక్రీలక్ష్మీశ స్తత్ప్రసా
త్రిలోకరక్షాసామర్థ్యందత్తం తేనైవశంభునా। అని, సకలదే
అయిశ్వర్యమున్ను శివానుగ్రహలబ్ధమనుట దెలిపితిమే ఇక న
త్వరూపమైన విష్ణువీర్యగుణమున్ను శివప్రసాదలబ్ధమేఅయి
ను, శ్రుతి॥ వాతాద్విష్ణోర్బలమాహురక్షరాద్దీప్తిరుచ్యతే।అ
ర్వగతత్వముచేత వాతశబ్దవాచ్యుడైన శివునివలననె విష్ణువుక
ముగలుగజెప్పెను- ఈలాగే మహాభారత ద్రోణపర్వం॥అశ్వ
మతో వ్యాసవాక్యము॥ శ్లో॥ అక్షమాలాసనాక్లిష్టం జ్యోతిషా
మంనిధిం। రుద్రంనారాయణోదృష్ట్వాసవం దేవిశ్వశంభువం॥
ది,"అస్తోషంత్వాంమమసమ్మాన మిచ్ఛన్విదిత్వైవం సర్వం
వర్య। సుదుర్లభాన్ దేహివరాన్మ మేష్టానభిష్టుతః ప్రతికార్య
మోహః॥" శ్రీభగవానువాచ॥ మత్ప్రసాదాన్మనుష్యేషు దే
ధర్వభోగిషు। అప్రమేయబలాత్మాత్వం నారాయణభవిష్యసి।
త్వాంప్రసహిష్యంతి దేవాసురమహోరగాః। నపిశాచానగ
ర్వానయక్షానచరాక్షసాః। నసుపర్ణా స్తథానాగానవిశ్వేవిశ్వ
నయః। నకశ్చిత్వాంతుదేవోపిసమరేతువిజేష్యతి। నశస్త్రేణనవ
నాగ్నినానవ[illegible]ణనచరణస్థావ

కశ్చిత్తవరుజంకర్తా మత్ప్రసాదాత్కథంచన। ఆయుర్ధైస్సమరంగత్వాభవిష్యతిమమాధికః।ఏవమేతాన్వరాఁల్లబ్ధ్వాపురస్తాద్విద్ధిశౌరిణా।సఏవదేవశ్చరతిమానుషామోహయఙ్జగత్। అని, సౌప్తికపర్వం"ప్రసన్నోహిమహాదేవోదద్యాదమరతామపి।వీర్యంచగిరిశోదద్యాద్యేనేంద్రమపిశాతయేత్।మంత్రోపనిషత్తు॥ యుక్త్వాయమనసాదేవాఙ్ సువర్యతోభియాదివంబృహజ్జ్యోతిఃకరిష్యతః। అని, సకలమైనవారికిన్ని దేవత్వాద్యైశ్వర్యవీర్యాదిగుణములకు శివుడె దాతఅనిచెప్పెను-ఇకవిష్ణువునకులక్ష్మీకీర్తులున్ను శివోపాసనాలబ్ధములైనందుకు చతుర్థస్కంధమందు పృథుచక్రవర్తివాక్యము- శ్లో॥బ్రహ్మణ్యదేవఃపురుషఃపురాతనోనిత్యంహరిర్యచ్చరణాభివందనాత్। అవాపలక్ష్మీమనపాయినీంయశోజగత్పవిత్రంచమహత్తమాగ్రణీః।అని,జ్ఞానంమదీయంక్షిప్రంవైభవిష్యతితవానఘ।అనిన్ని విష్ణువుకుజ్ఞానమున్నుశివానుగ్రహమువలననేకలిగెను అదిగనుక"బృంహతెస్మిఙ్గుణాఇతిబ్రహ్మ"అనెవ్యుత్పత్తి సిద్ధమైనగుణపూర్తిన్నిశివునందెకలిగె గనుకను శివుడేపరబ్రహ్మమాయెగాని నారాయణాదులుగారైరి.అదిగనుకనేభగవద్గీతలందు"కింతద్బ్రహ్మకిమధ్యాత్మంకింకర్మపురుషోత్తమ"అని అర్జునుడడిగితే భగవంతుడు"అక్షరంబ్రహ్మపరమం"అనెగాని"అధియజ్ఞోహమేవ"అన్నటువలెనే"అహమేవపరబ్రహ్మ అని, ఉత్తరమిచ్చినవాడుగాడాయెను ఈలాగున శివుడెపరబ్రహ్మము గనుక ప్రణవముశివునకె వాచకముగాని కడమవారికిగాదు।ఆలాగేశ్రుతి-"యోవేదాదౌస్వరఃప్రోక్తః"అని,ప్రణవశబ్దవాచ్యత్వమునుమహేశ్వరైకనిష్ఠముగాదెలిపెను మరిన్ని- బ్రహ్మశివోమేఅస్తుసదాశివోం। అని,లింగపురాణము- ప్రణవోవాచకస్తస్య శివస్యపరమాత్మనః।ఆదిత్యపురాణము,"వాచకఃప్రణవోయస్యజ్ఞాన

మూర్తైస్సుమహాపతేః। అని, ఈలాగుననే కఠవల్లీమాండూక్య శిరః శిఖాప్రశ్నోపనిషదాదులందు శివైకవాచకముగానె ప్రణ వ్యాఖ్యానము చేయబడిఉన్నది, యిక్కడవిస్తర భయానవ్రాయ తిమి, కావలశినవారక్కడజూచికొనేది, ప్రణవమునకుముఖ్య ని వాచ్యుడుశివుడు, ఇతరులుగౌణవృత్తిని, ఆలాగె సూతసంహి విష్ణ్వాదయోపిదేవాశ్చ రుద్రస్యాప్యన్వయోనతు। కథంచిత్ప స్యార్థో౽భవిష్యంతినముఖ్యతః। అని, యిందుకొకయుక్తిసాధ కొన్నారేమనిన వేదమందు నారాయణాష్టాక్షరికిన్ని విష్ణుషడ న్ని ప్రణవముతోగూడానెముఖ్యవాచకమంత్రమునైయున్నవి ని శ్రీరుద్రములోని శైవపంచాక్షరికివలెను ప్రణవశూన్య యుండలేదు- అదిగనుక ప్రణవమువిష్ణుమంత్రస్థముగనుక విష్ణ మనినిర్ణయించికొన్నారు యీయుక్తిప్రమాణసద్భావము గనుకను కుయుక్తిఅనంబడును- అయినాగాని ప్రత్యుత్తరము ము, ప్రత్యేకమంత్రమైన ప్రణవమును మంత్రపుష్టికి కూర్చుకొ మాత్రానవాప్రణవమా దేవతకధీనముగానేర్చునా? ప్రణవము కమంత్రమైనందుకుఆదిత్యపురాణము॥ శ్లో॥ ప్రణవంశతరుద్రీయ తథాథర్వశిరఃశిఖా। ఏతేషాంమోజపః పుత్రిస్వాధ్యాయ తీతః। అని, సూతసంహిత॥ శ్లో॥ ఓంకారస్సర్వమంత్రాణాముత్త పరికీర్తితః। ఓంకారేణప్లవేనైవసంసారాబ్ధింతరిష్యతి। ఈలాగు సకలోపనిషత్తులందున్నువున్నదిగనుకప్రణవమక్షరత్రయాత్మక పరబ్రహ్మవాచకమైనమంత్రము, ఒకమంత్రముతో నొకమంత్ర గూర్చిజపించు మనివిధించుటల్లాను ప్రాబల్యము చాలనిమంత్ర నకు ప్రబలమైనమంత్రముతోగూర్చితే ముఖ్యత్వము గలుగునా నిఅభిప్రాయముచేతనుగదా, అదిగనుకవ్యవస్థనారాయ

దిమంత్రములు ప్రణవము వినాగా స్వతః ప్రమాణములున్నూ గావు, కేవలము క్తిహేతువులున్నూ గావని తెలియబడెను మానవపురాణం - శ్లో॥ నారాయణాదినామాని విసృజ్యాన్యవిచారతః । జపేద్భవాదినామానిసద్యోముక్తిర్యదిచ్ఛసె। పరాశరపురాణం "నారాయణోహరిర్విష్ణుర్ముకుందః కేశవోచ్యుతః। ఏవమాదీని నామాని నైవతత్త్వపరాణివై। పరతత్త్వోపదేశస్య సన్నిధాపరితా అమీ । శబ్దాః కథంచిద్యోగేన ప్రవర్తంతే నముఖ్యతః । విష్ణునారాయణాద్యైస్తు నామభిస్సకలైరపి। శ్రుతిస్మృతిపురాణోక్తైః నోచ్యతే పరమంపదం । అని, ఈలాగున నారాయణాదినామములున్నూ పరతత్త్వవాచకములు గావు గనుక జప్యములని శ్రుతులందు విధించేటందుకు యోగ్యతగలిగె నిమిత్తమై ప్రణవము గూర్చి-అష్టాక్షరి షడక్షరిన్ని అక్షరపుష్టిన్నర్థపుష్టిన్ని గల్పించుటాయెను- అవయవయోగతాత్పర్యముచూచి నాపరతత్త్వప్రసంగము లేదు ఆలాగె నామనిర్వచనం విష్ణుపురాణం- శ్లో॥ ఆపో నారా ఇతి ప్రోక్తా ఆపో వై నరసూనవః। అయనంతస్యతాః పూర్వం తేన నారాయణస్స్మృతః। అని, "విః పక్షిః ష్ణుగర్తశ్చైవ విష్ణునామ ప్రకీర్తితం। వసుదేవాత్మజస్తస్మా ద్వాసుదేవ ఇతి స్మృతః। శివరహస్యే। విష్ణువాక్యం। దివ్యవర్షసహస్రం తేజతరాత్తస్యధీమతః । అధోద్వారాద్వినిష్క్రాంతో భవామ్యహమధోక్షజః। అదిగనుక యోగరూఢులచేత నారాయణాది నామములు పరతత్త్వ వాచకములు గాని నిమిత్తమై ప్రణవముతో గూర్పబడెను లోకమందు సింహాసనస్థుడైన రాజుముద్రికధరించుకొని పూజ్యుడైనరాజు పురుషుడవలెనుమంత్రిరాజమైన ప్రణవము శిరమందు ధరించుకొనంగా జపయోగ్యతయును శ్రుతివిధానత్వమున్ను నారాయణాదినామములకు సంభ

వించెను-శైవపంచాక్షరిఅయితె ప్రణవము వినాగానయ్యేవే॥పంచాక్ష
రి" అని శ్రుతిపురాణాదులందు ప్రసిద్ధమున్నాయెను "జపే
దినామానిసద్యోముక్తిర్యదిచ్ఛసె" అనె మనువచనాదిప్రమా
నను సద్యోముక్తిహేతువున్నాయెను ఈ పంచాక్షరీసాహ
మునపట్టి సకల రుద్రసూక్తములలోను శ్రీరుద్రము మహా
మనిపించుకొనెను పవిత్రమున్నను పించుకొనెను ఆలాగె శ్రు
వచనం- "యస్మాత్పంజాక్షరీవిద్యాశతరుద్రియమధ్యగా। పా
ర్వపాపానాంరుద్రైకాదశనీతథా" అని, మరిన్ని పంచాక్ష
మము లింగపురాణము॥ ఎకొహంసంస్థితొదేవినద్వితియ్యోశ
ఛిత్। అస్మిన్ వేదాశ్చశాస్త్రాణిమంత్రపంచాక్షరేస్థితాః।
సంహిత। "అనెనసదృశంజప్యంనాస్తినాస్తిశ్రుతౌస్మృతౌ। పం
చాక్షరీవిద్యాసర్వశ్రుతిశిరోగతా। సప్తకోటిమహామంత్రా
భూమావనెకశః। పంచాక్షరేప్రలియ్యంతెపునస్తత్రైవ
తాః। బ్రహ్మోత్తరఖండం। అగస్త్యరామాదిభిరాదృతత్వ
ముష్యమంత్రస్యచవైదికత్వా। త్పరస్యతత్వస్యచవాచకత్వా
శివాయెతిసదాజపధ్వం। అని, యీలాగున సకలశాస్త్రోద్ఘో
దుగనుక విస్తరభీతినివ్రాయము, అదిగనుక ప్రణవమున్ను శైవ
క్షరిన్ని గాయత్రిన్ని త్ర్యంబకమున్ను పరమశివవాచకములు
నొకటినొకటియపేక్షించక స్వతఃప్రమాణములైవర్తించుచు
లాగున శైవమైన ప్రణవము విష్ణుపరమని వర్ణించెగీతాదివాక్య
శ్రుతివిరుద్ధములుగనుక అర్థగుణవాదములుగా డెలుసుకొనే
గనుక వేదాద్యంతములనుచ్చరించే ప్రణవము శివపరముగా
తిమే, ఇక, వేదాక్షరాణియావంతి। అని- సకలవేదములంద
విష్ణువే కీర్త[illegible]మున్ను విరుద్ధమే, యిటువలెనే

శివసంకల్పోపనిషత్తు॥ యోసౌసర్వేషు వేదేషు పఠ్యతే హ్యజ ఈశ్వరః। అకాయో నిర్గుణో హ్యాత్మా తన్మేమనః శివసంకల్పమస్తు। అని, వాసిష్ఠలైంగము ॥ వేదైశ్చ సర్వైరహమేవ వేద్యో అని, కైవల్యోపనిషత్తు॥ వేదైరనేకైరహమేవ వేద్యో వేదాంతకృద్వేదవిదేవచాహం। అని, ఇదిగాక, ఇతి విద్యాతపోయోనిరయోనిర్విష్ణురీడితః। అనేదిన్ని అప్రమాణము శ్రుతివిరుద్ధముగనుక- ఈశానస్సర్వవిద్యానామీశ్వరస్సర్వభూతానాం। అని, గురుభ్యోనమః॥.............. *

గద్య॥ ఇది శ్రీమత్సనాతన నాథు నాతన వీరశైవ పాశుపతగణచరణస్మరణసౌరభ సంవాసితచేతస్సమాహిత శ్రీమదివటూరి. వీరభద్ర గురుభద్రపాదారవిందవందనానంద మకరందబిందుబృందకందళిత శ్రీనుదురులింగోద్భవభజనధురీణతా పరిణతా ప్రతిమప్రతిభా వైభవధౌరేయ, బుద్ధిరాజయ్యన ప్రధానతనూభవ, పేరయనామధేయ ప్రణీతంబైన సాత్త్విక బ్రహ్మవిద్యావిలాసనిరసనాఖ్యగ్రంధసందర్భంబునందు బ్రహ్మత్వప్రతిపాదననిమిత్తసంగ్రహనిరసనంనామ ద్వితీయప్రకరణం॥... ... ...(*)

శ్రీ గురుభ్యోనమః.

సాత్త్విక బ్రహ్మవిద్యావిలాసనిరసనము.

తృ తీ య ప్ర క ర ణ ము.

సృష్టిస్థితిలయకర్తృత్వము.

ఇక సమస్తప్రపంచసర్గస్థితిలయకర్తృత్వము విష్ణ్వధీనమని నిర్ణయించికొని అందుకు వారుదాహరించిన ప్రమాణసామగ్రి నారాయణోపనిషత్తు॥ అథపురుషోహవైనారాయణో కామయత ప్రజాస్సృజేయతి। నారాయణాత్ప్రాణో జాయతే। అని, ఉప

క్రమించి, నారాయణాద్బ్రహ్మాజాయతే, నారాయణాద్రు
యతే। అని, ఏకో నారాయణ ఆసీత్ । నబ్రహ్మానచశంకరః॥
శాంతిపర్వమందలి మోక్షధర్మమందు - ప్రజాపతించరు
హమేవసృజామివై। అని, హరివంశమందు-''క ఇతిబ్రహ్మణో
ఈశోహంసర్వదేహినాం । ఆవాంతవాంగసంభూతౌకే
శవనామవాన్। అని, భాగవతం॥ రుద్రస్త్వత్తోఽభిసంభవః
విష్ణుపురాణము॥ త్వత్తోఽపసంభవోరుద్రః। అని- ఇత్యా
ణవచనములచేత బ్రహ్మరుద్రపూర్వకముగాను. సకలప్ర
న్ను విష్ణువలన నేపుట్టెను- ఇది గాక - లలాటాద్రుద్రోజాయ
మేకురునామకరోదితి। అనే శ్రుతిచేతను బ్రహ్మలలాటమున
దుపుట్టెననిన్ని అతనికి నామకరణవివాహాదికర్మములు చే
నిన్ని విష్ణుపురాణాదులందు విస్తరముగా జెప్పియున్నది
సృష్ట్యాదికర్తృత్వము రుద్రాదులకు లేదనిన్ని నిర్ణయించ
రు- ఇందుకు శ్రుత్యాదిప్రమాణపురస్సరముగా నిరసనము
ము- ఈవ్రాసిన శ్రుత్యాదులు పరస్పరవిరుద్ధములున్న
రవిరుద్ధములున్నగనుక సత్ప్రతిపక్షములనిపించుకొనును
స్స హేతువులుగా వేలాగంటే, నారాయణాద్రుద్రో జా
నిన్నిలలాటాద్రుద్రోజాయతేఅనిన్ని రెండున్ను ఉపనిష
లేక నుకతుల్యన్యాయముచేత విరోధించెను- ఇందుచేత
ము విష్ణువువల్లనా, బ్రహ్మవలననా, లేక యిద్దరివలననున్నా
యాస్పదమాయెగనుక- పరస్పరవిరోధముగలిగియున్న
త్యంతరాదివిరోధమున్ను దెలిపెము- అథర్వశిరస్సు। బ్రహ్మ
ద్రేంద్రాః సంప్రసూయంతే, న కారణం కారణంతు ధ్యే
ర్యసంపన్నః సర్వేశ్వరః శంభురాకాశమధ్యే ధ్యేయః। అని,
పనిషత్తు ''యో దేవానాం ప్రథమం పురస్తాద్విశ్వాధికో రు
షిః॥ హిరణ్యగర్భం పశ్యత జాయమానం స నో దేవః।

త్యాసయానక్తు। యస్మాత్పరంనాపరమస్తికించిత్। యోవైదేవానాం
ప్రభవశ్చోద్భవశ్చవిశ్వాధికోరుద్రోమహర్షిః। హిరణ్యగర్భంజన
యామాసపూర్వం। శివసంకల్పోపనిషత్తు "అండంహిరణ్మయంమధ్యే
సముద్రంప్రథమంబభూవ। అండాద్విష్ణుర్బ్రహ్మా జాత వేదాశ్చతన్మే
మనఃశివసంకల్పమస్తు! అని, ఋగ్వేదము" సోమఃపవతేర్జనితామ
తీనాంజనితా దివోజనితా పృథివ్యాజనితా గ్నేర్జనితాసూర్యస్య
జనితేంద్రస్యజనితాధవిష్ణోః "అని, శ్రుత్యంతరము "విష్ణురుద్ధాపరమ
స్యవిద్వాన్ జాతోబృహన్నభిపాతితృతీయం" మంత్రోపనిషత్తు "శ్రు
ణ్వంతువిశ్వేఅమృతస్య పుత్రాఅయేధామానిదివ్యానితస్థుః। అని,
యాతేరుద్రపితర్మరుతాంసుమ్నమేతు। అని, ఇత్యాదిశ్రుతులుబ
హుళముగాగలవు-ఇంకసంక్షేపించినాము- ఇందుకుపబృంహణము
లుఉమాసంహిత "ఉమయాసహితోదేవస్సోమఇత్యుచ్యతేబుధైః।
సఏవకారణంనాన్యోవిష్ణోరపిచవైశ్రుతిః। మతీనాంచదివఃపృథ్వ్యాఅ
గ్నేస్సూర్యస్యవజ్రిణః। సాక్షాదపిచవిష్ణోర్వైసోమోజనయితేశ్వ
రః। కాళికాఖండె। "ద్యావాపృథివ్యోరింద్రాగ్న్యోర్వియతస్తుయమ
స్యచ। వరుణస్యశశాంకస్యజనితాపరమేశ్వరః।" స్కాందము "మ
దంగస్వేదసంభూతౌబ్రహ్మనారాయణావిమౌ। లైంగ్యము॥ "దక్షి
ణాంగభవోబ్రహ్మావామతశ్చజనార్దనః। ఆదిత్యపురాణం "బ్రహ్మ
విష్ణ్వర్కశక్రాగ్నిజలధర్మపురోగమాః। సురాసురాస్సుప్రసూతా
స్తతఃసర్వేదివౌకసః। బ్రహ్మవిష్ణుసురేశానాంస్రష్టాయఃప్రభురవ్య
యః। అని, భారతద్రోణపర్వమందు, కేశవోరుద్రసంభవః. అనుశాస
నికం। సఏషభగవాన్రుద్రస్సర్వగతత్వాదిరవ్యయః। సోసృజద్దక్షి
ణాదంగాద్బ్రహ్మాణంలోకసంభవం। వామపార్శ్వాత్తదావిష్ణుం
లోకరక్షార్థమీశ్వరం। కాళికాఖండము। విష్ణువాక్యం "జాతోహమ
స్యవామాంగెబ్రహ్మాచైవాస్యదక్షిణె" అని, ఈలాగున వేదోపనిషత్పు
రాణేతిహాసములందు విష్ణుబ్రహ్మాది దేవతలంతా శివునివలననెపుట్ట

నారని ప్రసిద్ధమైయున్నది, అదియథార్థముగనుక య్యోపేరుదు రుద్ర
తలకు తండ్రి అనే రూఢిన్ని శ్రుతులందు కలిగియున్నది. "యాశ్చరు
పితర్మరుతాం సుమ్నమేతు, అని, "యువాదితోస్వవారుద్రఏషాం
రుతాంపిత స్తదహంగృణామి" అని ఈలాగున శ్రుత్యంతరవిరోధ
గలిగియున్నది గనుక నారాయణునివలన రుద్రాదులు పుట్టినా
సాధించిన శ్రుత్యాదివచనములు ప్రమాణములుగావైతెనవి శ్రు
తైనా తాము నిర్ణయించుకొన్న అర్థమందు ప్రమాణములు గా
యెటువలెనంటె శ్రుతులందు నారాయణునివలన రుద్రుడు పు
నన్ని బ్రహ్మలలాటమందు పుట్టెననిన్ని రెండువిధముల పుట్టుక
దుచున్నది, కడమపురాణాది వాక్యములన్ని ఈ రెండు దెరంగుల
తులననుసరించి ప్రతిపాదిస్తున్నవి- యీ రెండు ప్రకారముల పు
లకున్ను నిమిత్తము చెప్పేము, మొదల నారాయణాద్రుద్రోజాయ
అని నారాయణునివలన రుద్రుని పుట్టువుకు నుత్తరము చెప్పేము,
మము సర్వసృష్టికర్త అయిన శివునివలన నారాయణుడు జన్మిం
ర్వాత సర్వసంహారకర్తైన కాలరుద్రుడు పుట్టెగనుక నార
ణాద్రుద్రోజాయతే అనంగా నారాయణుని తర్వాత రు
పుట్టెనని తాత్పర్యము తెలుసుకోదగినది ఆలాగే అనుశాసనీకమ
మపాశ్చాత్త్వత్తథావిష్ణుంలోకరక్షార్థమీశ్వరః। అని హృద
తాకాలరుద్రాఖ్యః అని నారాయణోత్పత్త్యనంతరము రుద్రో
చెప్పెగనుక అటువలెనే విష్ణుపురాణం "కాలాగ్నిరుద్రో
త్వాసర్వలోకహరోహరః"। వామనము, తమోమయస్త దేవా
ముద్భూతస్త్రిలోచనః। అని ఉత్తరరామాయణము, కైలాస
శ్రీమాన్ భవశ్చ కోధసంభవః, అని కాలమహారుద్రులకు భేద
చెప్పెను అది [illegible] రుద్రోజా [illegible] సంగా శివా

సంభూతుడైన కాలరుద్రుడనుట, కాకున్నట్టాయెనా శివునివలననా
రాయణాదులు పుట్టినారని ప్రతిపాదించె ప్రాసుక్తానేక శ్రుతిపు
రాణేతిహాసాదివచనములకప్రామాణ్యమువచ్చును,అయినా విష్ణూ
త్పత్తిన్ని అవతారవశానంటిరా “ఏక మేవాద్వితీయ్యం బ్రహ్మ” అ
న్నట్టుంవలెనె, “ప్రత్యఙ్జన స్తిష్ఠతిసంచుకోచాంత కాలేఏకఏవరుద్రో
నద్వితీయ్యాయతస్థైనబ్రహ్మానవిష్ణుర్న సూర్యోనాగ్నిర్నచంద్రితా
రకాః” అని-జాబాలశాఖయందుసర్వసంహారసమయమునరుద్రుడె
కాని। బ్రహ్మాదులు లేరనిన్ని “నసన్నచాసచ్ఛివ ఏవ కేవలః” అని,
ఎకొహిరుద్రో నద్వితీయ్యాయతస్థుర్యఇమాం లోకానీశతఈశని
భిఃప్రత్యఙ్జన స్తిష్ఠతిసంచుకోచాంత కాలేసంసృజ్య విశ్వాభువనాని
గోప్తా” అని, శ్వేతాశ్వతరమందున్న సృష్టికన్నమునుపు రుద్రు
డొక్కరుడేవున్నాడనిన్ని ఇతరదేవతలాకాలమందు లేరనిన్ని యెరిగిం
చెగనుక విష్ణువంతకన్న పూర్వమందునున్నాడనిన్ని రుద్రునితోస
మానకాలమందు నావిర్భవించెననిన్ని చెప్పగూడదుగనుక రుద్రుని
వలనబుట్టిన విష్ణుజననమువతారమనగూడదు,ఆదివిష్ణువుతామునుపే
వున్నట్టాయెనా రుద్రైకత్వప్రతిపాదకశ్రుతులు దబ్బరైపోవును-అ
యితే, “ఏకోనారాయణఆసీత్ ।నబ్రహ్మానేశానః” అనేసృష్టి పూ
ర్వకాలమందె నారాయణుడొక్కడేవున్నాడనిన్ని బ్రహ్మరుద్రా
దులెవ్వరులేరనిన్ని ఆతర్వాత నతనివలననేపొడమిరనిన్నిపలికెగ
నుక తుల్యబలవిరోధముగలిగెను. “శ్రుత్యోర్విరోధేవికల్పః। అనే
న్యాయముచేత యీవికల్పమునకు కల్పభేదముచేత వ్యవస్థచూడద
గినదని జన్యజనకత్వ తారతమ్యభావానబట్టి అభేదప్రసంగమువచ్చు
గదా,అంటేరాదు,ఎటువలెనంటే, “యదాతమ స్తంనదివానరా
త్రిర్నసన్నచాసచ్ఛివఏవకేవలః” అని, ఏకఏవరుద్రోభయప్రపం

చతూన్యకాలమందు, "శివఏవ కేవలః" అని-శివునికొక్కరుని కేసద్భావము దెలిపి ఏవకారముచేత నితరవ్యవచ్ఛేదము దెలిపెగనుక, "స దేవసౌమ్యేదమగ్రఆసీత్" అన్నట్టువలెనే, సదసదాత్మకమైన ప్రాకృతాప్రాకృతసూక్ష్మస్థూలసృష్టులకన్నమును పేకలిగియుండెగనుక శివుడేపరమకారణముగానికడమదేవతలుగారు, ఆలాగుననే "యః కారణానినిఖిలాని" అని- "కారణంతుధ్యేయఃశంభుః" అని- ఉపనిషద్వాక్యప్రమాణముననుపరమకారణమైనశివుడు బ్రహ్మనారాయణాదులవలనబుట్టెననుట, రుద్రావతారముగాని పరమశివపరము గాదు శివునివలన విష్ణువుపుట్టుట ఆదివిష్ణుపరముగాని అవతారపరముగాదు-అటువలెనే విష్ణుపురాణమందు శివుడుకారణమున్ను విష్ణువుకార్యమున్నని వున్నది. "తతస్తత్పరమంబ్రహ్మపరమాత్మాజగన్మయః। సర్వగఃసర్వభూతేశఃసర్వాత్మాపరమేశ్వరః। ప్రధానపురుషంచాపిప్రవిశ్యాత్మేచ్ఛయాహరః। క్షోభయామాససంప్రాప్తే సర్గకాలేవ్యయావ్యయే" అని, మరిన్ని హరిహరులకు జన్యజనకభావమున్నుకనిపించెను "యథాసన్నిధిమాత్రేణగంధఃక్షోభాయజాయతే। మనసానోపకర్తృత్వాత్తదాసౌపరమేశ్వరః। సఏవక్షోభకోబ్రహ్మన్ క్షోభ్యశ్చపురుషోత్తమః। ససంకోచవికాసాభ్యాం ప్రధానత్వేపిచస్థితః" అని-ఇక్కడ గంధదృష్టాంతముచేతపరమేశ్వరుడునిర్వికారుడైన క్షోభకుడన్ని పురుషోత్తముడుసంకోచవికాసాదివికారధాతువున క్షోభ్యుడన్ని విరుద్ధధర్మము న భేదము తెలిపెగనుక, పరమేశ్వరపురుషోత్తమశబ్దవాచకుడొక్కడేఅనిఅభేదవ్యాఖ్యానముకూడదు-ఆలాగే భాగవతము॥ "బ్రహ్మాదయోయత్కృతసేతుపాలాయత్కారణంవిశ్వమిదంహిమాయా" అని, అష్టమస్కంధసప్తమాధ్యాయము ॥ "త్వమేవసర్వజగతఈశ్వరోబంధమోక్షయోః। తంత్వామనుచరంతిసకలాఃప్రపన్నార్తిహరంగురుం। గుణ

మయ్యాస్స్వశక్త్యాచసృష్టిస్థిత్యంతయావిభో। తత్సేయయాసదృక్ఛా మ్నాఃబ్రహ్మవిష్ణుశివాభిదం'' అని, భారతం॥ సఏషరుద్రభక్తశ్చ కేశ వోరుద్రసంభవః । అని- శివుడే పరమకారణమనెగనుక మొదల శివుడు సృష్టినిర్మాణముచేసేటప్పుడు సూక్ష్మభూతసృష్టినిర్మించిన తర్వాత త్రిమూర్తిసర్గమందు నారాయణునిబుట్టించినప్పుడు కాలరుద్రునిబుట్టించె నాలాగే శ్రుతియందు సృష్టిక్రమమునుచె ప్పెను- ''బ్రహ్మవిష్ణురుదేంద్రాః సంప్రసూయంతె'' అని పుట్టువ రుసచెప్పెను- అదిగనుక నారాయణాద్రుద్రో జాయతె। అన్నం దుక విరుద్ధముగానే వ్యాఖ్యానముచేసికొనేది - అదెక్కడిమాట నగూడదు- ''ఆపోనారా ఇతిప్రోక్తా ఆపోవైనరసూనవః । అయనంత స్యతాఃపూర్వం తెననారాయణస్మృతః'' అని- నారాయణశబ్దనిర్వ చనముచేత విష్ణుపురాణవాక్యం- ఉదకసృష్టిగడవపూర్వము నారా యణకర్తృకమైనసృష్టికలగజెప్పదాయెను-అటువలెనే హరివంశ మందున్నా॥ శ్లో॥ విష్ణుస్స్వయంభూర్భగవాన్ సిసృక్షుర్వివిధాప్రజాః। అపఏవససర్జాదౌ తాసువీర్యమపాసృజత్ ।అని-విష్ణుకర్తృకమైన సృష్టికి మొదలుదకసృష్టి అని తెలుపెగనుక అప్రాకృతమైన సూక్ష్మ సృష్టికికర్త నారాయణవ్యతిరిక్తమైన దేవత కలగవలయునుగనుక యీప్రకారమునను ప్రాగుక్తశ్వేతాశ్వతరాథర్వశిరశ్శిఖాద్యుపని షత్తులజెప్పినరీతిని శివునివలననే సూక్ష్మసృష్టిన్ని విష్ణ్వాదిమూ ర్తిత్రియసృష్టిన్ని నిర్మింపబడెనని తెలిసికొనేది. ''ఏకోహవైనారా యణఆసీత్'' అనేవాక్యమునకు సూక్ష్మసృష్ట్యనంతరమందు దేవా దిస్థూలసృష్టికంటె పూర్వమందు నారాయణుడొక్కడు దేవుండె నని తాత్పర్యము...

శేషము జెప్పెదము. నారాయణాద్రుద్రోజాయతె। అనంగా నారాయణునివలన శివజ్వరముపుట్టెనని శ్రుత్యంతర విరోధపరిహారము చేసుకోదగినది- నారాయణునివలన శీతజ్వరమున్ను రుద్రునివలన నుష్ణజ్వరమున్ను జన్మించెనని భాగవత దశమోత్తరభాగమందు-ద్విషష్ఠితమాధ్యాయము॥ శ్లో॥ అథ నారాయణో దేవ స్తందృష్ట్వా వ్యసృజజ్జ్వరం। మహేశ్వరో వైష్ణవశ్చ యుయుధాతె జ్వరౌ ప్రభో॥ ఇక అయితే జ్వరముపేరు రుద్రుడని ప్రయోగములుకలవా అంటే శ్రుతి॥ రుద్రఃఖలువై వాస్తోష్పతిర్యదహుంత్వా వాస్తోష్పతియం ప్రయాయా రుద్రఏనంభూత్వాగ్ని రనూత్థాయహన్యాత్। ఇం దుకర్థము-నమోరుద్రాయవాస్తోష్పతయె। అని, శ్రుత్యంతరనిర్దేశమున వాస్తోష్పతిఅనంగా రుద్రుడనుట గనుక వాస్తోష్పతియః రుద్రసంబంధమైన గార్హపత్యాగ్ని, యదహుత్వా - యేదిగ్ర‌ఃహానమైనా నేమి వేల్వక యెవడైనా, ప్రయాత్ - దేశాంతరముపోవునో, ఏనం- అవిన్ని, అగ్నిః-గార్హపత్యాగ్ని, రుద్రో భూత్వా జ్వరరూపమై, అనుద్ధాయ-వ్యాపించితపింపచేయుననుట, హన్యాత్ చంపును అని, ఇదిగాక నారాయణాద్రుద్రోజాయతె అనంగా ఏకాదశేంద్రియములుగాని ఏకాదశరుద్రులుగాని పుట్టినారని అర్థము చెప్పుకోదగినది ఆలాగే నీనారాయణోపనిషత్తుకు శంకరాచార్యులు చేసినటీకయందు- రుద్రాః ఏకాదశేంద్రియాణి అపరేణచ ఏకాదశదేవగణరూపాః। అని ఉన్నది అదిగనుక నారాయణునివలన శివుడు పుట్టెనని ప్రసంగము నిరసింపబడెను ఇక బ్రహ్మలలాటోత్పత్తినిరసనము విస్తరించేము, ‹‹హిరణ్యగర్భః ప్రజాపతౌహారఆసీత్›› అని ఆరణ్యాలందు-అథతస్య భ్రువోరంతరాళాత్తమాత్మా రుద్రః ప్రాదురభవత్ ‹‹అని ఇత్యాది

మాణబాహుళ్యముచేత బ్రహ్మదేవునిలలాటమందు రుద్రుడు పుట్టు టసిద్ధమని పూర్వపక్షినిర్ణయము, ఇది పదవాక్యప్రమాణపారీణ త్వములేని ముష్కరనిర్ణయము అదెటువలెనంటె, వాక్యాంత రవిరోధపరిహారసామర్థ్యములేదుగనుక, విరోధవాక్యము లేదం టెతైత్తిరియ్యకశ్రుతి "యోదేవానాంప్రథమంపరస్తాద్విశ్వాధియో రుద్రోమహర్షిః హిరణ్యగర్భంపశ్యతజాయమానగ్ సనోదేవః శుభయాస్మృత్యాస్సంయునక్తు" ఆలాగె శ్వేతాశ్వతరము "యోదే వానాంప్రభవశ్చోద్భవశ్చవిశ్వాధికోరుద్రోమహర్షిః। హిరణ్యగ ర్భంజనయామాసపూర్వం। అని యోబ్రహ్మాణంవిదధాతిపూర్వం యోవైవేదాంశ్చప్రహిణోతితస్మై" అనిబ్రహ్మవిష్ణురుద్రేంద్రాస్సం ప్రసూయంతె అని ఈలాగునశివునివల్ల బ్రహ్మజన్మించెననిప్రమాణ వచన ప్రాచుర్యముగలదు గనుక నిందుకువిరోధించినబ్రహ్మలలా టోత్పత్తిప్రతిపాదకవాక్యములు "విరోధెగుణవాదస్యాత్" అనెల క్షణముచేత నర్థవాదవాక్యములాయె గనుక ప్రమాణములుగ్గా వు, యేలాగంటె, బ్రహ్మదేవునిలలాటమందు శివుడవతరించుటకొ కనిమిత్తముగలదు, మొదలసృష్ట్యున్ముఖుడైన పరమేశ్వరునివలనచ రాచరాత్మకమైన ప్రపంచసృష్టినిమిత్తమైపుట్టిన బ్రహ్మదేవుడుఅ నేకకాలమువిచారించి సృష్టినిర్మాణకౌశలముచాలక తనజనకుడై న శివునిగూర్చితపస్సుచేయగా మెచ్చిప్రత్యక్షమైతేనోస్వామీ నీ వునాకు కుమారుడవైజన్మించుము, లేదా నీకుసమానుడైన కుమారు నినైనాదయచేసి తెవిశ్వనిర్మాణము చేసేననివరము వేడుకొంటె నా లాగుననెభక్తవత్సలుడైనస్వామి గనుక ఆయనగోరినవరమున క నుగుణముగానతడు ధ్యానముచేసి భ్రూమధ్యస్థానమున సన్నిహి తుడైయుంచుటజేస్సె, అక్కడనుంచి శిశువైఅవతరించి రోదనము ఖబాలచేష్టలుచేసి వరదాన పాలనార్థమై పుత్రత్వరూఢిదప్ప కుండా నామకరణము అంగీకరించి నటించిన నటనగలదుగనుక ని

దిఆరోపించి బ్రహ్మవలన రుద్రుడు పుట్టెనని సామాన్యముగా బ్రి
కటఅర్థవాదత్వమందు ప్రమాణమనియెరింగేది, అయితే బ్రహ్మ
లాటోత్పత్తి రుద్రునికి స్వతంత్రమైనందుకున్ను వరదాన పా
నార్థమైనందుకున్ను నిస్సందేహముగాను పబృంహక వాక్యము
లచేత తెలిపేము, ఆదిత్యపురాణపంచవింశత్యధ్యాయము బ్రహ్మవా
క్యము-“త్వామేవపుత్రమిచ్ఛామిత్వయాహిసదృశంసుతం। త్వన్మా
యా మోహితశ్శంభోనవేద్మిత్వాంపరంశివం” ఈశ్వరవచనము
“అహమంశేనభవితాపుత్రస్తవపితామహ।జ్ఞానమదియ్యాంశిష్యః
వైభవిష్యతితవానఘ। ఎషయోగీశ్వరశ్శార్ఙ్గీ మమైవాంశోనసం
యః। సహాయస్త్వేనభవితామమహాదేశాత్తవానఘ। శ్రీవిష్ణుపురా
ముప్రథమాంశాష్టమాధ్యాయము, “రుద్రసర్గంప్రవక్ష్యామి తన్మే
నిగదతశ్శృణు। కల్పాదావాత్మనస్తుల్యం సుతంప్రధ్యాయతస్తతః
ప్రాదురాసీత్ప్రభోరంకేకుమారోనీలలోహితః। రురోదసుస్వ
నంసోథద్రవంకృద్విజసత్తమ। కింకరోషితతం బ్రహ్మారోదంతం
త్యభాషత। నామదేహీతితంసోథప్రత్యువాచప్రజాపతిం। రు
ద్రస్త్వందేవనామ్నాసీతి॥ స్కాందం॥ శ్లో॥ తవస్తతావ
మంనకించిత్ప్రత్యపద్యత। గతెబహుతిథౌకాలే సమభూ
ఛమూర్ధితః। ప్రాణాత్మకస్సముద్భూతొలలాటెబ్రహ్మణోహర
ని, ప్రదేశాంతరె-నృసింహునిగూర్చి వీరభద్రవచనము॥శ్లో॥లలా
చింతయేద్బ్రహ్మతపస్యుగ్రవ్యవస్థితః। తల్లలాటాదభూచ్ఛంభుః
ష్టేర్ధంతన్నదూషితం, అదిగనుక సామాన్యవచనములకున్ని
దానప్రతిపాదకవిశేషవచనార్థమేచూచికొనేది“పదపాంసు
యాపమనక్తి”అనేవాక్యశేషముచేతనిర్ణయించినట్టువలెనే, అ
డిమాటంటే॥శ్లో॥ ఇత్యభిధ్యాయతొనాసా వివరాత్సహసా
వరాహతొకోనిరగాదంగుష్ఠపరిమాణతః।అనేభాగవతకథనము
తవిష్ణువున్ను బ్రహ్మకుబుట్టినవాడగును- అయితే బ్రహ్మ రుద్రు
జన్మించినదిన్ని అవతారపరమేఅవునంటే, వాక్యశేషప్రసంగ

లేదుగనుక సందేహింపగూడదు అయితే బ్రహ్మరుద్రునికి బుట్టినట్ల యితే నారాయణనాభికమలమందు బుట్టెననెడివాక్య విరోధము ప్రాప్తమగునని శంకగలదుగదా, అంటె నది అవాంతర జన్మప్ర సంగముగాని ఆది జననముగాదు "నారాయణాద్బ్రహ్మాజాయతే" ఇత్యాదివాక్యములు సామాన్యములుగనుక ప్రవేశనిర్గమనమాత్ర కథనములయినావిశేషవాక్యార్థముతో నైకకంఠ్యముచేసికొనేది, యేలాగంటె నాదిసృష్టియందు పరమశివునివలన బుట్టినత్రిమూ ర్తులున్నొకానొకకల్పమందువిష్ణుగర్భమునబ్రహ్మయును బ్రహ్మ గర్భమునవిష్ణువున్నుప్రవేశించి సంచరించి తిరుగా బయలువెల్లి వ త్తురుగనుక నీలక్షణమారోపించి విష్ణుస్తుతిప్రకరణమందు బ్రహ్మకు జనకుడు అనిన్ని బ్రహ్మస్తుతిప్రకరణమందు విష్ణువునకుజనకుడనిన్ని వ్యవహరించుటఅర్థవాదలక్షణముగాని స్వాభావికముగాదు ఆలా గెఉత్తరరామాయణము రామవాక్యము "విష్ణౌసుప్తే తదా బ్రహ్మావి వేశజఠరంతతః । బహూనితత్రతుజ్ఞాత్వామహాయోగీ సమావి శత్ । నాభ్యాంవిష్ణోస్సముద్భూతంపద్మంహైమంవిభూషితం।సతు నిర్గత్యవైబ్రహ్మా ఆవిర్భూత్వామహాప్రభుః । సిసృక్షుఃపృథి వీంవాయుంపర్వతాన్సమహీరుహాన్"అని, దృష్ట్వాస్వయంభువా ముక్తోరావోవైవికృతస్తదా । తేనశబ్దేనసంప్రాప్తౌహరౌవైహరి ణాసహ। అథచక్రప్రహారేణసాధితౌమధుకైటభౌ। అని, అయితే నీరామాయణమందే - ఏకార్ణవేశయానోహంత్వంవై పూర్వమజి జ్ఞనః।పద్మేదివ్యార్కసంకాశేనాభ్యాముత్పాద్యమామపి।అని, జన్మ మాత్రప్రతిపాదకబ్రహ్మవచననిరోధముకలదుగదాఅంటే నవిస్తు తిప్రకరణస్థలములు, బ్రహ్మ విష్ణువునుస్తుతించినాడుగనుక ప్రవేశ నిర్గమాదికథనముచేయక సాధారణముగా నీనాభికమలమందు నన్నుపుట్టించితివని ఉత్కర్షకల్పించెగనుక అర్థవాద-"విష్ణౌ సుప్తే" అనే రామవాక్యమైతే ధర్మోపదేశప్రకరణస్థమగునుకనుప్ర

వేశనిర్గమనపూర్వోత్తరకథసవిస్తరముగనుక నుయథార్థము, వా
ల్మీకిప్రోక్తముగనుక, మోహకత్వాదులుగల్పింపగూడదు- యింతే
కే, మరిన్ని పురాణాంతరసంవాదము తెలిపేము- వామనపురాణ
ము॥ "సహస్రశీర్షః పురుషః పునర్బ్రహ్మాణమబ్రవీత్ । విధే
మపిమద్దేహం ప్రవిశ్యసువిలోకయ । చరాచరాత్మకాన్ లోకాన్
సదేవాసురమానుషాన్ । తతో విరించిర్భగవాన్ జఠరంకౌ
లాపతేః । ప్రవిశ్యసకలాన్ లోకాన్ దృష్ట్వాభూద్విస్మితో విధిః
నాపశ్యన్నిర్గమద్వారంపిహితంచక్రపాణినా। తతో సౌ నాభిపద్మ
స్యనాళమార్గమభిందత। నిర్గతస్తేనమార్గేణ బ్రహ్మబ్రహ్మ
ధాంవరః । అని, యీలాగు నారాయణునివలన బ్రహ్మకు
ట, ప్రవేశనిర్గమనరూపమున్ను అవాంతర సృష్టివిషయమున్ను
గాని స్వాభావికలక్షణముగాదు అదెక్కడ మాటంటే బ్రహ్మగర్భ
ముచొచ్చి వెడలినవిష్ణువున్ను బ్రహ్మవలన బుట్టినవాడే అవును
అందుకు కూర్మపురాణం "ప్రవిష్టో బ్రహ్మణోదేహం హరి
త్రదదర్శసః । విస్మితః కమలాకాంతో నిర్జగామవిధేర్ము
త్" అని, పురాణాంతరము దివ్యవర్షసహస్రాంతె జఠరాత్రి
ధీమతః । అథో ద్వారాణి నిష్క్రాంతో భవామ్యహమధోక్ష
అనిన్ని, అదిగనుక మొదలశివునివలన పుట్టినబ్రహ్మాదులు కల్పా
దులందు నొకరివలననొకరు నిమిత్తాంతరముల పుట్టుగగల్పించు
కొని వ్యవహరింతురు అందుచేత బ్రహ్మకొడుకు విష్ణువనిన్ని విష్ణు
కొడుకు బ్రహ్మఅనిన్ని వీరిద్దరివలనరుద్రుడుపుట్టెననిన్ని ఆయాశా
ప్రకరణముల శ్రుత్యాదులందును దాహరింపబడు గనుక నవి ప్ర
మాణములుచేసికొని మతాభిమానముచేత దమకుదారిపడ్డట్టు
ణా యించుక ఆటుకు, అదితాత్పర్యార్థమనకు జెరదు, యిక

నేముదాహరించిన శ్రుత్యాదివాక్యతాత్పర్యానబట్టి బ్రహ్మకురుదుడుపుట్టుట భక్తపరాధీనత్వముచేత శిలాదునకు నందికేశ్వరుడున్ను అనసూయకు దూర్వాసుడున్నుపుట్టినట్టు వరదానపాలన నిమిత్తము ప్రాదుర్భవించిన రుద్రావతారముగా దెలుసుకొనేది, అదిన్ని స్వాతంత్ర్యమున నావిర్భవించుటగాని యితర దేవతావతారములవలెను జన్యజనకభావముచేత పారతంత్ర్యమున్ను గర్భజననమున్ను లేదు । ఆలాగున నె।శ్రుతియందు । లలాటాదుద్రోజాయతె । అని।రుద్రుడుపుట్టెనని స్వాతంత్ర్యముప్రకటమాయెను । నామకరణాదికమున్ను రుద్రానుజ్ఞనయ్యెవె చేసుట। శ్రుతి। నామమెకురు-నామాకరోత్ । అని। ఈలాగె విష్ణుపురాణము॥ శ్లో॥ భ్రుకుటీకుటిలాత్తస్యలలాటాత్క్రోధదీపితాత్ । సముత్పన్నస్తథారుద్రోమధ్యాహ్నార్కసమప్రభః । అర్ధనారీనరవపుఃప్రచండాతిశరీరవాన్ । విభజాత్మానమిత్యుక్త్వాతం బ్రహ్మాంతర్దధావతః।తథోక్తోసౌద్విధా స్త్రీత్వం పురుషత్వంతథాకరొత్ । అని। సముత్పన్నః పుట్టెననికర్తరి క్త ప్రత్యయముగా దెలిసేది।ఆతర్వాతనె ఆవిష్ణుపురాణమందె॥ శ్లో॥ ప్రాదురాసీత్ప్రభోరంకెకుమారోనీలలోహితః । అని, స్వతంత్రావిర్భావము చేసెగనక। బ్రహ్మాదులజన్మమైతె పారతంత్ర్యమె తెలుపుచున్నది ''బ్రహ్మవిష్ణురుద్రేంద్రాస్సంప్రసూయంతె'' అని।ఆలాగె భారతం॥ శ్లో॥ సొసృజద్దక్షిణాదంగాద్బ్రహ్మాణంలోకసంభవం।వామపార్శ్వాత్తథావిష్ణుంలోకరక్షార్థమీశ్వరః । అని।పుట్టింపబడిరనిన్ని పుట్టించెననిన్ని। అదిగనక ''యస్సర్వాన్ సంభక్షు స్సంభక్షయతి అజస్సంసృజతివారయతివాతస్మాదుచ్యతెమహేశ్వరః'' అని ''మత్తస్సర్వంప్రవర్తతె'' అనిన్ని।విశ్వంభూతం భువనంచిత్రం బహుధాజాతంజాయమానంచయత్ । సర్వోహ్యేషరుద్ర ఇత్యాద్యనేకపూర్వోదాహృతశ్రుతివచనసిద్ధమునను మహత్త్వ పుట్టిన్ని బ్రహ్మవిష్ణువులాది ప్ర

థానదేవతాసృష్టిన్ని ఆదికారణమైన రుద్రునివలననవును।అవాం
తరసృష్టిస్థితులను బ్రహ్మవిష్ణువులు శివాజ్ఞాపారవశ్యముచేత చే
తురని తెలుసుకోనేది। ఆలాగున జైమినివాక్యము వేదపాద స్తవమం
దు॥ శ్లో॥తన్నమామిమహాదేవంయన్నియోగాదిదంజగత్।కల్పా
దౌభగవాన్ ధాతాయథాపూర్వమకల్పయత్। మహాసురని
తారంవరంతమహామానతః । యదాజ్ఞయాజగత్సర్వం వ్యా
నారాయణస్థితః। అని,ఆలాగె। భాగవతము । బ్రహ్మదయో
త్రకతుసేతుపాలాః । అని।బ్రహ్మదేవునివలన రుద్రజనన
తారమైనందుకు భాగవతమునందు నొకజ్ఞాపకముగలదు। చె
నిన। దక్షాధ్వరసంహారానంతరమందు దక్షిణామూర్తిరూప
నున్న రుద్రునిసన్నిధానమునకు బ్రహ్మదేవుడువచ్చితె విష్ణువు
పాదులకుంవలెనె బ్రహ్మకురుద్రుడు వందనముచేసెననిపలికె
లాగెచతుర్థస్కంధం॥ శ్లో॥ సలోకపాలామునయోమునీనా
ద్యంమునిం ప్రాంజలయఃప్రణేముః।సతూపలాభ్యాగతమాత్మయో
నింసురాసురె శైరభివందితాంఘ్రిః । తస్మైసచక్రెశిరసాభి
నంఅహాన్ త్తమఃకస్యయదైవవిష్ణుః।అని, యిక శ్వేతాశ్వతరో
షత్తు- రుద్రునికి జన్మములేదు పుట్టించేవాడులేడనిచెప్పెను-
స్యకశ్చిత్పతిరస్తిలోకేనచెశితానైవచతస్యలింగం । సకారణం
కరణాధిపాధిపానతస్యకశ్చిజ్జనితానచాధిపః । అని, అజంధ్రు
ర్వతత్త్వైర్విశుద్ధం । అనిన్ని మరిన్ని,,అజాతఇత్యేవంకశ్చిద్భీరు
పద్యతెరుద్రయత్తెదక్షిణంముఖం తెనమాంపాహినిత్యం ఉప
హంణం । అజాతమిమమేవెకంమత్వాజన్మనిభీరవః । రుద్రస్యా
ప్రపద్యంతె రక్షార్థందక్షిణంముఖం। అని,

ఇట్లు, సాత్త్వికబ్రహ్మవిద్యావిలాసనిరసనమందు రుద్రోత్పత్తి
ప్రకరణంబన్నది తృతీయప్రకరణము.

శ్రీకృదనశ్వరవపుర। ప్రాకృతబహులావతారుబ్రహ్మేచ్యుత ముఖ్యైకామరరాసనకే। లీకలితాత్మనిభజింతు। లింగోద్భవునిన్॥

రుద్రునికి జరామరణాదులున్నుగలవు కాలమృత్యువుగాక నకాలమృత్యువులేపెక్కుగలవు - అందుకు ప్రమాణము యజుర్వేదారుణప్రథమప్రశ్నమందు, తస్యేంద్రోవజ్రిరూపేణ । ధనుర్జ్యామచ్ఛినత్స్వయం। రుద్రస్యైవధనురార్త్నిః । శిరఉత్పిపేష। సప్రవర్గ్యోఽభవత్ । తస్మాత్సప్రవర్గ్యేణయజ్ఞేనయజతె। రుద్రస్యసశిరఃప్రతిదధాతి। అని, బ్రహ్మపురాణం॥ రుద్రాణిగూడిరుద్రుడు॥

శ్లో॥ ఇంద్రేణవజ్రిరూపేణఛిన్నంమమశిరోభవత్। యజ్ఞెయోగాత్ప్రవర్గ్యేణవనాతత్పూర్వవత్కృతం। ఆత్మనోబలిదానేచదర్శనేపిప్రమాదతః। యజమానస్యశుధ్యర్థం ప్రాయశ్చిత్తంవిధీయతె । అని, ఉత్తరకూర్మపురాణమందు, శరభమునుగూర్చి నరసింహుడు॥

శ్లో॥ రక్షితుంనైవశక్నోమిస్వాత్మానమపిశంకర । యుద్ధేకింజేష్యసెత్వంమాంధర్మస్తైకధ్యతెమయా। యదామద్భక్తశక్రస్యయజ్ఞోపివికృతస్త్వయా। తదహంతెశిరశ్ఛిత్వాతత్క్రితూరక్షితోమయా। తతస్త్వాంప్రార్థయామాస మమాభీష్టంతుపార్వతీ। తదావైమత్ప్రసాదెనప్రాణాన్ లేభెమయాశివ! అని, ఈకథ తొల్లి యొకయింద్రుడు పరమవైదికనిష్ఠుడై యజ్ఞము సేయుచున్న యాభాగములువిష్ణువుకేకాని తక్కిన దేవతలగూర్చి వేల్వకుండంగా దేవతలు రుద్రునిప్రార్థించి తెచ్చుకొని యాయాగవిఘ్నము సేయదొరకొంటే, నావైష్ణవోత్తముడైనయింద్రుడు శ్రీహరికి మొరపెట్టితేఅప్పుడువచ్చి చక్రముచేత రుద్రునితలద్రుంచి యాగము కడముట్టుచుండానడుపుచూనుండగా పార్వతివచ్చి శరణుజొచ్చిప్రార్థించితే

నారుద్రునిశిర మెప్పటివల నేఅంటించి బ్రదికించెనని యీకథ మ
త్స్యపురాణమందు చూచుకొనేది. నరసింహునిచేత శరభమై
చ్చిచచ్చెనవేకథ నరసింహపురాణమందుచూచుకొనేది, అన్నియీ
కథలచేత రుద్రునికి నకాలమృత్యువులుకల్పించి అందుకనుగుణ
గాశ్రుతుల కుచలార్థమూహించి అందుకుపబృంహణములు
క్తిప్తవచనములుసంపాదించినారు గనుకనిదిసకల వేదవేదాంత
రంగతత్వములేనికించిజ్ఞులైనవారిసభలనడిచినదిగాని వేదార్థత
స్యవేత్తలైన మీమాంసకులముందర చెల్ల దదెటువలెనంటె తె
ము-అరుణమందలిదని వారుదాహరించినవాక్యముకలదు-వ్యా
నమైతే అబద్ధము-యేలాగంటే నిందుకుభయవాది మధ్యస్థులై
అద్వైతమతస్థులుచేసిన వ్యాఖ్యానము తెలిపేము- విద్యారణ్య
ములుచేసిన సాయణీయమనే వెదభాష్యమందు, "తస్యేంద్రో
రూపేణ।ధనుర్జ్యామచ్ఛినత్స్వయం।తదింద్రధనురిత్యజ్యం।అభ్ర
ణ్ణేషుచక్షతె।ఏతదెవశంయోర్బార్హస్పత్యస్య । ఏతద్రు
ధనుః।రుద్రస్యత్వేవధనురార్త్నిః। శిరఉత్పిపేష,సప్రవర్గ్యో
తస్మాద్యఃసప్రవర్గ్యేణయజ్ఞేనయజతె । రుద్రస్యసశిరఃప్రతి
ధత్తె।నైనగ్రుద్రఆరుకోభవతి।యఎవంవెద", అని పదికిభాష్యము
మ్రియఃపిపీలికాసమానాజంతవః।యదీయఖననాన్మృత్తికాద్ర
యతెఇంద్రోయధోక్తోధనుర్దర్శనేనభీతః। వమ్రిరూపేణ
కోటిసమీపెస్థిత్వా తస్యారుణకేతుకాగ్నే ధనుష్యవస్థి
జ్యాంస్వయమేవాచ్ఛినత్।యస్యధనుషిజ్యాచ్ఛిన్నాతదెతదభ్రే
అభ్రవర్ణ్ణేషు మేఘస్థితప్రకాశేషు దృష్ట్వా ఇంద్రేణభిన్న
త్ । జ్యారహితమింద్రధనురిత్యాచక్షతె । యోయంబృహస్ప
పుత్రః శంయుస్తస్య ఏతదెవధనుః।అన్యైనవధనుసాయస్య

ర్యంసంపాదయతి। యస్మాదేతద్రుద్రస్యధనుస్తస్మాదితముత్కృష్టం। రుద్రోనామాత్రారుణకేతుకాగ్నిః । రుద్రోవాఎషఃయదగ్నిరితిశ్రుతేః। అధబ్రాహ్మణం । యదేతదుచ్ఛిన్నజ్యాకంధనుః। తస్యైంద్రశంయురువాణ్యాంధనుష్వమిత్యే తావన్నకింతుజ్యాయాం ఛిన్నాయాంఉత్పతంతి। ధనుషః ఊర్ధ్వాకోటిర్యస్యరుద్రస్యగళమవష్టభ్య పూర్వమవస్థితాతస్య రుదస్యశిరశ్ఛిందంతి ఊర్ధ్వాంనీత్వాధఃపాతయంతిపిపెషతచ్ఛిరశ్చూర్ణీచకార । సచపిష్టశిరోభాగః । ప్రవర్గ్యరూపేణావిబర్భౌయస్మాద్రుద్రస్య శిరఎవప్రవర్గ్యః తస్మాత్ప్రవర్గ్యగ్ సహతెనయజ్ఞెనయోయజతెసరుద్రస్యశిరఃప్రతిదధాతిపునఃసమాదధాతి । యఃపుమానెవంశిరఃసమాధానప్రకారంవెదతమెవరుద్రఆరుకోనభవతి। తస్యహింసాంనకరోతీత్యర్ధః। అని, యీకధయజ్ఞప్రశంసాపరము ప్రవర్గ్యప్రతిపాదకము, పూర్వపది, అతితాప్రమాణివాసాగ్సి అనెపదియందు విశ్వేదేవతలనున్న ఆరుణకేతుకాగ్నినిన్ని వర్ణించియున్నదదిగనుకతర్వాతిపదియందుఅన్యాదేశముగాతచ్ఛబ్దము ప్రయోగించే ఉన్నదితస్యఅనంగా పూర్వోక్తారుణకేతుకాగ్నియొక్క అనుట,ఆఅగ్నివిల్లుచూచిజడిసి ఇంద్రుడు చదలురూపాన ఆవింటినారితెంచితె ఆవింటిమీదకొమ్ము మెడకిందనున్నదిగనుక నెగిసెటప్పుడు ఆఅగ్నిశిరస్సుకొట్టిచూర్ణము చేస్తెనాచూర్ణము ప్రవర్గ్యమనిపించుకొనెను అదిగనుక నెవరైనాయజ్ఞము చేసేవారుప్రవర్గ్యముతొకూడాచేసితె ఆ అగ్ని శిరస్సుతిరగాకూర్చినవారు వారికిమేలుచేసుగాని హింసింపడనిచెప్పుచున్నది- యజ్ఞమల్లాఅగ్ని ప్రధానము గనుక నరుణకేతుకాగ్నియజ్ఞము,ఆలాగె యీఆరణాలందె ప్రవర్గ్యబ్రాహ్మణమందుఃదేవావై [illegible] తెబ్రువతే।

యంనః ప్రథమంయశబుఛాదిత్యాది। తస్మాదేషఆశ్వినప్రపయ్యా
వ। యత్ప్రివర్గ్యః । ఇత్యంతమనుసంధేయం । ఇక్కడవిస్తరించి
ఉన్నది చూచుకొనేది అదిగనుకయ్యేనామవేదనుందు ఈయజురా
రుణకేతుకోక్తారణ్య భాగవతరుద్రశబ్దసమాధానస్థానమందు య
జ్ఞస్యైవతచ్ఛిరఃప్రతిదధాతి।అని,యజ్ఞపదప్రయోగముచేసెను॥
తిసామాన్యాత్ ''అనెన్యాయముచేత నారుద్రశబ్దము యజ్ఞవాచ
మని తెలియబడెను అందుకుప బృంహణవచనములు లింగపురాణా
ములైన పురాణములచూచుకొనేది ఇదిగాక వీరభద్రాదులచేతయ
జ్ఞశిరోవిష్ణుశిరస్సులు కొట్టబడెనని పురాతనకథలుగలవు అందుక
ప్రమాణశ్రుతులు - ఎతదేవసంయోగాద్రు గాహవాసూర్యస్యే
త్యాదిధనురాత్నిః। విష్వెరద్యోవిష్ణోఃశిరఃప్రతిభిందత్తు। తతుమ
పపాత। యజ్ఞోముఖస్తస్మైసచ్ఛిరోయత్ప్రివర్గ్యః। వాజసనీయ

ధనురాత్నిఃప్రకృత్యామనంతి।విష్ణోఃశిరః ప్రతిషిందితం।ఇదిదక్షాధ్వ
రప్రసంగము। ఆలాగెలింగపురాణము॥శ్లో॥ పపాతచతథాభూమౌ
విసంజ్ఞః పురుషోత్తమః । పునరుత్థాయతంహంతుంచక్రముద్యమ్య
సఃప్రభుః। వ్యష్టంభయదదీనాత్మాకరేణైవస్తనంశిశుః।ఉత్తిష్ఠేర్ఘు
కితస్తైనపాషాణఇవనిశ్చలః । త్రిభిశ్చఘుషితస్తైనద్విధాభూద్వై
ప్రిభోర్ధనుః । శార్జకోటిప్రిసంగాచ్చచిచ్ఛే దసశిరఃప్రిభుః
తత్క్షణాదపతద్భూమ్యాం శిరస్తస్యధరాతలె । వాయునాప్రే
తంచైవఘూర్ణిజెనపినాకినా । ప్రివివేశక్షణాదేవ తదాహ్యా
వనీయకె। ప్రిదేశాంతరే। శార్జకోటిప్రసంగాచ్చ కేశవస్యమహా
త్మనః। శిరశ్ఛిచ్ఛేదయామాసవీరభద్రోమహాబలః। వామనపురా
ణం। జటాధరం [illegible] తస్మాద్ధౌ

దపకారిమ్యాయుజ్ఞో ధ్వాంతహర్తాతస్థితః । శాంతిపర్వం శ్రీకృష్ణవచనము॥శ్లో॥నచైవాకల్పయద్భాగం దక్షో రుద్రస్య భారత। తతస్స దేవీవచనాద్దక్షయజ్ఞమపాద్రవత్ । ససర్జశూలంక్రోధేనప్రజ్వలంతంముహుర్ముహుః । తచ్ఛూలంభస్మసాత్కృత్వా దక్షయజ్ఞంసవిస్తరం।అవయోస్సహసాగచ్ఛత్ బదరాశ్రమమంతికాత్। వేగనమహతాపాదార్థపతన్నారాయణోపిచ।తతస్తత్తైజసాప్లుష్టాః కేశానారాయణస్యచ। బభూవుర్ముంజవర్ణాస్తుతతోహంముంజకేశవాన్।అద్యప్రభృతిశ్రీవత్సఃశూలాంకో మేభవత్వయం।అని,లైంగ్యం।యజ్ఞస్యశిరసచ్ఛేత్తాపూష్ణోదంతవినాశకః।వాయవీయసంహిత । శరేణార్ధేందువక్త్రేణసవిరాట్పురుషం।మృగరూపేణధావంతంవిశిరస్కంతథాకరోత్ ।అదిగనుక నేత్రక్రతుధ్వంసీవృషధ్వజః, అని,రూఢియోగనామము చెల్లును- అయితే వారువ్రాసిన బ్రహ్మమాత్స్య పురాణాదివాక్యములేలాగు అప్రమాణములాయెనంటే, శ్రుత్యర్థమొకతీరునను పురాణవచనార్థమొకప్రకారమునను వుండెగనుక, విశ్వాసయోగ్యములుగావాయెను- అయితే యిక్కడ ఆవోరాజానమధ్వరస్యఅని యజ్ఞాధిపతిగనుక సంబంధవశమున యజ్ఞపదమే రుద్రవాచకమగునంటేకానేరదు- యజ్ఞోవైవిష్ణుఃఅనేటిశ్రుతిచేత విష్ణువందురూఢిగనుక విష్ణుపరముగావలయును - పూర్వోక్తభారతవచనాదివిరుద్ధముగనుకను యీలాగు వేదార్థరహస్యనిర్ణయవేత్తలుగాని శుద్ధ పశుప్రాయులైన శుంఠలు యీ శ్రుతులకుతాత్పర్యము రుద్రునిశిరస్సుకొట్టెనని నిర్ణయించుకొన్నారు- ఈలాగైతే,,శుంఠాస్త్రయోవైష్ణవాః” అనేవాక్యమునకు, శృంగేకాంగులికభాగవతసంప్రదాయకభేదాత్మకత్రివిధవైష్ణవులు స్వశుంఠలని వ్యాఖ్యానము చేయవచ్చును యజ్ఞముని శిరచ్ఛే

దన ప్రసంగము అన్యథాసిద్ధమాయెను - ఇక సకల దేవతలకున్ను రుద్రుడే శిక్షకుడనుట తెలిపేము॥ లైంగ్యం ॥ విష్ణుంబ్రహ్మాణమింద్రంచయమమన్యాన్సురానపి। యతోనిగృహ్యహరతేహరఇత్యుచ్యతేబుధైః। అదిగనుక విష్ణ్వాదిదేవతలకు సంహారకుడున్ను శిక్షకుడున్ను శివుడుగాని ఆశివునికెవ్వరున్ను శిక్షకులు లేరు॥ స్కాందం। విష్ణువాక్యం॥ త్వంవిశ్వకర్తా తవనాస్తికర్తా। త్వంవిశ్వభర్తా తవనాస్తిభర్తా।త్వంవిశ్వహర్తా తవనాస్తిహర్తా। త్వంవిశ్వనాథస్తవనాస్తినాథః।అయితే నీశిక్షకత్వాదిధర్మమాపచారికమో యథార్థమో అంటే యథార్థముగా దెలిపేము. క్రమముగా ప్రథమము విష్ణువును శిక్షించుటనుతత్స్వరూపమైనయజ్ఞమునుశిక్షించుటను తెల్పితిమే, యిక నతనిఅవతారముల శిక్షించుట తెలిపేము॥ అథర్వణవేదము॥ "త్రియంబకోబకోనామరుద్రః నారాయణరక్షంచునాచకర్త" అని, మీనావతారశిక్ష. యిక కూర్మావతారశిక్ష॥ కాళికాఖండే॥తతఃప్రాణ్యుపకారాయ కూర్మంసంహృత్యగర్వితం।తదంగంభూషణత్వేనధారయామాసశంకరః॥ స్కాందం॥ నరసింహునిగూర్చి వీరభద్రవాక్యము॥ అద్యాపితవపశ్యస్త్వకపాలంకూర్మరూపిణః। హరహారలతామధ్యే ముగ్ధకస్మాన్నబుధ్యసె।అని, యిక వరాహావతారశిక్ష ॥ కాళికాఖండం ॥ ఉత్పాట్యదంష్ట్రాంతస్యైకాం హరస్యోరసిభూషణం। ఏకశృంగవపుహుఘాతదాప్రభృతిమాధవః॥ లింగపురాణం॥ దృష్ట్వాజగ్హదంష్ట్రాంతాంవిష్ణోశ్చైవమహాత్మనః। బభారచమహాదేవః కూర్మంప్రాంతెపిచోరసి। పుత్రపౌత్రాన్వితఃసర్వో వరాహశ్చమృపి। అద్యాపిసూకరాఖ్యాతంతీర్థంగంగాతటేస్థితం। స్కాందం॥ శక్త్యాహతోయతః వరాహాఖ్యోమృతోహరిః। ఆలాగే వీరభద్రవచనము॥ విస్మృతంతత్తదంశేన దంష్ట్రోత్పాటేనపీడితః।వరాహవిగ్రహస్త్వద్యసాక్రోశస్తేనహాతునా।అని, నరసింహావతార

శ్రుతి ॥ హరిగ్ హరంతమనుయంతిదేవాః విశ్వస్యేశానంవృష
భంమతీనాం।అని,తైత్తిరియ్యామందుచెప్పెను,ఆలాగే ఈచెప్పినమ
త్స్యాదివామనాంతావతారశిక్ష మహానాటకమందు ప్రశంసించి
నారు॥శ్లో॥ కల్పాంతెశమితఃత్రివిక్రమమహాకంకాళబద్ధస్ఫురచ్ఛేషః
సూత్రమదోనృసింహనఖరప్రోతాదికోలామిషం। విశ్వైకార్ణవ
సంవిహారముదితౌయామత్స్యకూర్మావుభౌ।కర్షద్ధీవరతాంగతో.
స్యతుసతాంమోహంమహాభైరవః। అని,ఇత్యాది ప్రమాణములు
బహుశాకలవు- విస్తరభయమునవ్రాయము- ఇందుకు వారుకొ
న్నిశంకలుచేసి పరిహరించుకొన్నారవి తుచ్ఛశంకలైనా తగినట్టు
క్రమముననే నిరసించేము- వారుశంకించినలక్షణము, సాత్వికపు
రాణమైన భాగవతమందుచెప్పుటలేదుగనుక, దక్షయజ్ఞములోనికి
శ్రీహరి వచ్చుటలేదుగనుక,కడమతామసపురాణములజెప్పినదంటే
ప్రమాణముగాదనిన్ని విష్ణువునుగూర్చిచేసేయాగములోనికి విష్ణు
వేవచ్చి సభ్యుడైయుండెననగూడదు- యజ్ఞఫలకర్తగనుక ఆయన
సాక్షాత్కారముగావచ్చివుంటే యజ్ఞముచేయనేపనిలేదు - చేసిన
ట్టాయెనా యేరుదాటిన్ని ఓడ నెత్తికెత్తుకునిపోయెనన్నట్టువలెనే
అప్రయోజకమవుననిన్ని యజ్ఞకర్త శ్రీహరేకాని “ఉచ్ఛేషభాగో
వైరుద్రః” అని, కడపట నుచ్ఛిష్టభాగభోక్తమైన శైవమతాధిదే
వతకానేరదనిన్నియిటువంటి కుయుక్తులువ్రాసుకొన్నారుఅందుకు
వరుసనే ఉత్తరముచెప్పేము. పురాణముల తామసత్వాదినిర్ణ
యము ప్రథమప్రకరణమందు నిరసించినారముగనుక యిక్కడను
ఆజోలిపనిలేదు- పురాణములన్ని సమమేగనుక వొకపురాణమం
దువిస్తరించినకథ వొకపురాణమందు సంక్షేపింతురు- యిదిభా
గవతమందు మన్వంతరవర్ణనాప్రసంగవశాత్తువచ్చిన ప్రాసంగిక

కథగాని, విశేషించి దక్షాధ్వరధ్వంసనము చెప్పవచ్చిన ప్రధానకథ
గాదుకనుక సంక్షేపించినారు- యిదిగాక విష్ణూత్కర్షవర్ణనా
ర్థమైచేసినపురాణముగనుక విష్ణుపరాభవము జెప్పగూడకపోయి
అంతమాత్రముపేక్షించి తక్కినకథసూచించినారు- భాగవతము
శ్రీహరిగుణవర్ణనార్థమై నందుకు ప్రథమస్కంధగత వ్యాసనారద
సంవాదముచూచుకొనేది, మెమున్న వక్ష్యమాణప్రకరణమందు వ్రా
యుచున్నారము, తననుగూర్చిచేసేయాగములో తానేసభ్యుడుగా
దగదన్నదిన్ని తెలియనియుక్తిఅయ్యేవే, యెటువలనంటే ధర్మరా
చేసిన రాజసూయాశ్వమేధాదులందు సాక్షాత్కారమునను
టను, వృత్రాసుర వధదోషనివృత్తికై అశ్వమేధ మింద్రునిచేత
యించుటనువలెనేదక్షాధ్వరమందునుండుటనుసంభవించును- దే
న్నట్టా యెనా పురాణోపబృంహిత ప్రత్యక్షశ్రుతిసంవాదమైన
క్షయాగమందలివిష్ణు పరాజయముకల్లనుట పాషండత్వము- ఉ
చ్ఛిష్టభాగభోక్తఅయి రుద్రుడు యజ్ఞకర్తగాడని ఉచ్ఛిష్టయా
వ్రాసికొన్నారు- యిందుకు పూర్వప్రకరణమందు నగ్నిహో
త్రాదిప్రసంగమందు క్రతువు రుద్రశేషప్రసంగమగుటనున్ను
ద్రుడే యజ్ఞభర్తయగుటను తక్కినదేవతలు రుద్రానుజ్ఞవయ్యే
తదుచ్ఛేషణహావిర్భోక్తలగుటను శ్రుతిపురస్సరముగా లెస్స
విస్తరించినారము॥ శ్లో॥యన్మూర్ధభిర్ధతియచ్చరణావసృష్టం। అని
భాగవతమందు శివునిపాదధూళి బ్రహ్మాదులు శిరస్సులదాల్చిరని
న్ని॥శ్లో॥శార్వం తెజోధృతంయస్మాద్దైవైశ్చక్రిపురోగమైః। తస్మా
జ్జరాదినిర్ముక్తాః। అని, ఆదిత్యపురాణమందు విష్ణ్వాదులు శివతేజః
పానముచేసినారనిన్ని తెలిపినార మిక నుచ్ఛిష్టభోక్తలగుట యె
త, ఇదిగాక శివునిధర్మపత్నియైన [illegible] దేవి తమ్ము ముద్దులున్న

చిత్ ।తృతీయశ్లోకానకు, స్వేమహిమ్నిప్రతిష్ఠితః॥అని, నాలుగో శ్లోకానకు, యోబ్రహ్మాణంవిదధాతిపూర్వం । ఇత్యాది శ్రుతి ప్రమాణార్థకములచేత సర్వభూతసమత్వమున్ను అనవద్యచారిత్ర మున్ను సమానాధికరాహిత్యమున్ను ఆత్మారామత్వమున్ను సర్వ దేవనియామకత్వమున్ను సర్వప్రపంచకారణత్వమున్ను మూలప్ర కృతివిశేషిత్వమున్ను శివైకనిష్ఠమని స్పష్టముగా దెలిపెను- చతు స్కంధమందుబ్రహ్మవాక్యం॥శ్లో॥నాహంన యజ్ఞోనచయస్యయా యంమెదెహభాజోమునయశ్చతత్వం । విదుఃప్రమాణం బలవ ర్యా తస్యాత్మతంత్రస్యక ఉద్విధిత్సేత్ । ఆసీనందభగ య్యాంబృశ్యాంబ్రహ్మసనాతనం॥ అష్టమస్కంధం॥ నతెగిరిత్రా లలోకపాలవిరించివైరించసురేంద్రగవ్యం। జ్యోతిఃపరంయత్రరు స్తమశ్చసత్వంనయద్బ్రహ్మనిరస్తభేదం । ఇత్యాద్యసాధారణ రత్వలక్షణములచేత శివుడే పరబ్రహ్మమని తెలిపెను - ఈలాగ శుకయోగీంద్రుడు తప్తసింహాసనమెక్కి ప్రమాణికముచేస్తూన్నా డుగనుక యథార్థముపలుకమంటే హానివచ్చునని శాబోలుమ సంగవశాత్తుముఖాంతరమువలననైనా శివుడు జగదాదికారణు నివెళ్లనాడెను- అదిగనుకనే జయించినాడు - యీవాక్యము శ్రుతిమూలములుగనుకను యీభాగవతం సాత్త్వికమని తామం కరించినదిగనుకను శుకులు తప్తసింహాసనమెక్కి పలికినాడుగ కను తామసత్వమోహకత్వాదికల్పనగూడదు- మరిన్ని భగవద్గీ ముననే తాముముగ్గురమున్ను సములమనిన్ని పరతత్వము వేరే దనిన్ని పలికినరీతిన్ని చెప్పెదము. చతుర్థస్కంధమందే,శ్లో॥అహంబ్ర హ్మాచశర్వశ్చజగతఃకారణంపరం। ఆత్మేశ్వరఉపద్రష్టాస్వయందృ

ర్జ్నిరుపాధికః: అని, యీలాగు భాగవతమందే సాక్షాద్విష్ణువే తాను పరబ్రహ్మమునుగాను, ఈశ్వరుడు వేరేవున్నాడని తెలుపగా కొందరు, కించిజ్ఞులైన పృథగ్జనులు శ్రీహరి పరబ్రహ్మమని సామాన్య వచనములవలననిర్ణయించికొనుట మతాభిమానముచేత సంతోష పడుట-అయితే విష్ణువే పరతత్వమనివర్ణించిన భాగవతవచనము లకేమిగతిఅంటే, పరతత్వమారోపించి స్తుతిచేసుటగా తెలిసికొ నేది - శివపరత్వప్రతిపాదకోపజీవ్యజాతియ్యప్రత్యక్షశ్రుతిమూల కశ్రుతియ్యస్కంధాదివాక్యవిరోధముచేత బాధితములామెగనుక- గుణవాదములు, విరోధేగుణవాదస్స్యాదన్నారుగనుక, అయితే వి ష్ణుపరత్వవాచక వాక్యప్రాచుర్య విరోధముచేత రుద్రపరత్వప్రి కటనవాక్యములేగుణవాదలగునంటే కానేరవు- గుణవాదలనంగా కలగుణములందుకొన్నిలేని గుణములుగూర్చి సర్వోత్కృష్టము గావర్ణించుట । అదిగనకను ఆలాగులేనిగుణములైనా కొన్ని గూర్చి పరమోత్కృష్టునిగా రుద్రునివర్ణించుట కేమిప్రయోజ నము । యీభాగవతము శైవపురాణముగనకనా। లేకనిరుపాధి కసాధారణ పరతత్వకథనప్రశ్నోత్తర లక్షణముగనకనా।వక్తృ శ్రోతలపక్షపాత ప్రసంగముగనకనా । ఇత్యాదిహేతువులులే వు గనక గుణవాదలుగావు। విష్ణూత్కర్షవర్ణనమునకైతెయీ చెప్పిన హేతువులన్నిగలిగివున్నవిగనక గుణవాదత్వమువినాగా మరొకగతిలేదు । యేలాగంటె।పరమశివైకనిష్ఠమైన పరమాత్మ త్వాదిలక్షణముతదంశభూతుడైన నారాయణునందారోపించి స్తు తిగల్పించుటగనక। యీస్తుతితత్వాత్మకుడైన విష్ణువుదిగాని కేవల విష్ణుమాత్రునిదిగాదు। ఆలాగెపరాశరపురాణం॥శ్లో॥ఉత్కర్షో యఃపురాణేషు దృశ్యతేవెష్ణవేషుచ । అసాతత్వాత్మనోవిష్ణో

ర్ష స్వరూపేణ సత్తమ। అని। అయితే విష్ణూత్కర్ష ప్రసంగము
మందు శివోత్కర్ష ప్రశంస కేమినిమిత్తమంటే । గౌణవృత్తి
చేత విష్ణునిష్ఠముగా వర్ణించిన పరతత్త్వాదిలక్షణమునకు ముఖ్య
వృత్తి ప్రవృత్తినిమిత్తజ్ఞాపకమైన అనువాదత్వ మేనిమిత్తము। అది
లాగంటే అనువాదావధారణే అని ప్రమాణాంతరనిర్ణీతార్థ
ప్రశంసఅనువాదమన్నారుగనక । విశ్వాధియోరుద్రోమహర్షిః
అని॥యస్మాత్పరంనాపరమస్తికించిత్''అనేడిపూర్వోదాహృతా
నేక శ్రుతిప్రసిద్ధమైన లక్షణమే తెలిపెగనుక నిదిగాక శ్రీకృష్ణ
తప్తసింహాసనారోహణ జయసిద్ధికొరకు యథార్థకథనముగా
వలెననిన్నీ ప్రసంగంగల్పించికొని పరతత్వనిర్ణయంచేసుటైన
నిమిత్తమయ్యీని * యీలాగుననే భారతతాత్పర్యమున్ను శివో
త్కర్షపరమే యెటువలెనంటే నేలాగైనానేమి ''నారాయణ
కథామిమాం'' అనినారాయణకథైనభారతంచెప్పెనని ప్రతిజ్ఞ
చనంకలదంటెఐనాగానీకృత్స్నగ్రంథతాత్పర్యము శివపరమే
మరొకవిధముగాదు యెలాగంటే। నారాయణకథప్రసంగించు
న్నతరుణమందు హరిశ్చంద్రాదిపురాతన పురుషచారిత్రలవలె
తత్పుత్రమిత్ర కళత్రాదులవర్ణించి అతనికుపాస్యుడున్ను
నాదిజనకుడున్ను పరతత్వమైనశివుడనిచెప్పెనుగనక నాలాగే
ణపర్వమందువ్యాసవచనం॥శ్లో॥జన్మకర్మతపోవిద్యా స్తమోత్త
పుష్కలాః। తాభ్యాంలింగేర్చితశ్శం భుస్త్వయాచార్య
శేషతః । అని।సపక్షరుద్రభక్తశ్చ కేశవోరుద్రసంభవః । అ
దేశాంతరం । వాసుదేవస్తువన్‌దృష్ట్వా జగామశిరసాక్షితిం
ర్థేనసహధర్మాత్మా గృణన్‌బ్రహ్మసనాతనం । అని।అను
నీకం।సపక్షభగవాన్‌రుద్రః సర్వతత్వాదిరవ్యయః। సోసృజ

శాదంగా ద్బ్రహ్మణంలోకసంభవం । వామపార్శ్వాత్తథావి
ష్ణుం।అని।సౌప్తికపర్వం । శ్రీకృష్ణవాక్యం।నూనంస దేవం దే వా
నామీశ్వరే శ్వరమవ్యయం।అని।యివిన్ని శ్రుతిమూలములె॥శ్లో॥తమీ
శ్వరాణాంపరమంమహేశ్వరం తం దేవతానాంపరమంచదైవతం।
అని।మరిన్ని సౌప్తికమందే। ఆదిరేషహివిశ్వస్య మధ్యశ్చాంతశ్చభా
రత।అని । యింతమాత్రమే కాదు, సకలపురాణములకూ తాత్పర్య
ము శివాధిక్యపర మెకాని మరొకవిధముకాదు। అటువలెనెపరా
శరపురాణ తృతీయాధ్యాయం॥ శ్లో॥అష్టాదశపురాణానాంనిష్ఠా
కాష్ఠామహేశ్వరః । గుణాభిమానినో నైవ బ్రహ్మవిష్ణుమహేశ్వ
రాః । అని। ఇదిగాక వైష్ణవాదిపురాణముల జెప్పిన విష్ణూత్కర్ష
తత్వాత్మకుడైన విష్ణువు తాననిన్ని శైవాదిపురాణముల వర్ణించిన
శివమహిమము సాక్షాచ్ఛివునిదేఅనిన్ని - ఇతరపురాణములబ
లికిన శివనికర్ష గుణాభిమానియైన సంహారకారిరుద్రునిదనిన్ని చె
ప్పియున్నదకూడనే॥శ్లో॥యోపకర్షో హరేర్దృష్టః శాంభవేష్వ
పిలేషుచ । పురాణేషుహరేస్సాక్షాన్నామలభూతస్య సత్తమ।
వైష్ణవేషు పురాణేషు యోపకర్షస్తుదృశ్యతే । రుద్రస్యాపి
హరస్యాపి విభూతిశివకేవలం । ఉత్కర్షోయః పురాణేషు
దృశ్యతేశాంభవేషుచ । రుద్రస్యాప్యస్వరూపేణ మునేతత్వాత్మ
నోపిచ । ఉత్కర్షోయఃపురాణేషు దృశ్యతెవైష్ణవేషుచ।అసౌ
తత్వాత్మనోవిష్ణోర్నస్వరూపేణసత్తమ । ఏవంపురాణయోస్సా
క్షాద్బ్రహ్మణోదర్శితాచదిక్ । వాచకస్యపురాణేషు తథాసా
రేచసత్తమ । ఆధిక్యంచెవదెవస్య శివస్యపరమాత్మనః । అవిజ్ఞా
యనరోపిష్ణుం వరిష్ఠంమన్యతెభ్రమాత్ । రుద్రాధిక్యమవిజ్ఞాయ
బ్రహ్మనారాయణౌపురా । అహంబ్రహ్మత్వహంచేతి విభ్రమా
దకృతాద్రణం । ఇత్యాది, యీలాగున వారుకోరిన పరాశరవే
దవ్యాసశుకయోగీంద్రుల హృదయాభిప్రాయములు విచారించితే

శివుడే పరమాత్ముడని నిర్ణయమాయెను. తాము విష్ణూత్కర్ష
ముసంపాదించిన భాగవతశుకయోగుల ఉత్కర్షము పరమో
త్కర్షమునకుపయోగించెగనుక వారిసిద్ధాంతము మతాన్న
అనిపించుకొనెను అదిగనుక శుకయోగి తేలిచిన భాగవతనిర్ణ
యము శివపరమేకాని విష్ణుపరముగాదాయెను. ఇక స్వాయంభు
వమనువుచేసే దీర్ఘసత్రమందు పదునాలుగుభువనములగల ఋ
షులందరుగూడి విచారించినతత్వనిర్ణయప్రసంగము చదువ
వలన తత్వనిర్ణయముచేసెమంటే తడవుపట్టెని మూడుమూ
ర్తులందు పరబ్రహ్మమెవ్వరో పరీక్షించి తెలుపవలెనని భృగు
నంపితే నతడుపరీక్షించిన పరీక్షకువచ్చెగనుక విష్ణువే పరతత్వ
నినిర్ణయించికొన్నారు- అదిన్నత్యంతతుచ్ఛనిర్ణయలక్షణమ
టువలెనంటే, నిరుపాధికనిర్వికల్పకాపరోక్షజ్ఞానగమ్యమైనపర
హ్మమును ప్రత్యక్షముగాజూచి దోసకాయలుగదా కుట్టిచూచి
రీక్షించికొన్నట్టు పదతాడనతర్జనభర్జనాదులచేతపరిక్షించుట
మాణముచేసికొనిరిగనుక నిది పరతత్వజ్ఞానమునకు తుచ్ఛ
నమగునో కాదో వివేకించికొనేది- అయితే సాక్షాత్కార
పరతత్వనిర్ణయమునకుపయోగింపకపోతే మానింది పరీక్షానిదే
లైనముువ్వరిలో నాధిక్యమైనా తేలెగదా అందుచేతనయ్యే
డే పరబ్రహ్మముగాదగినవాడని పరంపరాసాధనమైనాన
చాలంటే, అందుకున్ను పూర్తిచాలదు- మెటువలెనంటే, ప్ర
త్వమనంగా దుర్నిరీక్ష్యతెజస్విత్వమున్ను నిగ్రహానుగ్రహ
భయహేతుత్వమున్నుగలయది- భృగునినిర్ణయప్రసంగమందు
ణము లేమి విష్ణువువలన కనిపించవాయెను- యేలాగంటే, లక్ష్మి
మేతుడై రహస్యస్థలమున యాయమతొడలమీద శయనించియు
డగా నడ్డమాపున్నలేక నంతఃపురముజొచ్చిపోయి రొమ్మున
తన్నితే లేచిచూచి భయపడి నమస్కరించి వుపచారముచేసె

ఋషులచిత్తముబెడిసితే నియ్యాధికార మెక్కడచ్యుతి అయిపోవునో అనియో అదిగాకితడు తత్త్వపరీక్షకువచ్చినాడు ప్రియముచెప్పి యితనిచేత పరతత్త్వమనిపించికొంచామనియో లేక మరేనినిమిత్తమో తెలియదు- అతడుపెట్టిన పాట్లనెల్లాబడెను- యీలక్షణమైతే పరబ్రహ్మలక్షణముగానీ సర్వోత్కృష్టప్రభుత్వలక్షణముగానీకాదు. బ్రాహ్మణులగ్రజన్ములు వారేమిచేసినా ప్రతికారముచేసితే ప్రత్యవాయమువచ్చునని సహించికొనియుండె బ్రహ్మణ్యుడైనక్షత్రియధర్మమాయెను । రుద్రుడైతెనీలాగులేదు భృగువుకైలాసమునకుపోయి తనుకౌగలింపవచ్చిన రుద్రునినీవనాచారివని దూషించితె భ్రాతృస్నేహమనె సంబంధముగల్పించికొని బహుమానముచేయవచ్చితె వీడడచిపడేదేమని శూలమునవేయనంకించితె అమ్మవారువచ్చి శివునిపాదములుబట్టికొని వాడజ్ఞానిమీకోపమున కెంతవాడుక్షమింపవలెనని ప్రార్థించితేకటాక్షించివిడిచిపెట్టెనదిగనక నిగ్రహానుగ్రహాదిప్రభుత్వ లక్షణమురుద్రునందేకనిపించెను। ఆలాగభాగవత దశమస్కంధమందు॥శ్లో॥సరస్వత్యాస్తటేరమ్యే ఋషయస్సత్రమాసత । వితర్కస్సమభూత్తేషాం॥త్రిషుదేవేషుకోమహాన్ । తస్యజిజ్ఞాసయాతేవైభృగుంబ్రహ్మసుతంనృప । తద్భక్త్యాప్రేషయామాసుః సోభ్యగాద్బ్రహ్మణస్సభాం॥నతస్మైబ్రహ్మణేస్తోత్రం చక్రేసత్వపరీక్షయా । తస్మైచుక్రోధభగవాన్ ప్రజ్వలన్స్వేనతేజసా। అథాజగామవైకుంఠంయత్రదేవోజనార్దనః । శయానంశ్రియఉత్సంగే పదావక్షస్యతాడయత్ । తతఉద్ధాయభగవాన్ సతల్లక్ష్మ్యాసతాంగతిః । స్వతల్పాదవరోహ్యాథననామశిరసామునిం । తంనిశమ్యాథమునయోవిస్మితాముక్తసంశయాః । భూయాసుఃశ్రద్ధధుర్విష్ణుంయతఃశాంతిర్యతోభయం । తతఃకైలాసమగమత్తత్రదేవోమహేశ్వరః।పరిరబ్ధుంసమారేభే ఉత్థాయభ్రాతరంముదా । నైచ్ఛత్త్వమత్యు

త్వధగఇతి దేవశ్చకోపహ। శూలముధృత్యతంహంతు మారేభే
స్మలోచనః। పతిత్వాపాదయోర్దేవీసాంత్వయామాసతంగిరా॥
అనియీభయహేతూత్వాదిలక్షణము దేవతాధిక్యధర్మ మాత్రమే
కాదు బ్రహ్మధర్మమున్నాలాగె శ్రుతి॥ భీషాస్మాద్వాతః పవతే॥ భీష
దేతిసూర్యః॥ భీషాస్మాదగ్నిశ్చేంద్రశ్చ। మృత్యుర్ధావతిపంచమఇతి
అని। స్తుహిశ్రుతం గర్తసదంయువానంమృగన్న భీమముపహంత్ను
ముగ్రం। అని। యిది బ్రహ్మత్వలక్షణము। ఇక ప్రభుత్వముశివునికి
కలగజెప్పెను। శ్వేతాశ్వతరోపనిషత్తు «మహాన్ ప్రభుర్వైపురుష
స్యతస్యైషప్రవర్తకః సునిర్మలామిమాంశాంతి మీశానోజ్యోతి
వ్యయః" అని। అదిగనక నీభృగు పరీక్షయందు బ్రహ్మత్వ ప్రభు
త్వలక్షణమైన భయహేతుత్వాదిధర్మ మసాధారణముగా శివు
నందెకలదని ప్రకాశింపబడెను, బ్రాహ్మణదైవమైన శివునిసంబంధ
మువారని బ్రాహ్మణులను పేక్ష సేయవెరచి బహుమానము సేయ
టనుక్షత్రియ దైవత్యలక్షణము ప్రకాశింపబడెను। అవతారము
లందునూగాక పరమపదమైన వైకుంఠవాసుడైయుండిన్ని యీలా
గున బ్రాహ్మణులకు వందనాద్యుపచారములునడుపుచు నసునః
చుట పూజ్యత్వమో పూజకత్వమో తెలిసికొనేది। యీలాగుసు
నెంతఉదాసీనతకైనా నోర్చిఉపచారముచేసినాగాని మహాశాం
తుడున్ను। భయభక్తులుగలవాడున్ను గనకమహాదొడ్డవాడనినిర్ణ
యించిరిగాని పరబ్రహ్మమనినిర్ణయించరైరి। అదిగనక «శాన్త
చ్ఛాంతోదాంతః" అనె శ్రుత్యుక్త జ్ఞానాధికార లక్షణములుగల
వాడన్నట్టాయెగాని। జ్ఞేయమున్నుఉపాస్యమునైన బ్రహ్మమను
గాదాయెను। భృగువున్ను బ్రహ్మనిర్ణయము సేయలేదు। ఆదిబ్ర
పురాణప్రథమాధ్యాయం॥ శ్లో॥ తత్వంవిచారయామాసుర్మిథో
త్రమహర్షయః॥ అశక్తాస్తేమహాభాగభృగ్వాద్యాస్తత్వనిర్ణయే
భాగవతత్వమునకు కాకు చెప్పిన సాత్త్వికవచనము

శ్లో॥ న వెదధర్మంకిలపద్మయోనిర్నబ్రహ్మపుత్రాభృగునారదాద్యాః। నవైకుమారః కపిలోమనుశ్చయేవైనిషీదంత్యతివర్తనంహరం— యేషామనుధ్యేయపదాబ్జయుగ్మం జగద్గురుంమంగళ మంగళంస్వయం॥ అని, ఋషులున్ను దేవతలున్నుసరిగా ఆద్యంతశూన్యమైనబ్రహ్మము నెరుంగలేరు- ఆలాగే శాంతిపర్వము॥ అనాద్యంతంపరంబ్రహ్మనదెవానర్షయోవిదుః। ఏకస్తద్వెదభగవాన్ధాతానారాయణోహరిః। అని, యీవచనముచేతనే నారాయణుడు బ్రహ్మజ్ఞానిఅనిచెప్పినట్టాయెను- యీలాగే పురాణం॥ వెదాంతవిజ్ఞానసునిశ్చితార్థాః శివస్యతత్వంశివఏవవెత్తి। తస్మాచ్చవిష్ణుర్గిరిజాకుమారౌనందీచసిద్ధాంతవిదోనచాన్యే అని, శివతత్వము నారాయణుడేకాని ఋషులుగాని దేవతలుగాని తెలియరనంగా భృగునకేలాగునదెలిసెను యస్మాత్పరంనాపరమస్తికించిత్ ।అనేశ్రుతిన్నినిరస్తసామ్యాతిశయోహియస్స్వయం। అనే భాగవతవచనమున్ను, శివునికన్న నితరమైన పరతత్వముని షేధించెగనుక భృగునిశ్చితపరతత్వనిర్ణయము నిరస్తమాయెను- ఆభృగునియభిప్రాయమువిచారించినదనకావచ్చితే పరతత్వబుద్ధిని విష్ణ్వాధిక్యము నిర్ణయించికొన్నవాడుకాడు- మరేమంటే తాజేసిన అవమానమునకోర్చిప్రియముచెప్పినాడుగనుక మహాశాంతుడున్ను భయముగలవాడన్నిసంతోషించినాడు - లోకమందు తినగలిగితే పెండ్లిన్ని తినలేకుంటెశ్రాద్ధమున్నుఅనేపృథగ్జనుడుంవలెనే తన్నవమానించినబ్రహ్మరుద్రులకొద్దిగాదలచికొన్నాడు లేక పారమార్థిక బుద్ధిచేతయథార్థముగా పరతత్వమని తలచికొన్నట్టయితే ఆవిష్ణువే తనపెండ్లాముతలద్రుంచినప్పుడున్ను మనుష్యయోనులబుట్టి భార్యావియోగాదిదుఃఖము లనుభవింతువుగాకని శాపముపెట్టకనేపోవు

సు- సాత్వికబ్రహ్మమని అప్పుడు సంతోషమేపొందును- ఆలాగు లేదు. అందుకుప్రమాణం॥ మత్స్యపురాణం॥ జ్ఞాత్వావిష్ణుస్త స్యాః క్రూరందెవ్యావిచేష్టితం । క్రుద్ధస్స్వశస్త్రిమాదాయ శిర శ్చిచ్ఛేదవైహాతాత్ । తందృష్ట్వాతువధంఘోరం చుక్రోధభృగు శ్వరం। తతోభిశప్తోభృగుణావిష్ణుర్భార్యావధేతతా।యస్మాత్తు జానతా ధర్మమవధ్యాస్త్రీః సూదితా।తస్మాత్త్వంసప్తకృత్వః మానుషేషూపపత్స్యసె। అని, బ్రహ్మాండపురాణం॥ భృగోః చశాపేన విష్ణుఃపరమవీర్యవాన్ ప్రోదుర్భావాన్దశప్రాప్తః తశ్చసదాకృతః । తెపుః శాపైశ్చవివిధైః స్తంపెవంభువనేశ్వరం పాంసితెషాంసర్వేషాం ప్రత్యహాస్యతశంకరె।అని,భృగుశాప త్రిముచేత విష్ణువైతె అనేకదుఃఖములనుభవించెను - యీబహు సంఘమైనఋషులందరున్ను నానావిధశాపములుబెట్టినాగాని శ కరునికాశాపఫలములంటవాయెనని శివాధిక్యముదెలిపెను. శ్రీ రామాయణోత్తరకాండం॥శ్లో॥ విష్ణురాచపురారామభృగోః దృఢవ్రతా।అనిందత్రిలోకమిచ్ఛంతీకావ్యమాతానిషూదితా।ఇతి ఇది, యీలాగు పురాణరహస్యమున్ను ఋషులహృదయమున్ను అ న్యోన్యవిరుద్ధలక్షణమున్నెరుగనిమూఢులుకొందరు భృగుదుష్పరీక్ష వచ్చెగనుక విష్ణువే పరబ్రహ్మమని నిర్ణయించికొన్న సిద్ధాంతము నిరస్తమాయెను. ఇక గజేంద్రుడాదిమూలమెవ్వరో వారికి

* గజేంద్రమోక్షణము. *

మొత్తాన నూరకేమొరపెట్టితే నపుడుబ్రహ్మాదిదేవతలు "నాహం నాహంనచభవతిపునస్తాదృశోమాదృశేషు" అన్నట్టువలనే తా గాము నేమూగాయున చూస్తుండగా నాదిమూలమైవచ్చి గజేంద్రు

నిరీక్షించెగనుక విష్ణువేపరతత్త్వమని వ్రాసికొన్నారు. యిదిన్ని
అసాధారణధర్మమున్ను పరతత్త్వసాధకమున్ను గాదేలాగంటే,
తనభక్తభృత్యపుత్రాదుల గాచికొనేదిన్ని పోషించేదిన్ని అత్యం
తనికృష్టులకైనానుత్తమధర్మముగనుక తనభక్తుడైన గజరాజు
గాచికొనుట శ్రీహరికి భక్తవాత్సల్యము నెరపుకొనుటామెనుగనుక
ప్రభుత్వసామాన్యధర్మమామెగాని,నిరుపాధికపరమకారుణికత్వ
మున్ను కాదు,గజేంద్రుడు విష్ణుభక్తుడైనందుకు ప్రమాణమాభాగ
వతమందే॥ శ్లో ॥ యోసౌపూర్వమభూద్రాజా పాండ్యోద్రవి
డసత్తమః । ఇంద్రద్యుమ్నఇతిఖ్యాతో విష్ణువ్రతపరాయణః। అ
ని।అనేకజన్మములనుంచి విష్ణుభక్తుడైనందుకు వామనపురాణము॥
శ్లో॥ఆభీతస్స నిరుత్సాహో గృహీతో ఘోరకర్మణా।పరమా
పదమాపన్నో మనసాచింతయద్ధరిం । సతునాగవరశ్శ్రీమాన్ నా
రాయణపరాయణః । జన్మజన్మాంతరాభ్యాసాద్భక్తిమాన్ గరు
డధ్వజె । నాన్యందేవంమహాదేవా త్పూజయామాస కేశవాత్।
మథితారింపద్మనాభం శంఖచక్రగదాధరం । అని।అనన్యశరణు
డున్నుఇతరదేవతా పరిత్యాగియునగుచు తననేకొలిచిన భక్తుడు
గనకతానచ్చికాచికొన్నాడు।అయితే॥ శ్లో॥ ఏవంగజేంద్రముపవ
ర్ణితనిర్విశేషంబ్రహ్మాదయోవివిధలింగభిదాయమానాః।నైతేయ
ధావనసృపుర్నిఖిలాత్మకత్వాత్త త్రాఖిలామరమయో హరిరావి
రాసీత్ । అని। యీరాజగజజన్మమందు నిర్విశేషస్తుతిచేసెనేగాని
యొకరిపేరుగాని చిహ్నముగానిఉచ్చరించుట లేదుగదాఅం
టె। శేషన్నాగానీ విష్ణువెకాచికొనవలెగాని । యితరులకుపని
లేదేలాగంటె । లోకసందుభయపడిన శిశువులునోయబ్బా
నోయయ్యాఅని ఉరకెమొత్తానమొరపెట్టితె వారివారితలిదం

ద్రాదులువచ్చి అలముకుందురుగాని తనపేరువాడిపిలిచినవాడు
గాడనిఉపేక్షించరు । ఇదియునటువలెనె। ఇదిగాకనీజన్మమందె
జన్మాంతరవాసనచేత స్మృతికలుగుటకున్ను విశేషాకారానా
మస్మరణచేసుటకున్ను ప్రమాణముతెలిపేము । భాగవతమందు
శ్లో॥హర్యర్చనానుభావేన యద్గజత్వేప్యనుస్మృతిః । అని ప్రసి
నమస్తేఖిల కారణాయనారాయణా యాద్భుత కారణాయ।వామ
నపురాణము। నమోస్తుపద్మనాభాయసాంఖ్యయోగోద్భవాయ
చ।అని।అయితె । ఏవంగజేంద్రముపవర్ణితనిర్విశేషం।అనిగ్రం
కులె బ్రహ్మాదిదేవతలు తమతమచిహ్నములకున్నఅధికారక
లకు నామధేయములకు న్నభిమానించినభిన్నదేవతలుగాని స్స
మయులుగారు, గనక గజేంద్రుడుచేసిన నిర్విశేషస్తుతికహాజరై
రాకపోయిరి । విష్ణువుసర్వాత్ముడుగనక నాస్తుతికహాజ
వచ్చికాచెనని వెల్లనాడినవచనములకు గతెమంటె ప్రాసు
క్తత్వ ప్రతిపాదకవిశేషాకారస్తుతి పరత్వాది వచనవిరోధము
గలిగివున్నది । కడనౌపచారికముగాదెలిసికొనేది। అదెకాకడిన
టన్నట్టాయేనా ఆభాగవతమందె మరియునొకబాధకమైనగ్రం
బందిచెప్పెదము,అత్రిమహామునిసంతానాపేక్షనుజగదీశ్వరుడె
డౌ అతడుతనకుప్రసన్నుడైఅభీష్టమిచ్చుగాకయనినిర్విశేషాకా
ననేధ్యానము చేయుచుండగా బ్రహ్మవిష్ణురుద్రులుముగ్గురు ప్ర
త్యక్షమైరి,అయితె వారిగూర్చి ఓస్వాములారా నేనుద్దేశిం
దొకటె దేవతె, మీరుముగ్గురువచ్చుటేమంటె నీవొకదేవతసా
రణముగాను పాసించినవాడవుగావు గనుకనీసంకల్పాను సా
ముగానే మేముముగ్గురమున్ను వచ్చితిమని అతడుగోరినట్టిమ
రున్న కుమార్లగాపుట్టిరి। ఆలాగెభాగవత చతుర్థస్కంధమం

దు ప్రథమాధ్యాయము। అతిష్ఠదేకపాదేననిర్ద్వంద్వో౽నిలభోజనః। శరణంతం ప్రపద్యే౽హం య ఏవ జగదీశ్వరః। ప్రజామాత్మసమాం మహ్యం ప్రయచ్ఛత్వితిచింతయన్। తప్యమానస్త్రిభువనం ప్రాణాయామైధసాగ్నినా। నిర్గతేనమునేర్వర్చ స్సమీక్ష్యప్రభవస్త్రయః। ఇత్యాది। అత్రిః। ఏశోర్ధ్వవస్థితిలయేషు విభజ్యమానైర్మాయాగుణైరనయుగం విగృహీతదేహాః। తే బ్రహ్మవిష్ణుగిరిశాః ప్రణతో౽స్మ్యహం వస్తేభ్యః క ఏవ భగవాన్ మయి హేమహూతః॥ ఏకో య ఏవ భగవాన్ విబుధప్రధానశ్చిత్తీకృతః ప్రజననాయ కథం ను యూయం। అత్రాగతాస్తనుభృతాం మనసా విదూరాబ్రూతప్రసీదతమహానిహవిస్మయో మే। దేవాః। యథాకృతస్తే సంకల్పో భావ్యంతే నైవనాన్యథా। తత్సంకల్పస్య తే బ్రహ్మన్ యద్వై ధ్యాయతి తద్వయం। అథాస్మదంశభూతాస్తే ఆత్మజా లోకవిశ్రుతాః। భవితారో౽౦గ భద్రంతే విస్రప్స్యంతెచ తేయశః। అని। అక్కడ గజేంద్రరక్షణమందు అఖిలామరమయుడని పించికొనుట విష్ణువుకిక్కడనత్రి మహామునిసంతానదానమందు లేకపోయెను। అక్కడ నిర్ణయింపబడిన వివిధలింగభేదాభిమానిత్వము బ్రహ్మరుద్రులకక్కడ లేకపోయెను। యీలాగు విరోధబాహుళ్యము కలదుగనక। "ఏవం గజేంద్రముపవర్ణిత నిర్విశేషం" అనె శుకవచనమర్థవాదవాక్యముగా తెలిసికొనెది। ఇందుకు గజేంద్రుడు తనభక్తుడుగనక విష్ణువచ్చుటయును అత్రిమధ్యస్థుడుగనక నిర్విశేషస్తుతి కనుగుణముగాను జగదీశ్వరత్వ మందధిక్రుతులై ముగ్గురూవచ్చుటయును, యుక్తమనివ్యవస్థ తెలిసికొనెది। గజేంద్రుడాపన్నుడై తనదైవమును సర్వోత్కృష్టరూపముగా స్తుతించినమాత్రమున నాస్తుతివాక్యములు పరత్వసాధకములుగా వేలాగంటె। లోకమందెటువంటి వాడైనా తనపెనిమిటిని పెండ్లామున్ను, యేలినవానిని భృత్యుడున్ను, ఆచార్యుని శిష్యుడున్ను దైవమును భక్తుడున్ను - అత్యున్నతిగా

పొగడికొనెది ధర్మము గనుక నిదియదార్థ నిర్ణయమం
ప్రమాణముగాదు । ఇదిగాక గజేంద్రుడాజన్మమందున శ్రీహరి
క్తుడుగానున్ననాటికిన్ని విష్ణునామోచ్చారణ సేయక నిర్విశేష
గా మూలబ్రహ్మమును గూర్చి మొరవెట్టిననాటికిన్ని ఆయాపద
ర్వర్తింప జేసేటందుకు విష్ణువుకే కర్తవ్యముకాని తక్కినవా
రికి పనిలేదు । యెలాగంటే లోకరక్షణార్థమైపరమాత్మ విష్ణ
వుడుపుట్టించినాడుగనుక - తనచేతనైనప్రయోజనమెల్లా తా
చక్కబెట్టవలెను । లోకమందునెవరైనానొకయుపద్రవపీడి
తైనజనుడు పట్టపురాజునుగూర్చిమొరపెట్టితే తత్తదధికారులై
రాజపురుషులువచ్చి కుదురుపరతురుకాని రాజునకుమొరపెట్టు
చున్నాడు రాజేవచ్చికాచననుపేక్ష సేయరాదు । ఆలాగున
గజేంద్రుడు పరమేశ్వరునిగూర్చి మొరపెట్టితే లోకరక్షణాధికా
రియైనవిష్ణువు రక్షించేది సహజమేకాని మరియొక విధముగా
లోకరక్షణార్థమైపుట్టించినందుకు- ప్రమాణము,అనుశాసనిక
శ్లో॥వామపార్శ్వాత్తథావిష్ణుం లోకరక్షార్థమీశ్వరః।అని-పుట్టి
చినమాత్రమేకాదు లోకరక్షణమందునియమించినాడు। వేదా
దస్తవమందు । జైమినివాక్యం। యదాజ్ఞయాజగత్సర్వం వ్యా
నారాయణఃస్థితః । అని। నియమించిన మాత్రమే కాదు లోక
ణాధికారమందు పట్టమున్ను గట్టినాడు ఉమా సంహితయం
రామోత్కర్షప్రసంగమందు॥శ్లో॥చక్రపాణింసమాహూయ
త్నసింహాసనే శుభె।అభిషిచ్యావరందత్వా ప్రభుంచాకరవంపిత
సృష్టిస్థితి వినాశానాం కర్తృత్వ మకుతోభయం। సర్వజ్ఞత్వ
సిద్ధించ దత్తవానస్మివిష్ణవె । అని । అదిగనుక గజేంద్రమో
ము । పరతత్వ లక్షణముగాదు ॥ ఇందుచేతనే పృశాసురు

❋ భస్మాసురవధ ❋

చంపవచ్చితే [illegible] శ్రీహరి [illegible] చొచ్చితే వా

ముగించిరుద్రుని రక్షించెగనుక నతడే పరబ్రహ్మమనుముచ్చట
నిరసింపబడెను । యేలాగంటే పూర్వోక్తరీతిని విష్ణువుశివా
జ్ఞా వశవర్తి గనకనే వృకాసురుడు స్వామి ద్రోహమునకు
వచ్చితే మొదలతననుగూర్చి తపస్సుచేసి మెప్పించివరము పుచ్చుకొ
న్నాడు గనుక తాబెట్టినచెట్టు తానరికి వేసుట ధర్మముగాదనిబా
ణాసురుని గర్వపరిహారము చేయించినట్టువలె నేముఖాంతరాన-
జేయదలచి ఆజ్ఞాపించితే వచ్చివానిపనిముగించిపోయెను అదెక్క-
డిమాట, వాడునెత్తిని చెయిబెట్టి చంపవచ్చితే జడిసి వైకుంఠము
నకు పారిపోతె శ్రీహరివచ్చికాచి వానిముగించెను లేకుంటేపారి
పోనేలాఅంటిరాఅది తెలియనిముచ్చటయేలాగంటే। చరాచరాత్మ
కములైన బ్రహ్మాండపఙ్క్తుల నిమిష మాత్రమున భస్మముచేసే
సామర్థ్యము గల లలాటలోచనునికి నొకతుచ్ఛరాక్షసునిముగిం
చేదెంతపని అదిగనుక వానిని గురిసేయక "పుత్రాదిచ్ఛేత్పరా
జయం" అనేన్యాయముచేత వీడెంత మేర పరువిడునో అనినటిం
చిననటనగానిభయపడి కాదు। చిన్నవాండ్లు తరుముకొనివచ్చితేత
మరుపరువులు వెట్టినటువలెనె- అదేడ మాటంటే । బ్రహ్మ ద
క్ష యమ మదనాదులన నాయాసమునశిక్షించుట దబ్బరై పోవును,
అయితె నిదిఅట్లుగాదు నెత్తిన చెయి బెట్టితె నెవరికైనాచావక
తీరదు। అమోఘవరముగనుకనంటేఅయినానొకరిమరుగుచొరపని
లేదు । ఉరులింగాకారుడైనప్పుడు శిరస్సు బ్రహ్మదేవుడు సగాన
నేకదివ్యవర్షములూర్ధ్వలోకగమనము చేసీన్ని కడగానక పోయె
ను, అనగావీడెంతవాడు, ఈకధముందర నుదాహరించవలసి వు
న్నదిగనుక వచన సంమతివ్రాయము । పొడవుపెరగకుంటెమా
నైశాని నాడున్న చోట నుండె అంతర్థానమై కాన రాకుంటే,
వారుసేయదగిన కార్యమేమి।ఆశక్తి శివునందు గలుగును । అతని
కటాక్షము చేత నింద్రరామచంద్రాదుల భ్రమించే పాటి అంత

ర్ధానవిద్య యింద్రజిత్తుకు గలుగగా తానుమాత్ర మంతర్ధాన
మైవాని నపలపింపలేదా? అందుకుప్రమాణ ముత్తరకాండమందు
శ్లో॥ మాహేశ్వరే ప్రవృత్తేతు యజ్ఞపుంభిస్సుదుర్లభె। కామగం
స్యందనం దివ్య మంతరిక్ష చరం ధ్రువం । మాయాంచ తామసీం
నామయస్యాం ప్రభవతె తమః । ఎతయాకిలసంగ్రామే మాయ
యారాక్షసోత్తమః । తద్యుద్ధస్యగతిర్వ్యక్తుం నశక్యావై సురాసు
రైః । అని । యీలాగునింద్ర రామాదుల భ్రమింపచేసేపాటిసామ
ర్థ్యమిచ్చ్యగా భస్మాసురు డనంగా నెంత। అది గనుక అపలా
యనము విలాసముగా దెలిసి కొనేది లేకున్నట్టాయెనా విష్ణుపు
రాణ భాగవతముల జెప్పిన "ఇతినిశ్చిత్య యవనఃప్రాద్రవంతః
పరాఙ్ముఖం" అని, "పలాయనం యదుకులె జాతస్యతవనో
తం" అని । శత్రుడైన కాలయవనుడు తరుముకొనిరాగా పారి
పోయి ముచికుందుని మరుగు చొచ్చి అతనిచేత జంపించుటయ
నుశ్రీకృష్ణునికినైచ్యాపాదకమవును॥ * ॥ ఇకనీశ్వరత్వా సాధా
రణలక్షణమైనకర్తుమన్యథాకర్తుమకర్తుంసామర్థ్యమున్ను శి
నందేకలుగుట దెలిపెను । యేలాగంటే । యెవరి చేతనూ గా
ప్రయోజనమునుతా జేసుటకర్తుం సామర్థ్యము । అన్యులచేతగా
నికాలకూటభక్షణకామదహన త్రిపురవిజయాదులు శివుడు చేసె
ను । అందుకురామాయణము॥శ్లో॥ దేవానాం విద్రవందృష్ట్వా శ్రు
త్వావాక్యంచ శార్ఙ్గిణః । హాలాహలం విషం సర్వం ప్రజగ్రా
హామృతోపమం । అని,బ్రహ్మాండద్విషష్ఠితమాధ్యాయము బ్రహ్మ
వాక్యం॥శ్లో॥ తస్యవిష్ణురహంవాపి సర్వేవా సురపుంగవాః। నశక్తు
వంతివై సోఢుం। వేగమన్యత్రశంకరాత్ ।విష్ణోక్షిప్త మానేన కా
లానలసమత్విషా । నిర్దగ్ధోరక్త గౌరాంగఃకృతఃకృష్ణో జనార్దన
అని। భాగవతాష్టమస్కంధషష్ఠాధ్యాయము॥ శ్లో॥ నిర్మథ్యమాన
దుదధేరభూద్విషంమహోల్బణం హాలహలాహ్వమగ్రతః ।

త్యాది, భీతాః ప్రజా దుద్రువురంగ సేశ్వరా హ్యరక్ష్యమాణాశ్శరణం సదాశివం॥ ఇత్యాది, ఏతస్పరం నపశ్యామో నపరం తేమహేశ్వరః । మృడనాయమహాలోకస్య వ్యక్తిస్తే వ్యక్త కర్మణః ॥ రామాయ

❋ కామసంహారాదికము. ❋

ణము ॥ శ్లో ॥ అశరీరః కృతః కామః క్రోధా దవేశ్వరేణవా। అనంగఇతి విఖ్యాత స్తథా ప్రభృతిరాఘవ । అని । త్రిపురవిజయం। యజు స్సంహిత "సతిస్రః పురోభిత్త్వే భ్యోలంకేభ్యో సుధారణ ప్రాణుదత" అని । ఇదికర్తుంశక్తి। ఇకనితరులచేత సేయకనూనెటందుకశక్యమైనటువంటి ప్రత్యభావవిద్యానిథ నాదులుసంభవింపకుండా జేసుకొనుట | అకర్తుం సామర్థ్యము । ఆది శివునదెకలదందుకు రుద్రసూక్తము । స్థిరేభిరంగైః పురురూపడుగ్రః। అని, రామాయణమునందున్న॥ శ్లో॥ దేవతానాంవచః శ్రుత్వా సర్వలోకమహేశ్వరః। బాఢమిత్యబ్రవీత్స ర్వాన్పున శ్చేదమువాచహ। ధారయిష్యామ్యహం తేజ స్తేజస్యేమస హోమయా। త్రిదశాః పృథివీచైవ నిర్వాణమధిగచ్ఛతు ॥ అని । ఇది అకర్తుం సామర్థ్యము। ఇకనొకతీరుననున్న వస్తువు మరొకతీరువుగా జేసుట అన్యథాకర్తుం సామర్థ్యము। అశరీరుడైన మదనునికి భార్య మైనరతీదేవి మాత్రమునకు సశరీరత్వము గలుగజేసుట। దక్షుని తలగొట్టిగొరెతలచేత నేవ్యవహరింపజేసుటయును। భగునికన్నులుదివిచియవి వినాగా నే చూపుగలుగ జేసుటయును। పూషునిదంతభంగము జేసిఅవి వినాగానే భక్షణాదికముసేయ జేసుటయును। ఇత్యాది సామర్థ్యము శివునందేకలదు। ఇతర దేవతలైతే వస్తుస్వభావము ననుసరించె తమసామర్థ్యముచూపుదురు। అన్యథాకరణసమర్థుడున్న। శివుడే

అందుకు క్రమ క్రమమునే ఉదాహరణములు। కాళివాసః। శరీ
గృహీతానునయేన కామం ప్రత్యర్పితస్స్వాంగమివేశ్వరేణ।ఉత్త
రరామాయణం। ఈకథకు(స్త్రీ)పురుషత్వములు॥శ్లో॥ఏవంసరాజా
రుషోమాసంచరతిధార్మికః। త్రైలోక్యసుందరీ నారీమాసమేకం
థాభవేత్ ।అనితన్నవర్తకత్వమున్నకూడనె జెప్పెను। ద్విజాః
ణుతమేసర్వేయచ్ఛ్రేయః పార్థివస్యవై । నైవపశ్యామిశైషం
మంతరేణవృషధ్వజం। దేవంప్రసాదయిత్వాహంపురుషోయంభ
త్వితి।అని।తతఃప్రీతోమహాదేవః పురుషత్వందదౌపునః । శ్రి
యాఃసుమహాతెజాదత్వా చాంతరధియ్యత । అనిదత్తాదులకు
చతుర్థస్కంధము।శ్రీభగవానువాచ। ప్రజాపతేర్దగ్ధశీర్షోభ
త్వజముఖంశిరః । మిత్రస్యచక్షుషేక్షరణం భాగంస్వంబర్హిషో
గః। పూషాతుయజమానస్య దద్భిర్భక్షతుపిష్టభుక్ । దేవా
ప్రవృత్తసర్వాంగాపత దుచ్ఛేషణందదుః । బాహుభ్యా
నోః పూష్ణోహస్తాభ్యాం కృతవాహవః। భవంత్వధ్వర్యవశ్చా
బస్తశ్మశ్రుర్భృగుర్భవేత్ । అని।అదిగనకనే। అఘటితఘట
నాసామర్థ్యముగల ఈశ్వరత్వము శ్రీమహారుద్రునందే యో
రూఢిసిద్ధము । శ్రుతి । ఈశ్వరస్సర్వభూతానాం। అని। మంత్రో
పనిషత్తు । తమీశ్వరాణాంపరమంమహేశ్వరం । అని। యః
సమహేశ్వరః । అని।గీతలందు । ఈశ్వరస్సర్వభూతానాం
దదేశేఽర్జునతిష్ఠతి।అని॥శ్లో॥ద్రోణపర్వం। ఉపాస్య ఈశ్వరస్తస్య
మూర్తీ నామపిసంతతం । తదుపాస్తిప్రవక్త్రుత్వాత్ ఉపా
స్యాఃఫలార్థిభిః । అని।ద్వాదశస్కంధం। అచాపాఈశ్వర
ర్యయా । అని।అష్టమస్కంధం । ఏతత్పరంనపశ్యామోనపరం

మహేశ్వరః। ఇట్లని కాళిదాసు నిశ్చయించినాడు॥శ్లో॥ అణిమాదిసుణాధారమస్పృష్ట పురుషాంతరం । శబ్దమీశ్వరఇత్యుచ్చైః సార్ధచంద్రంబిభర్తియః । అని,అదిగనక నే నిఘంటున్ను“ఈశ్వరశ్శర్వ ఈశానః” అనేనిర్ణయించెను విష్ణువై తేనీశ్వరుడుగాడు మహదాఖ్యతత్త్వము।ఆలాగె ద్వితియ్యస్కంధం॥ శ్లో॥ యచాహుర్వాసుదేవాఖ్యం చిత్తంతన్మహదాత్మకం। అని। శ్రుతిన్ని“వాసుదేవః పరాప్రకృతిః” అనివున్నదిగనక నదిగనకసకలజగదుత్పత్తిస్థితిలయకర్తయును। సమానాధికరహితుడున్ను సంధ్యోపాసనాదిసకలవైదిక కర్మప్రతిపాద్యుడున్ను శివుడుగానితక్కినవారుగారు। అదిగనకనింతపర్యంతమున్ను దాహరించినశ్రుతిస్మృతిపురాణేతిహాసవచనబలముచేత బ్రహ్మత్వమురుద్రునిగడవ నితరదేవతలందు నిరసింపబడెను । విష్ణుబ్రహ్మేంద్రులాయననుజ్ఞనవాంతరసృష్ట్యాదికర్తలున్ను ఆయనముఖ్యాంశసంభవులూగనక నౌపచారికప్రసంగమందు బ్రహ్మమున్ననిపించి కొందురు।ఇట్లనిసర్వమురమణీయ్యము॥ ❋ ❋ ❋ ❋ ❋

గద్య, ఇది సాత్త్విక బ్రహ్మవిద్యా విలాస నిరసన మందు బ్రహ్మత్వ ప్రతిపాదకమనునది చతుర్థప్రకరణము.



వైదికప్రశంస

శ్రీపరమవైదికాచా। రాపాద్యనితలతు దాశరథిరచితసప్త
పర్యాప్తున్ భసితా । లేపాంగుని చందవోలిలింగోద్భవుని
వైదికమనంగా మూడువిధములది పరమవైదికమున్ను వైదికము
న్ను మిశ్రవైదికమున్నుఅని । యిందుకువచనప్రమాణం। వైదిక
యమిత్యాహూరాద్యంపరమవైదికం । ద్వితీయ్యాంవైదికంప్రోక్తం
తృతీయ్యాంమిశ్రవైదికం।అని। యిందుకులక్షణం॥ శ్లో॥ వేదాంత
దేవస్యతప్తచక్రాదిధారణం । ధవళచ్ఛిద్రోర్ధ్వపుండ్రం శ్రీ
దష్టాక్షరీజపం । సాలగ్రామార్చనంముఖ్యం తదీయ్యాంత
సేవనం । శ్రీమన్నారాయణంనామ ఏకాదశ్యాముకామ్యకం।
క్తిదాష్టకమేతాని సర్వేపరమవైదికే। అని,దిపరమవైదికలక్షణం
గంగాగీతాచగాయత్రీతు లసీగోపిచందనం। ఏకాదశీహరి
మసాలగ్రామశిలార్చనం । వైదికాష్టకమేతాని నియమేన
దినే।అని, వైదికలక్షణం । ఆదిత్యమంబికాంవిష్ణుం గణనాథం
హేశ్వరం। పూజయేత్పంచపూజ్యాశ్చ తత్తత్ఫలమవాప్నుయాత్
అని, మిశ్రవైదికలక్షణం। యికవీటికిఫలములు—ఐహికంపా
ష్మికంచమోక్షఏతత్ఫలత్రయం । యద్భావేనపుమానిచ్ఛేత్తద్భ
మ్మిశ్రవైదికే । రాజసంవైదికంవిప్ర సత్వంపరమవైదికం ।
వంచతామసంజ్ఞేయంత త్రైవంమిశ్రవైదికం । తమఃపరస్తా
మంపదంప్రాప్నోతివైష్ణవః । స్వర్గాదిబ్రహ్మలోకాంతం
ప్రాప్నోతివైదికః । కైలాసనామమధరం పదంప్రాప్నోతిమైశ

క్||అని——ఇత్యాదివచనప్రామాణ్యముచేత వైష్ణవపరమవైదికశబ్దములు పర్యాయపదములుగా వ్యవహరించినారు । గనకాను,లక్షణైక్యము గలిగియున్నదిగనుకను,తప్తముద్రాభిర్ద్రోర్ధ్వపుండ్రాది చిహ్నములుగలది,పరమవైదికం । శైవముతామసము।యీతప్తముద్రాభిర్ద్రోర్ధ్వ పుండ్రాదిధారణముశ్రుతివిహితమైనందుకు ప్రమాణము । అథర్వణమహోపనిషత్తున బ్రహ్మసూక్తమందున్ను । దక్షిణేతుభుజేవిప్రోబిభృయా ద్వైసుదర్శనం। సవ్యేతుశంఖంబిభృయాదితి బ్రహ్మవిదోవిదుః । ఖాండవవేదము,"దేవా స్తాయేనవిద్రుతేనబాహునా సుదర్శనేప్రయాతం । స్వర్గమయాంకితామన వాలోకవిస్పృష్టవితత్వ్యయంతి, బ్రాహ్మణస్తద్వ్యయతి । సర్వావైదేవతానాంసర్వావై విప్రాణాంసర్వావై క్షత్రియాణాంసర్వావై వైశ్యానాంసర్వావైశూద్రాణాం ఇత్యగ్నినావైతూతాతప్తంచక్రంద్విభుజేధారయామ్యూర్ధ్వంతూలిఖేత్తస్మా ద్వి రెఖంభవతిపునరాగమనంనయతి బ్రహ్మణస్సాయుజ్య గ్ సలోకతామాప్నోతి"అని। ఇదిగాకమరిన్ని అథర్వణబ్రహ్మసూక్తరుచి బాష్కలయజుర్బృహదారణ్య భేదసుదర్శనోపనిషద్రుక్సామయజుఃకారక కఠవల్లీకైవల్యతుంగ శాఖలందున్ను, వృద్ధమనువాసిష్ఠవిహగేంద్ర శాండిల్యాదిస్మృతులందున్ను పరాశరవిష్ణువామనాదిత్య లింగాగ్నేయ బ్రహ్మకైవర్త బ్రహ్మాండపద్మవరాహగారుడాది సంహితాహరివంశములందున్ను చెప్పియున్నది,చూచికొనేదనిన్ని ఇత్యాదిప్రమాణపురస్సరముగా తప్తముద్రాది చిహ్నములుగల వైష్ణవము పరమవైదికమని సాధించికొన్నారు। వారుపరమవైదికమనుకొన్నమాటె సత్యముయేలాగంటె।పరం।అవైదికంఅనెపదవిభాగముచేతసమర్థించితె।పరం। ఉత్కృష్టమైన అవైదికలక్షణమునకు సరిపోయ్యాని, అందుకు। ఇదంతయుకల్పితాభాసనిర్ణయముగాని యథార్థముగాదదెటువలెనంటె। తప్త

ముద్రాదిధారణము వైదిక మాత్రవిషయమైననుపరమవైదికత్వము సంపాదించికొంటిమని సంతోషించికోవచ్చును । మొదలికి వైదికకర్మాధికారముద్విజ మాత్రునికల్లా విహితమైనదిగాదు, పరమవైదికుని కేలాగువిహితమయ్యెను? అయితేవారుదాహరించిన శ్రుతులుప్రమాణములుగావా అంటేకావు । యేటువలెనంటే వారుదాహరించిన వచనములున్ను మరియున్నుదాహరింపగలవచనములకన్నిటికి న్నుత్తరముచెప్పెము "దక్షిణేతుభుజేవిప్రో" అనేశ్రుతిన్ని "చక్రంబిభర్తివపుషాభితత్వం బలందేవానామమృతస్యవిష్ణోః సయాతినాకందురితా విధూయ" అనేశ్రుతిన్ని। ఖిలసంహితలలోనివనిఅన్నారు గనకానీశ్రుతులు వైష్ణవులుదక్క నితరులైన కల్పసూత్రకారులుగానీ స్మృతివ్యాఖ్యాతలైన విజ్ఞానేశ్వరచంద్రికాకారులుగాని ఉదాహరించుటలేదుగనకాను శ్రుతిస్మృతివిరోధన్యాయముగల్గి యున్నదిగనకాను కల్పితములనితోచగానివిశ్వాసయోగ్యములైయుండవు। అయితే "చరణంపవిత్రంవితతంపురాణంయేన పూతస్తరతి దుష్కృతాని। తేనపవిత్రేణశుద్ధేనపూతా అతిపాప్మానమరాతింతరేమ" అని "లోకస్యద్వారమర్చిమత్పవిత్రంజ్యోతిష్మద్భ్రాజమానంమహస్వత్ । అమృతస్యధారాబహుధాదోహమానంచరణం నోలోకేసుధితాందధాతు" అని, "పవిత్రంతే వితతంబ్రహ్మణస్పతేప్రభుర్గాత్రాణిపర్యేషివిశ్వతః। అతప్తతనుర్నతదామోఅశ్నుతే శ్రితాసఇద్వహంతస్తత్సమాశత" అని, యీలాగుచరణశబ్దపవిత్రశబ్ద ప్రయోగముచేత చక్రమనితోస్తున్నది, గనుక చక్రాదిధారణము పవిత్రత్వసంపాదకమైయున్నది గనుక ప్రాగుక్తఖిలశ్రుతులకున్ను తిత్వప్రామాణ్య విశ్వాసమెకలదంటిరా, అవును, మొదలికీ వ్యక్తశ్రుతులందు చక్రాదిధారణవిధానము గలిగియుంటే గదా ఖిలశ్రుతులకు ప్రామాణ్యముగలిగెది, అదెటువలెనంటే "చరణ

విత్రం"అనేవాక్యమున్ను "పవిత్రం తెవితతం బ్రహ్మణస్పతె"అనేది
న్ని దశాపవిత్రసోమధారా ప్రవర్గ్యఘర్మాది ప్రతిపాదకములై
బోధాయ నాపస్తంబాదులచేత అరుణకేతునఘమాద్యభీష్ట వాదీ
శానాగ్నేయదిగ్జపాదులందు వినియోగింపబడ్డవి, గనుక వినియోగ
విధాయకత్వముల కనుకూలమైయున్నదది గనుక చక్రాదిధార
ణవిధిపరత్వము దుర్లభమాయెను - ఇదిగాక అపామెఘ్యలలో
చరణెష్టిలో, చరణంపవిత్ర మిత్యాదిమంత్రము పుణ్యాహవాక్యంన్ని,లో
కస్యద్వారమన్నది యాజ్యానుగనుక తదనుగుణముగానై నావ్యా
ఖ్యానము సేయదగినది, యెటువలెనైనానేమి యీమంత్రములు పాం
చరాత్రాగమ వచనములచేత సుదర్శనప్రతిష్ఠాస్నప నాదులందు
వినియోగింపబడినవగుట బట్టి, విని యోగానుసారమున చక్రా
దిధారణ పరంగానున్ను వ్యాఖ్యానము సేయదగినవని యొకయు
క్తి గలదైనాగానీ యీతంత్రవినియోగముగడవ శ్రౌతవినియోగ
ముబలవంతమనే న్యాయముచేత బోధాయనాపస్తం బాదశ్రౌత
వినియోగానుసారమున నేదశాపవిత్ర సోమధారాది పరత్వ
ముగానె వ్యాఖ్యానము సేయుదగినది, అవుగాక!సుదర్శనప్రతిష్ఠా
దులందు విధాయకత్వముగలుగుగాక?అది యీమంత్రమందే నా
పరొక మంత్రమందా యెక్కడావినబడదు గనుక పరొకమంత్ర
మందనేమాటలేదే యీమంత్రమందే అంటేమిఃక్కిలిగూడదు, కొం
తభాగము వినియోజకమున్ను కొంతవిధాయకమున్నంటే అత్మస్వ
యమవుచున్నది,గనుక నదిగాకవినియోగత్వశేషత్వము లేక కా
నివిధాయకత్వమున్ను ముద్రాధారణ విధాయకత్వము లేక కాని
వినియోగశేషత్వమున్ను గలుగదు,గనుక నన్యోన్యాశ్రయ దోష
మున్ను ప్రాపించును, కొన్నియెడల మంత్రలింగ సామర్థ్యముచే
త పరొకకర్మమందు వినియోగింపబడినపద్దటికిన్ని ఆమంత్రముల
కుప్రకరణానుగుణ్యముగానే వ్యాఖ్యానము సేయదగును గాని

వినియోగాను సరణము నగూడదు, కొన్ని యెడలను ప్రకరణవినియోగములోనగూడును యీమంత్రమునందునే వరసచూచినాచక్రాదిధారణవినియోగ ప్రసంగము లేదు- మరొక మంత్రముచేత వినియుక్తమైనదంటిరా శ్రుతివాక్యముచేతనా అశ్రౌతవాక్యముచేతనా శ్రుతివాక్యమంటే దశాపవిత్రసోమధారా ప్రతిపాదకత్వమున్న ఈశానాగ్నేయ ధిగ్జపాదులందులవినియోగమున్న వినాగాచక్రాది ధారణాదులందుల నొకానొకటిన్ని వినియోజక శ్రుతివాక్యాంతరమువినబడదు గనుక లేదే? పాంచరాత్రాగమవాక్యముచేత సరే యనదితాంత్రికమగుగాని శ్రౌతముగా నేరదు అయితే "యెనపూతస్తరతిదుష్కృతాని" అనే పాపనివృత్తి హేతుత్వము చక్రమందు గలిగియున్నదిగదా అంటే ధ్యానజపాదులచేత సంభవించును- అక్కడిమాట పవిత్రపూతశబ్దములచేత తప్తముద్రాధారణమే ప్రకటమగుచున్నదంటే "దేవోవస్సవితోత్పునాత్వచ్ఛిద్రేణ పవిత్రేణ" అనేమంత్రముచేత సూర్యముద్రా ధరించుకొనవలయును- ఇక "పవిత్రంతెవితతం" అనేమంత్రమున్న కృఛ్రచాంద్రాయణాది తపస్సులచేత తప్తముగావలెనని చెప్పుచున్నదిగాని తప్తముద్రాధారణము చెప్పుటలేదు, ప్రకరణవిరోధము గలిగియున్నదిగనుక నటువలెనే "తపసాబ్రహ్మవిజిజ్ఞాసస్వ" అనివున్నది తపమనంగానుపవాసాదులు, ఆలాగే "ఆతపానశనాత్" అనిశ్రుతిమరిన్ని "సత్యేనలభ్యస్తపసాహ్యేషఆత్మా" అని "తపమేతంవేదానువచనేనబ్రాహ్మణావివిషంతియజ్ఞేనదానేనతపసానాశకేన" అని, ఆరణ్యావచనముచేత తపస్తాపమునకు మోక్షప్రాప్తిన్ని చెప్పఉన్నది, అక్కడిమాటం టేను "తప్తగాత్రాదగ్నినాపచ్యమానాదభిశూలం నిహితస్యావధావతే" నేశ్రుతివాక్యముచేత శూలముద్రయును ధరించికొనే వలసివచ్చును, ప్రకరణాద్యనుగుణ్యవిరోధము రెంటికిన్ని సమానమె గనుక ఇదుకారణ "పవిత్ర...చక్రలాంఛనం" అనే...ద్వారా...

కల్పితనిఘంటు వాక్యమున్ను ప్రకరణాదివిరోధానబట్టిన్ని లోక వ్యవహారగృహీత సంకేతనిఘంటు విరోధానబట్టిన్ని ప్రామాణికులైన ఇతర శ్రౌతస్మార్త గ్రంధకారులు పరిగ్రహించుట లేదు । గనకి నున్ శ్రీశాస్త్రిమందు "పవిత్రంచరణంసవిః" అనేసంకేత వాక్యము పౌరుషమాయె గనకననాదిశ్రుతివ్యాఖ్యాన సమర్థముగాదు, ఇటువలెను ప్రత్యక్షశ్రుతి సంవాదము దొరకదాయెగనక ఖిలశ్రుతుల ప్రమాణములాయెను । అయితె "దక్షిణేతుభుజెవిప్రః" అనేవాక్యమున్ను "ధృతోర్ధ్వపుండ్రః కృతచక్రధారీ" అనేదిన్ని పారమేశ్వరాది వైష్ణవాగమములందును పబృహించి నారుగదాఅంటె । ఆపాంచరాత్రాది వైష్ణవాగమములు ప్రమాణములుగావ డెటువలెనంటె॥శ్లో॥కాపాలంపాంచరాత్రంచయామళంవామమహార్హతం । ఏవంవిధాని చాన్యాని మోహనార్థాని తానితు।అని।బ్రహ్మాండపురాణము ॥శ్లో॥ కాపాలం లాకులంవామం పాంచరాత్రం తథైవచ । పరాశరపురాణం । ధర్మాధర్మాది విజ్ఞానేత్వాగమాః పురుషోదితాః । పాంచరాత్రాదయ స్సర్వేన ప్రమాణమితిస్థితిః । స్కాందపురాణము । పాంచరాత్రాది మార్గాణాంవేదమూలత్వమాస్తికె। నహిస్వతంత్రాస్త్వేతేనభ్రాంతిమూలాని రూపణె: అని,అయితే వేదోపబృంహకములైన పురాణగణనలోనిదైన పాద్మోత్తరభాగమందున "ఇదంమహోపనిషదిప్రోక్తంచకాది ధారణం" అనిపలుకు చున్నది గనక । ఖిలశ్రుతులకు ప్రామాణ్యముగలిగేనంటె ఆవాక్యము తంత్రానుసరణమున పాంచరాత్రాద్యాగమానుసారిగనక పురాణవాక్యమైనా ప్రమాణముగాదు।అలాగెపరాశరపురాణం॥శ్లో॥యత్తుతంత్రాను రోధేనకథితం తత్పరిత్యజేత్ । పురాణేధర్మశాస్త్రేవా య

త్నతోవైదికోద్విజః। అని, తంత్రానురోధమునబలుకుట- యెలాగ
న జెల్లుఁబవలెనంటె। ఆపరాశరుడె తెలిపెను॥ శ్లో॥ పురాణేధర్మశా
స్త్రేవా హ్యర్థశ్రుత్యావిరుధ్యతె। సతంత్రార్థస్తువిజ్ఞేయస్సర్వ
దానైవవైదికే। స్మృతయశ్చపురాణానిభారత ప్రముఖాన్యపి
క్వచిత్కదాచిద్భ్రష్టానాం - వేదార్థధర్మాన్ బృవంతిచ। అని, శ్రు
త్యాది విరుద్ధమగుట, యెటువలెనంటె నీప్రకరణమందె తర్వాత
దెలిపెను। అదిగనక - పద్మవరాహాది పురాణములను భారత
మందు జెప్పిన శ్రుతివిధాన ప్రశంసఅశ్రౌత విధానమునకు శ్రౌ
తత్వము సంపాదించి ఉత్కర్షించే అర్థవాద లక్షణముగా
దెలియబడెను। అయితేనీలాగున। శ్రౌతముగానిదె శ్రౌతమ
నిఔపచారికముగా వర్ణించు టెక్కడనైనాకలదా అంటె కల
దు ఆపస్తంబాదిముని ప్రణీతకల్ప సూత్రములలోనిదైనవైఖానస
సూత్రములున్న శ్రౌతమని ఆపాదోత్తరభాగ మందెవైష్ణవా
హ్నికకథనమందుకీర్తించినారు॥ శ్లో॥ శ్రుతిస్మృత్యాగమప్రోక్తం
ష్ణ్వారాధనమాచరేత్। అని, ప్రారంభించి "శ్రౌతంవైఖానసంప్రో
క్తంస్మార్తంవాసిష్ఠముచ్యతె। పాంచరాత్రాగమప్రోక్త మా
మోక్తంతదుచ్యతె। అని, యీలాగేఅనితెలిసికోనేది। ఇకప్రత్య
క్షశ్రుతులని ఉదాహరించిన చరణంపవిత్ర మిత్యాదిమంత్రములన్న
థాసిద్ధములై చక్రాదిధారణవిధాయకములాయెగనక। ఖిలసం
హితావాక్యములకు శ్రౌతత్వాశ్రౌతత్వ శంకనివర్తించవదా
ను। అదిగనకనేత ప్తచక్రాది ధారణమందు నిత్యాది వైది
మంత్రము లుచ్చరింపుచూ జేయుమని వినియోగించుట లేదు మరి
మంటే ఆగమ మంత్రోచ్చారణము చేతనే సేయవలెనని
యోగించినారు - అటువలెనే। విహగేంద్రసంహితయందు। శ్లో

వాక్యం॥ శ్లో॥ అగ్నినైవతుసంయుక్తం చక్రమాదాయమామకం। దక్షిణం బాహుమూలస్వందహేద్విగతసాధ్వసః । అథవాక్యేనకేనాపివైష్ణవేనమహాత్మనా । లాంఛనంబిభృయాచ్చక్రం పాంచజన్యంతథైవచ । ఉచ్చారయన్నిమంమంత్రంహృదయే మాంవిచింతయన్ । సుదర్శనమహాజ్వాల కోటిసూర్యసమప్రభ । అజ్ఞానాంధస్యమే దేవవిష్ణుమార్గం ప్రదర్శయ । పాంచజన్యనిజధ్వానధ్వస్తపాతకసంచయ। పాహిమాం పాపినంఘోర సంసారార్ణవపాతితం । ఇతిమంత్రంసముచ్చార్యదహేత్స్వయంభుజంతథా । ఏతేనైవ విధానేన శంఖంచక్రంచధారయేత్ । త్రిషులోకేష్వసందిగ్ధామద్భక్తఇతిగీయ్యతే । అని । అదిగనకముద్రాధారణము తాంత్రికముగానిశ్రౌతముగాదు,అయితే । నిష్కలం నిరాఖ్యాతఃశుద్ధోదేవఏకోనారాయణః । అని । నారాయణోపనిషత్తున శుద్ధుడనిచెప్పెగనకసకల జనాప్తుడున్ను సర్వజ్ఞుడునైననారాయణుడు జెప్పిన ఆగమమప్రమాణముగాదు గనక ఆగమోక్తమైనచక్రధారణము విహితమెఅంటిరా । అటువంటి నారాయణుడు జెప్పినబౌద్ధాది మతశాస్త్రములున్ను ప్రమాణములే అవును, తదుక్తాచారములున్ను వైదికములేఅవును । అయితే । మాయామోహేనాయమఖిలాన్ దైత్యాంస్తాన్మోహయిష్యతి।అనిన్ని, ఎవమోహంసృజామ్యాశు యోజనాన్మోహయిష్యతి।అనిన్ని, వరాహవిష్ణుపురాణాదివాక్యములచేత రాక్షసమోహనార్థమై సంకేతించిచెప్పినాడని కనిపించెగనుక బౌద్ధాది శాస్త్రములప్రమాణమగుట సకలమతసమ్మతమాయెను- పాంచరాత్రమైతే॥ఇదంమహోపనిషదంచతుర్వేదసమన్వితం । సాంఖ్యయోగకృతంతే

షుపాంచరాత్రానుశబ్దితః । అని, భారతమందు మహోపనిష
న్నిన్ని చతుర్వేదసమ్మితమనిన్ని చెప్పబడ్డది- గనుక నేలాగున మో
హనార్థమనవచ్చునంటే ఇదిన్ని బౌద్ధాది శాస్త్రములవలె
మోహనార్థమై సృజించినందుకు ప్రమాణము దెలిపెను- కూర్మ
పురాణమందుభగవద్వాక్యం॥ శ్లో॥ తస్మాద్వై వేద బాహ్యానాం ర
క్షణార్థాయపాపినాం। విమోహనాయశాస్త్రాణి కరిష్యామో వృష
ధ్వజ।ఏవంసంబోధితోరుద్రో మాధవేనమురారిణా।చకారమోహ
శాస్త్రాణికేశవోపిశివేరితః । కాపాలంలాకులంవామం భైరవం
పూర్వపశ్చిమం । పాంచరాత్రంచ కాలంచ తథాన్యానిసహస్రశః
అని, పాంచరాత్రమున్ను కొంత మోహనార్థమున్ను కొంత వే
దబాహ్యుల నిమిత్తమున్నయ్యే వేసృజించుట, ప్రమాణపురస్సర
గా దెల్పితిమి గనుక వైదికులకుప్రమాణముగాదు-ఉపనిషత్తునంది
న శుద్ధత, నారాయణునికి వాస్తవశుద్ధివిషయముగాని వ్యావహారిక
శుద్ధివిషయముగాదు - మహామోహాఖ్య పురుషాదిరూపధరుడున్ను
గనుక అయితే పాంచరాత్రోత్కర్షపరములైన భారతాదివచ
నములకేమిగతిఅంటే వేదముఖమునధర్మాధర్మములు తెలుసు
నధికారములేని స్త్రీశూద్రాదుల కుపకారముగారచించిన శా
ముపంచమవేదమని ప్రశంసించినట్టువలెను॥ శ్లో॥ అత్యంత స్ఖలిత
తుప్రాణినాంవేదమార్గతః । పాంచరాత్రా దయోమార్గా
కాలేనైవోపకారకాః। అనేస్కాందవాక్యముచేతను॥ శ్లో॥ క్వచి
దాచిద్భ్రష్టానాంవేదాద్ధర్మాన్ బృవంతిచ । అనే పరాశరవాక్య
చేతనున్ను వేదమార్గపరిభ్రష్టులైన వ్రాత్యాదులకు కాలాంత
రమందును పకరింపజేసేది. గనుక వారినిమిత్తమే మహోపనిష
న్నుచతుర్వేదసమ్మితమనియును పచరించుటగా దెలిసికోనేది.

గే భారతమందు భీష్మవచనమున్న॥ శ్లో॥ సాత్వతంవిధిమాశ్రిత్యప్రోక్తః సంకర్షణేనతు। ద్వాపరస్యయుగస్యాంతే చాదౌకలియుగస్య చ। అని, వేదోక్తధర్మములు నడవనధికారములేని కలియుగాదికాలముల కుపయోగించునని నుతించుటాయెను - అదిగనుక తప్తముద్రోర్ధ్వపుండ్రాదులకు శ్రౌతత్వముదుర్లభమాయెను- ఆలాగె పరాశరపురాణము॥ శ్లో॥ శ్రౌతలింగంతు విజ్ఞేయంత్రిపుండ్రోద్ధూళనాత్మకం । అశ్రౌతంతూర్ధ్వపుండ్రాదినైవతిర్యక్త్రిపుండ్రకం। అనిఉన్నది అయితె నారదీయోపపురాణమందు॥ శ్లో॥ యజ్ఞోదానం తపోహోమః। స్వాధ్యాయః పితృతర్పణం। భస్మీభవతితత్సర్వమూర్ధ్వపుండ్రంవినాకృతం । అనిన్ని, బృహన్నారదియ్యం॥ శ్లో॥ ఊర్ధ్వపుండ్ర ధరోయస్తుతులసీమూల మృత్తికాంతస్యైవనేత్రం తస్యస్యాన్మాఘిదో ర్బిభుయాత్కళాం । అని । విష్ణుధర్మోత్తరము ॥ శ్లో ॥ గంగామృదోర్ధ్వపుండ్రంయంబిభర్తిన టలెయదా । తద్దైవతస్యపి తరోబ్రహ్మలోక మవాప్నుయుః। గంగాతీరమృదాయస్తు బిభుయాదూర్ధ్వపుండ్రకం । తన్నరం యేనిరీక్ష్యంతె తె యాంతిత్రిదివంనరాః । అని । సత్యవ్రతుడు॥ శ్లో॥ ఊర్ధ్వపుండ్రా మృదాశుద్ధోలలాటె యస్యదృశ్యతె । స చండాలోపిశుద్ధాత్మాపూజ్య ఏవనసంశయః । అని । యీలాగె హారితస్మృతియందు నూర్ధ్వపుండ్ర తప్తముద్రాదులు వైదికులకు విధించి యున్నవి । ఏతన్మూలములైన । ధృతోర్ధ్వపుండ్రమిత్యాదిశ్రుతులు ప్రమాణములుగావా అంటే । స్మృత్యాదివచనము లెల్లా నితరవచనముల చేత నిందింపబడ కుండవలెను- యీవిధమున బహుతరముగా నిందింపబడినవిగనక నీవచనములు మూలశ్రుత్యను రూపకములుగావు - యెక్కడ నిందించినారంటె

తెలిపెము । విష్ణుస్మృతి । శంఖంచక్రం మృదాయస్తు కుర్యా
త్తాయసేనవా । సశూద్రవద్బహిష్కార్య స్సర్వస్మాద్ద్విజకర్మ
ణః । యథాశ్మశానగంకాష్ఠమనర్హం సర్వకర్మసు । తథా
క్రాంకితోవిప్రోప్య నర్హస్సర్వకర్మసు । శంఖచక్రాద్యంకన
చనృత్తగీతాదికంతథా। ఏకజాతేరయంధర్మో నద్విజాతేః కదా
చన । అని । బృహన్నారదియ్యం । యస్తుసంతప్తశంఖాదిలి
హ్న పశుర్ద్విజః । ససర్వస్మాద్బహిష్కార్యో నాభోగీచండాలః కోటిజన్మ
చక్రాంకితతనుర్వాపి రాజన్లింగాంకితోపివా । నాధికారీస
యఃశ్రౌతస్మార్తేషుకర్మసు।గోబిలస్మృతి॥శ్లో॥శ్రౌతస్మార్తా
యావిప్రోనాంకమేదంగమాయుధైః । అపివిష్ణ్వాదిసంబంధై
పూర్వాపతితోభవేత్ । అజ్ఞానాదథవాలోభాద్వాగతోవా
శనం । ధత్తైకులఘ్నంతం దృష్ట్వాసవాసాజలమావిశేత్ ।
జాగ్రంసలిలెనైవ విలిఖేద్యఃసుదర్శనం । వేదాంతజ్ఞానవా
పి దహత్యాసప్తమంకులం । అని । పరాశరపురాణం॥ శ్లో॥
ర్ధ్వపుండ్రం త్రిశూలంచ వర్తులంచతురశ్రకం । ధారయం
లాటేతుమనుష్యాః పాపకర్మిణః । శంఖచక్రగదాపద్మ
పాశాంకుశాదిభిః । అంకితాశ్చభవంత్యజ్ఞామనుష్యాః పా
ర్మిణః । ఊర్ధ్వపుండ్రంత్రిశూలంచవర్తులంచతురశ్రకం।
చందాదికంలింగం వేదనిష్ఠోనధారయేత్ । స్కాందం।
నంవిగ్రహేకుర్యాద్వేద పంథానమాశ్రితః । పుండ్రాంతరం
మాడ్వాపిలలాటెనైవధారయేత్ । బోధాయనః । నాంక
న్నదహేద్దేహం దహేచ్చేత్కామకారతః । నాధికుర్వంతి
గాః శ్రౌతస్మార్తేషుకర్మసు । శాతాతపః । అంగేషు
యేద్విప్రో దేవతాయుధలాంఛనైః । అంకయేద్యదివా మో
తత్యైవనసంశయః । గౌతమః । ఉత్తప్తలోహదండేన నా
విప్రః క్వచిద్దహేత్ । యమః । నాంకయేన్నదహేద్గాత్రం

యుధలాంఛనైః । దహనాల్లేఖనాద్విప్రః పాతిత్యంయాతి తత్క్షణాత్ । సూతసంహిత । స్వదేహే పరదేహేవాన కుర్యాదంకనంనరః । యదికుర్యాచ్చచణ్డాలైర్దైః పతత్యేవనసంశయః । మానవపురాణం । ఆయుధైశ్శంఖచక్రాద్యైర్నదహేచ్చకదాచన । మనుష్యాణాం తు నామ్నాచ విలిఖేచ్చారసీభవిమాత్ । కేనచిల్లాంఛితామర్త్యాన సాక్షీసర్వదాభవేత్ । శ్రౌతస్మార్తసదాచారేనాధికుర్వంతి లాంఛితాః । లాంఛితాశ్చనసంభాష్యానస్పృశ్యాశ్చ తథైవచ । నదర్శనీయ్యాస్తాన్ రాజాదేశాచ్ఛీఘ్రంప్రవాసయేత్ । స్కాందం । ఊర్ధ్వపుండ్రంద్విజః కుర్యాల్లీలయాపికథంచన । తదాకారేణశస్త్రేణభిద్యతేయమకింకరైః । అని, ఇత్యాదినిరస్తవచన ప్రాచుర్యమున్నది గనుక ఊర్ధ్వపుండ్ర తప్తముద్రాదిధారణము వైదికవిషయముగాదు విహితప్రతిషిద్ధమై తెపకల్పమగు ననగూడదు, నిషేధవచనబాహుళ్యము గనుకను బహుతరదోషప్రాప్తిచెప్పియున్నది గనుకను - ఆలాగుజైమినిసూత్రము "భూయాసాంస్యాత్సధర్మః" అని, బహుత్వమె ప్రమాణమనెగనుక నయితే నూర్ధ్వపుండ్రాది స్థాపకములైన స్మృత్యాదివచనముల కేమిగతి అంటేచెప్పేము-వారుదాహరించిన శ్రుతులందు రెండువిధములై కనుపించుచున్నది అర్చనాంగమొకటిన్ని శూద్రాదివిషయమొకటిన్ని అదిగనుక నీరెండుదెరంగులననుసరించి ఆయాప్రకరణమందును తర్కషించుటగాదెలిసికొనేది యీరెండువిధములున్ను వివరించేము, అందులోనర్చనాంగమనంగా నెటువంటిదంటే దెలిపేము, అర్చనాంగమున్ను రెండువిధములందు చిద్రోర్ధ్వపుండ్రమాత్రము గోపిచందనమనంగాతీ రతులసీమూల మృత్తికాదుల చేతనొకటధరించికొని విష్ణుపూజచేసేది,ఒకప్రకారము కలదందుకుప్రమాణము నారదియ్యసంహితయందు చతుస్సప్తతితమాధ్యాయము॥ శ్లో॥ అర్చనాంగంబ్రవీమ్యద్యఊర్ధ్వపుండ్రం యథావిధి।

ధృతోర్ధ్వపుండ్రః పరయాచభక్త్యానారాయణంపూజయతీ హ్యని త్యం।అర్ఘ్యాదిభిః పూరుషసూక్తమంత్రైస్స ప్రాప్నుయాద్విష్ణు పదంమహాత్మా।అని,ఆలాగేము పెలూపనిషద్వాక్యమని వారుదాహరిం చినశ్రుతి॥శ్లో॥ధృతోర్ధ్వపుండ్రః పరమేశితారంనారాయణం సాం ఖ్యయోగాభిగమ్యం । జ్ఞాత్వార్చయిత్వాచనరః ప్రముచ్యతేసం సారపాశైరిహచేతివిష్ణుం । అని, ఇక రెండో అర్చనాంగలక్షణ ముచెప్పేము,యీలాగే అభిద్రోర్ధ్వపుండ్రముధరించి తప్తచక్రా ద్యంకింతులై విష్ణుపూజచేసుట వొకప్రకరణము- ఆలాగె భారత భీష్మపర్వము॥శ్లో॥బ్రాహ్మణైః క్షత్రియైర్వైశ్యైః శూద్రైశ్చకృతల క్షణైః।అర్చనియ్యశ్చ సేవ్యశ్చ నిత్యయుక్తైస్స్వకర్మసు।సాత్వతంవి ధిమాస్థాయగీతస్సత్వార్పణేన చ। అని,కృతలక్షణైః,అనంగా శంఖ చక్రాదివిష్ణుచిహ్నములు గలవారైఅనుట ఆలాగె కఠవల్లీస్థవాక్య మనివారుదాహరించిన శ్రుతి॥ధృతోర్ధ్వపుండ్రః కృతచక్రధారీ వి ష్ణుంపరంధ్యాయతి యోమహాత్మా। స్వరేణమంత్రేణ సదాహృదిస్థి తం సయాతివిష్ణోర్భవనంవిచిత్రం। అని, యీలాగు తాముదాహ రించినశ్రుతులనె అర్చనాంగమని తెల్పితిమి అయితే విష్ణుపూ జాంగమైె తప్తముద్రోర్ధ్వపుండ్రములు విహితమాయెగదా సర్వ వర్ణాశ్రమస్థులకున్ను విష్ణుపూజ ఆవశ్యకముగనుక చక్రాదిధా రణమున్ను సకలవర్ణాశ్రమ ధర్మమాయెగదా అంటే కానేరదు, శ్రీవిష్ణుపురాణమందే సకలవైదికులనిత్య కర్మపరిసంగమందు॥శ్లో॥ తతోగృహార్చనంకుర్యాదభీష్టసురపూజనం । అని, మనసువచ్చిన దేవతను పూజించుమనెగాని విష్ణువునెపూజింపమని ఆవశ్యకము గా లేమగనుక నికశూద్రాదివిషయ విహితతప్తముద్రోర్ధ్వపుం డ్రాదిలక్షణమెటువంటిదంటె- ధవళచ్ఛిద్రోర్ధ్వ పుండ్రబాహు మూలాంకితతప్తశంఖచక్రాదులుగలది, అందుకుప్రమాణము-చక్రో పనిషద్వాక్యము ॥తప్త [illegible] మహాశంఖంచక్రం ద్విభుజే

ధారయేదూర్ధ్వపుండ్రం మాలిఖేత్తస్మాద్విరేఖం భవతిపునరాగమనంనయత్। సబ్రహ్మణఃసాయుజ్యగ్ సమానలోకతామాప్నోతి" అని,యీలాగెవిష్ణుస్మృతి॥శ్లో॥శంఖచక్రాద్యంకనంచనృత్త గీతాది కంతథా।ఏకజాతేరయంధర్మోనద్విజాతేఃకథంచన।అని।ద్విజన్మనః అనంగాబ్రాహ్మణక్షత్రియవైశ్యులకుధర్మముగాదనుట। ఏకజాతేః అనంగానుపనయనసంస్కారాభావముచేతద్విజాతిత్వములేదుగనక నేకజాతిఃవొకపుట్టుగ గలవాడుగనకశూద్రుడు ఆశూద్రునికేధర్మ మనుటాయెను।దక్షిణేతుభుజేవిప్రోబిభృయాద్వైసుదర్శనం।అనేశ్రుతియందున్న। అవిప్రఃఅని విప్రేతరులైన శూద్రాదులని తెలిపెను। ఆయితేఖాండవవేదమని వారుదాహరించినశ్రుతియందు। సర్వావైవిప్రాణాంసర్వావైక్షత్రియాణాం సర్వావైవైశ్యానాం సర్వావైశూద్రాణాం। అనిసకలవర్ణధర్మముగా విధించెను। ఆలాగేభీష్మ పర్వము॥ శ్లో॥ బ్రాహ్మణైఃక్షత్రియైర్వైశ్యైఃశూద్రైశ్చకృతలక్షణైః। అని, ఇతిహాసపురాణోపబృంహితమైయున్నదిగదా అంటె। అదిస్నిఛిద్రోర్ధ్వపుండ్రాదిలక్షణముచేత చక్రోపనిషత్సమానార్థకమై యున్నది గనకాను। భీష్మవచనమందున్న। సాత్వతంవిధిమాశ్రిత్య।అని। స్త్రీశూద్రాదివిషయమైన సాత్వతతంత్రోక్తవిధానముచేత బూజింపుమనిఅప్పగింత బెట్టెగనకను వైదిక కర్మాధికారులైన బ్రాహ్మణాద్యుత్తమవర్ణాధికారముగాదు। సాత్వతతంత్రోక్తవైష్ణవధర్మము స్త్రీశూద్రాధికారమగుటకు ప్రమాణమేమంటే। భాగవతదశమస్కంధోత్తరభాగ చరమాధ్యాయమందు॥శ్లో॥త్రివక్రాయా ఉపశ్లోకః పుత్రఃకృష్ణమనువ్రతః।శిష్యఃసాక్షాన్నారదస్యదధ్యౌవ్రతమఖండితం। తేనోక్తంసాత్వతంతంత్రంయద్జ్ఞాత్వాభక్తిమాన్స

భవేత్ । యత్ర స్త్రీశూద్రదాసానాం సంస్కారో వైష్ణవః స్మృతః । అని, అయితే శ్రుతిస్మృతీతిహాసవచనములందున్న బ్రాహ్మణాది చాతుర్వర్ణ్యప్రశంసకు గతియేమంటె । వేదమార్గపరిభ్రష్టులై శ్రౌతధర్మాధికారులుగానటువంటి వ్రాత్యబ్రాహ్మణబ్రువ బ్రహ్మబంధుపతిత పాషండకుండగోళకాదులైన జాతిమాత్రోపజీవులనుటగా దెలిసికొనేది । అలాగె వైష్ణవసంస్కారప్రతిపాదక పాంచరాత్రాదిద్యాగమోక్తదీక్షపతితాది విషమైనందుకు ప్రమాణవచనములు। పరాశరపురాణము॥ శ్లో॥ శ్రుతిస్మృతిపరిభ్రష్టః ప్రాయశ్చిత్తైష్వనుస్ముఖః । వేదేతరాగమం శ్రిత్వా తదుక్తంధర్మమాచరేత్ । వేదేతరాగమములైనందుకు స్కాందవచనము॥ శ్లో॥ పాంచరాత్రాదిమార్గాణాం వేదమూలత్వమాస్తికె। నహిస్వతంత్రాస్తే తేనభ్రాంతి మూలానిరూపణె । అని। పరాశరపురాణమందున్న॥ శ్లో॥ పాంచరాత్రే చ కాపాలె పాషండేష్వపరేషు చ । దీక్షితాశ్చ భవంత్యేవ మనుష్యాః పాపకర్మిణః। యీ పాంచరాత్రమొకటె కాదు - వైష్ణవసంస్కారప్రతిపాదక తంత్రములన్నియునటువలెనె- అని తెలిసికొనేది । వాసిష్ఠలైంగ్యం । తతో విష్ణోః ప్రసాదేన వేదమార్గాతివర్తినీం । శాండిల్యసంహితాంచక్రె వైష్ణవీం మహతీం మునె । తస్యాం చకుర్విర్మునె దీక్షాం పాషండాః పాపయోనయః । అలాగె । వైష్ణవాభిమతమైనహారితస్మృత్యష్టమాధ్యాయము । శాండిల్య ఇతివిఖ్యాత స్సర్వశాస్త్రవిశారదః । సతుధర్మప్రసంగేన విష్ణో రారాధనంప్రతి । అవైదికేన విధినాకృతవాన్ కర్మసంహితాం । అవలంబ్యమతం తస్యకేచితంత్రామ హర్షయః। అవైదికేన మార్గేణ పూజయంతి స్మకేశవం । అని కూర్మపురాణె । అథాంశోసత్వతో నామ విష్ణుభక్తః

ప్రతాపవాన్ । మహాత్మా దాననిరతో ధనుర్వేదపరాయణః । తేనోక్తం సాత్వతం తంత్రంకుండగోళాదిభిశ్శ్రితం । ప్రవర్తతే మోహశాస్త్రింవాసుదేవార్చనాన్వితం। అని, అయితే "తస్మాచ్ఛూద్రాణామేవ" అనే చక్రోపనిషద్వచనముచేతనున్ను "యత్ర స్త్రీశూద్రదాసానాం" అనేభాగవతవచనముననున్ను బట్టి కేవల శూద్రాదివిషయమైన ఛిద్రోర్ధ్వపుండ్రతప్త ముద్రాధారణాది దీక్ష వేదమార్గానధికారులైన బ్రాహ్మణవ్రాత్యాదులకు విహితము గునా అంటే-"అవ్రతానసూచానాః శూద్రసధర్మాణోభవంతి" అని, గౌతమసూత్రమందు వ్రాత్యాదులకు శూద్రసమానధర్మముచె ప్పినదిగనుక పతితులైనద్విజులకు శూద్రాధికారిఛిద్రోర్ధ్వపుండ్రాది సంస్కారము చెల్లును- యీలాగు వేదమార్గభ్రష్టులైన వారు పాంచరాత్రాది తంత్రోక్తధర్మము నడుచుకొంటె కాలాంతర దేశాంతరములందునుపకరించును- ఆలాగే స్కాందము॥శ్లో॥ అత్యంత స్ఖలితానాంతు ప్రాణినాంవేదమార్గతః । పాంచరాత్రాదయో మార్గాః కాలేనైవోపకారకాః । అనిగనుకనే ఆయవైదికధర్మ యోగ్యమైననుకలికాలాదిని చెల్లునని భారతవచనము॥శ్లో॥ సాత్వతం విధిమాశ్రిత్యప్రోక్తంసంకర్షణేనయత్ । ద్వాపరస్యయుగస్యాంతే చాదౌకలియుగస్యచ। అనిగనుక తప్తముద్రాది వైష్ణవ సంస్కార విధాయకమార్గములందుల విప్రక్షత్రియాదిశబ్దములు బ్రాహ్మణబ్రువక్షత్రబంధుపతితాది విషయముగాని వైదికకర్మాధికారిద్విజాతివిషయముగాదు-ఆలాగె పరాశరపురాణం॥శ్లో॥తంత్రాణితంత్రనిష్ఠానాంరక్షకాన్యపిచక్రమాత్ । వేదమార్గైకనిష్ఠానాంబాధకాని విశేషతః । అని, పూర్వోక్తవిష్ణుస్మృత్యాదివిరోధభాహుళ్యముగ

శాపదగ్ధబ్రాహ్మణులు

లదు- తత్పరిహారముశక్యముగాదు గనుక తప్తచక్రోర్ధ్వ పుండ్ర ధారణను బ్రాహ్మణవిషయముగాని మరొకప్రకారమనగూడదు. అయితే నీలాగున పతితానూ చానవిషయమైనధర్మమని సకలశాస్త్రి ఘటఘోషమవుతెరిగియుండిన్ని కొందరుశ్రౌతధర్మాధికారులైయుండిన్ని యీతాంత్రికధర్మ మేనడుచుకొందురందు విశేషించిన్ని దాక్షిణాత్యులైన బ్రాహ్మలు తరుచుగా వైష్ణవతంత్రసంస్కారులైయున్నారిందుకేమి హేతువంటేకలదు- తెలిపేము, పూర్వయుగములందు కొందరుఋషులు బ్రాహ్మణులున్ను గౌతమదధీచిదూర్వాసభృగూపమన్యు కణ్వాదులయెడల నపరాధములుచేసితే వారుగోపించిమీరున్ను మీవంశపువారున్ను కలియుగమందు బ్రాహ్మణాది యోనులబుట్టిన్ని అశ్రౌతమతవైష్ణవ సంస్కారపరులైచెడిపోదురుగాకని శాపములిచ్చినారు గనుక నాశాపమే హేతువైయుండును, ఆలాగేగౌతమశాపము- స్కాందపురాణము॥శ్లో॥ బౌద్ధచార్వమతేచైవపాంచరాత్రేప్యవైదికే । శాక్తేచదీక్షితాయేయం భవేతబ్రాహ్మణాధమాః। అని, కూర్మపురాణైకత్రింశాధ్యాయము॥శ్లో॥వామపాశుపతాచారస్తథావైపాంచరాత్రకాః। భవిష్యంతికలౌతస్మిన్ బ్రాహ్మణాక్షత్రియాస్తథా। ఎవంయచ్చభవిష్యంతిశతశోథసహస్రశః । గాయంతిలౌకికైర్గీతైర్దైవతానినరాధమాః॥ కుర్వంతిచోపచారాణిబ్రాహ్మణానాంకులేషువై। అని, యజ్ఞవైభవఖండము॥శ్లో॥శంఖచక్రగదాపాశచాపదండాంకుశాదిభిః।అంకితాశ్శ్రద్ధయాయేయాయంభవేతబ్రాహ్మణాధమాః । వర్తులాశ్వత్థపత్రార్ధచంద్రదీపాదిలింగినః। భవేయుఃశ్రద్ధయాసార్ధంవేదబాహ్య

ద్విజాధమాః। అని, దధీచిశాపము కాశీఖండము॥ శ్లో॥ వేదబా
హ్యేషుతంత్రేషు పాంచరాత్రాదిషుద్విజాః। భవేతదీక్షితాయూ
యంయుష్మాకంవంశజాస్తథా।అంగేషుచాంకితాయూయం శంఖ
చక్రాంకుశాదిభిః । భవేత్రశుగ్ధయాసార్ధంవేదబాహ్యాద్విజాధ
మాః।ఊర్ధ్వపుండ్రెతథాశూలెవర్తులెచతురశ్రకె। చిహ్నేవేద
విరుద్ధేచభవేయుఃబ్రాహ్మణాధమాః। అని, కూర్మపురాణముదక్షా
ధ్వరమందు॥శ్లో॥యస్మాద్బహిష్కృతోదేవోభవద్భిః పరమేశ్వరః।
వినిందితోమహాదేవః శంకరోలోకవందితః । భవిష్యధ్వంత్రయీ
బాహ్యాఃసర్వేచేశ్వరవిద్విషః । నిందంతోహ్యైశ్వరం మార్గంకు
శాస్త్రాసక్తచేతసః । మిథ్యాధీనసమాచారా మిథ్యాజ్ఞానప్రలా
పినః । ప్రాప్యంఘోరంకలియుగంకలిదోషైః ప్రపీడితాః। త్య
క్త్వాతపోబలంకృత్స్నంగచ్ఛధ్వంనరకంపునః । భవిష్యతి హృషీ
కేశఃస్వాశ్రితోపిపరాఙ్ముఖః । అని । అదిగనకనే। భవిష్యత్పు
రాణమందు॥ శ్లో॥ దూర్వాససోమునేః శాపాత్కుపితస్య మహా
త్మనః । కణ్వశాపాద్భృగోః శాపాదుపమన్యోశ్చశాపతః । వి
ప్రాణాందాక్షిణాత్యానాం శాపోపహతచేతసాం । శివేభస్మని
రుద్రాక్షేశ్రద్ధాకించిన్నజాయతె।అని। పరాశరపురాణము। పా
పానామపి బాహుల్యాద్దధీచస్యచశాపతః॥శ్లో॥ గౌతమస్యమునేః
శాపాత్ శ్రౌతలింగంనరోచతే।అని। యీలాగెకూర్మపురాణము।
దధీచశాపనిర్దగ్ధాః పురాదక్షాధ్వరేద్విజాః। యేచాన్యేశాపని
ర్దగ్ధాగౌతమస్యమహాత్మనః। సర్వేతేచభవిష్యంతి బ్రాహ్మణా
ద్యాసుయోనిషు । నిందంతశ్చమహాదేవం తమసావిష్టచేతసః।
అని। ఇదేగాకవిష్ణువునుగూర్చి బ్రహ్మయిచ్చిన శాపమునొక్కొ
టిగలదు। పరాశరపురాణము॥శ్లో॥త్వదియ్యోపాంచరాత్రేచ తం
త్రేభాగవతేతథా। దీక్షితాశ్చద్విజానిత్యంభవేయుర్నిర్భయా
హరె। త్రిశూలెచతురశ్రేవావేణుపత్రేపిమేతథా। పుండ్రాం

తతేరతానిత్యం భవేయుస్తాంత్రికాద్విజాః । ఆయుర్థైశ్యంఖచ
కాద్రైశ్యస్తద్వీమైరంకితాజనాః । అగ్నితప్తైర్మహామోహాద్భవే
యుశ్చాంసరయోర్ద్వయోః । అని । ఇత్యాదశాపదగ్ధులైనవారు
న్ను వారివంశములవారున్ను యీయుగమున బ్రాహ్మణజాతియం
దుబుట్టిన్నిదధీచ్యాదుల శాపమమోఘముగనక తదను గుణముగా
నేతంత్రమార్గ మవలంబించి యిదెసర్వమతోత్కృష్ట మనిఆచ
రించు కొందరుగానివారిబుద్ధివైదికకర్మములకు చేరదు * యిం
దుచేతనే॥ శ్లో॥ తాపఃపుండ్ర స్తథానామమంత్రోయాగశ్చపంచ
మః । అనిపంచమసంస్కారుడైన వైష్ణవుడెసర్వాధికుడతడే
మోక్షాధికారిన్నని సంతోషించి కొనేముచ్చటాయెను,శ్రుతిబా
హ్యలక్షణమని తెలుపంబడెన డెటువలెనంటె । శ్రుతులందు నె
క్కడాప్రతిపాదించుట లేదుగనక । అయితె తాపపుండ్రములు
శ్రుతివిహితములుగదా తత్సాహచర్యమున నామాదిసంస్కార
ములకు శ్రౌతత్వముగలిగేనంటె। మొదలికారెంటికిన్ని శ్రౌతత్వ
సిద్ధిలెకుండుటయును వర్ణాశ్రమధర్మములు గాకుండుటయును దె
ల్పితిమి। గనకపంచసంస్కారములకు వైదికత్వముదుర్లభముల
వుగాక।యెటువలెనైనానేను తాపపుండ్రములకు శ్రౌతత్వమైనా
గానీ పంచప్రయాజమువలె నాగ్నెయాదివిధానమువలెను ఏకప్ర
కరణమందునే పంచసంస్కారములపఠన లేదు గనకను వేదాంగ
ములైన కల్పసూత్రాదులందునాయాసూత్రకారాదులు ప్రతిపా
దించుటలేదు గనకను పంచసంస్కారములకు శ్రౌతత్వసిద్ధిలేదా
యెను।అదెక్కడమాటంటే।కొన్నివైదికములున్ను కొన్నితాంత్రి
కములున్నాయెనా శ్రౌతత్వతాంత్రికత్వ వ్యవస్థాసంకరత్వ ప్రసం
గమువచ్చును । యీలాగుప్రాజాపత్యాది వ్రతచతుష్టయమువలె
నొక ప్రకరణమందేపకపురుష సంస్కారకత్వముచేత గృహ్యకా
రులు ప్రతిపాదించుటలేదు గనక స్మార్తత్వసిద్ధిన్ని లేదాయెను।

దిగనక ఏకపురుషఫలకత్వ సిద్ధిన్ని లేదు। అదేడమాటంటె॥అహిం సాద్యేశ దేవవాక్యముచేత చైత్యవందనాదులకున్ను వైదికత్వప్రసంగమువచ్చును।ఇదేగాక మోక్షహేతు వైష్ణవధర్మప్రతిపాదకములైన రామాయణభారతభాగవత విష్ణుపురాణాదులందు ప్రతిపాదించుటలేదు।గనకను పంచసంస్కారముల మిచ్చటశ్రౌతమందు లేదా యెనేశ్రౌతత్వవాసనా మాత్రమున్న లేదు,అయితె।పాద్మోత్తర భాగహారితస్మృతులందు నున్నదంటే । అవివైష్ణవులు మాత్రమేడుదాహరించి కొన్నారుగాని ఇతరగ్రంధకారులువ్యాఖ్యానముచేసి వాడుటలేదు గనక విశ్వాసయోగ్యముగాదు। ఇదిగాక రామానుజ మతానుకూలమైన పాద్మోత్తరభాగమునకున్ను మధ్వమతానుగుణ్యమైన హారితస్మృతికిన్ని పుండ్రద్రవ్యమద్రాచారాదిభేదముగా వారునడుచుకునె ఆచారమువలన ప్రత్యక్షసిద్ధమై పరస్పర విరోధము కనుపించి ఉన్నది గనకననాప్తవచనములైయున్నవి । అయితేనెటువలెనైనానేమి ‹‹అశబ్దమనుమానంస్యాత్’’ అనేన్యాయముచేత హారితస్మృతిన్ని‹‹ఇతిహాస పురాణాభ్యాం వేదంసముపబృంహయేత్’’అనె వేదోపబృంహణాంగమగు పురాణలక్షణముగల పాద్మవచనమున్ను మూలశ్రుత్యనుమాపకములుగనక కల్పితశ్రుతి గలిగేననబడును। అదైనాగాని ప్రత్యక్షవైదిక మోక్షహేతు బ్రాహ్మణసంస్కారములతో విరోధించెగనక । శ్రుతిస్మృతివిరోధేతు శ్రుతిరేవగరీయసీ । అనెలక్షణముచేత । శ్రుతివిరుద్ధములైనవిగనక ప్రమాణములుగావాయెను। అనిందితస్మృత్యాది వచనములె శ్రుత్యనురూపకములుగాని - నిందితములుగావు. । యీపంచసంస్కారములు శ్రుతిస్మృత్యాదులచేత చాలాదూషితములైనవి । శ్రౌతసంస్కారముల నంగానేటువంటివి । తద్విరోధమనంగా నేలాగంటిదంటె ప్రసంగించెము ।-గర్భాధానాదివివాహపర్యంతమైన సంస్కారములు ప

దిన్ని ప్రాజాపత్యాది వేదవ్రతచతుష్టయమున్ను । దేవయజ్ఞాది మహాయజ్ఞములైదున్ను । పాకయజ్ఞసంస్థలేడున్ను । హవిర్యజ్ఞసంస్థలేడున్ను । సోమయజ్ఞసంస్థలేడున్ను । కూడానలువదిసంస్కారములున్ను ఆత్మగుణము లెనిమిదిన్ని గలబ్రాహ్మణునికి గాని సాయుజ్యము లేదనియున్నది । ఆలాగెగౌతమస్మృతి "గర్భాధాన పుంసవనసీమంతోన్నయన జాతకర్మ నామకరణాన్న ప్రాశనచౌలోపనయన చత్వారి వేదవ్రతానిస్నానంసహధర్మచారిణీ సంయోగః । పంచానాంయజ్ఞానామనుష్ఠానం । అష్టకాపార్వణశ్రాద్ధ శ్రావణ్యాగ్రహాయణీ చైత్ర్యాశ్వయుజీతి సప్తపాకయజ్ఞసంస్థాః । అన్వాధేయమగ్నిహోత్రం దర్శపౌర్ణమాసౌ చాతుర్మాస్యాగ్రహాయణేష్టి నిరూఢపశుబంధ సౌత్రామణీతి సప్తహవిర్యజ్ఞసంస్థాః । అగ్నిష్టోమాత్యగ్నిష్టోమోక్థ్యాః । షోడశీవాజపేయాతి రాత్రాప్తోర్యామఇతి సోమసంస్థాః । ఇత్యేతేచత్వారింశత్సంస్కారాః। దయాసర్వభూతేషు క్షాంతిరనసూయా శౌచమనాయాసోమాంగళ్యమకార్పణ్యమస్పృహేతిఅష్టావాత్మగుణాః" అని, ఆలాగేశ్రుతి। "యస్యైతేచత్వారింశత్సంస్కారాఅష్టావాత్మ గుణాస్సబ్రాహ్మణస్సాయుజ్యగ్ సమానలోకతామాప్నోతి" అని । యీశ్రౌతసంస్కారమధ్యమందు పఠనలేదుగనకాను । శ్రుత్యంతరవిధానములేదు గనకానుసముచ్చయానుష్ఠానముగా నీతుల్యపద్వికల్పముగానీపంచసంస్కారములనూ గల్పింపగూడదు మరేమంటే॥ శ్లో॥ యావేదబాహ్యాః స్మృతయోయాశ్చ కాశ్చకుదృష్టయః । సర్వాస్తానిష్ఫలాజ్ఞేయా స్తమోనిష్ఠాహితాస్మృతాః। అనిమనుస్మృతి చెప్పినట్టు వేదవిరుద్ధమైనపంచసంస్కార ప్రతిపాదకస్మృత్యాదులు తామసములని తెలిసికొనేది । యీలాగున వైదికులకననుష్ఠేయమైనమాత్రమున [illegible] హారీతస్మృతి విహితములైన పం

చసంస్కార విధానముచేత స్మృత్యనవకాశాధికరణాది దోష
ప్రాప్తిన్నిలేదు । అయితే పంచసంస్కార విధికి వైయర్థ్యము
న్నులేదు। అందుకేమిగతియంటె చెప్పేము॥ శ్లో॥ పురాణేధ
ర్మశాస్త్రేవా ద్వయోరర్థః శ్రుత్యావిరుధ్యతే । సతంత్రార్థస్తువిజ్ఞే
యః సర్వథాచమనీషిభిః । యస్తుతంత్రానురోధేనకథితం తు
త్పరిత్యజేత్ । పురాణేధర్మశాస్త్రేవాయత్నతోవైదికోద్విజః।
స్మృతయశ్చ పురాణానిభారత ప్రముఖాన్యపి । క్వచిత్కదాచి
ద్భ్రష్టానాం వేదార్థమార్గంబ్రువంతిచ । అనేపరాశరవాక్యా
నుశాసనముచేత తాంత్రికుల కాచరణీయమనివిభాగము తెలియబడు
చున్నదిగనుక అటువలెనె భాగవతైకాదశస్కంధైకాదశాధ్యా
యము-“వైదికీతాంత్రికీదీక్షామదీయవ్రతధారణం” అని, ఇదిగాక
పంచసంస్కారములకు ప్రత్యేకముశ్రుత్యాది విరోధము తెలిపేము
అందులోప్రథమోద్దిష్టములైన తాపపుండ్రముల శ్రౌతములగుట తె
ల్పితిమే ఇకక్రమప్రాప్తమైన నామకరణమునకు విరోధము నామ
కరణముజాతకర్మానంతరమందు తండ్రిచేతనే సేయదగినది- అటు
వలెనెశ్రుతి“పితానామకుర్యాత్” విష్ణుపురాణం॥శ్లో॥ పితైవనామ
కుర్వీతతత్రైకాదశేహని । దేవపూర్వంనరాఖ్యంహిశర్మవర్మా
దిసంయుతం।శర్మేతిబ్రాహ్మణస్యోక్తంవర్మేతిక్షత్రసంజ్ఞితం । గుప్త
దాసాదికంనామప్రశస్తంవైశ్యశూద్రయోః।అని, యికమంత్రమున్ను
యోగమున్ననే రెండుసంస్కారములున్ను వైదికములుగానందు
కు మానవపురాణము॥ శ్లో॥ నారాయణాదినామానివిస్పృజ్యనవిచా
రతః।జపేచ్ఛివాదినామాని సద్యోముక్తింయదిచ్ఛసి। అని, పరాశరు
డు॥శ్లో॥లింగేదినేదినేదేవం పూజయేచ్ఛివసంజ్ఞితం। తచ్ఛేషత్వేన
విష్ణుంచబ్రహ్మాణందేవతాంతరం। పూజయేద్భుక్తిముక్త్యర్థమ

హా దేవధియాబుధః। అనిన్ని. అదిగనుక వైదికవిషయముకాదు యిం దులవిస్తరప్రసంగమైతే పూర్వప్రకరణమందు చూచికొనేది. అదిగ నుక పంచసంస్కారములున్న తాంత్రికములుగాని వైదికస్మార్త ములుగావు అందువలన జెప్పిన మోక్షము వైదికేతరులైన తాం త్రికులకు జన్మపరంపరచేత వైదికాధికారిత్వము గలిగితర్వాత జ్ఞా నాధికారులై మోక్షమార్గమునబడుదురని ప్రశంసించుటగాని సాక్షాత్కారమున ననుటగాదు అలాగే శ్లో॥ అత్యంతస్ఖలితానాం తుప్రాణినాం వేదమార్గతః। పాంచరాత్రాదయోమార్గాః కా లేనైవోపకారకాః। అని, వైదికులాపంచసంస్కారులైతే పాతిత్య మేకాని పరంపరచేతనున్ను మోక్షములేదు ఆలాగే॥ శ్లో॥ తంత్రా ణితంత్రనిష్ఠానాంరక్షకాన్యపిచక్రమాత్ । వేదమార్గైకనిష్ఠానాం బాధకానివిశేషతః । అని, యిందుచేతనే ప్రతప్తైర్భగవద్దివ్యా యుధైర్గాత్రేషులాంఛనం। అని, పవిత్రంచాధకాపీనంవ్యతిస్యూ తేచమేఖలే। పంచాయుధాబ్జతాక్ష్ర్యాదిలక్షణాభరణాదికం। వే దస్యానుల్బణం శాక్ల్యావంతహృత్పుండ్రవాససాం। ఇత్యైతైర్లక్ష ణై ర్యుక్తావైష్ణవావీతకల్మషాః । విష్ణోస్తత్సంశ్రయాణాంవాచేత నాంచేతనాత్మనాం । ఆఖ్యాయివ్యపదేశశ్చ లక్షణానిసతాంవిదుః। అని, భారద్వాజసంహితాదివాక్యములచేత నీలక్షణములు గలవై ష్ణవులు పరమవైదికులని సంభ్రమింతురు- ఇదినిరసింపబడె నేలాగం టేయివన్నియుఅవైదికచిహ్నములుగాని వైదికములుగావు కాపీ నమేఖలా ధారణమాత్రమాంతర ధర్మముగాని గార్హస్థ్యలక్ష ణముగాదు గనుక ప్రాగుక్తశ్రౌతస్మార్తద్విజలక్షణములతో విరో ధించె గనుక యిది శిష్టాచారముగాదాయెను॥ శ్లో॥ షంస్తోద

నారదపరాశరపుండరీక వ్యాసాంబరీషశుకశౌనక భీష్మదాల్భ్యరు
క్మాంగదార్జున బలీచవిభీషణాఖ్యాన్ పుణ్యానిమాన్ పరమ
భాగవతాన్ స్మరామి॥ అనెడి పరమభాగవతులైన యీమునులు
గానీతక్కిన దేవతలుఋషులుగానీ తప్తముద్రాది తాంత్రిక వైష్ణవచి
హ్నములు ధరించుటలేదు, యిదిగాక తమమతమందు వేదపాఠమే
ఆవశ్యకముగాదు, వైదికత్వ మేలాగునగలుగును, దశవర్షసాధ్య
సాంగవేదాధ్యయనవంతులకుగాని వైదికదీక్షాధి కారములేదు -
రామానుజమతమందైతే నెటువంటిజాతిమాత్రోప జీవవ్రాత్యుల
కైనా నెలపదిదినములలోనె కొన్నిద్రావిడగాథలు పాఠముచేసి కొం
టే దీక్షాధికారమున్ను శ్రోత్రియత్వమున్ను గలుగును - వేదపఠనము
విడిచి శూద్రోక్తములైన తిరువాయిమొడిమొదలైన అరవపాట
లునేర్చికొంటేగాని సభలోకి పాత్రుడుగాడనిన్ని నానావర్ణ
జాతులైన ఆళ్వారులనడక మహాక్షేత్రములనైనా తీర్థప్రసాదముల
నట్టగూడదనిన్ని నిత్యదేవ పూజాప్రసంగమందున్ను వారితనయల
పఠించితత్పూజచేసితన్నిషేవితాన్న భక్షణము సేయుటయును-మ
రిన్నిఇటువంటికొన్నిఅశాస్త్రీయాచారములు సంకేతించికొని నడ
చికొనేది ప్రత్యక్షసిద్ధమై కనిపించియున్నది - అదిగనుక నిదిదు
ర్బ్రాహ్మణత్వ మనిపించికొనుగాని బ్రాహ్మణధర్మముగాదు- ఆలా
గేఇతిహాసవాక్యం॥ శ్లో॥ యస్య వేదశ్చ వెదీచవిచ్ఛిద్యేత త్రిపూరుషం।
సవైదుర్బ్రాహ్మణోనామసర్వకర్మబహిష్కృతః । అన్నారు, అ
దిగనుకనే భాగవతాదిపురాణములందున్ను బ్రాహ్మణునికిన్ని వై
ష్ణవునికిన్ని భేదముగానే నిర్దేశింపబడెగాని-అయిక్యముగాలేదు
ఏకాదశస్కంధైకాదశాధ్యాయమందుభగవద్వాక్యము॥ శ్లో॥సూ
ర్యోగ్నిర్బ్రాహ్మణాగావో వైష్ణవః ఖంమరుజ్జలం । భూతాత్మాస

ర్వభూతానిభద్రపూజాపదానిమే । సూర్యేతువిద్యాత్రయ్యా
హవిష్యాగ్నౌయజేతమాం । ఆతిథ్యేనతువిప్రాగ్ర్యేగోష్ఠంగయవ
సాదినా । వైష్ణవేబంధుసత్కృత్యాహృదిఖేధ్యాననిష్ఠయా। వా
యౌముఖ్యధియాతోయేద్రవ్యైస్తోయపురస్కృతైః । స్థండిలేమం
త్రహృదయైర్భోగైరాత్మానమాత్మని । క్షేత్రజ్ఞంసర్వభూతేషు
సమత్వేనయజేతమాం। అని, వైష్ణవునిబ్రాహ్మణేతరునిగాభేదమ్మున
నిర్దేశించి“వైష్ణవేబంధుసత్కృత్యా”అనిన్ని“ఆతిథ్యేనతు విప్రా
గ్ర్యే”అనిన్ని పూజాలక్షణవిధాన మేర్పాటుచేస్తున్న తారతమ్య
మున్ను తెలిపెను,బ్రాహ్మణులందు పూజ్యత్వమున్ను వైష్ణవులందు
పరస్పరసాధారణమైన బంధుకృత్యమున్ను విధించెగనుక విప్రు
లగడవ వైష్ణవులుతక్కువని తెలుపుటాయెను - అదిగనుక పంచ
సంస్కారులైన వైష్ణవులందు బ్రాహ్మణశబ్దవాచ్యత్వమున గాదు
లాభమాయెను- ఆలాగే భాగవతైకాదశస్కంధైకాదశాధ్యా
యము॥శ్లో॥వైదికీతాంత్రికీదీక్షామదీయవ్రతధారణం।అని, సప్తవిం
శాధ్యాయం-“వైదికస్తాంత్రికోమిశ్రఇతిమేత్రివిధోమఖః” అని, సా
త్త్వికపురాణమందే సాక్షాద్భగవంతుడే ఉత్తమాధమమధ్యమము
లేర్పరచెను-ఆలాగే పాద్మోత్తరఖండము॥శ్లో॥శ్రౌతంవైఖానసం
ప్రోక్తంస్మార్తంవాసిష్ఠమేవచ । పాంచరాత్రాగమప్రోక్తమాగ
మోక్తంచధీమతే।అని,యేర్పరచెగనుక వైఖానసము వైదికమున్ను
పాంచరాత్రము తాంత్రికమున్నాయెను-వైఖానస సూత్రోక్తము
లుగావు గనుకపంచసంస్కారములున్ను ఆవైదికములాయెను- నో
కపక్షాన వైఖానసులకైనా వైదికులమనుకోవచ్చుగాని తాంత్రిక
దీక్షాపరులైన తమకు వైదిక శబ్దవాచ్యత్వము ... ప్రమాణ ... నహాత

శేషు - యీలాగున న(శ్రౌతమస్మార్తమైన తాంత్రికధర్మము వైదిక నామమాత్రమునకు న్నర్హమముగాదె- అది పరమవైదిక మని కల్పితతాంత్రిక వచనములు ప్రమాణములుగా వ్రాసికొని గ్రంథపూర్తిచేసికొని తమవంటిమూఢులభ్రమించి పొట్టబోసికొనెడి పండితమానిత్వము వైదికసభలందుజెల్లదు- అయితే "ఆద్యంపరమవైదికం" అని వారుదాహరించిన వచనములకు గతియేమంటే పరం అ వైదికం అనే పదవిభాగముచేతను తత్సృష్టమైన అవైదికమని సమాధానము సేయదగినది - అదేడమాటంటే ఉదాహృత శ్రుతిస్మృత్యాది విరోధపరిహారమశక్యము - ప్రసంగవశానవారంగీకరించిన ప్రపత్త్యాదినిరసనముచేసేము - ఇందుచేతనే "తతః పరస్తాత్పరమంపదం ప్రాప్నోతివైష్ణవః" అని, యిందుకు వారి అభిప్రాయము ప్రపత్తికి పంచసంస్కారము లున్నంగములు- ఆ సాంగప్రపత్తివలన పరంపదాఖ్య వైకుంఠలోక ప్రాప్తిరూపమైన పునరావృత్తిరహితమగు మోక్షముగలదు-ఇట్లుగానేసిద్ధాంతలక్షణమున్ను నిరసింపబడెను - అదెటువలెనంటే మొదలపంచసంస్కారములు నధమాధికారములన్ని అందువలన నత్యంతవిలంబనముగాని మోక్షహేతువైదిక సంస్కారాధికారిత్వములేదని న్ని తెలిపినారుగనుక నిటువంటి పంచసంస్కారము లునవయములు గాగలప్రపత్తిచేత సాధ్యమైనమోక్షమున్ను పురుషార్థముగానేరదు- గనుక యీప్రపత్తి యనంగానేమి శరణాగతి అంటిరా । శునఃశేఫాదివృత్తాంతములందు విశ్వామిత్రునిగూర్చిన్ని శరణాగతత్వము వినబడుచున్నదిగనక శరణాగత రక్షణము సర్వసాధారణమగుట బట్టి మోక్షైకసాధనమనగూడదు । అయితే సకల పురుషార్థసాధన భూతమైనభగవచ్ఛరణాగతి మోక్షహేతువగునంటె నానానేకకర్మము వలన మోక్షమునకు జననముజెప్పేదనకావచ్చితె । యత్కృతకంతదనిత్యం । అ

న్నారుగనక శరణాగతివలన కల్పితమైన మోక్షమనిత్యముగాని నిత్యముగాదు "మామేవయే ప్రపద్యంతే మాయామేతాంతరంతితే" అనేవచనమున్ను పరంపరామోక్ష ప్రతిపాదకముగాని సద్యోముక్తిప్రతిపాదకముగాదు। జ్ఞానాదేవతుకైవల్యం । అని । ప్రత్యక్షజ్ఞానముచేతగాని మోక్షములేదనిన్ని। నాన్యః పంథావిద్యతేయనాయ । అనిన్ని। నకర్మణానప్రజయాధనేన త్యాగేనైకే అమృతత్వమానశుః । అనిన్ని। జ్ఞానముకంటె నితరమైనసాధనమునిషేధించినారు గనకను, ప్రపత్యాదులు సాక్షాన్మోక్షహేతువులుగావు మరేమంటే । జ్ఞానద్వారా మోక్షహేతువులని తెలిసికొనేది। అటువంటి ప్రపత్తికిన్ని పంచసంస్కారములు నియతములుగాని అంగములుగావ డెటువలెనంటే। రావణసభామధ్యమందునుంచి వెళ్లగొట్టితేవచ్చి శ్రీరఘునాయకులకు శరణాగతుడైన విభీషణునికి పంచసంస్కారములున్నాచార్యాది కల్పనయును వినబడదు । గనకను । పగవారిచేత నాపదనొందిఅపుడే శ్రీకృష్ణునిగూర్చి శరణాగతిచేసినద్రౌపదికిన్ని మనస్తాపము వినాగాతాపాది కల్పనకుప్రమాణములేదు గనకను "తమేవచాద్యం పురుషంప్రపద్యే" అనగీతావాక్యముచేత శ్రీకృష్ణునికిన్ని ఆదిపురుషుడైన రుద్రునిగూర్చి ప్రపత్తి వినబడుచున్నది ఆయనకున్ను పంచసంస్కార ప్రసంగమెక్కడా జెప్పబడదు । గనకనుపంచసంస్కారములు ప్రపత్యంగములుగావు । ఆప్రపత్తిన్ని విష్ణుపదప్రాప్తికినియతకారణముగాదు । ప్రపత్తివినాగాథ్యానాదులచేతనే విష్ణుపదప్రాప్తివిన బడుచున్నదిగనక నాలాగేభాగవతమందు॥శ్లో॥ కామాద్ద్వేషా ద్భయాత్కంసో ద్వేషాచ్చైద్యాదయోనృపాః । సంబంధాద్వృష్ణయో రాజన్ యూయంభక్త్యావయంప్రభో । ప్రదేశాంతరం । యేమెహతాశ్చక్రధరేణరాజన్ త్రైలోక్యనాథేనజనార్దనేన । తే తేగతాస్తే సలిలయనంశం

దాః కోఽథోపికృష్ణస్య పరేణతుల్యాః। అనికామకోథాదులచేత తత్పదప్రాప్తి చెప్పెగనక । అయితే । ఆగోపికాదులకున్ను పూర్వజన్మములందు ప్రపత్తిగలిగియుండును। నమేభక్తిః ప్రణశ్యతి । అనేభగవద్వాక్యముచేత జన్మజన్మాంతరమునసైనా నొకజన్మమునందు ప్రపత్తిగలిగియుంటే నదియొకజన్మనుందు ఫలించునంటెనది సామాన్యభక్తి విషయముగాని ప్రపత్తివిషయము గాదు । సకృదేవప్రపన్నోయ స్తవాస్మీతిచయాచతే । అభయంసర్వభూతేభ్యోదదామ్యేతద్వ్రతంమమ । అనియొకసారెసీవాడనని ప్రపన్నుడైనమాత్రముననె అభయదాన ప్రతిజ్ఞ చేసినాడు గనకప్రపన్నుడైనవానికి పునర్జన్మము చెప్పగూడదు ప్రపన్నులకున్ను దైత్యాదిజన్మప్రాప్తి జెప్పెదనకావచ్చితె ప్రపత్తివృథా ఆయెను "సర్వధర్మాన్ పరిత్యజ్యమామేకంశరణంవ్రజ । అహంత్వాసర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచ। అనినమ్మించిననమ్మికయునువమ్మాయెను।సకలధర్మములువిడిచితదేకధ్యానము చేత ప్రపన్నుడైనవానికిన్ని మరియొకజన్మమెత్తి కష్టపడేదనకావచ్చితె ఆనమ్మికవచనమందు నెవ్వరికిన్ని విశ్వాసముపుట్టకనెపోవును। ఇదిగనకనే పంచసంస్కార పరునికి పునస్సంస్కారము లేదనేమాటయునౌపచారికమే ఆయెను । భగవత్పార్శ్వచరులై కేవలప్రపన్నులైన జయవిజయులకు సహరాక్షసాది జన్మప్రాప్తిన్ని పునస్సంస్కారవిధులున్ను సంభవించెగనక । అయితె ప్రపన్నులైనారాగాదిశూన్యులకెగాని వైకుంఠప్రాప్తిలేదంటి రాఅందు కారాగాది శూన్యత హేతువాయెను । అవుగాక, యిటువంటి శరణాగతిచేత నేవైకుంఠప్రాప్తిగలుగు గాక, కలిగి నాగానీఅదిముక్తిగానేరదు । లోకాంతరప్రాప్తిగనకస్వర్గాదిప్రాప్తివలెనె। అయితేవైకుంఠము కడమలోకములవలె గాదు, నిత్యమై

స పరమపదస్థానము గదా అంటె "కన్యావికుంఠాశుభ్రిస్య త
స్యాః ప్రియచికీర్షయా । వైకుంఠో౽సర్జి తో యేన లోకాలోకన
మస్కృతః । అని భాగవతమందు । వైకుంఠము పుట్టింపబడెగనక
నిత్యముగాదు । అయితే నుత్పన్నభావమైనాంగాని అప్రాకృతస్ర
ష్టివిషయముగనక నిత్యమయ్యీన నేమంటిరా ప్రమాణము లేదు గ
నక కూడదు "తద్విష్ణోః పరమం పదం సదా పశ్యంతి సూరయః।
దివీవ చక్షురాతతం" అనె శ్రుతిప్రమాణమున్నదిగదా అందున
"సదా పశ్యంతి" అని భూతభవిష్యద్వర్తమానత్రైకాలికత్వము చె
ప్పుచున్నదిగదా యీ విష్ణు పదమే కారణవైకుంఠాఖ్య పరమప
దమనిపించికొనేది । బ్రహ్మాండబహిర్భాగవర్తిగాని తన్మధ్యవ
ర్తిగాదదిగనక బ్రహ్మాండనాశకాలమందున్ను నష్టమగునదిగా
దు బ్రహ్మాండముకంటె విలక్షణముగా శ్రుతివర్ణించెగనక ఆవై
కుంఠప్రాప్తే ముక్తి అనిపించికొనునంటిరా కానేరదు । యీ శ్రు
తివాక్యమునకు ప్రబృంహణమైన శ్రీవిష్ణుపురాణమందే బ్రహ్మాండ
మధ్యవర్తియైన ధ్రువలోకము నకన్న మీదనుండె లోకపరముగా
వ్యాఖ్యానముచేసి యున్నది "ఊర్ధ్వోత్తరమృషిభ్యస్తు ధ్రువో
యత్రవ్యవస్థితః" అని "ఏతద్విష్ణోః పదం దివ్యం తృతీయం వ్యోమ్ని
భాస్వరం । నిర్ధూతదోషపంకానాం యతీనాం సంయతాత్మ
నాం । స్థానం తత్పరమం విప్ర పుణ్యపాపపరిక్షయే। దివీవ చక్షు
రాతతం వితతం యన్మహాత్మనాం । వివేకజ్ఞానవృద్ధం చ తద్విష్ణోః
పరమం పదం । తస్మిన్ ప్రతిష్ఠితో భాస్వాన్ మేఢీభూతస్స్వయం
ధ్రువః । ధ్రువే చ సర్వజ్యోతీంషి జ్యోతిష్యంభోముచో ద్విజ । అ
ని । అదిగనక బ్రహ్మాండవర్తియైన విష్ణుపదము అప్రాకృతమని శ్రుతివా
క్యమునక పార్థమూహింప గూడదు । అయితే నీలోకప్రాప్తే
మోక్షమ గలదు. సాయుజ్యమే పునరావృత్తి రహిత

మైన మోక్షముగాని లోకాంతరప్రాప్తి పునరావృత్తిహేతువే అని చెప్పియున్నది-అలాగే భగవద్వాక్యం॥ శ్లో॥ ఆబ్రహ్మభువనాల్లోకాః పునరావృత్తయోఽర్జున। మాముపేత్యతుకౌంతేయపునర్జన్మనవిద్యతే। అని, మాముపేత్యు అనంగా సారూప్యమునసొంది అనుట- ఆలాగే విష్ణుపురాణమందున్న ఆత్యంతికలయ రూపముక్తి ప్రతిపాద నావసరమందు స్వరూపప్రాప్తి మోక్షమనివర్ణించియున్నది॥ శ్లో॥ భేషజంభగవత్ప్రాప్తి రేకాంతాత్యంతికీమతా। తస్మాత్తత్ప్రాప్తయెయత్నః క్రియతాంపండితైర్నరైః। సమస్తహేయరహితంవిష్ణ్వాఖ్యంపరమంపదం। అని, యిక్కడ వర్ణింపవచ్చినది లోకప్రకరణముగాదు గనుకాను తదియ్య లోకప్రసంగం లేదు- గనుకాను లోకపరముగా వ్యాఖ్యానము సేయగూడదు-అది గనుక వైకుంఠ లోకప్రాప్తిన్ని బ్రహ్మాది లోకప్రాప్తివలెనే ముక్తిగానేరదు - కారణవైకుంఠప్రాప్తి మోక్షమని వర్ణించిన పురాణవచనములకు గతేమంటే- పరంపరా ముక్తిహేతువగుట నౌపచారికముగా వర్ణించుటని తెలిసికోనేది "బ్రహ్మైవసన్ బ్రహ్మాప్యేతి" అనే శ్రుత్యంతర విరోధము గలదు గనుక అదేడమాటంటే రామభద్రునితోగూడా బ్రహ్మలోకాది ప్రాప్తినొందిన అయోధ్యావాసులకున్ను పరంపరా మోక్షప్రసంగము లేక పోవును- సాక్షాద్వైకుంఠ ప్రాప్తిలేదాయెగనుక రామాయణము॥ శ్లో॥ అథవిష్ణుర్మహాతేజాః పితామహముపాచహ। ఏషాంలోకాంజనౌఘానాందాతు మర్హసిసువ్రత। ఇమేహిసర్వేమత్స్నేహామనుయాంతిచమానవాః।భక్తాశ్చభజతవ్యాశ్చత్యక్తాత్మానశ్చసర్వశః। తచ్ఛ్రుత్వావిష్ణుగదితం బ్రహ్మలోకేశ్వరోబ్రవీత్ । లోకాన్ సంతానకాన్ రామయాస్యంతి మెహిమానవాః । యశ్చతిర్యగ్గతోప్యత్రరా

మమేవానుచింతయన్ । ప్రాణాన్ స్త్యజతి వైశక్త్యా న సంతాన
గతింలభేత్ ।సర్వేసంతానకంయాతా బ్రహ్మలోకాదనంతరం। అని,
శ్రీరాముడున్నవతారము వసులుకొన్నతర్వాత బ్రహ్మలోకమం
దునేయుండెగాని వైకుంఠప్రాప్తిలేదు॥శ్లో॥పితామహవచఃశ్రుత్వా
దేవదేవోవిశత్స్వయం । దివ్యంతద్వైష్ణవంతేజః సశరీరః సహా
నుజః । అని,"యదా రఘువంశానుయాతంస్వర్గద్వారమవస్థితం"
అనిన్ని, యీలాగే శ్రీకృష్ణుడున్ను కాలనేమివధానంతరమందు
బ్రహ్మలోకమందు వసించెనని హరివంశమందు। శ్లో॥ఋషిభిఃపూజి
తస్తైస్తు నివేశహరిరీశ్వరః । కారణంబ్రహ్మసదనందివ్యంనారాయ
ణాశ్రయం। అని, యీలాగు ననేకప్రమాణ పురస్సరముగా వై
కుంఠము బ్రహ్మాండమధ్యవర్తియగుట సిద్ధముగాదెల్పితిమి - గనుక
నది పరమపదమున్ను తత్ప్రాప్తి అత్యంతికముక్తిన్ని గాదాయెను.
సదాపశ్యంతి। అని, నిత్యముచెప్పుచున్నదిగదా అంటే- సదాగ
తిః సదాక్రూరః సదావక్రః। అన్నట్టువలెను సంతతమున్నను
టాయెను "యజమాంసామోత్పత్తిం సర్వకాలెసదాపఠేత్" అ
న్నచోటనువలెను, అవిచ్ఛిన్నముగాననుటగాని నిత్యసూరిత్వప్ర
సంగముగాదు- ఇదిగాక - తద్విష్ణోః పరమంపదం సదాపశ్యంతి
సూరయః। అనేచోట, "తద్విప్రాసోవిపన్యవో జాగృవాంసః స
మింధతె విష్ణోర్యత్పరమంపదం । అనేవాక్యమందున్ను పరమశ
బ్దయోగమున్నది గనుక దానికారకయోజనయందు విష్ణుశబ్దము
నకు వ్యాకరణసూత్రపద్ధతిని పంచమీవిభక్తి వివక్షింపదగినది గా
ని షష్ఠ్యాది విభక్తులుగూడవు- అది గనుక విష్ణోః-విష్ణువుకంటే,ప
రమం-ఉత్కృష్టమైన, పదం- శివస్థానమని కాశీశివస్వరూపమని
కాశీఅర్థము జెప్పి[illegible] - ఆలాగే స్కాందపురాణమందు-

శ్లో॥ సూరయోయత్పశ్యంతితద్విష్ణోః పరమంపదం। అని, సూతసంహిత॥శ్లో॥ పరంయత్పరమంవిష్ణోస్తదేవాఖిలదేహినాం। పరంపరమమద్వైతంసశివః సాంబవిగ్రహః। అని, అయితే నీశ్రుతికి విష్ణుపురాణమందు విష్ణులోకపరముగానున్ను స్కాందపురాణమందు శివపరముగానున్ను వ్యాఖ్యానము సేయజెప్పెను। అందులో నిందులో నేయ బృంహణము ప్రమాణమంటే ॥ శ్లో ॥ పరాత్పరతరోబ్రహ్మయత్పరాత్పరతోహరిః। యత్పరాత్పరతోధీశః। తన్మేమనః శివసంకల్పమస్తు । అని, శ్రుత్యంతరవాక్యైకకంఠ్యము గనుకను సజీవ్యజాతియ్యమూలక స్కాందవచనోక్త శివపరవర్ణనమె ప్రమాణమాయెను విష్ణుపురాణవాక్యమౌపచారికము ॥ శ్లో ॥ ఉత్కర్షోయఃపురాణేషు దృశ్యతేవైష్ణవేమచ । అసౌతత్వాత్మనో విష్ణోర్నస్వరూపేణసత్తమ । అని, విష్ణుపురాణవక్త అయిన పరాశరుడె తెల్చినాడుగనుక యీశివసంకల్పోపనిషత్తు నిర్ణయించినరీతినె అశ్వమేధపర్వమందు తారతమ్యముచెప్పినది-॥ * ॥ అదిన్నిగాకమరిన్ని విష్ణుస్థానములకంటె శివస్థానమెక్కుడైనందుకుకొన్ని ప్రమాణములుదెలిపేము కాశీఖండయందు చెప్పియున్నది,మరియు. నరసింహపురాణోత్తరభాగమందు త్రింశతితమాధ్యాయము॥శ్లో॥ బ్రహ్మలోకాద్విష్ణు లోకోద్విగుణెనవ్యవస్థితః । విష్ణులోకాచ్ఛివలోకోద్విగుణేన వ్యవస్థితః । అని । స్కాందపురాణము, శ్రీశైలప్రదక్షిణని రూపణప్రసంగమందు ॥ శ్లో ॥ ప్రథమాబ్రహ్మలోకాప్తిర్ద్వితీయ్యే వైష్ణవంపదం ప్రదక్షిణాత్తృతీయ్యాత్తులోకంమాహేశ్వరంవ్రజేత్ । అనివిష్ణులోక ప్రాప్తిగడవశివలోకప్రాప్తి అధికముగా వర్ణించెను । సకలబ్రహ్మాండాధార

మైనశింశుమారస్వరూప వర్ణనమందున్న దానిహృదయము విష్ణువున్నుత్తమాంగము శివుడన్నని వర్ణించెను । తైత్తిరీయ్యశ్రుతివాక్యము,, “యస్మైనమ స్తచ్ఛిరో ధర్మోమూర్ధానం బ్రహ్మొత్తరాహనుర్యజ్ఞోధరోవిష్ణుహృదయగ్ సంవత్సరః ప్రజననమశ్వినౌ పూర్వపాదా అత్రిర్మధ్యం మిత్రావరుణావ పరపాదావగ్నిఃపుచ్ఛస్యప్రథమంకాండంత తఇంద్ర స్తతః ప్రజాపతిరభయంచతుర్థగ్ సవాఏషదివ్యశ్శాక్వరః శిశుమారః ” అని, యస్మైనమ స్తచ్ఛిరః। అనంగానే దేవతకొరకైనానేమి “ నమస్తేరుద్రమన్యవ ” ఇత్యాది ప్రచురనమస్కారములు శ్రుతులందు విధ్యర్థవాదములచేత విధింపబడెనో? తత్-ఆ నమస్కారాధిపతియైనరుద్రాఖ్యబ్రహ్మ మీశింశుమారమునకు, శిరః శిరమనుట, యీలాగే మరిన్ని విశేషలక్షణముగా బోధాయనాశ్వలాయ నోక్తశివదేవతాకశూలగవాఖ్యకర్మమందున్న “ యస్మైనమ స్తస్మైత్వాజుష్టంనియునజ్మి ” అనే పశునియోజన మంత్రమందున్న నమస్కారాధిపతిత్వలక్షణము శివునికే అసాధారణధర్మముగా వ్యవహరించినారు గనుక మరొకదేవతకుచెప్పకూడదు - అయితే “నమోబ్రహ్మణేనమోఅస్త్వగ్నయె ” అని, ఇత్యాది అన్యదేవతలకొరకు నమస్కారములు శ్రుత్యంతరములందు వినబడుచుండగా సకలశ్రుత్యుక్తనమస్కారాధిపత్యమున్ను శివైకనిష్ఠ మేలాగయ్యానంటే దేవతాంతరములకొరకు విహితమైన యొకానొక నమస్కారమున్ను శివునికే సమర్పించుమని శ్రుత్యంతరవిధానముగలదు గనుక శ్రుత్యుక్తసకలనమస్కారములున్ను శివసంబధములేకాని యితరములుగావు - అట్లాగే శ్రుతి - బహ్వృచం స్తోమరవో అధ్యయ

ద్రాయశక్వ సెషుయదీ్వ రాయనమసాదిదిష్టన। యిందుకర్థము, దే పతలారా- వః-మీకొరకుజేసిన, స్తోమం-స్తోత్రములు,నమసా- నమస్కారములతో గూడా,శక్వసె,నిగ్రహానుగ్రహసమర్థుడైన, రుద్రాయ-రుద్రునికొరకు, దిదిష్టన- అర్పించుచుండు అని, అప్పగింత బెట్టెను ఇత్యాది ప్రత్యక్షశ్రుతి ప్రమాణములుండడమున- సర్వదేవనమస్కారః కేశవంప్రతిగచ్ఛతి। అనె స్మృతివచనం సర్వ వెష్టనస్మృతివలెను పూర్వపక్షమాయె గనుక ప్రక్షిప్తమని తెలుపబడెను, అదిగనుక శింశుమార చక్రమందుననున్న తత్స్థానస్థితి శివసంబంధమేకాని మరొకటిగాదు బ్రహ్మోపనిషత్తు॥జాగరీత్ బ్రహ్మే నాభిదేశస్థశ్చతురాననోజగత్స్రష్టా। స్వప్నెవిష్ణుహృదయస్థః సుషుప్తౌరుద్రఃకంఠస్థః తురీయమక్షరంమూర్ధస్థమిత్యాది' ఇక సంధ్యా వర్ణనమందున్న- బ్రహ్మశిరో విష్ణుహృదయాగ్రుద్రః శిఖా।అనిన్ని, గాయత్రీ ప్రశంసయందున్న కశ్యపస్మృతి॥శ్లో॥ బ్రహ్మణోహృదయంవిష్ణుర్విష్ణోరపిశివస్మృతః। అని, ప్రాణాయామకాల ధ్యానప్రసంగమందున్న-వ్యాసస్మృతి॥శ్లో॥నాభిపద్మస్థితందేవంసంరక్తంపూరకైరజం। నీలోత్పలాభం హృత్పద్మేకుంభకైనజనార్దనం।లలాటస్థంశివంశ్వేతంరేచకైనవిచింతయెత్। శుద్ధస్ఫటికసంకాశంనిర్మలంపాపనాశనం।అని, గాయత్రీన్యాసం,॥తత్సవితుఃబ్రహ్మాత్మనే-హృదయాయనమః। వరేణీయంవిష్ణ్వాత్మనె- శిరసెస్వాహా।భర్గోదేవస్యరుద్రాత్మనె-శిఖాయైవషట్।అని,సహస్రనామ స్తవమందు నృసింహస్వరూపవర్ణనము।.శ్లో॥ఆనాభేర్బ్రహ్మణో రూపమాగళాద్వైష్ణవంవపుః।ఆశీర్షాద్రుద్రమీశానంతదగ్రెసర్వతఃశివః।అని రుద్రాక్షవర్ణనం॥శ్లో॥ రుద్రాక్షంతుపరంబ్రహ్మతన్నాళంవిష్ణురుచ్యతె।తన్ముఖంశివమిత్యాహుస్తద్బిందుస్సర్వదేవతాః।అని,అశ్వత్థవర్ణనము॥శ్లో॥మూలతోబ్రహ్మరూపాయమధ్యతోవిష్ణురూపిణె। అగ్రతః శివరూపాయవృక్షరాజాయతేనమః।అని, కుశవర్ణనము-

గోభిలస్మృతి॥శ్లో॥కుశమూలేస్థితో బ్రహ్మాకుశమధ్యేతు కేశవః।కుశా గ్రేశంకరంవింద్యాత్సర్వదేవాస్సమంతతః । అని,అదిగనుక విష్ణుపద ముగడప శివపదమేఉన్నత స్థానముగా దెలిసికొనేది। ఆవిష్ణుపదము న్నుశివానుగ్రహలబ్ధమేకాని మరొకవిధముగాదు అందుకు।ప్రమా ణము । ఋక్సంహిత ,,పదంయద్విష్ణో రుపమన్యథాయి తేనపాసి గుంహ్యానామగ్ సపాసి ' అని।ఆలాగెపురాణవచనమున్ను ॥శ్లో॥రా ద్రంసమభ్యర్చహి లింగమాదౌ । శిలామయంచారుహరిస్తు భ క్త్యా - సుదుర్లభంవైష్ణవ మాద్యమగ్ర్యమవాప్తవానేషపదం పరంతత్ । అని । నృసింహోపనిషత్తున ప్రణవప్రస్తావమం దు॥శ్లో॥సప్తాత్మానం చతురాత్మానమకారం - బ్రహ్మాణంబాహ్య బభౌ । సప్తాత్మానంచతురాత్మానముకారం విష్ణుంహృదయే। స ప్తాత్మానంచతురాత్మానం మకారంరుద్రంభ్రూమధ్యే। అనియీ లాగు ప్రాచుర్యముగానున్నది లెస్సగా దెలిసికొనేది ✻ ఇకపంచ

✻ శి వ పూ జా వి ధి ✻

పూజలోని శివలింగపూజ అయితేనేమిశ్రవైదికమున్ను జ్ఞానహే తువున్నుగాని. ప్రత్యేకమాయెనా అదిశూద్రకర్మమున్ను కామ్య మున్నగుగాని వైదికమున్ను బ్రాహ్మణ్యమున్ను మోక్షహేతు వున్ను గాదందుకు ప్రమాణము ॥ శ్లో ॥ యత్రరుద్రార్చనం భ స్మధారణంప్రోచ్యతేబుధైః । తదబ్రాహ్మణవిషయంవిప్రాణాం నతుకర్హిచిత్ । యేయజంతిహరింసర్వే బ్రాహ్మణాఏవతేస్మృ తాః । రుద్రాదీన్యజమానాస్తు శూద్రాఏవప్రకీర్తితాః । అని న్ని ॥ శ్లో ॥ యద్వారేమత్తమాతంగావాయువేగాస్తురంగమాః పూర్ణేందు వదనానారీశివపూజావిధేఃఫలం । అని। మరియూనీ లాగెఅథర్వశిరమందు ప్రథమపంచమాధ్యాయములందు హారీత శాతాతపస్మృతులందున్ను వరాహపురాణమందలి డెబ్బదిరెం డో అధ్యాయమందున్ను చెప్పబడియున్నది లెస్సగాదెలిసికొనేదని

వాౕసినారు । ఇందుకుపంచపూజ వైదికముగాదనిన్ని వైదికుల కు శివపూజెఆవశ్యకమనిన్ని పూర్వమితర దేవతా పూజానిరసన ప్రకరణమందు శ్రుతిస్మృతిపురస్సరముగా జెలిపినాము। గనకనిక్క డనుపేక్షింపబడెను అయినాగాని శివపూజవైదికమగుటయును బ్రాహ్మణులకదె ఆవశ్యకమగుటను మొదలతెలిపి అటుతర్వా త విభూతిరుద్రాక్షధారణమే వైదికమున్ను బ్రాహ్మణ విషయ మున్నగుటచెలిపేము । ఋక్సంహితయందు మనోవాక్కాయము లందున్ను శివునినెకొలువుమనివిధించెను "తముష్టుహియస్స్విషు స్సుధన్వాయో విశ్వస్యక్షయతి భేషజశ్చ । యక్ష్వామహే సౌ మనసాయరుద్రం నమోభిర్దేవమసురుందువస్య । ఇందుకర్థ ము, తం । అనంగారుద్రునిఅనుట । సంబుద్ధి । స్తుహి । స్తోత్ర ముచేయుమా । అని । ఇందు చేతవాచకపూజచెప్పటాయెను। యః । యేదేవుడైనా నేమి । స్విషుః, బాణము గలవాడు । విష్ణు బాణుడుగనక । యః । యేదేవుడైనానేమిసుధన్వా। లెస్సవిల్లుగ లవాడు । మేరుకోదండుడుగనక, యః। యేదేవుడైనానేమి । వి శ్వస్య । సకలప్రపంచముయొక్క । భేషజస్య। జీవనౌషధము నకు । క్షయతి । ఉనికిపట్టుగానాచరించునో ? తం । ఆరుద్రునిగూ ర్చి । మహే । ఉత్సవకాలమందు । యక్ష్వ । ద్రవ్యత్యాగము చేయుదుఅని । మానసికపూజచెప్పటాయెను । సౌమనసాయ, దేవత్వముకొరకు । సారూప్యాదికైవల్యము కొరకున్ననుట । న మోభిః । నమస్కారాదులచేత । అసురుం। ప్రాణదాతఅ యినరుద్రునిని । దువస్య । కొలువుమా। అని,యిందుచేతకాయ కపూజచెప్పటాయెను। ఇకమోక్షహేతువైనందుకు "త్రియంబ కంయజా మహేసుగంధిం పుష్టివర్ధనం । ఉర్వారుకమివబం ధనాన్మృత్యోర్ముక్షీయమామృతాత్" అని । యిదిగాక మేఘప్రా యమై ఆకస్మికముగా వచ్చేమరణము ప్రాప్తముగాక మునుపె

రుద్రునిగొలువుడని హితోపదేశము చేసెను । యజుస్సంహిత యందు ‘‘ఆవో రాజానమధ్వరస్య రుద్రగ్ హోతారగ్ సత్య యజగ్ రోదస్యోః అగ్నింపురాతన యిత్నోరచిత్తాద్ధిరణ్యరూపమ వసేకృణుధ్వం’’ అనుదీనికర్థము । అధ్వరస్య । యజ్ఞమునకున్ను। రోదస్యోః । ద్యావాభూములకున్ను । రాజానం । స్వామియైన టువంటిన్ని । హోతారం।దాతఅయినటువంటిన్ని।సత్యయజం అమోఘారాధనగలటువంటిన్ని । అగ్నిం । అగ్నిమూర్తిఅయి నటువంటిన్ని । రుద్రం । పరమేశ్వరునిని । తనయిత్నోః - అస, యిక్కడ ఛాందసలక్షణమున సకారలోపమైనది - అనంగా స్తనయిత్నుసదృశమైనటువంటి । అచిత్తాత్ - అచేతనధర్మమై నమరణముకంటె । పురా । ముందరనే - వః । మీయొక్క। అవసె । రక్షణముకొరకు । అకృణుధ్వం। ఆహ్వానముచేయుడు ఆవాహనాదిపూజలుచేయుమనుట। అని । అలాగే । శివధర్మసూ క్తిన్ని॥శ్లో॥యావన్నాయాతిమరణంయావన్నాక్రమతేజరా। యా వన్నేంద్రియవైకల్యం తావత్పూజయశంకరం । అని । యీలా గునశివపూజకు వైదికత్వము తెలుపుటాయెను । ఇకబ్రాహ్మణవి షయమైనందుకు। సామవేదమందలి ప్రథమమంత్రము । తత్రవి రూపాక్షోసి,అని। త్వందేవేషు బ్రాహ్మణోస్యహం మనుష్యేషు బ్రాహ్మణోవై బ్రాహ్మణముపధావత్యుపథావాని । అని । ఆలాగె పరాశర పురాణము॥శ్లో॥ సంకరాస్సర్వదేవాశ్చ వృషలస్తుపురంద రః । పితామహశ్చవైశ్యః స్యాత్ క్షత్రియః పరమోహరిః। బ్రాహ్మణోభగవాన్రుద్రః సర్వేషాముత్తమోత్తమః । తస్మా ద్వ్యయేనమార్గేణాభిజాతోబ్రాహ్మణస్సదా । మహాబ్రాహ్మ ణమీశానముపగచ్ఛేన్నచేతరం। అని। యీలాగుననురుద్రలింగా ర్చనము - బ్రాహ్మణజాతికె ఆవశ్యకమని శ్రుతివిధించెనుగనక - వైదికులైన బ్రాహ్మణులెల్లా [illegible] పరదేవత

లగొలువగూడదు । అటువలెనె । అథర్వశ్రుతి । శివఏకోధ్యేయః।
సర్వమన్యత్పరిత్యజ్య । అని । ఆలాగె - మనువాక్యం॥శ్లో॥తతో
ముముక్షుభిస్సర్వై స్సర్వం బస్సంసారమోచకః । ధ్యేయఇత్యా
హ- పరమాత్మశ్రుతిరాధర్వణేఖలు । అని । యీలాగుస్వకీయ
జాతిదేవతను విడిచి యెవడైనానజ్ఞానముచేత నైనామరొకదేవత
గొలుచునోవానికి ప్రత్యవాయము చెప్పియున్నది । పరాయత
ము । "యోవైస్వాందేవతామతియజతే । ప్రస్వాయై దేవతాయై
చ్యవతే।నపరాంప్రాప్నోతిపాపీయాన్ భవతి" । అని । ఆలా
గెపరాశరుడు॥శ్లో॥సర్వాత్మభూతమాత్మానంవిరూపాక్షం ద్విజో
త్తమం।యస్తునోపైతిసాంకర్యంతస్యాస్త్యేవనసంశయః। అని । ఆ
లాగె । మంత్రోపనిషత్తు । యదాచర్మవదాకాశం వేష్టయిష్యం
తిమానవాః । తదాశివమవిజ్ఞాయదుఃఖస్యాంతోభవిష్యతి । అని।
ఆలాగెపద్మపురాణం॥శ్లో॥తంత్యక్త్వాతాదృశందేవం యస్సేవేతా
న్యదేవతాం । సహిభాగీరథీంత్యక్త్వా కాంక్షతెమృగతృష్ణికాం ।
అని । మరిన్నిపాద్మోత్తర భాగము॥ శ్లో॥ కించిదభ్యుదితేసూర్యే
మాఘమాసేనిమజ్య్యచ । శివధర్మరతాఃశిష్టాః । శతరుద్రస్య జాప
కాః । తేశంభులోకంగచ్ఛంతి ఋజుమార్గేణశోభనం । అని ।
శ్లో॥పాపయేదపిదేవేశంప్రపన్నాఃశరణంశివం। తేపిఘోరం నప
శ్యంతియమస్యసదనంనరాః । అని । బ్రహ్మగీతలందు॥శ్లో॥లింగె
దినేదినేదేవం శివరుద్రాదిసంజ్ఞితం । నార్చయిష్యంతిమోహే
నపాషండోపహతాజనాః। ఆదిత్యపురాణం॥శ్లో॥ పత్రైఃపుష్పైఃఫ
లైర్వాపిదూర్వాభిరుదకైరపి । నాసంపూజ్యమహాదేవంభుంజీత
బ్రాహ్మణాఃసదా। క్రమేణలభ్యతేతెషాంముక్తిరారాధనేద్విజాః।

ఆరాధనాన్మహేశస్యతస్మిన్ జన్మనిముచ్యతే। అని, ఇందుచేతనే॥ శ్లో॥
వింశత్యగ్నీందు సూర్యాణాంస ప్తభిః శంకరస్యతు। త్రిభిః ప్రజాపతే
ర్భక్తో జన్మభిర్వైష్ణవోభవేత్ । అనేప్రసంగమున్ను నిరస్త
మాయెను - యేజన్మమందు శివపూజచేయుచున్నాడో ఆజన్మమంద
య్యేవేమోక్షముగలదనె గనుక ఆలాగే కూర్మపురాణం॥ శ్లో॥ అర్చ
యెద్దైవ విరూపాక్షంసద్యోముక్తిర్యదిచ్ఛసి। సూర్యాగ్నిబ్రహ్మభ
క్తానాముత్తమోవైష్ణవఃపరః । వైష్ణవానాంసహస్రేభ్యః శివభక్తో
విశిష్యతె। అని, యీలాగుశ్రుత్యాదివిహితమైనశివలింగపూజలవైది
కమనిన్నిశూద్రవిషయమనిన్ని పలుకుట వేదబాహ్యత్వమగునో కాదో
తెలిసికోనేది॥ ఇకవిభూతిరుద్రాక్షధారణము నిత్యకర్మాంగమై వ

విభూతిరుద్రాక్షమాహాత్మ్యము

ర్ణాశ్రమధర్మమగుటకున్ను త్రాహ్మణవిషయమగుటకున్ను శ్రుత్యాది
పురస్సరముగా దెలుపుచున్నారము-జాబాలోపనిషత్తు ‹‹అథాచారం
శుచిర్భూత్వాగ్నిరిత్యాది నాభస్మగృహీత్వావిమృజ్యాంగాని సంస్పృ
శేత్ । తత్రోపరిత్రిపుండ్రంధారయేత్ । బ్రాహ్మణానామయంధర్మో
వర్ణాంతరాణాం। అని, కాలాగ్నిరుద్రోపనిషత్తు - త్రిపుండ్రంభ
స్మనాకరోతియోవిద్వాన్ బ్రహ్మచారీగృహీవాన ప్రస్థోయతిర్వాస
సమస్తపాతకేభ్యోపపాతకేభ్యః పూతోభవతి । అని, శ్వేతాశ్వ
తరోపనిషత్తు- మానస్తోకేతిమంత్రేణమంత్రితంభస్మసంగృహేత్।
అని, అథర్వశిరోపనిషత్తు - అగ్నిరిత్యాదినాభస్మగృహీత్వా విమృ
జ్యాంగసంస్పృశేత్ । అని, కైవల్యోపనిషత్తు- అత్యాశ్రమస్థఃసక
లేంద్రియాణినిరుధ్యభక్త్యాస్వగురుంప్రణమ్య। అత్యాశ్రమమనంగా
భస్మధారణము [illegible] పురాణవచనం॥ శ్లో॥ అగ్నిరిత్యాదిభిర్మంత్రై

స్పష్టైరాథర్వణైస్తథా । త్రిపుండ్రధారణంయత్తద్వదంత్యత్రాశ్రమంబుధాః। అని, సాంఖ్యాయనసుహ్యము- "త్ర్యాయుషమితి పంచభిర్మంత్రైః ప్రతిమంత్రంలలాటే హృదయేదక్షిణస్కంధేవామేతతః పృష్ఠేచపంచసుభస్మనాత్రిపుండ్రంకరోతి।" అని, మాధ్యందినసుహ్యం- 'త్ర్యాయుషాణిలలాటేతుగ్రీవాయాందక్షిణేంసే హృదిచతాత్ర్యయుషం" అని, బోధాయనసుహ్యం-"అథాతఃత్రిపుండవిధింవ్యాఖ్యాస్యామోభూత్యైనప్రమదితవ్యమితి" అని,యీవిధానములకుపబృంహణముస్కందపురాణం॥ శ్లో॥ త్రిపుండ్రంధారయేన్నిత్యంభుక్తిముక్తిఫలప్రదం।ఉద్ధూళనంత్రిపుండ్రంచజ్ఞానాంగత్వేనసాదరం। ఆమనంతిమునిశ్రేష్ఠాః శ్వేతాశ్వతరశాఖినః । ఉద్ధూళనంత్రిపుండ్రంచమోహపాశనివృత్తయే।ఆమనంతిమునిశ్రేష్ఠాఅథర్వశిరసిస్థితాః। ఉద్ధూళనంత్రిపుండ్రంచజ్ఞానాంగత్వేనకేవలం। ఆమనంతిమునిశ్రేష్ఠాస్సాక్షాత్కైవల్యశాఖినః । భస్మనోద్ధూళనంచైవతథాతిర్యక్త్రిపుండ్రకం। మహాపాపవినాశాయ విధత్తేవైదికీశ్రుతిః।భస్మనోద్ధూళనంచైవతథాతిర్యక్త్రిపుండ్రకం। స్నానత్వేనైవసర్వేషాంవిధత్తేవైదికీశ్రుతిః।మానవపురాణం॥ శ్లో॥భస్మజ్యోతిర్భవత్యేవశివాఖ్యం నహిసంశయః । జాబాలోపనిషత్తు॥ప్రాహేదంపరయాముదా । అని, యీభస్మధారణమునకావశ్యకత్వముచెప్పినది,ప్రత్యక్షశ్రుతియందు,"భూత్యైనప్రమదితవ్యం" అని,యిందుకుకొందరైశ్వర్యపరమని పరిసంగింతురడే పౌర్వాపర్యాలోచనచేసితే"ఆచార్యాయప్రియంధనమాహృత్య" అని, ఐశ్వర్యోపలక్షకమైనధనాహరణవిధానవాక్యమువినబడుచున్నదిగనుక,పౌనరుక్త్యప్రసంగమువచ్చును- అదిగాక బోధాయనకల్పసూత్రమందు,"అథాతః

త్త్రిపుండ్రవిధిం వ్యాఖ్యాస్యామో భూత్యైన ప్రమదితవ్యమితి హిపి జ్ఞాయతే" అనిన్ని, స్కాందం॥ శ్లో॥ రుద్రాక్షధారణాన్మర్త్యస్త్రి పుండ్రోద్ధూళనాదపి । స్వాధ్యాయాధ్యయనంచైవ నప్రమాద్యేదితి శ్రుతిః॥ అని, శ్లో॥ త్రిపుండ్రం బ్రాహ్మణో విద్వాన్ మనసాపినలంఘయే త్ । శ్రుత్యావిధియ్యతేయస్మాత్తత్త్యాగే పతితో భవేత్ ।పులస్త్యః॥ శ్రుతిను దేవబుషెసర్వం త్రిపుండ్రవిధిరుత్తమం । శ్రుత్యావిధియ్య తేయస్మాత్తత్సదావిప్రలాంఛనం । అని, భస్మపరముగానుపబృం హించినదిగనుక, ఇత్యాదిశ్రుతిపిభృతిప్రసిద్ధమైననిత్యకర్మమైవర్ణా శ్రమధర్మమైన విభూతిధారణమునుకొందరుమందులైనవారు "వ్రత మెతత్పాశుపతం । వ్రతమెతచ్ఛాంభవం।అత్యాశ్రమస్థః" అనేడి, ఉపనిషద్వాక్యములకపార్థమూహించి, పాశుపత వ్రతాంగమని న్ని, "సమస్తపాతకోపపాతకేభ్యఃపూతోభవతి" అనేవాక్యము చే తప్రాయశ్చిత్తాంగమనిన్ని, "తత్సమాచరెన్ముముక్షురపునర్భవా య" అనేవాక్యముచేత, మోక్షార్థిత్వమునకామ్యమనిన్ని, "భస్మ నాత్రిపుండ్రంకరోతిససర్వానాంవెదానాం ఏకంద్వౌత్రీన్ సర్వా న్వాధితెయ ఏవంహుత్వాగ్నిముపతిష్ఠత। అనే, సాంఖ్యాయనసు హ్యుక్తిచేత, హుత్వాతేభస్మగృహ్ణీయాత్ అనే, భారద్వా జస్మృతిచేతనున్ను హోమాంగమనిన్నిశంకింతురు. ఇవి కల్మాన నే, సమాధానముచేసేము. "వ్రతమేతచ్ఛాంభవం" అనంగా "శం భురస్యవ్రతస్యదెవతా" అనే, తద్ధితార్థమందు, సాస్యదేవతాఅనే పాణిని సూత్రముచేత విహితమైన అణ్ప్రత్యయాంతమై "శాంభ వం" అనేరూపనిష్పత్తిఅయినదిగనుక కాలాగ్నిరుద్రోపనిషత్తుమొ దల సనత్కుమారుడుచేసిన ప్రశ్నవాక్యములందు, "త్రిపుండ్రవిధిః సనత్వంక్రిందివ్యంకింప్రమాణం । కింస్థానం కమంత్రః కతి రేఖాః

కింశక్తిః కిందైవం కింఫలమితిచ'' అని, యీత్రిపుండ్రవ్రతమునకు, కిం దైవం అని అడిగినప్రశ్నగతవాక్యమునకు, భగవంతుడైన కాలరుద్రుడు, శాంభవం। శంభుదేవతాకమని ఉత్తరము చెప్పెను- ఏతద్వ్రతమనే వాక్యమున్ను త్రిపుండ్రవ్రతము నే చెప్పుటగాని యీ ఉపనిషత్తున నితరగాధపరామర్శమాత్రమున్ను లేదు - ఆలాగే సూతసంహితయందు, అత్యాశ్రమ పాశుపత శాంభవ శిరోవ్రతాదినామాంతరములపలుకబడే వ్రతము త్రిపుండ్రధారణమని చెప్పెను॥ శ్లో॥ అగ్నిరిత్యాదిభిర్మంత్రైర్జాబాలోక్తైశ్చసప్తభిః। త్రిపుండ్రధారణం యత్తద్వదంత్యత్యాశ్రమంబుధాః। అని, అదెక్కడిమాటంటే, పాశుపతశాంభవవ్రతసంబంధమన్నట్టాయెను- శాంభవస్యవ్రతస్యేదం। అన్నఅర్థమందు వృద్ధాచ్ఛః। అనే వ్యాకరణసూత్రముచేత విహితమైనఛప్రత్యయాంతమై పశుపతీయంఅని ప్రయోగింపబడవలెను అదిగనుక వ్రతాంగముగాదు- యిక ప్రాయశ్చిత్తాంగమన్నందుకు యెటువలెనైనా నేమి లోకాక్షిస్మృతి॥ శ్లో॥ మధ్యమానామికాంగుష్ఠైరనులోమవిలోమతః। అంగుష్ఠేనకృతా రేఖా త్రిపుండ్రంభస్మనాకృతం। తత్త్రిపుండ్రంభవేచ్ఛ్రస్తం మహాపాతకనాశనం। అని, శాతాతపస్మృతి॥ శ్లో॥ మద్యంపీత్వా గురుదారాంశ్చగత్వా స్వర్ణస్తేయం బ్రహ్మహత్యాంచకృత్వా। భస్మచ్ఛన్నో భస్మశయ్యాశయానో రుద్రాధ్యాయీ ముచ్యతే సర్వపాపైః। అని, ఇత్యాదివచనములచేత ప్రాయశ్చిత్తాంగముగా జెప్పుటగలదే, అయినాగాని కేవల ప్రాయశ్చిత్తాంగమేగాదు మరేమంటే, వర్ణాశ్రమధర్మమున్ను, అదెటువలెనంటే, ఆవచనములందే చెప్పివున్నది-''భస్మచ్ఛన్నో భస్మశయ్యాశయానో,'' అని ప్రాయశ్చిత్తప్రసంగమునకు ప్రకారాంతరము పఠించెగనుక నిక మధ్యాంగుళిత్రయముచేత ధరింపదగిన త్రిపుండ్రవిధి నిత్యకర్మాంగముగా దెలిసికొనేది- ఆలాగే లింగపురాణము॥ శ్లో॥ మధ్యాంగుళిత్రయేణైవ వేదమంత్రైశ్చ భస్మనా। త్రిపుం

ణ్డ్రంధారయేద్విద్వాన్ సర్వకర్మసునిత్యశః। అని, యీలాగునవ్యాప్త చూచికొనేది-కాలాగ్నిరుద్రోపనిషత్తున చెప్పిన-మహాపతకోపపాతకేభ్యఃపూతోభవతి। అనే ప్రశంసావాక్యమునిత్యనైమిత్తికకర్మాంగత్వవిధ్యనుష్ఠానపరమేకాని ప్రాయచిత్తాంగముకాదు ప్రాయశ్చిత్తప్రకరణముగాదు గనుక నెట్లంటే ॥ శ్లో ॥ సంధ్యాముపాసతే యేతుసతతంశంసితవ్రతాః । విధూతపాపాస్తేయాంతిబ్రహ్మలోకంసనాతనం। అనే స్మృతివాక్యములచేత నిత్యకర్మమైన సంధ్యోపాసనమున్ను ప్రాయశ్చితాంగమున్ను కామ్యకర్మమున్నగును, అదిగనుక కేవలకామ్యకర్మమున్నగాదాయెను- ‟అగ్నిహోత్రం జుహుయాత్ ” అని, నిత్యత్వవిహితమైనఅగ్నిహోత్రకర్మమున్న- ‟అగ్నిహోత్రంజుహుయాత్స్వర్గకామః” అని, వచనాంతరవిహిత కామ్యత్వమువినబడుచున్నదిగనుక కామ్యకర్మమె అవును - ఇదాలాగునగాదా? ప్రసంగమందు- ‟వీరహావా ఏష దేవానాంయోగ్నిముద్వాసయతే” అని, ఆకరణెప్రత్యవాయ బోధకశ్రుత్యంతరము గలిగియున్నది గనుక నిత్యమాయెనంటే నిక్కడానాలాగే- శ్లో॥ఏషాంనజాయతేశిద్ధాశౌతెభస్మనిసర్వదా।గర్భాధానాదిసంస్కారస్తేషాంనాస్తీతినిశ్చయః । అనే జాబాలోపనిషద్వచనముచేత భస్మధారణవిధికిన్నీ అకరణె ప్రత్యవాయము చెప్పిఉన్నది- గనుక నిత్యత్వమప్రత్యూహము అలాగే వృద్ధశాతాతపస్మృతిన్ని॥ శ్లో॥త్రిపుండ్రేణవినాసంధ్యాత్రిపుండ్రేణవినాజపః। త్రిపుండ్రేణవినాశ్రాద్ధంరాత్రుసంపరికీర్తితం । అని, ఇందుచేతనే హోమోత్తరధారణశంకానిరసింపబడెను. శ్లో॥బ్రాహ్మణఃక్షత్రియస్సదా।అనేజాబాలశ్రుతిచేతను అయితే నీసదాశబ్దముచేతనే సర్వకర్మాంగత్వమున్ను విధింపడెగనుక హోమోత్తరధారణవైయర్థ్యము ప్రాప్తమగునంటేకాదు - పురుషార్థానృతవదన నిషేధవిధానమునబట్టి కృత్యర్థానృతవదన నిషేధమునకు వైయర్థ్య

ము లేనట్టువలెనే- అదిగనుక నిటువలెనే భస్మధారణము నిత్యనై మిత్తిక ప్రాయశ్చిత్తాది సర్వకర్మాంగమున్నని తెలియబడెను-అలాగే ఆదిత్యపురాణము॥ శ్లో॥ త్రిపుండ్రధారీసతతం బ్రాహ్మణస్సర్వకర్మసు। అనిన్ని॥ శ్లో॥ ధార్యంభస్మత్రికాలం గృహస్థానాంజలసంయుతం। సార్వకాలేభవేత్త్రీన్యతీనాం యతీనాంజలవర్జితం। వానప్రస్థయతీనాంతు దీక్షాహీననృణాంతథా। మధ్యాహ్నాత్పరిజ్ఞైర్యుక్తంపరతోజలవర్జితం। పరాశరపురాణం- శ్రౌతలింగంతు విజ్ఞేయంత్రి పుండ్రోద్ధూళనాదికం। అశ్రౌతంతూర్ధ్వపుండ్రాదినైవతిర్యక్త్రిపుండ్రకం। లైంగ్యం॥ శ్లో॥ భస్మస్నానంవిధాయాథ త్రిపుండ్రాంతంవిధానతః। కుర్యాత్సంధ్యాంద్విజోనిత్యం నాన్యథా శ్రుతిభాషితం। గారుడపురాణం- అభావేతుతదావిప్రొలౌకికాగ్నేస్తదాహరేత్। భస్మనైవప్రకుర్వీతనకుర్యాన్మృత్తికాదిభిః। ధిగ్భస్మరహితంఫాలంధి గ్గ్రామమశివాలయం। ధిగనీశార్చనంజన్మధిగ్విద్యామశివాశ్రయాం। రామాయణము॥ తస్యైకల్మాషపాదస్య యజ్ఞభూతిరియంశుభా। అని, ఇత్యాది శృతిస్మృత్యుపనిషదితిహాసపురాణాది ప్రమాణముచేతను సకల శ్రౌతస్మార్త కర్మాంగము అనిన్ని కేవలవైదికధర్మమనిన్ని భస్మధారణము సర్వత్రిప్రసిద్ధమైయున్నది చూచికోనేది - అయితే నిదిన్ని వ్రాత్యాదితాంత్రికవిషయమే అవునంటే - అనగూడదు- శ్లో॥ త్యక్తవర్ణాసదాచారొలుప్తసర్వక్రియోపి యః। భస్మనైవత్రిపుండ్రాంకధారణాత్సోపి పూయతే। అనేజాబాలోపనిషత్తు వ్రాత్యులైనా భస్మధారణము చేత కర్మాధికారులగుదురనెగనక। ఆలాగె। పద్మపురాణం॥ శ్లో॥ అపివాపైన్నవోమత్యాఅపివాపీతభోజనః। భస్మస్నాయీభస్మధారీకర్మస్వధికరోతివై। అని। యీభస్మధారణవిశ్వాసమెవనికిలేదోవాడే వ్రాత్యుడనిజాబాలోపనిషత్తు॥ శ్లో॥ యేషాంనాస్తిమునేశ్రద్ధాశ్రౌతేభస్మనిసర్వదా। గర్భాధానాదిసంస్కార స్తేషాం

నా స్త్రీతిః శ్చయః । అని చెప్పెను. ఆలాగే స్కాందం॥ శ్లో॥ త్రిపుం
డ్రం బ్రాహ్మణో విద్వాన్ మనసాపి న లంఘయేత్ । శ్రుత్యావిధీ
య్యతే యస్మాత్ తత్త్యాగీ పతితో భవేత్ । అని, విద్వద్బ్రాహ్మణుడై
నా భస్మధారణ త్యాగము చేసినా పతితుడగునే గనక వ్రాత్యా
దివిషయమనగూడదు - ఇదిగాక « అప్రసత్తానమూచానాః శూద్రస
ధర్మాణో భవంతి । అని శూద్రసమానధర్మము నడుచుకోదగిన
వ్రాత్యాదుల కిటువంటి విధానము గూడదు. అదిగవలనే బ్రహ్మాండ
పురాణం॥ శ్లో॥ విప్రాణాం వేదవిదుషాం వేదాంత జ్ఞానవాదినాం।
సితేన భస్మనా కార్యం త్రిపుండ్రమితి పద్మభూః । బృహజ్జాబా
లోపనిషత్తు । మానస్తోకేతి మంత్రేణ మంత్రితం భస్మ ధారయేత్
ఊర్ధ్వపుండ్రం భవేత్సామ మధ్యపుండ్రం యజూంషి చ । అధః
పుండ్రమృచస్సాక్షాత్ తస్మాత్పుండ్రం త్రియాయుషం । త్రియాయు
షాణి కురుతే లలాటే చ భుజద్వయే । నాభౌ శిరసి హృత్పార్శ్వే
బ్రాహ్మణాః క్షత్రియస్సదా । ఉద్ధూళయేన్ముఖం విప్రః క్షత్రియస్తు శిరో
ధికం। తేనాధీతం శ్రుతం తేన తేన సర్వమనుష్ఠితం । యేన విప్రేణ
శిరసి త్రిపుండ్రం భస్మనా కృతం । యీవచనాచులందు విప్రశ
బ్దము «వేదాధ్యాయీతి విప్రః» అనే లక్షణముచేత అనూచాన బ్రా
హ్మణోపలక్షణార్థము । ఆలాగె । జాబాలోపనిషత్తు «అథాచా
రం శ్రుత్వా తాగ్ని రిత్యాదినా భస్మ గృహీత్వా విమృజ్యాంగానిసం
స్పృశేత్ । తత్రోపరి త్రిపుండ్రాణి ధారయేత్ । బ్రాహ్మణానా
మయం ధర్మో వర్ణాంతరాణాం । శ్వేతకేతురువాచ। కిం భస్మ
కేన మిశ్రితం కాన్యంగాని ధారయం తి కేన మంత్రేణేతి స హోవా
చయాజ్ఞవల్క్యోఽగ్నిహోత్రం భస్మ సంగృహ్యానిధాయ సాదౌ ప్ర
క్షాళ్యాచమ్య పవిత్రపాణి రోమాపః సర్వమితి శ్రీవిష్ణుం ధ్యాత్వా
సజలం భస్మ సంగృహ్య శుచిభూత్వా శివం ధ్యాత్వా శివాం సం
చింత్య శిరస్యు[illegible] లలాటే హృదయే [illegible]హోవా

స్త్రిర్యక్త్రియాయుషం । బ్రహ్మచార్యేవమభ్యస్య స్వాధ్యాయేన విముచ్యతే । త్రియంబకేనమంత్రేణప్రణవేనసమాహితః । ఓం నమఃశివాయేతిజపంకృత్వా గృహీన్యసేత్ । ఏకకాలంద్వికాలంవాత్రికాలమధవాసదా । సర్వేషామాశ్రమాణాంచ భస్మ రుద్రాక్షధారణం । తత్తన్మహర్షిభిర్దేవై రస్మాభిశ్చవిశేషతః।ఏవంసదాచారిణోమృతా భవంత్యమృతాభవంతి । అనిన్నా। కాలాగ్నిరుద్రోపనిషత్తు । త్రిపుండ్రంభస్మనాకరోతియోవిద్వాన్ అని లింగపురాణం ॥ ఉపసంహృత్యరుద్రాగ్నిం గృహీత్వా భస్మయత్నతః । అగ్నిరిత్యాదినాధీమాన్ విమృజ్యాంగానిసంస్పృశేత్ । బ్రాహ్మణానాంసతాంప్రోక్తం క్షత్రియాణాంతథైవచ। వైశ్యానామపియోగ్యానాం యతీనాంతువిశేషతః । యజ్ఞాచధారయేన్నిత్యం భస్మోద్ధూళత్రిపుండ్రకం। అని వైదికవిషయముగావిధించిన భస్మధారణమువైదికతంత్రాధికారివ్రాత్యశూద్రాదివిషయముగా నేరదు ఇదిగాక వైదికులకు పుండ్రాంతరనిషేధమున్నుచెప్పిఉన్నది। అవైదికపరిగ్రాహ్యపాంచరాత్రాగమాదిషు । స్థితంపుండ్రాంతరం నైవధారయేద్వైదికోజనః । ఇదిగాక జాబాలోపనిషత్తున । త్రైవర్ణికానామగ్నిహోత్రజంగృహస్థానాం విరజానలజం వివాహాగ్నిజమౌపాసనాగ్నిజంవా బ్రహ్మచారిణాం సమిధయాజ్ఞవల్క్యగ్నిహోత్రజంఅన్యేషాం దావానలజంయతీనాం సర్వత్రస్థితంఅపి వర్ణాశ్రమిణాంశ్మశానాగ్నిజం । శివయోగినాంశివాగ్నిహోత్రజంవిభూతిః । అని, వైదికావైదిక సకలవర్ణాశ్రమాధికార భేదముచేత విభూతిభేదము ప్రతిపాదింపబడ్డది గనుక నొకరిదిధరిం

చవచ్చు నాకరు ధరింపరాదన్న నియమము లేదు- వారి వారికి వి
హిత మైనభస్మము వారుధరించుకొని స్వకీయ్య నిత్యకర్మాదికమున
డుచుకోదగినది- యిదిగాక వ్రాత్యాదులకున్ను భస్మధారణముచేత
నే, వైదికార్హ త్రిపుండ్రముగలుగునని - త్యక్త వర్ణాశ్రమా
చారో। అనే వాక్యముచేత తెల్పితిని గనుక వారికిన్ని వేరేవిధిం
చినది- సకలసురాసురమానవాదులకందరికిన్ని సాధారణధర్మము
విభూతిధారణం। అందులో విశేషించి వైదికులైనవారికి భస్మధా
రణమేకాని మరొకటిగూడదు-ఆలాగే స్కాందం॥ శ్లో॥ సితేనభస్మ
నాతిర్య క్త్రిపుండ్రంభస్మకుంఠనం। వినాపుండ్రాంతరం మోహాద్ధా
రయన్పతతిద్విజః। అని, ఇత్యాదులనేకములుగలవు- గనుక నిది
శిష్టాచారమున్నని తెలిపేము. బ్రహ్మాండపురాణం॥ శ్లో॥ శుశుభే సతతం
విష్ణుర్భస్మదిగ్ధతనూలతః। త్రిపుండ్రాంకితసర్వాంగో జటామకు
టమండితః। ఇది విష్ణువర్ణనము॥ యిక బ్రహ్మవర్ణనము॥ భూతిత్రి
పుండ్రరుద్రాక్ష జటామండలమండితః। అక్షమాలార్పితకరః శుశు
భేచపితామహః। శ్రీరామవర్ణనము॥ ధ్యాత్వారఘుపతింక్రుద్ధం
కాలానలమివాపరం। పీతకృష్ణాజినధరం భస్మోద్ధూళితవిగ్రహం।
శ్రుత్యుక్తబ్రహ్మచారివేషమునవచ్చినవామనవర్ణనం॥ కృష్ణాజినో
త్తరియ్యాంసోదధద్రుద్రాక్షమాలికాం। దండవాన్జటిలోవేదా
నుద్గిరన్భస్మకుంఠితః। అని, ఆలాగే, దక్షిణామూర్తివర్ణనము॥
చతుర్థస్కంధం॥ లింగంచతాపసాభీష్టం భస్మదండజటాజినం।
అంగేనసంధ్యాభ్రరుచా చంద్రరేఖాంచబిభ్రతం। ప్రణవవ్యావర్ణ
నము॥ భస్మనాలిప్తసర్వాంగః కమండలుకరాన్వితః। గాయత్రీ
వ్యావర్ణనము॥ త్రిపుండ్రాంకితలలాటాంగా అక్షమాలిరాజితా।

వ్యాసవర్ణనం॥ స్కాందం॥ శ్లో॥ కృష్ణద్వైపాయనంవ్యాసం జటామకుటమండితం । భస్మోద్ధూళితసర్వాంగం భస్మతిర్యక్త్రిపుండ్రకం । నారదవర్ణనం॥ పద్మపురాణోత్తరభాగం॥ శ్లో॥ ఎతస్మిన్నంతరేవిప్రా విభూతిధవళాంగకః। ధృత్వావీణాంచమహతీం నారదోమునిపుంగవః॥ మునివర్ణనం॥ శ్లో॥ శుభ్రత్రిపుండ్రాణిశుభానితిర్యగ్రేఖాభిరుద్ధూళితసర్వగాత్రాః। రుద్రాక్షమాలావిమలాశ్చబిభ్రత్తాదృగ్విధైఃశిష్యగణైర్మునీంద్రైః॥ నైషధం, నలచక్రవర్తి వర్ణనం॥ శ్లో॥ దధతోబహుశైవలక్ష్మతాం ధృతరుద్రాక్షమధువ్రతంఖగః । సనలస్యయయౌకరంపునః సరసః కోకనదభ్రమాదివ । అని, పురూరవవర్ణనం శైవేపంచచత్వారింశాధ్యాయె॥ శ్లో॥ కంధరాసక్తరుద్రాక్షస్త్రిపుండ్రాంకితమస్తకః । జపన్నమఃశివాయేతిమంత్రంసర్వార్థసాధకం। ఇదిగాక సకలమతస్థులకున్ను భస్మధారణమేశ్రేష్ఠము, కూర్మం ॥ శ్లో ॥ సర్వేషామేవభక్తానాం శంభోర్లింగమనుత్తమం। సితేనభస్మనాకార్యం లలాటేయత్త్రిపుండ్రకం।అని, ॥శ్లో॥ అపివావైష్ణవోమర్త్యో అపివాపీతరోజనః । భస్మస్నాయీభస్మధారీకర్మస్వధికరోతివై । తద్భస్మధారణంముఖ్యం సర్వస్యైవత్రిపుండ్రకం । బ్రహ్మవిష్ణుమహేశానాంత్రయ్యగ్నీనాంచధారణం॥ పరాశరః ॥ శ్లో ॥ లలాటేభస్మనాతిర్యక్త్రిపుండ్రంయత్నతఃకృతం। తద్ధిమాహేశ్వరంప్రోక్తంవైష్ణవం బ్రాహ్మమేవచ । శైవంభాగవతంబ్రాహ్మంయల్లింగంపరికీర్తితం। వైదికస్తల్లలాటేతుధారయేద్వైదవర్త్మనా।బృహన్నారదీయ్యము॥ శ్లో॥ శివప్రియాశ్శివాసక్తాశ్శివపాదార్చనేరతాః । త్రిపుండ్రధారిణోయేచ తేవైభాగవతోత్తమాః। అని, ఊర్ధ్వపుండ్రమైనా భస్మముచేత ధరింపుమనిచెప్పుచున్నది- పాంచరాత్రము॥ శ్లో॥ ఊర్ధ్వపుండ్రాణిబిభృయాత్వారిమృద్భస్మచం

దనైః। పాద్మము॥ శ్లో॥ చందనాచ్ఛహరిదారిచ్చ తథాభస్మాల్లలాటకే। ఊర్ధ్వపుండ్రం ప్రకుర్వీత మృదాపితదభావతః। అని, యీలాగున వచనప్రమాణ శిష్టాచార ప్రమాణముల చేతనున్ను ఉత్తమవర్ణ భూసురయోగ్యమైనభస్మధారణ మధమవర్ణవిషయమనుటఅజ్ఞానముగా దెలిసికొనేది-అయితే భాగవత చతుర్థస్కంధములో దక్షయాగ ప్రసంగమందు॥ శ్లో॥ పాషండినస్తేభవంతు సచ్ఛాస్త్ర పరిపంథినః। నష్టశౌచామూఢధియోజటాభస్మాస్థిధారిణః। విశంతు శివదీక్షాయాం యత్రదైవంసురాదయః। బ్రహ్మచబ్రాహ్మణాశ్చైవ యద్యాయంపరినిందథ। సేతొర్విదారణంపుంనాంమతం పాషండమాశ్రితాః। ఎషఎవహిలోకానాంశివపథాఃసనాతనః । యం పూర్వేచాను సంతస్థుర్యత్ప్రమాణం జనార్దనః। తద్బ్రహ్మపరమంశుద్ధంసతాంవర్త్మసనాతనం। విసృజ్యయాత పాషండందైవంవో యత్రభూతరాట్ । అని, భృగుశాపముగలదు గనుక భస్మాధారణాత్మకమైనశైవముపాషండమతమూయెగదాఅంటేకాదు. యీశాపము రాగద్వేషోద్రేకముచేత నసహ్యపడి దూషించినదూషణముగనుక శాపలక్షణముకాదు. ఆచరణీయ్యమున్నుకాదు- తనకున్నుఅయినదక్షుడు వినాశకాలము ప్రాప్తమవుచున్నండగా విపరీతబుద్ధిని శ్రీమహాదేవునందు నసూయపడి నోటికివచ్చినట్టు దూషించగా నందికేశ్వరుడు శీఘ్రమందే నష్టమైపోదువుగాకఅనిశాపమిచ్చితే ఆరోషముపట్టించుకొని తపోగర్వగ్రస్తుడై దూషించెగనుక నది దక్షుడాడినట్టువలనే శైవమతనిందావాక్యములుగాని, శాపలక్షణముగాదు - ఆనిందకుతగిన ఫలమపుడేకనెను - పరమేశ్వరుడు పరమదయామూర్తి గనుక నవతలివాడెంత అవజ్ఞచేసినాగాని మొదలంట ముగించేదిలేదు - అపరాధమకొద్దిశిక్షించి తిరగా కటాక్షించి యెప్పటివలెనేనునుపును, దక్షుడుచాలాఅపరాధముచేసె గనుక తలగొట్టించి మేకపెట్టి తలపెట్టిబ్రదికించెను - భృ

❋ శివనిందాప్రాయశ్చిత్తం ❋

నవతనికిసహాయుమై తోడుగాదూషించినాడు గనుకబ్రాహ్మణదం
డన మీసములు గొరిగించి చింబోతుమీసములంటింపించెను॥ శ్లో॥ వి
ద్యాచారాగురుద్రోహీదేవేశ్వరవిదూషకః। తేచైవబహుపాప్మా
నఃసద్యోదండ్యాఇతిస్మృతిః। అని, యీశ్వరనిందకుని అపుడేదండిం
చుమన్నారు గనుక ఆలాగే ఆమెను - బ్రాహ్మణ వర్ణమునకుత
గినట్టు శాస్త్రోక్తినివపన మాత్రము వివక్షించి చెయించెను- నార
దస్మృతి॥ శ్లో॥ శిరసాముండనందండ స్తస్యనిర్వాసనంపురాత్। ల
లాటేచాప్రశస్తాంకం ప్రయాణంగార్దభేనచ। ఆలాగే భాగవత
ప్రథమస్కంధమందున్న॥ శ్లో॥ వపనంద్రవిణాదానం స్థాననిర్యాస
నంతథా। ఏషహిబ్రహ్మబంధూనాంవధోనాన్యోస్తిదైహికః। అని, అ
దిగనుక చతుర్థస్కంధమందు - భృగుంబబంధమగ్రిమాన్। అని,
జుహ్వతః స్రువహ స్తస్యశ్మశ్రూణిభగవాన్భవః। అని, భృగోలుం
లుంతసదసితత్రత్యాక్షశ్మశ్రుదర్శయన్। అని, బస్తశ్మశ్రుభృగుర్
భవేత్। అని, శైవమతముదూషించి పలికినందు కీలాగున వికృ
తాకారమాయెనని తక్కినవారల కెరుకపడేటట్టుగా పొట్టేటి
తలదక్షునికిన్ని దాని మీసములు భృగువుకున్నంటింప గట్టడచేసె
ను - లేకున్నట్టాయెనా యెప్పటివలెనే వికృతాకారములేకుండా
కట్టడచేసును, ఈలాగు శైవనిందచేసి వికృకారులైయున్న బ్రహ్మద
క్షభృగుమన్మథాదులజూచిన్ని వినిన్ని కొందరు మందమతులు- తెలి
యక మాయామోహితులై యివ్వున్ను దూషింతురది వాండ్ల
పురాకృత పాతక బాహుళ్యదశ అని తెలిసికోనేది - ఇదిగాక
ఆ భృగువుపలికిన నిందావచనములందుల పాషండత్వహేతులక్ష
ణములన్ని యునతనికె కలిగియున్నవి- యేలాగంటే॥ శ్లో॥ బ్రహ్మచ
బ్రాహ్మణాశ్చైవ యద్భూయంపరినిందథ। అన్నలక్షణము వేదబ్రా
హ్మణ నిందతనయందె కనిపించెను- వేదోక్తభస్మధారణ నిందచే

సె గనుక వేదనిందయును. "త్వం దేవేషు బ్రాహ్మణోసి." అన్నె, ప్ర
థమమంత్రాది వేదవాక్యములచేత చెప్పబడ్డ మహాబ్రాహ్మణుడైన
శ్రీరుద్రుని శివోపాసకులైన బ్రాహ్మణులనున్ను దూషించె
గనుక బ్రాహ్మణనిందయును ఆయెగనుక తానె పాషండుడాయెను-
ఆలాగే భృగ్వాదులగూర్చి దధీచిశాపము॥ శ్లో॥ యస్మాద్బహిష్కృ
తో దేవా భవద్భిః పరమేశ్వరః। వినిందితో మహాదేవః శంకరో లో
కవందితః। భవిష్యథ్వం త్రయీబాహ్యాస్సర్వే వేశ్వరవిద్విషః। నిం
దంతో హ్యైశ్వరం మార్గం కుశాస్త్రాసక్తచేతసః అని,॥ శ్లో॥ ప్రా
ప్యం ఘోరం కలియుగం కలిదోషైః ప్రపీడితాః। త్యక్త్వాతపోబలం
కృత్స్నంగచ్ఛథ్వం నరకం పునః। భవిష్యతి హృషీకేశః స్వాశ్రితోపి
పరాఙ్ముఖః। అని, ఆభృగ్వాదులగూర్చి శివశివభక్తశివమతనింద
కోరగాదని విష్ణువాక్యం॥ శ్లో॥ మమభక్తిం ప్రకుర్వాణో విశ్వేశం ప్ర
ద్విషంతి యే। విద్విషో మమ విజ్ఞేయాః పిశాచపదగామినః। త్రింశద్వర్ష
సహస్రాణి ఉషిత్వా దుఃఖసాగరె। అని, శివనిందాపరా యే చ యే
పాశుపతనిందకాః। విద్విషో మమ విజ్ఞేయాః పతంతి నరకేషు చ। శివ
నిందాపరో మూఢః శివశాస్త్రవినిందకః। నతస్య నిష్కృతిర్దృష్టా
శ్వాపి శాస్త్రేషు కేనచిత్। తస్మాత్సా పరిహర్తవ్యా నిందా పాశు
పతే ద్విజాః। కర్మణా మనసా వాచా మద్భక్తైరపి యత్నతః। మేరు
దక్షాధ్వరేశస్తాదధీచేన ద్విజాధమాః। భవిష్యంతి కలౌ భక్తైః పరిహా
ర్యాః ప్రయత్నతః। ద్విషంతో దేవమీశానం యుష్మాకం వంశసంభ
వాః। శప్తాశ్చ గౌతమేనోర్వ్యాం న సంభాష్యా ద్విజోత్తమైః। అని-
యుష్మాకం అనంగా ఆభృగ్వాదులయొక్క అనుట. శైవనిందకు
ప్రాయశ్చిత్తమున్ను విధించియున్నది- కూర్మపురాణమందలి వ్యా
సగీతలందు॥ శ్లో॥ యస్సర్వభూతాధిపతిం విశ్వేశానం వినిందతి। నతస్య
నిష్కృతిః శక్యా కర్తుం వర్షశతైరపి। చాంద్రాయణం చరేత్పూ
ర్వం కృచ్ఛ్రంచైవాతికృచ్ఛ్రకం। ఇక్కడనే విష్ణువాక్యం॥ ఈశ్వరవా

త్యమున్నాలాగే॥శ్లో॥ వర్తధ్వంసత్స్రిసాదెననాస్యథావాః నిష్కృతిః॥అని, ఇత్యాది వచనప్రమాణముచేత శైవమతనిందకుల కుసాతిత్యమున్ను ప్రాయశ్చిత్తమున్ను విధింపబడెగనుక ఆనిందకులైన భృగ్వాదులకే కొదువగాని భస్మధారణాదులకు కొదువలేదు॥ఈశ్వరారాధనపరాగచ్ఛధ్వంసుకృతాంగతిం"అని, రుద్రునిగొలిచి ఆయనయనుగ్రహమువలన శైవపాశుపతనిందచేసినదోషము పోగొట్టుకొనుటకు మరొకయుపాయములేదని శ్రీమహావిష్ణువు బుద్ధి చెప్పెగనుక ఆభృగ్వాదులా నిందకు ఫలమప్పుడేఅనుభవించిఆపరమేశ్వరునిసమ్ముఖమునకు తామేపోవవెరచి బ్రహ్మను పురస్సరించికొని శివునికాళ్లమీదబడి అనుగ్రహమువడసిబ్రదికిరి, భాగవతచతుర్థస్కంధ షష్ఠాధ్యాయం॥ దేవతలగూర్చి బ్రహ్మవాక్యం॥శ్లో॥ నాహంనయజ్ఞోనచయస్యయాయం।అని,శివునికపరాధముచేసినారుగనుకమాచేతగాదనిన్ని వారిని వెంటబెట్టుకొనిపోయికాళ్లమీదవేసిశివునిగూర్చిఅనేవాక్యం॥శ్లో॥త్వయాహతాత్మస్వసుకర్మచేతస్స్వనుగ్రహంకర్తుమిహార్హసేప్రభో। అని,బ్రహ్మనుగూర్చి రుద్రవాక్యం॥సప్తమాధ్యాయం॥శ్లో॥ నాఘంపరేశబాలానాంవర్ణయేనానుచింతయే। దేవమాయావిమూఢానాం మోహస్తత్రవృతోమయా। అని,ఆలాగే యీనీచులాడినదూషణమున్నుఅపరాధమున్ను మనస్సునబెట్టినదిలేదు - బుద్ధిగలగవలెననిసిక్షించినానని-తర్వాతను॥శ్లో॥తథాసర్వాణిభూతాని శ్రుత్వామీఢుష్టమోదితం। పరితుష్టాత్మభిస్తాత సాధుసాధ్విత్యథాబ్రువన్।అని,అదిగనుక,యీలాగునభస్మధారణాదులదూషించి తన్నులబడి తిరగా ఈశ్వరసేవచేసి ప్రాయశ్చిత్తముచేసికొనిరి గనుక భస్మనిందదోషహేతువుగాని యథార్థముగాదు-ఇదిగాక॥శ్లో॥యంపూర్వేచానుసంతస్థుర్యత్ప్రమాణంజనార్దనః। తద్బ్రహ్మపరమంశుద్ధంసతాంవర్త్మసనాతనం। విసృజ్యయాతపాషండం దైవంవోయత్రభూతరాట్ । అనే లక్షు

ణమున్ను ఆభృగువుకేతగియున్నది- యెటువలెనంటే, యీజనార్దనునినే యీలాగంటి పరబ్రహ్మమునిచూడక చులుకజేసిన తన పెండ్లామునుచంపితివిగనుక నీవున్ను మానుషయోనులబుట్టుదువు అనిశాపముపెట్టెగనుక ఇదియునుగాక ఆనిందావాక్యములకో విషయవ్యాప్తిన్ని గలదు - ఆనిందావాక్యములందు “జటాభస్మాస్థిధారిణః” అని, అస్థిధారణసాహచర్యమునబట్టిన్ని “దైవంవోయత్రభూతరాట్” అనే వాక్యముచేతనున్ను శ్మశానవాసభూతనాథదేవతా కశ్మశానగతభస్మధారణ యోగ్యవర్ణాశ్రమాతీతమతవిశేషపరమగుట బట్టిన్ని కాపాలిక మతవిషయముగాని శైవమతమాత్రమునకైగాదు॥ శ్లో॥ కపాలముపసంగృహ్య ప్రేతభస్మావకుంఠితః। విమోహయన్ లోకమిమంజటామండలమండితః॥ అని, కాపాలికదర్శనము మోహనార్థమనే గనుక ప్రాగుక్త “కాపాలంలాకులంవామం పాంచరాత్రంతథైవచ” అని, ఇత్యాది వచనములచేత కాపాలికపాశుపతమత నిందసమ్మతమె అదిశూద్రులకైగాని ద్విజాతికాచరణీయ్యముగాదు గనుక భృగుశాపము కాపాలిక మతవిషయమాయెను- అదిగనుకనే దధీచిశివనిందకులైన మునులగూర్చి శాపమిచ్చినాడు॥ శ్లో॥ వామపాశుపతాచారాస్తథావై పాంచరాత్రకాః। భవిష్యంతికలౌతస్మిన్ బ్రాహ్మణాః క్షత్రియాస్తథా। జాబాలోపనిషత్తున “అతివర్ణాశ్రమిణాంశ్మశానాగ్నిజం। అని, అదిగనుకభృగుశాపమువలన వేదోక్త భస్మధారణమునకు కొదువలేదు - అదెక్కడి మాటన్నట్టాయెనా- “దదృశుః శివమాసీనంవ్యక్తావ్యక్తస్వరూపిణం” అని, ప్రారంభించి “చరంతంవిశ్వసుహృదంవాత్సల్యాల్లోకమంగళం। లింగంచతాపసాభీష్టంభస్మదండజటాజినం। అంగేనసంధ్యాభ్రరుచా। చంద్రరేఖాంచబిభ్రతం” అని, చతుర్థస్కంధమందె ఆ దక్షాధ్వరధ్వంసన ప్రకరణమందె భస్మధారణము తాపసాభీష్టలింగమని

ముఖ్యముగా వర్ణించెను - అదిన్ని మోహనార్థమే అవును- “వాత్సల్యాల్లోకమంగళం” అని, మంగళాచరణ ప్రవృత్తుడైన గనుకనటువంటి సకలజనాప్తుడయిన పరమేశ్వరునికి మోహనార్థవేషములుగల్పింపగూడదు॥ శ్లో॥ త్వమైవలోకవసితాశ్చసేత వోయాస్బ్రాహ్మణః శ్రద్ధధతేదృఢవ్రతాః। అనియీప్రకరణమందే శివోక్త మార్గములందు సంచరించే బ్రాహ్మణులే దృఢవ్రతులని బ్రహ్మవాక్యముగలదు గనుకను బృహన్నారదియ్యమందు “త్రిపుండ్రధారిణోయేచతే వైభాగవతోత్తమాః” అని, భస్మధారణశివవ్రతధారణపరులే భాగవతులనే గనుకను శైవమతదూషణము ప్రమాణముగాదు అయినట్టాయెనా ప్రాగుక్తవచనప్రతిపాదకభస్మధారకులైన వామనరామకృష్ణాదులకున్ను పాషండత్వ మోహనార్థత్వప్రసంగమువచ్చును - అదిగనుక భృగుశాపమర్థవంతముగాదు - అయితే “భస్మతుషకపాలాన్యమేధ్యానినాధితిష్ఠేత్” అని, ఇత్యాది స్మృత్యాది నిషేధవచనములకేమిగతిఅంటే చెప్పుదుము “తుషకపాలాని” అని, ఊకపెంచులుమొదలైన అస్పృశ్యద్రవ్యసాహచర్యమున చెప్పబడె గనుక పెంటలమీదజల్లినవెలిమిడిగూర్చినిషేధించుటగాని శ్రౌతస్మార్తసంస్కారవిషయమైన భస్మవిషయముకాదు - ఆస్మృతులందెమను- యాజ్ఞవల్క్యాదులచేత, “ఆగ్నేయంభస్మనాస్నానం। అని, త్రిపుండ్రేనవినాసంధ్యారాత్రసాపరికీర్తితా। అనిన్ని, సంధ్యాయాంనైవగోమూత్రమ శుద్ధంగోమయంనిశి। దివాంబుగోశకృన్మూత్రైఃనిత్యంశుద్ధిస్తుభస్మనా। అనిన్నీ, మంత్రైశ్శైవత్రిరాచమ్యగోమయేనోపలేపితే। భస్మనావారిణావాపి క్షారయేన్మండలంతతః। అని, యాజ్ఞవ

ల్పకః । గోమూత్రేణతథా కేశ మక్షికా కీటదూషితే । సలిలంభస్మ మృద్వాపిప్రక్షిప్తవ్యంవిశుద్ధయే । అని, కేశకీటాదిభిర్నష్టం భస్మ నాసంస్కృతంతదా । ఆజ్యేనపశుకాకాది దూషితంనైవభక్షయే త్ । అనిన్ని, స్నానధారణశుద్ధికర్మములందు ముఖ్యమని ప్రాచుర్యముగావిధింపబడెను-యీలాగే జాబాలశ్రుతిన్ని "సంధ్యాత్రయే ప్యశుద్ధాచచర్యాపూర్వావసానయోః । సుప్త్వాభుక్త్వాపయఃపీత్వాకృత్వాచావశ్యకాదికం। స్త్రీయంనపుంసకంగృధ్రింబిడాలం బకమూషికం।స్పృష్ట్వాతథావిధానస్యద్భస్మస్నానంసమాచరేత్। అని, యీలాగున సకలపవిత్రప్రాయశ్చిత్తాది కర్మములందున్ను విహితమైనశ్రౌతభస్మమస్పృశ్యముగానేరదు ఇక "శూద్రస్యైవత్రిపుండ్రకం" అని,ఇత్యాదివచనవిహితశూద్రవిషయత్వము।శూద్రాధికారికశ్రోత్రియాగారపచనాగ్నిజభస్మద్రవ్యవిషయముగా దెలిసికొనేది.ఆలాగే- జాబాలశ్రుతి "శూద్రాణాంశ్రోత్రియాగారపచనాగ్నిజం" అని।ఆలాగెవాసిష్ఠలైంగ్యం॥శ్లో॥ గౌణంనానావిధంభస్మ సిద్ధిబ్రహ్మవిదాంవర।అగ్నిహోత్రసముద్భూతం విరజాహోమజంమునే।ఔపాసనసముద్భూతం దావానలసముద్భవం। త్రైవర్ణికానాంసర్వేషా మగ్నిహోత్రసముద్భవం । విరజానలజంచైవ ధార్యంభస్మమహామునే । ఔపాసనసముత్పన్నంగృహస్థానాంవిశేషతః । సమిదగ్నిసముత్పన్నం ధార్యంవైబ్రహ్మచారిణాం। శూద్రాణాంశ్రోత్రియాగార పచనాగ్నిసముద్భవం।అన్యేషామపిసర్వేషాం ధార్యందావానలోద్భవం। అని,యత్రరుద్రాచర్చనంభస్మ ధారణంప్రోచ్యతేబుధైః । తదబ్రాహ్మణవిషయం విప్రాణాంనతుకర్హిచిత్ । అనివాక్యద్వావాహరించిన అబ్రాహ్మణ విషయభస్మధారణము శూద్రహస్తదత్తభస్మ విషయము,

గాని బ్రాహ్మణవిహితాగ్ని హోత్రజభస్మాది విషయముగా దు|ఆలాగె|క్రియాసారము॥ శ్లో॥ శూద్రహస్తస్థితంభస్మద్విజాతి ర్నైవధారయేత్। తథైవాంత్యజతః ప్రాప్తంశూద్రైర్ధార్యంన జాతుచిత్। అని ఇక "బ్రాహ్మణానామయంధర్మోనవర్ణాంతరా ణాం" అనేజాబాలశ్రుత్యుక్త వర్ణాంతరనిషేధము, త్రియంబ కేనమంత్రేణ వేత్యాదితత్రత్యవక్ష్యమాణమంత్రధ్యాన సంయు క్తభస్మధారణవిషయము । ఆలాగె|పరాశరః॥ శ్లో॥ బ్రాహ్మణా నామయంధర్మో యత్త్రిపుంద్రస్యధారణం । మంత్రధ్యానాదిసం యుక్తం నైవవర్ణాంతరస్యతు । స్కాందము ॥ శ్లో॥ ధారణం మంత్రతః ప్రోక్తంద్విజానాంమునిపుంగవైః। కేవలంధారణంవిప్రో అన్యేషామపికీర్తితం । అనిన్నీ, ఈలాగుశ్రుతిస్మృత్యాదివచన పర స్పరవిరోధతద్వ్యవస్థాపకత్వాది విభాగలక్షణము తెలియనేరక। సకలవేదవేదాంతభాగమంచు ఘంటాఘోషమైన శ్రౌతభస్మధా రణమును కొన్నిసామాన్యవచనములు సంపాదించికొని ఫలజా త్యాదియుక్తులచేత నధమజాత్యాదివిషయమని యెవరుదూషిం తురోవారు నీచజాతిబుట్టినారని తెలియదగినది, ఆలాగెపరాశర వాక్యం॥ శ్లో॥ యస్యస్యాద్భస్మనిద్వేషస్త్రిపుండోద్ధూళనాదిషు। ఉత్పత్తౌతస్యసాంకర్య మనుమేయంవిపశ్చితా। మహాపాపవతాం న్నాణాంవేదసిద్ధేమహేశ్వరే । త్రిపుండ్రోద్ధూళనాదౌచ ప్రద్వే షశ్చప్రజాయతె । అని। భవిష్యత్పురాణం । విప్రాణాందాక్షి ణాత్యానాంశాపోపహతచేతసాం। శివేభస్మనిరుద్రాక్షేశ్రద్ధాకిం చిన్నజాయతె । అని।వాసిష్ఠలైంగ్యం । యేభస్మధారిణందృష్ట్వా వాచానిందంతిమానవాః । తేషాంశూద్రేణసంభూతి రనుమేయా

విపశ్చితా। యేషాంభస్మనివిద్వేషో వర్త-తేహృదయేస.దా।సంకీర్ణా-తుభవేద్బ్రహ్మం స్తేషాంవంశపరంపరా। అని।ఆలాగెజాబాలశ్రుతి। త్రిపుండ్రంయేపినిందంతి నిందంతిశివమేవతే। ధారయంతితుయేనిత్యంధారయంతితమేవతె। అని। ఇట్లుభస్మధారణ

ప్ర క ర ణ ము ము గి సీ న ది.

శ్రీజ్యోతిస్తంభాకృత్యురులింగోద్భవం-

శ్రీవిష్ణువు వరాహముున్ను బ్రహ్మహంసరూపమునై వచ్చి ఉరులింగాకారమై నడుమనిలచిన రుద్రునిఅడుగులున్ను శిరస్సున్నువెదకి కడగానక తిరిగివచ్చిరని శివరాత్రి మహాత్మ్య లింగపురాణాది తామసపురాణ తామస ప్రకరణములందు చెప్పిఉన్నది. యిది సాత్విక శాస్త్రములకు యుక్తముగా దెటువలెనన్నను. యజుర్వేదము॥ఉద్ధృతాసివరాహేణకృష్ణేనశతబాహునా।శ్రీహరివరాహావతారమై నూరుహస్తముల భూమియెత్తికొనివచ్చి పూర్వప్రమాణమున నిలిపెననియుండగా భూమిమోచిన శేషునికంటె నవ్వాలనాది కూర్మమున్నదని మహాసంకల్పప్రమాణము గలిగియుండగా. అందుకుశ్రుతి ॥ శ్వాహంతమోమహదహంఖచరాగ్నివార్భూః అని, రోమకూపెష్వనంతాని బ్రహ్మాండానిభ్రమంతివై। అని, అండానాంతుసహస్రాణాం సహస్రాణ్యయుతానిచ। అని. సహస్రశీరుషాపురుషః। అని,పాదోస్యవిశ్వాభూతాని త్రిపాదస్యామృతందివి। అని, ఇత్యాది ప్రమాణములచేత ననంతబ్రహ్మాండముల సృష్టిస్థితిలయములకు హేతువైన సహస్రశిరములతోటి మహావిరాట్పురుషుని చెప్పగా నీయొక్క బ్రహ్మాండములోపలి పదేడుగోట్లదలమైన భూమిని వరాహరూపమై త్రవ్వలేకతిరిగివచ్చి ఆ రుద్రు

నితో జెప్పెనని గనుక నిది వైదికశాస్త్రములకు జొరదు - వైదిక శాస్త్ర విరుద్ధములైన ప్రమాణములు ప్రమాణములుగావు- యుక్తియుక్తమున్నుగాదు, యుక్తియుక్తము గాకుండు పెట్లన్నను, సాత్త్విక రాజసములు రెండున్ను హీనాధిక్యములకు వాదింపగా రెంటికిన్ని నడుమవచ్చి తామసము ఘనమాయెనని చెప్పెగనుకను- రుద్రుని అడుగులాదికూర్మమును భేదించికొని దిగిపోవుటనిజమాయె నావరాహముగానె పనిలేదు- శాక యివ్వలనె నిలచెనాశానలేక పోయెననుట పనిలేదు- వరాహమును జెప్పినశ్రుతికి విరుద్ధముగనుకను- యుక్తియుక్తముగాదు అయితె నాపురాణవాక్యముల కే మిగతిఅంటె - ఆరుద్రునిగౌరవము సేయవలసి శ్రీహరినటించినన టనగానున్న గుణమోహ ప్రకరణములుగాను ఎరిగికొనేదని వ్రాసికొన్నారు - ఇది కేవలమున్ను క్షుద్రయుక్తిచేత పరిహార ముగాని లెస్స పరిహారముగాదు- యెటువలెనంటే - తామసత్వ మోహకత్వప్రసంగము పురాణాదికమునకు స్వాభావికముగాక యుంటయును శ్రుత్యాదివిరోధముచేత గలుగుటయును ప్రథమ ప్రకరణమందే లెస్సగా తెలిపినాము - వారు ప్రతినిర్ణయమం దున్న అదేఆస్తచేసికొని వ్యవహరించి కొంచున్నారు- అదిగనుక సామాన్యనిర్ణయముగాని విశేష నిర్ణయముగాదు- యుక్తిచేత నే శ్రుత్యుక్తకథనములు ఖండించేదనకావచ్చితే ప్రత్యక్షప్రమాణమే అంగీకరించి వేదాదుల ప్రమాణములని ఖండించిబౌద్ధజైన చార్వాకాదిమతయుక్తులున్నంగీకరింపనే వలయును, కుతర్కమూహించి శృతిస్మృతులు దూషించినందుకు మన్వాదులు దోషము చెప్పినారు॥ శ్లో॥ యోవమన్యేత తెతూభెహేతుశాస్త్రాశ్రయాద్వి

జః।ససాధుభిర్బహిష్కార్యో నాస్తికో వేదనిందకః। అని,అష్ట క్కడిమాటంటేనీలాగుననే వామనావతారమై యొక అడుగున భూలోకమంతా మెట్టి ఒకపాదము స్వర్లోకమందునిచి కడమ చరణమునకు బలినివిరిచికట్టివేసి అతనితలమీదనుంచెననే పురాణ కథయును యుక్తియుక్తమేకాకపోవును. పోనిమ్మనగూడదు, భాగవతాష్టమస్కంధైక వింశాధ్యాయము ॥ బబంధవారుణైఃపాశైర్బలింసుత్యాహనికృతోః । అని, పద్మైకేనసమాక్రాంతో భూలోకః ఖందిశోదశ।స్వర్లోకస్తద్వితీయేన।అని, ద్వావింశాధ్యాయం॥పదం తృతీయ్యంకురుశీర్షేమేనిజంబిభేమినాహం।అని, భాగవతకథాయుక్తియుక్తముగాక పోవును, ఏలాగంటే ఒకపాదము భూమినంతా వ్యాపించియుండెనా బలియదుగుక్రిందనే పడియుండెను అతని కట్టివెయనేపనిలేదు లేకున్నట్టాయెనా నొకపాదముమీదికి జాపనున్న కడమపాదమునకు చోటుజూపమనసున్న పనిలేదు భూమియందె అవకాశముగలిగె గనుక ఇదిగాక శేషునికంటె నవలకూర్మము మోచియున్నట్టైతె తిరుగా వరాహరూపమై భూమ్యుద్ధరణము సేయబనిలేదు యిటువంటిశంకలు చేయుదనకావచ్చితె,నహిమ్నం॥శ్లో॥కిమీహః కింకాయః సఖలుకిముపాయస్త్రిభువనం। కిమాధారోధాతాసృజతికిముపాదానమితిచ।అనెడిచార్వాకాదికుతర్కమువలెనుండెని, అయినా యింతమాత్రమెకాదు విస్తరించెదము ఉరులింగోద్భవ ప్రసంగమందు విష్ణువడుగులుగానక పోయెననుట యుక్తియుక్తమైనందుకు సమాధానము తెలిపేము, భూమిమోచియున్నకూర్మమట్లెయుండగా రుద్రుని అడుగులు బ్రహ్మాండము క్రిందికి పోవుగదా ఆకూర్మమూర్తి అయిన శ్రీహరి ఆయడుగులు

గనలేడా అనిన్ని అనేకబ్రహ్మాండకుక్షిన్ని సహస్రశీర్షుడున్ను విశ్వరూపుడునైన విరాట్పురుషుడు స్వైరుంగకుండా నాశివలింగమెక్కడ డాగెననిన్నిఅనే అభిప్రాయముచేత నీయుక్తి ప్రయోగించినారు ఆలాగె శ్రీహరి సహస్రశీర్షుడున్ను బ్రహ్మాండకుక్షిన్ని అయిన విరాట్టైఅవును అయినాగాని "విశ్వంనారాయణః" అని, శ్రుతిబాధిస్తున్నది గనుక విశ్వరూపుడైన విష్ణువు "విశ్వాధిరోరుద్రో మహర్షిః" అనే శ్రుతిచేత విశ్వాధికుడైన శివునిమహిమమున్ను స్వరూపమున్ను దెలియ సమర్థుడుగాడు, తానువిశ్వము గనుకను పరమేశ్వరుడు విశ్వాతీతుడు గనుకను ఆలాగెపరాశరపురాణం॥ శ్లో॥తదన్యంవిశ్వమీశానాత్సతువిశ్వాధికఃశివః । వినాసాక్షాచ్ఛివంసాంబం ప్రమాణాన్యఖిలాన్యపి । విశ్వాధికతయానాన్యంప్రవదంతికథంచన । అని, యీలాగెపరమేశ్వరుని మహిమమెవరును తెలియలేరని బ్రహ్మవాక్యము. చతుర్థస్కంధం॥శ్లో॥ నాహంనయజ్ఞానచయస్యయూయంయెదేహభాజోమునయశ్చతత్త్వం। విదుఃప్రమాణం బలవీర్యయోర్వాతస్యాత్మతంత్రస్యకఉద్విధిత్సేత్ -అష్టమస్కంధమందు శివస్వరూపజ్ఞానము బ్రహ్మాదులకులేదని ప్రజాపతులవాక్యము॥శ్లో॥నతెగిరిత్రాఖిలలోకపాలవిరించివైరించసురేంద్రగన్యం। జ్యోతిఃపరంయత్రిరజస్తమశ్చ సత్వంనయద్బ్రహ్మనిరస్తభేదం । తత్త్రిస్యతెసదసతోః పరతః పరస్యనాంజస్వరూపగమనేప్రభవంతిభూమ్నః । బ్రహ్మాదయః కిముతసంస్తవనేవయంతు తత్సర్గసర్గవిషయా అపిశక్తిమాత్రం । అని, ఆశివుని తత్వమనంగా నిరుపాధికస్వరూపమనుట, అట్టివంటి స్వరూపము నాహంనయజ్ఞా అని,అహం,

నేనున్ను, యజ్ఞః-విష్ణువును ఎఱుగమని బ్రహ్మదేవుడున్ను- నాంజస్వ రూపగమనె అని, శివస్వరూపజ్ఞానమందు బ్రహ్మాదులున్ను శక్తులుగారని ప్రజాపతులు నిశ్చయించినారు- ఆలాగె శ్రీహరిన్ని, చతుర్థస్కంధమందు - ఆరో అధ్యాయము॥ శ్లో॥ అహంబ్రహ్మాచశర్వశ్చజగతః కారణంపరం। ఆత్మేశ్వరఉపద్రష్టా స్వయందృక్ నిరుపాధికః। యిక్కడ, శర్వః అంటే బ్రహ్మాద్యధికారి, ఇట్లుప్రాయశః పాఠమువలన కాలరుద్రుడనుట, ఆత్మేశ్వరుడనంగా పరమశివుడనుట, నాలుగోవాడుగనుక ఆలాగె॥ శివంశాంతమద్వైతం చతుర్థం మన్యంతె" అని, శ్రుతిగలదు గనుక స్వయందృక్ అనంగా నాపరమేశ్వరుడు తనను దానెచూచువాడుగాని యితరులతనినిగానలేరనుట, ఇదిగాక నావేళ అహంబ్రహ్మాత్వహంచేతి అని, అహంకారోద్రిక్తులైనారు గనుక నున్నుకనలేరు, ఆయనఅనుగ్రహముచేతనైతె కందురు, ఆలాగె శ్రుతులు ॥ తమక్రతుంపశ్యతివీతశోకోధాతుః। ప్రసాదాన్మహిమానమీశం। అని, గనకనత్యంతతపస్వులైన అపరోక్షజ్ఞానులైనవారనుట। నారదుడు విష్ణుమాయా మోహితుడై ఆడురూపమునొంది బిడ్డలగన్నట్టున్ను। మార్కండేయుడ కాలప్రళయసముద్రమునబడి భ్రమసిపిదపనతని కటాక్షమువలన తెలిసికొన్నట్టువలెను। ఇక్కడనుబ్రహ్మవిష్ణువులాది మూర్తులైనాగాని తమకన్ననధికుడైన శివునిమాయచెత మోహితులై యొకానొక కాలమందు భ్రమసితిరుగా ఈశ్వరకారుణ్యమున తెలిసికొందురు। ఆలాగెనాప్రకరణమందలిబ్రహ్మవాక్యం "శుకవత్తవవిశ్వేశక్రీడామై కేవలంవయం" అనఅయితె బ్రహ్మవిష్ణువులకున్ను మోహకత్వముకలదా అంటెకలదు, వారివాక్యములనే తెలిపెదము। ఆదిమ

త్స్యపురాణమందు——బ్రహ్మవాక్యము॥ శ్లో॥ త్వన్మాయా మోహితశ్శంభోన వేద్మి త్వాంపరంశివం। అని। ద్రోణపర్వము॥ శ్లో॥ సుదుర్లభాన్ దేహివరా న్మమేష్టానభిష్టుతః ప్రతికార్యశ్చ మోహాః। అని। పాద్మమందున్న। నశక్తింభస్మనోజానె ప్రభావం తేకుతోవిధా। అనిఅదిగనకయుక్తియుక్తముగాదనుట పూర్తిచాలనిముచ్చట। యిక ప్రమాణముగాదనేటందుకు ప్రమాణప్రాబల్యమును తెలిపెదము। శ్రుతి। బాష్కలసంహితయందు "యుద్ధేసంయుక్తావుభౌ చదృష్ట్వా బ్రహ్మవిష్ణూరజసాబద్ధవైరౌ మధ్యేతయోర్దుర్నిరీక్ష్యతి జాతవేదస్థాణు రుద్ర తిష్ఠద్భువనస్యగోప్తా దృష్ట్వాస్థాణు ముపరమ్యయుద్ధం ప్రతస్థతుర్దూరమపారదిదృక్షుర్వరాహో విష్ణుర్నిమమజ్జభూమౌ బ్రహ్మోత్పపాతభూమౌదివమాశుగృధ్రః। అని, బృహదారణ్యము। శివాయనమః శివలింగాయనమః। జ్వాలాయనమః। జ్వాలలింగాయనమః। అని పరాశరపురాణము॥ శ్లో॥ రుద్రాధిక్యమవిజ్ఞాయ బ్రహ్మనారాయణౌపురా। అహంబ్రహ్మేత్వహంచేతివిభ్రమాదకృతాం రణం। క్రోధేనమహతాయుక్తో బ్రహ్మాసర్వజగత్పతిః। శశాపవిష్ణుంగర్భస్థో భవత్వితివిమోహితః। ఇత్యాది, శప్తాః విష్ణుర్విరించేన మహామోహవశంగతః। మహాక్రోధేనసంయుక్తః శశాపచతురాననం। శంకరేణభవేచ్ఛిన్నం త్వదీయ్యంపంచమంశిరః। ఏవంప్రస్ఖలితౌ మోహాత్తావప్యుభయతో ద్విజ। అవిజ్ఞాయశివాధిక్యం మహామోహస్యవైభవాత్। అనియింతపర్యంతము తృతీయాధ్యాయమందుచూచుకొనేది। వామనపురాణము॥ శ్లో॥ తతః పితామహోదేవః కేశవశ్చజగత్పతిః। ఆజగ్మతుస్తమద్దేశ్యయత్ర లింగంభవస్యతు, ఇత్యాది। నైవాంతమంబరాద్బ్రహ్మావిస్మితః పునరాగతః। విష్ణుర్గ

త్వాథపాతాళాన్ సప్తలోకపరాయణః। చక్రపాణిర్వినిష్క్రాం తోలింగంనలభతేముసే। విష్ణుః పితామహశ్చోభౌ హరలింగంసమేత్యహి।కృతాంజలిపుటౌ భూత్వాస్తోత్రందేవస్యచక్రతుః । అని యీ వామనపురాణము రాజసముగనక ప్రమాణముగాదన గూడదు, పులస్త్యుడుచేసిన వామనపురాణముప్రమాణముగాదనేదాకా వచ్చితె॥శ్లో॥పురాణసంహితాకర్తాభవాన్ పుత్రభవిష్యతి। దేవతాపారమార్థ్యంచ యథావద్వేత్స్యతేభవాన్ । అనే విష్ణుపురాణవాక్యముచేత పులస్త్యానుగ్రహమువలన పరాశరుడునిర్మించినది తామసాత్వికమని అంగీకరించిన విష్ణుపురాణమునుఅప్రమాణమెఅవును । అదిగనక ఇత్యాదిప్రత్యక్షప్రమాణసిద్ధమైన ఉరులింగోద్భవ ప్రసంగముకల్ల అనుట వేదబాహ్యము, శ్రీరఘునాయకులు సేతువందు లింగప్రతిష్ఠ సేయుటయును బ్రహ్మహత్యనివర్తింపజేసికొనుటయును అసత్యము అది వైదికశాస్త్రములకుచోరదు మెటువలెనంటె మొదట రావణునికి బ్రాహ్మణ్యము గలిగితెగదా హత్యవచ్చేది హత్యగలిగితెగదా లింగప్రతిష్ఠ సేయుట యథార్థమయ్యేది- వాడుబ్రాహ్మణుడెకాడు - మెటువలెనంటే ఆచారమువలననా క్షేత్రమువలననా అంశమువలననా కాలమువలననా బ్రాహ్మణుడయ్యేది, యీలక్షణములుఏమియులేవు,యేలాగంటె మద్యపానమనుష్యమాంస భక్షణదేవబ్రాహ్మణద్రోహములుచేయుచున్నాడు గనుక ఆచారమువలన బ్రాహ్మణుడుగాడాయెను ఉభయకులపవిత్రుడైనా పతితుడాయెనా మరిబ్రాహ్మణ్యములేదు వానితల్లి సుమాలికూతురైన కైకసిరాక్షసిగనుక క్షేత్రమువలన బ్రాహ్మణ్యములేదు భగవద్భాగవత ద్రోహి

మైన హిరణ్యకశిపునంశము గనుక నంశమువలననున్ను బ్రాహ్మ
ణ్యములేదు ఆసురమైన సంధ్యాకాలజనితుఁడు గనుక కాలమువ
లననున్ను బ్రాహ్మణుడనలేదాయెను అని, యిట్టివంటిశంకలు
కొన్ని యూహించికొని తమకుతోచినట్టు పరిహరించికొన్నారు,
అయితేనేమి, యీయుక్తులు వరుసనే నిరసించెదము, మద్యపానమాం
సభక్షణాదులంటే మునుపటి యుగములందు బ్రాహ్మణశ్రేష్ఠు
లకున్ను జెల్లును, యీవృత్తాంతము కచశుక్ర ప్రసంగమందున్ను
వాతాపీల్వల ప్రసంగమందున్ను తెలియబడియున్నది మనుష్య
మాంసభక్షణముగదా అంటె రాక్షసబ్రాహ్మణులకు జెల్లును, దే
వతాబ్రాహ్మణులు రాక్షసబ్రాహ్మణులు మానవబ్రాహ్మణు
లున్నని ఇత్యాది భేదములుకలవు కలిగితేవారికి బ్రాహ్మణ్యమెసా
ధారణముగాని ఆచారముకలదు యిప్పుడున్ను భూలోకమందు
మనుష్య బ్రాహ్మణులందు తెనుగులు ద్రావిళ్లు మహారాష్ట్రిలు
సారస్వతులు మిశ్రీలు కన్నోజీలు వోడిశాలు అని, దేశజాతిభే
దముచేత బహువిధ బ్రాహ్మణులున్ను పర్యుషితాన్నమత్స్యాద్య
భక్ష్యాభక్ష్యప్రసంగభేదమున్ను ప్రత్యక్షసిద్ధమైయున్నది। అట్లని
బ్రాహ్మణ్యమున్ను లేక పోవుటలేదు। సర్వసమముగానేనడుచుచు
న్నది। అదిగనక మద్యపానాదికర్మముచేత రావణునికాచారలోప
మున్ను బ్రాహ్మణ్యశూన్యతయునుశంకింపగూడదు। యిక వానితల్లి
రాక్షసిగనక క్షేత్రమువలన బ్రాహ్మణ్యములేదనె యుక్తిన్ని కేవ
లక్షుద్రయుక్తి । అట్లైతె దాశకన్యకకుబుట్టిన వ్యాసులకున్ను
మృగమందుబుట్టిన ఋష్యశృంగునికిన్ని కలశాదులబుట్టిన కుంభ
సంభవాదులకున్ను బ్రాహ్మణ్యము లేకపోవచ్చును అదిగనకమహా

షివీర్యమునకుబుట్టిన రావణునికిన్ని బ్రాహ్మణ్యముగలుగుగాని క్షేత్రమునఁబట్టి వరొకవిధముగా నేరదు । అథవా బ్రాహ్మణబీజమువలనబుట్టిన్ని ఆచారహీనుఁడాయెనా వ్రాత్యబ్రహ్మబంధుజాతిమాత్రోపజీవీత్యాది శబ్దవాచ్యులగుదురుగాని బ్రాహ్మణులుగారనలేదు। అంతమాత్రమునవధ్యులుగారు॥ శ్లో॥ వపనంద్రవిణాదానంస్థానాన్నిర్యాపనంతథా । ఏషహి బ్రహ్మబంధూనాంవధో నాన్యోస్తిదైహికః । అని భాగవతవచనముగలదు । యెటువలెనైనానేమి ॥ శ్లో॥ ఆతతాయినమాయాంతమపి వేదాంతగంరణే జిఘాంసంతంజిఘాంసెయాన్నతేనబ్రహ్మహాభవేత్। అనిస్మృతిగలదైనాగానీ యిదిఅర్థశాస్త్రవాక్యముగనుక గౌతమస్మృతి॥ శ్లో॥ మునిభిశ్శ్వద్ధిరుదితా ప్రవధేఽకామతోద్విజం। కామతో బ్రాహ్మణవధేనిష్కృతిర్నవిధియ్యతె।అని, సుమంతస్మృతి॥ శ్లో॥ నాతతాయివధేదోషోన్యత్రగో బ్రాహ్మణరధాత్ । అనెడిధర్మశాస్త్రముగలదుగనక ఆవాక్యవిరోధముచేతను ఆతతాయినమాయాంతంఅనె అర్థశాస్త్రవాక్యము పూర్వపక్షమాయెగకన ప్రమాణముగాదు।అర్థశాస్త్రాత్తుబలవద్ధర్మశాస్త్రమితిస్థితిః।అనిప్రాబల్యనిర్ణయముగలదుగనక । ఇటనిస్మృతివ్యాఖ్యానములందు నిర్ణయించినారుచూచికొనేది । అదిగనకనే కేవలపదభ్రష్టుడై నిషాదస్త్రీనిదగులుకొని సంతానమువడసి దానితో కాపురముచేసినపతితుడుసగా బ్రాహ్మణజాతిసామర్థ్యముచేత గరుత్మంతునికుత్త్రకఋనిప్పువలె వేధించితిగకపోయెను యీకథమహాభారతమందాదిపర్వమందుచూచికొనేది । యికహిరణ్యకశిపునంశముగనకనంశమువలన బ్రాహ్మణ్యములేదనెయూక్తిన్ని యుక్తముగానిదే।అం

శమువిచారించితే పరమభాగవతులున్ను భగవత్పార్శ్వచరులు న్నైన జయవిజయులుగనక నందునచజాతిత్వములేదు। తదవతారమైన హిరణ్యకశిపుడున్ను కస్యపప్రజాపతికిన్ని దాక్షాయణిఅయినదితికిన్ని శుద్ధుడైపుట్టినాడుగనక నతనిఅంశమైనాకొదవలేదు।అదిగనకనంశమువలన బ్రాహ్మణ్యమేలేదనగూడదు। కాలమువలనలేదంటేనగును । సంధ్యాకాలముగనుకనే రాక్షసబ్రాహ్మణుడాయెనదిగనకనే వరుసవిచారించినా రావణునియందు బ్రాహ్మణ్యనివృత్తిసంభవింపదు అదిగనకనే॥ శ్లో॥ అగ్నిహోత్రాశ్చ వేదాశ్చ రాక్షసానాంగృహేగృహే।అనియున్నదిగనక।యస్యవేదశ్చ వేదీచ అనెడిబ్రాహ్మణ్యమున్నులేదాయెను। వేదాగ్నిహోత్రసంపన్నులుగనకనయితే నికనొకశంక । భూలోకమునవలెనె ఊర్ధ్వలోకమునను్ను పదునెనిమిదిజాతులుగలవు,అందులోరాక్షసులు సంకరజాతులుగనక బాహ్యదేవతలుగనకనున్ను వారినిజంపితెదోషములేదనేఅవునైతె । ఆజాతినిర్ణయనీచోత్కర్షములా లోకమువారికె కాని యీలోకమువారికి పనిలేదు। మనుష్యులకు దేవయోనులంతానధికులే । ఇదిగాకసాక్షాత్కారమున దేవతాశ్రేష్ఠుడై లోకపాలకుడైదుష్టశిక్షసిష్టరక్షలుసేయుచున్నదె వేంద్రునికినగా విశ్వరూపవృత్రాసురనిమిత్తమైన బ్రహ్మహత్యప్రాప్తించెను। యిదియజుస్సంహితయందున్ను స్కాందభారతాదులందున్నుచెప్పిఉన్నది। మనుష్యావతారమై సదాచారమునడుచుకొనె శ్రీరామునికిన్ని అగ్నిహోత్రవేదాధ్యయనాది సంపన్నుడైన రావణునివధనిమిత్తమైన హత్యప్రాపించుటకేమియాశ్చర్యము । అయితేనుభయకులశుద్ధుడైన

హిరణ్యాక్ష హిరణ్యకశిపులజంపినవరాహావతార సింహావతార ములందున్ను సోమకాసురునిజంపిన మత్స్యావతారమందున్ను బ్రహ్మహత్యతగలకపోయెను। రామావతారమున కెక్కడిహ త్యవచ్చెననేశం కానున్నతుదా మొదలున్నంటనిదిగనక జాతియు క్తిఅనిపించికొనును। అసదుత్తరముజాతిఅనే న్యాయసూత్రముగల దుగనక నేలాగంటె నరసింహాద్యవతారములు తిర్యగ్యోనిసంబంధ ములుగనక నక్కడహత్యనున్నపనిలేదు, తత్ప్రాయశ్చిత్తమున్న పనిలేదు। ఇదిగాకఆయాఅవతారములను వెంబడిగానేరుదుష్టుని శిక్షించినాడుగనక రాజదండితులైనవారికి తద్దోషప్రాయశ్చిత్తాది ప్రసంగములులేవని స్మృతులుచెప్పిఉన్నవి, శ్రీరఘునాయకులుక్ష త్రియుడున్నసదాచారవర్తిన్నిగనకనాచరింపవలసెను। యింకొక ఆక్షేపముసంపాదించికొన్నారేమనిన। యేడువెలబ్రహ్మహత్యలుచే సినఘంటాకర్ణునికాబ్రహ్మహత్యలన్ని నరమేధములుగాగైకొని యైహికాముష్మిక మోక్షము ప్రసాదించిన కృష్ణావతారముకంటె నధిక తారకబ్రహ్మమైన రామునికి హత్యగలదా అని,ప్రయోగిం చినారు- అవును ఘంటాకర్ణుడు భస్మోద్ధూళనాది నిష్ఠుడున్ను రుద్రాధ్యాయ రుద్రధ్యాన పరాయణున్నుగనుక॥ శ్రుతి॥ మద్యంపీ త్వాగురుదారాంశ్చగత్వా స్వర్ణస్తేయంబ్రహ్మ హత్యాంచకృ త్వా। భస్మచ్ఛన్నోభస్మశయ్యాశయానారుద్రాధ్యాయీముచ్య తెసర్వపాపైః। అనె శ్రుత్యుక్త ప్రాయశ్చిత్త ప్రవర్తకత్వము చేతను తనుదానె దోషరహితుడైయున్నా డటువంటివానికి మో క్షము స్వతస్సిద్ధమాయెను॥ శ్రు॥ జ్ఞాత్వాదేవంసర్వపాశప్రహాణిః క్షీణైః క్లేశైర్జన్మమృత్యుప్రహాణిః। అని, శ్రుతితెలుపుచున్నదిగ

నుక నాలాగంటి వానికి మోక్షమెవరైనా నియ్యవచ్చును - అది గాక - పశ్యమేయోగమైశ్వరం । అనిన్ని “తమేవచాద్యంపురుషంప్రపద్యేయతః ప్రవృత్తిః ప్రసృతాపురాణీ” అనేడిన్ని గీతా వాక్యప్రమాణముచేత శ్రీకృష్ణుడున్ను రుద్రభక్తుడు గనుక రుద్రభక్తుడైన ఘంటాకర్ణునికి స్వతస్సిద్ధమైన శివతాదాత్మ్యరూపమోక్షమును తెలుపుడు జేసినాడని తెలియదగినది - కావున్నట్టాయెనా రుద్రపార్షదుడైన ఘంటాకర్ణునికి మోక్షమియ్యునకృష్ణునికి నిమిత్తములేదు- ఇదిగాక రుద్రునికి బ్రహ్మకపాలముచేత నంటికొని బ్రహ్మహత్యప్రాప్తమైతే కాశీలో మాధవుడు లక్ష్మిచేత భిక్షమువెట్టించి హత్యానివృత్తి చేయించెనని ప్రతిబంది శంకయొకటి యూహించినారది రావణవధవలె మరణోద్దేశమరణఫలకముగాదు గనుక హత్యయు పనిలేకున్నకిన్ని భిక్షాటనాదిచర్యలు నటనమగుటాన్నున్ను ప్రాచీనప్రకరణమందు విస్తరించి తెలిపినాము చూచికొనేది- అదిగనుక శ్రీరాముడు బ్రహ్మహత్యాశంకనయ్యేవే లింగప్రతిష్ఠా పూజలు సేయుటసిద్ధము- అలాగుననే పరాశరపురాణము॥పదెనోఅధ్యాయమునందు॥శ్లో॥ సేతుమధ్యేమ

※రామలింగప్రతిష్ఠ.※

హతీర్థే గంధమాదనపర్వతే। యస్తురామస్తుకల్యాణః సాక్షాద్దాశరథిః శుభః । నిహత్యరావణంమూర్ఖం తత్పాపవినివృత్తయే। స్థాపయామాసమాంలింగేస్వనామ్నా దేవనాయకం । అని, ఆదిత్యపురాణము ॥ ప్రతిష్ఠాప్యమహాదేవం సేతుమధ్యేచ రాఘవః।లబ్ధవాన్ పరమాంభక్తింశివేశంభోరనుగ్రహాత్ । రామేశ్వరఇతిబ్రూతో మహాదేవః పినాకధృత్ । యస్యదర్శనమాత్రేణబ్రహ్మహ

త్యాంవ్యపోహతి। ఉత్తరరామాయణమందు భరతలక్ష్మణులగూర్చి శ్రీరామువాక్యము॥ శ్లో॥ నైవపశ్యామి భేషజ్యమంతరేణవృషధ్వజం తస్మాద్యజ్ఞేనమహతాపూజయామోమహేశ్వరం। అని, యీలాగు నను ప్రసిద్ధియున్నది. ❋ ❋ ❋

❋శ్రీకృష్ణకైలాసయాత్ర.❋

శ్రీకృష్ణుడు సంతానార్థమై కైలాసయాత్ర చేసి శివుని చేత వరముపుచ్చుకొనుటకునిమిత్తమేమని వ్రాసినారు- పూర్వమందు రుద్రుడు విష్ణువును ప్రార్థించి నీవు మనుష్యావతారములందు తనుగొలిచి తనచేత వరముపుచ్చుకోవలెనని వేడుకొన్నాడు ఆలాగే, వరాహపురాణమందు రుద్రగీతలందు॥ శ్లో॥ అన్యదేవవరం దేవ ప్రసిద్ధం సర్వజంతుషు। మత్తోన్యభూత్వాభవానేనమామారాధయ కేశవ। మాంభజస్వచదేవేశవరంమత్తోగృహాణచ। అని, శ్రీహరి వాక్యము॥ శ్లో॥ దేవకార్యవిశేషేషు మానుషత్వముపేయివాన్। త్వామేవారాధయిష్యామిమమత్వంవరదోభవ। అనిన్ని॥ శ్లో॥ అహమప్యవతారేషుత్వాంచరుద్రమహాబల। తామసానాం మోహనార్థం పూజయామియుగేయుగే। అనిన్ని యీలాగు ప్రమాణసిద్ధమైయున్నదిగనుక వరదానపాలనార్థమున్ను మోహనార్థమున్ను ని రెండునిమిత్తములుగలవు గనుక నందుకొరకుగాని పరతత్వబుద్ధినిగాని ఐహికప్రయోజనార్థముగాని కాదని వ్రాసుకొన్నారు యిందుకు శివుడు నారాయణాది సకలదేవతలకున్ను పాస్యుడనిన్ని నారాయణాదులు పాసకులనిన్ని నారాయణోపనిషద్వాదివ్యాఖ్యానప్రకరణమందు ప్రమాణపురస్సరముగా చెప్పినారము గనుక, యిక్కడ నది విస్తరింపబనిలేదు - అయితే వరదాన

పాలన మోహనార్థములన్నందుకు వచనప్రమాణమున్నదిగ
దాఅంటే, ఆవచనముల నాప్తవచనములు యెటువలెనంటే,
శ్రుతిస్మృత్యుపనిషత్పురాణేతిహాసాదులందునను స్యూతమైనసక
లవర్ణాశ్రమధర్మమైన శివపూజ మోహనార్థమనేటి పురా
ణవచనముల నాప్తములగునో కాదో తెలిసికొనేది, అదిగాక
ఈవచనములందు మొదటివాక్యము “మానుషత్వముపేయివాన్”
అనిన్ని, తర్వాతవాక్యము “అహమప్యవతారేషు” అనిన్ని, మాను
షావతారము గొలిచెననేగనుకను, రుద్రప్రార్థనావాక్యమం
దు, “మర్త్యోభూత్వాభవానేవ మామారాధయకేశవ। అనె
గనుకను ఆదివిష్ణువు సాక్షాత్కారమున శివపూజ చేసుటకు
న్ను వరముపుచ్చుకొనుటకున్ను వరదానపాలన మోహనార్థ
త్వాదులు గల్పింపగూడవాయెను. అది యిష్టాపత్తిన్నిగాదు,
సాక్షాత్కారముననే పూజకత్వప్రసంగము వస్తున్నది గనుక
అందుకు మునుపుదాహరించినదైనాగాని కొన్ని విశేషవాక్యప్ర
మాణములు దెలిపెదము. ఋగ్వేదము॥ తవశ్రియేమరుతో మర్జ
యంతరుద్రయత్తేజనిమచారుచిత్రం। పదం యద్విష్ణోరుపమన్యధా
యితేన। అని, ఆలాగే పరాశరపురాణ షోడశాధ్యాయం॥ శ్లో॥ రౌ
ద్రలింగం మహావిష్ణుర్భక్త్యాచారుశిలామయం। చారుచిత్రంసమ
భ్యర్చ్యలబ్ధవాన్ పరమంపదం। సాచలక్ష్మీస్సమాభ్యర్చ్యతామహావి
ష్ణోస్తువల్లభా। యస్యలింగంసమభ్యర్చ్యసపూజ్యఃసర్వచేతనైః॥
అని, లక్ష్మీసమేతుడై మహావిష్ణువే శివలింగపూజచేసి యుత్కృ
ష్టపదవినొందెనని ప్రత్యక్షశ్రుత్యుపబృంహకపురాణవాక్యప్రమా
ణసిద్ధిఆయెగనుక [illegible]తారాదికల్పనగూడదు, మహావిష్ణు

వనిన్ని ఆదిలక్ష్మి అనిన్ని ఆదివిష్ణువుప్రసంగముగనుక, మరిన్ని ద్రోణపర్వమందు, వ్యాసాశ్వత్థామసంవాదమందు, "రుద్రంనారాయణోదృష్ట్వావవందే విశ్వేశంభువం|" అని ప్రారంభించి, "ఏవమేతాన్వరాన్‌లబ్ధ్వాపురస్తాద్వృద్ధిశౌరిణా | సఏషదేవశ్చరతిమానుషోమోహయన్‌జగత్ | అనిన్ని, పుష్కలాంశ్చవరాన్ ప్రాదాత్తవవిద్వాన్‌హృదిస్థితాన్ | జన్మకర్మతపోయోగా స్తయోస్తవచపుష్కలాః | తాభ్యాంలింగేర్చితఃశంభు స్త్వయాచార్చాయాంయుగేయుగే | సఏషరుద్రభక్తశ్చ కేశవోరుద్రసంభవః | సర్వరూపంభవంజ్ఞాత్వా లింగేయోర్చయతిప్రభుః | ఏషఏవహియష్టవ్యోయజ్ఞైశ్చాపిసనాతనః | సర్వభూతమయంజ్ఞాత్వా లింగేర్చయతియఃప్రభుం| నతస్మిన్నధికాం ప్రీతిం కరోతివృషభధ్వజః| అని, వేదవ్యాసులయ్యేవే శ్రీకృష్ణోత్కర్షప్రసంగమందు శివుఁడు పూజ్యుడున్ను వరదుడున్నని శ్రీమహావిష్ణువు పూజకుడున్ను శివవరలబ్ధమహిముడున్నని స్పష్టముగా తెలుపుడున్నుచేసెగనుక నిందుకు మోహకత్వాదివ్యపదేశములుగూడవు, "సహోవాచవ్యాసః పారాశర్యః | అని, ఇత్యుక్తప్రామాణికుడైనవ్యాసులవాక్యముగనుక ఇదిగాక నీలాసున తపఃపూజలచేత శివుని ప్రసన్నునిచేసికొని వరములుపుచ్చుకొనిన ఆదివిష్ణువు ప్రసంగమునకు మానుషాద్యవతారత్వకల్పనముగూడదు, యేలాగంటే, ఈ వ్యాసవచనములందే, "ఏవమేతాన్‌వరాలబ్ధ్వాపురస్తాద్విద్ధిశౌరిణా|సఏషదేవశ్చరతిమానుషోమోహయన్‌జగత్| పూర్వకాలమందునే మహావిష్ణువైనానేమి శివునిచేత నిట్టువంటివరములనొందెనో ఆదేవుఁడు వరసామర్థ్యముచేత శ్రీకృష్ణాద్యవతారములందు మనుష్యుడై

జగత్తున భాగవతప్రకారముగా మోహపెట్టుచున్న సంచరిస్తు న్నారని ఆదిమత్వం తెలుపుడుచేసెను అదిగనుకనే హరివంశాష్ట త్రింశోత్తరశతతమాధ్యాయమందు శ్రీకృష్ణునిగూర్చి యీపూర్వ వృత్తాంతము తెలిపెను, శ్రీకృష్ణః॥శ్లో॥అహంబ్రహ్మకపిలాఢ్యాష్య నంతః పుత్రాఃసర్వేబాహ్మణాశ్చాతివీర్యాః । త్వత్తస్సర్వే దెవ దెవప్రసూతా ఇత్యాది । ఇతిసంస్తూయమానస్తుభగవాన్గోవృ షధ్వజః । ప్రసార్యదక్షిణంహస్తంవాసుదెవమథాబ్రవీత్ । పా రిజాతంచహర్తాఽసి మాభూత్తెమనసివ్యథా । యథావకాశమా శ్రిత్యతపస్త్వమకృతాద్విభో।తథామమవరంకృష్ణసంప్రాప్యస్థైర్య మాప్నుహి।అవధ్యస్త్వమజేయశ్చ మత్తశ్శూరతరస్తథా। భవితా సీత్యవాచంయత్తత్తథానతదన్యథా। అని, గనుక విష్ణువుచేసినశివ పూజాదికము మోహనార్థవరదానపాలనార్థములనే యుక్తిపర మభాగవతులున్నసాత్త్వికస్మృతికర్తలున్నపదవాక్యప్రమాణికులు న్నఅగు పరాశర వేదవ్యాసులు చెప్పినమహావిష్ణు కృతశివలింగపూ జాదులందు వ్యభిచరించెను, అది మనుష్యావతారవ్యాప్తమాత్ర ముగనుక ఇదిగాక మరియునొక ఉపాసకత్వముగలదు,ఆదికాల

※విష్ణువుశంఖచక్రాదులనొందుట.※

మందు రాక్షసబాధనొంది దేవతలువచ్చి విష్ణువును శరణుజొ చ్చితే రాక్షసులు దుర్జయులు వారినిజయించేటందుకు తగినఆ యుధముగావలెనని విచారించి హిమవత్పర్వతమందు శివలింగ ప్రతిష్ఠచేసికొని నిత్యము వేయితామరలపూజచేసెదనని సంకల్పిం చినొని పూజించగా నతనిభక్తి దార్ఢ్యపరీక్షకై ఆకమలము లందు నొకటి కడమచేసితే ప్రతిజ్ఞాకమలపూరణార్థమై తనక న్నుదీసి పూజించితే శ్రీమహాదేవుడు ప్రసన్నుడై అతడు గోరి

నట్టుల సుదర్శనాఖ్యచక్రమున్ను తనయందు దృఢభక్తిన్ని ప్రసాదించి మరిన్ని పద్మప్రతినిధిగా కన్నుదీసి పూజించెగనుక పద్మాక్షుడనే ప్రఖ్యాతనామమున్ను దయచేసెను - యిందుకు ప్రమాణము॥ ఆదిత్యపురాణస్థమానవీయసంహితైకోనచత్వారింశాధ్యాయము ఋషయః॥శ్లో॥ సుదర్శనాఖ్యంయచ్చక్రంలబ్ధవాంస్తత్కథంహరిః। మహాదేవాద్భగవత స్సూతతద్వక్తుమర్హసి। ఇత్యాది, హిమవత్పర్వతంగత్వా పూజయామాసశంకరం। లింగంతత్ర ప్రతిష్ఠాప్యస్నాప్యగంధోదకైశ్శుభైః। హృతపుష్పోహరిస్తత్ర కిమిదంత్వితిచింతయన్। జ్ఞాత్వాస్వనేత్రముద్ధృత్యసర్వతంత్రావలంబనం। పూజయామాసదేవేశం। ఇత్యాది, ఏవముక్త్వా దదౌచక్రం సూర్యాయుతసమప్రభం। నేత్రంచపద్మసదృశం విష్ణవేప్రభవిష్ణవే। లోకేతుపుండరీకాక్షః ఇతిఖ్యాతింగతోహరిః। ఇత్యాది, మయిభక్తిర్దృఢాపిష్ణో భవిష్యతితవానఘ। అజేయస్త్రిషులోకేషు మత్ప్రసాదాద్భవిష్యసి। అని,ఆలాగే, వామనపురాణము॥శ్లో॥అథాభ్యేత్యజగన్నాథంసహస్రశిరసంవిభుం।ఆరాధయామాసహరిఃస్వయమాత్మానమాత్మనా। సాంగవర్షసహస్రంతు పాదాంగుష్ఠేనతస్థివాన్ ।తతఃప్రీతోహరఃప్రాదా ద్విష్ణవేతు వరంపరం। ప్రత్యక్షంతైజసంశ్రీమద్దివ్యచక్రంసుదర్శనం। ప్రదేశాంతరం। అమోఘఏషోమరరాజపూజితోహ్యత్రోమయానేత్రగతస్తపోబలాత్।అని, విష్ణువాక్యము. యిలాగే సాత్త్వికపర్వ వరాహపురాణపూర్వఖండములు చూచికొనేది, అయితే నిక్కడ నొకటి శంకించినారేమనిన, యీ మొన్నటి జలంధరాసురునివధించేనిమి త్తము నిర్మించినచక్ర మడిగిపుచ్చుకొనేననియున్న దిగనుక

నిది యుక్తియుక్తనుగాదేలాగంటే, యీజలంధరునికంటే తొలుతటి హిరణ్యాక్షాదుల జంపేటప్పుడున్ను అతఃపూర్వమందున్ను చక్రాద్యాయుధములున్నవి యివి అనాదులని శ్రుతులందు జెప్పియున్నదిగనుక, విష్ణుని కనంతావతారములుగల వందులో నిదియునొక అవతారము, అందు తన మాటతప్పకుండా వరము పుచ్చుకొన్నాడంతేకాని స్వాభావికముగాదు అని, వ్యవస్థ గల్పించికొన్నారు. యిది పురాణేతిహాస పారంగతత్వములేని మూఢసమాధానము ఎటువలెనంటే యీ చక్రప్రదానాదాన చక్రనిర్మాణ భేదములున్ను ప్రతికల్పమందున్ను గలవు. జలంధరవధార్థము నిర్మించినదిగాక ననాదిఅయిన విష్ణుచక్రమున్ను శివప్రసాద లబ్ధమేకాని స్వతఃసిద్ధముగాదు మొదట శివునివలన లభించిన చక్రమే యొకానొక కాలమందు అజెయత్వముచేత విష్ణువుగర్వించితె పరమేశ్వరునివలనబుట్టిన చక్రముదివ్యము గనుక నతనిగర్వమునకోర్వక నంతర్ధానమైతె తిరగా శివునిగూర్చితపస్సుచేసి సంపాదించికొనెను. యిందుకు క్రమముననే పురాణ ప్రసంగము దెలిపేము. పూర్వమ నాదికాలమందు ప్రాకృతలయవేళ నేకోదకమై కొంతగాలమున్న తర్వాత పరమేశ్వరునికి తిరగా ప్రపంచ నిర్మాణబుద్ధిపుట్టి అప్రాకృత ప్రాకృతసృష్టికొంతనిర్మించిన తర్వాత బ్రహ్మవిష్ణువులబుట్టించితె వారు మాయామోహితులై యుద్ధముచేసి అలసి మూర్ఛపోతె నిద్దరినడుమనూ నురులింగాకారమై నిలిచితె చూచి తుదమొదళ్లు పరీక్షించెదమనిపోయి సమర్థులుగాక తిరిగివచ్చి స్తోత్రముచేసితె నాలింగమందు ప్రసన్నుడై వీరిద్దరూక్రమముననె సృష్టిస్థితి కర్తలై

యుండమంటే విష్ణువు దుష్టనిగ్రహముకొరకు తగిన ఆయుధ
ముదయసేయవలెనని విన్నపము చేసికొంటే నాలాగే పరమేశ్వ
రుడు తన నేత్రత్రయమువలన సూర్యసోమాగ్ని తేజఃపుంజాత్మక
మైన చక్రమునిర్మించి ఆచక్రమువలననే గదయొకటి పుట్టించి
యిచ్చెను - అప్పుడే అమ్మవారున్ను తనముఖమువలన శంఖ
మున్ను నేత్రములవలన పద్మమున్నుపుట్టించి అవి ధరించేటం
దుకు మరిన్ని రెండుచేతులు గలుగజేసియిచ్చెననిన్ని స్కాందపు
రాణమందునఁనీశానసంహితయందున్నుజెప్పెను-అగస్త్యఉవాచ॥
శ్లో॥ ఉత్పత్తింశంఖరాజస్య చక్రరాజస్యచైవహి । విస్తరేణవ
దేదానీం విష్ణోర్విశ్వేశ్వరస్యమె । సకథంలబ్ధవాన్ విష్ణు ర్దేవదే
వాత్త్రియంబకాత్ । శంఖచక్రౌమహాబుద్ధే కస్మిన్ కాలేసముత్థితౌ।
స్కాందః॥ ఆదావిదంజగత్కృత్స్నం బ్రహ్మస్థావరజంగమం । నష్ట
మాసీదిదంభూత మభవచ్ఛశివేచ్ఛయా। నబ్రహ్మానవిష్ణుర్నేంద్రో
నసూర్యోనని శాకరః । నదిగీశానభూమ్యాదిలోకాః సర్వేచసువ్ర
తాః। తమోభూతేతదాదేవః పరమాత్మాశివఃపరః । ప్రకృతిం
స్వామవష్టభ్యత్రోభయిత్వాచలీలయా। తస్యాంసంజనయామాస
బ్రహ్మాణంవిష్ణుమేవచ । ఇత్యాది. తమసాశివమజ్ఞాత్వా బాలాని
వవిచేరతుః॥ ఇత్యాది, యుద్ధమేవమభూద్విప్రక్రుద్ధయోరత్యనార
తం । ఇత్యాది, తత్రోపవిష్టయోస్తావద్బ్రహ్మవిష్ణ్వోర్మహాత్మనోః॥
మధ్యేసమభవల్లింగంసహస్రాస్థూలమైశ్వరం । ఇత్యాది, లింగా
ద్యంత దర్శనగమనాగమనశివలింగ స్తుత్యాదికథనము చూచికొ
నేది. లింగమధ్యప్రసన్నశివవాక్యం ॥ తస్యాంజాతౌయువాంమ
త్తో బ్రహ్మవిష్ణూసురో...తమా । సృష్టివాతుంయథాపూర్వాం

జగతౌలోకభావనా । దాస్యామిశక్తింస్రష్టుం తేస్వయంరక్షసి
సత్తమ । యయారక్షతివిష్ణుశ్చరక్షాశక్తించవిష్ణవే । యువయోః
పితరావా వామంబికాత్ర్యంబకాభిధా।యువాంచ పితరాదేవా
జగతాంనాత్రసంశయః । మయైవాంధీకృతౌపూర్వం పతితౌచ
జలోపరి । మయైవరక్షితౌపశ్చాద్బలజ్ఞానప్రదాయినా । అహం
కారవశంప్రాప్తౌ మామజ్ఞాత్వాయువాంపునః । యుద్ధశ్రాంతౌ
చకారుణ్యాన్మయైవపరిరక్షితౌ । యువయోర్మోహనాశార్థం
లింగమేతత్ప్రదర్శితం । విశ్వరూపంజగద్రూపమాద్యంతరహి
తంశివం । యువయోస్తోత్రతుష్టేనమయైవపరమాత్మనా।లింగ
మధ్యేవరంరూపందర్శితం యోగిభిస్స్మృతం । యువామృతే
జగన్నాథౌనకశ్చిదపిదృష్టవాన్ । చక్షుషాజీవమానశ్చ జనిష్యో
జాతఏవచ । యోగినోపినపశ్యంతి మన్మార్థం జ్ఞానచక్షుషా।
యువయోర్దర్శితంయత్తదక్షరంనిష్కళంపరం । యదేతచ్ఛశి
నాయుక్తంహస్తపాదాదిసంయుతం । రూపంమమసుదుర్దర్శం
యోగినామపిశాంకరం । ఏతద్రూపంసుభక్తానాం సర్వమాంగళ్య
దంశుభం । జపతాంధ్యాయతాంనిత్యమర్చతాంచయతాత్మనాం।
యువాంచలింగమధ్యే మాంసదాభ్యర్చయతంస్థితౌ । అభ్యర్చి
తోహందాస్యామి కామానిహసుదుర్లభాన్ । యస్యాన్యోపియ
దిద్రూపమేతద్భక్త్యార్యమమానిశం।అంబికాత్ర్యంబకంసౌమ్యం తస్మా
న్నాన్యోస్తిమేప్రియః । తస్మైవాప్యఖిలాన్భోగాన్ క్షిప్రందా
స్యామిదుర్లభాన్ । సగణంచప్రణేష్యామి మత్సమీపంమృతంన
రం । యువాంచార్చయతంభక్త్యా లింగంకృత్వాసునిర్మలం । సృ
ష్ట్వాసర్వంజగత్కృత్స్నా న్మామంతేసమవాప్స్యథ । త్వయాసృష్టం

జగత్సర్వంత్వమేవాదిరితిప్రభో । నిశ్చిత్యత్వాంభజిష్యంతి ధ్యానే
నచజపేనచ । త్వయాసృష్టమిదంసర్వం రక్షిష్యత్యేవ కేశవః।అవ
తారశతాన్కృత్వా దైత్యాన్హత్వాసహస్రశః । ఏషవిష్ణుశ్చవి
విధైర్యాగైర్దానైశ్చాపిమానద । పూజాంచలప్స్యసేచత్వం మత్ప్రసా
దాన్నసంశయః। దేవానామసురాణాంచ యక్షరాక్షసపక్షిణాం।
త్వదర్చకానాంత్వంచాపి ప్రయచ్ఛస్వసమీహితాన్ । ఇత్యుక్తో
దేవదేవేన శివేనపరమాత్మనా । ప్రణమ్యభగవాన్విష్ణుః శివంవచ
నమబ్రవీత్ । తుష్టేనభవతాదేవ రక్షాశక్తిత్రయంశివ । దత్తామ
హ్యంజగన్నాథ రక్షిష్యామ్యనయాకథం। అవతారశతాన్కృత్వా
దానవాన్సుమహాబలాన్ । బ్రహ్మదత్తవరైర్దృప్తాన్ నిహనిష్యా
మ్యహంకథం । నిరాయుధోహంనిర్వీర్యో నిశ్శక్తిశ్చమహేశ్వర ।
కథంజగదిదంవ్యాప్తంరక్షిష్యామిసురారిభిః । ఇత్యుక్తోభగవాన్భ
ర్గోహరిణావిశ్వమూర్తినా । తమాహమేఘనాదేన స్వరేణహ
రిమీశ్వరః । ఆయుధంచాస్యదాస్యామి తపోవిఘ్నాపనుత్తయే। దే
వారీణాంచసహార్త్యై రక్షాయైజగతామిహ । ఇత్యుక్త్వాభగవా
న్విష్ణుందేవదేవఉమాపతిః । ఏకాగ్రమనసాధ్యానమగమత్పరమే
శ్వరః । ధ్యాయతస్తస్యదేవస్య ప్రాదురాసీత్తమోనుదం। చారు
నేత్రత్రయాదస్య సహస్రాదిత్యసన్నిభం। అగ్నేఃసూర్యాచ్చసో
మాచ్చ తన్మయాల్లోచనత్రయాత్ । త్రితేజోమయమత్యుగ్రంజ్ఞా
నాస్త్రంవజ్రపంజరం । నాభౌసోమామృతమయో హ్యరేషుభ
గవాన్రవిః । ప్రాంతేషుభగవానగ్నిశ్చక్రస్యాస్యాచ్ఛివాత్మనః।
సచక్రంమతిమాన్భూత్వా కింకరోమీత్యభాషత । కృతాంజలిః
రస్తస్థౌ బహుబాహుస్త్రిలోచనః। తంచక్రంపాణినాలంబ్యవిష్ణ

వై ప్రదదౌ శివః। విష్ణోరేవ దక్షిణం చాహుమభజత్సోపి హర్షితః। తతో దేవస్య వై శంభోర్గదా గర్భాద్వినిస్సృతా। దైత్యదర్పహరా ఘోరా సర్వరత్నవిచిత్రితా। పశ్చాత్స్త్రీరూపిణీ దివ్యా షడ్ధారా స్త్రీస్వరూపిణీ। ఆజ్ఞప్తా శంభునా చాపి విష్ణుమేవ సమాశ్రితా। వామమాశ్రిత్య వై బాహుం విష్ణోస్తస్య స్థితాభవత్। తతో దేవీ జగద్ధాత్రీ భవానీ సా పరాత్పరా। శివాంకసంస్థితా దధ్యౌ విష్ణోరర్థే శసంజ్ఞయా। తస్యా వక్త్రాత్సముత్పన్నః శంఖరాజశ్శశిప్రభః। సర్వదేవమయః శాంతః సర్వశత్రునిబర్హణః। సోప్యాజ్ఞప్తస్తయా దేవ్యా విష్ణోః పార్శ్వమథాగమత్। దేవ్యా నేత్రాత్సముత్పన్నమంబుజం సుప్రభం శుభం। రమాలయమనోహారి సర్వలోకవిభూషణం। తం చ విష్ణుం మహాత్మానమాజ్ఞయా పద్మముత్తమం। సమాశ్రయత్తతో విష్ణుర్విస్మయం పరమం యయౌ। పూర్వం తు ద్విభుజో విష్ణుర్గదాం చక్రం చ హర్షితః। దధార శంభునాజ్ఞప్తః స తు చింతామవాప హ। ద్విభుజోహం కథం త్వద్య ఆయుధానాం చతుష్టయం। ధరిష్యామ్యంబయా దత్తావుభౌ శంఖాంబుజావపి। ఏవం చింతయతస్తస్య విష్ణోః దేవ్యాః ప్రసాదతః। ప్రాదురాస్తాం కరౌ పీనౌ తాభ్యాం తౌ చాప్యధారయత్। తతో విష్ణుః ప్రసన్నాత్మా శంఖచక్రగదాధరః। నమస్కృత్య శివం శాంతం కృతార్థోస్మీత్యభాషత। తతో జలదగంభీరఘోషేణ భగవాంఛ్ఛివః। విష్ణుమాహ మహాత్మానం కృతార్థోసీతి కేశవ। ఇత్యుక్త్వాంతర్దధే దేవః పరమాత్మా సదాశివః అని, అనాదిసకలప్రపంచ నిర్మాణపూర్వకాలమందుననే చక్రాద్యాయుధములు పరమేశ్వరుడు నిర్మించియిచ్చినాడు, యిదిగాకనీ మధ్యజలంధరవధనిమిత్తము నిర్మించిన చక్రమున్నొకటిగలదు, అది

న్నవిష్ణువుతనకన్నుదివిచిపూజించిసంగ్రహించికొనుటదెలిపినాము ఇదిగాకగర్వగ్రస్తుడైనవిష్ణువునుభ్రమించికానరాకపోతే తిరగాశి వునిగూర్చి తపస్సుచేసిపూజించి ఆయనఅనుగ్రహమువలన తిర గాసంపాదించికొనెనని ఆయీశానసంహితయందె అగస్త్యుని గూర్చిస్కందుడు॥శ్లో॥తతఃకృతయుగస్యాదౌ దైత్యాహిబలగర్వి తాః॥ఇత్యాది|దేవాః । సర్వంవిజ్ఞాపయామాసుర్దైత్యానాంచ విచేష్టితం విష్ణవేదేవతాస్సర్వే భిన్నాఃసుదృఢపీడితాః । విష్ణు శ్చాపితదాదేవా నాహంహంకారసంయుతః । దానవాంస్తాన్ హరిష్యామినాసహ్యంమమవిద్యతే । ఇత్యాది,ఇతినిశ్చిత్యగర్వేణ శివమాయావిమోహితః॥ విష్ణుర్దానవనాశాయ చక్రముద్ధర్తు మైచ్ఛత । కరాభ్యాంగృహ్ణత స్తస్య చక్రంపర్వతవత్స్థితం । నా లంచక్రంచాలయితు ముద్ధర్తుమపివైకుతః । తతఃభిన్నశ్చసహ సా విష్ణుర్భూమావపాతచ । కిమేతదితిగోవిందశ్చింతయామాస విశ్వభృత్ । ప్రాప్తేతతశ్చసమయేచక్రంచాంతర్దధేక్షణాత్ ఇ త్యాది,ఇత్యేవంనిశ్చయంకృత్వా విష్ణురుత్థాయతత్రవై । సంశో ధ్యాత్మానమవ్యగ్రో దధ్యౌమంత్రంజపన్మునిః । నిత్యశోనియమే నైవలింగంసమ్యక్సమాహితః॥పద్మైర్దశశతైర్భక్త్యా పూజయ త్పురుషోత్తమః । ఇత్యాది,ఇత్యుక్త్వాభగవాంచ్ఛర్వః ఖడ్గంత్వ క్షమయంశుభం। దదౌచర్మచకృష్ణాంచ మేఘరూపంశతావహం। హలంచముసలంచైవ దదౌశమదమాయసౌ । ధనుర్బాణంచ భగవాన్ పంచభూతగుణాత్మకం । దదౌకంజమయీంమాలాం ముకుటంజ్యోతిషాంముఖం । ఛందోమయంసుపర్ణంచ గరుడం కశ్యపాత్మజం । ఆత్మతేజోమయంతస్య పాదూనంప్రదదౌశివః।

సుదర్శనంవైచక్రంచ శంఖంచాపిదదౌతథా। పునఃకిమిచ్ఛసిహరె
మత్తోయదస్తితద్వద । నిశ్శంకస్తేప్రదాస్యామి నాత్రకార్యా
విచారణా। ఇత్యుక్త్వాభగవాన్విష్ణు స్తథేత్యుక్త్వాబ్రవీత్పునః।నమ
స్కృత్వాజగన్నాథం సర్వకారణకారణం । అహంచతవవైదా
స్యం కరిష్యామిచశంకర । అహంకారప్రశాంత్యర్థం సర్వదా
తవశంకర । తస్మాదాదిశమేదాస్యం నిత్యథాకర్తుమీశ్వర। కృ
పాంయచ్ఛ జగన్నాథయదితుష్టోసిమేశివ। ఇత్థమభ్యర్థితఃశంభు
ర్విష్ణునాప్రభవిష్ణునా । అహంగంభీరయావాచా విష్ణువిశ్వేశ్వ
రఃశివః।ఈశ్వరః । యదిచ్ఛసిహరెదాస్యం మమకర్తుంసదానఘ ।
మేఘోభూత్వావహస్వత్వం మాంప్రీత్యాసర్వదాహరె। తేన
మాంబ్రాహ్మణాదేవా శ్చాహుర్వై మేఘవాహనం। చతుష్పా
ద్వృషరూపిత్వం బ్రహ్మణఃపుత్రతాంగతః । ధర్మస్సర్వార్చిత
శ్శశ్వద్వాహనోమేభవానిశం । ధ్వజేపిమమగోవింద తేనమాం
వృషభధ్వజం । అహంవృషభవాహంచ సూరయోవేదతత్పరాః।
అని,ఇదిగాక - శ్రీకృష్ణుడున్నుధర్మరాజునుగూర్చి అశ్వత్థామ
దౌష్ట్యప్రసంగమందు పండ్రెండేళ్లు తపముచేసిసంపాదించి కొ
న్నానుచక్రమనిసౌప్తికమందు నుందలించెను. యీలాగుశ్రీహరికి
ఆదిమధ్యావసానములందు శివునివలననే చక్రము సంపాదన
ముగాని స్వతస్సిద్ధముగాదు - అర్జునునికిపాశుపతాస్త్రము
వలెనే - పూర్వమందు నింద్రకీలాద్రియందునను తర్వాతకైలాస
యాత్రాయుద్ధములందు శివునివలననేసంపాదింపబడె గనకనటు
వలెనే విష్ణువుకుచక్రమున్నని తెలిసికొనేది, ఇందుచేతనే పాంచ
జన్యము సంపాదించికొన్న శ్రీకృష్ణుడున్ను- అమృతమథనకాలము

నబుట్టిన శ్రీదేవినిసంపాదించికొన్న విష్ణువున్ను శ్రీవిశ్వామిత్రుని చేతనస్త్రిశులుపుచ్చుకొనిన శ్రీరఘునాయకులువలెను కన్నదిశి శివునిపూజించి చక్రముప్రతిగ్రహించిన విష్ణువొక్కకఅవతారము అయ్యెనని పరిహరించికొన్నారు - ఆలాగుననగూడదేమంటె,శివు డాదికృతయుగకాలమునకంటె పూర్వసృష్టియందు విష్ణుబ్రహ్మ లబుట్టించి ఆకాలమందె చక్రాద్యాయుధములిచ్చెనని నిస్సందే హముగానీ యీశానసంహితయందు వివరించెగనక। యిందుకు పురాణాంతర విరోధశంకయున్నుపనిలేదు యెటువలెననిన।పాం చజన్యలక్ష్మీదివ్యాస్త్రిముల సంపాదించికొనిన శ్రీకృష్ణవైకుంఠరా మచంద్రావతారములవలె విశేషాకారమున చక్రముప్రతిగ్రహిం చిన అవతారభేదము నామస్వరూపపూర్వకముగా జెప్పిన పురా ణములులేవుగనక - వారున్నిదేవిచారించికొని పులిమిపుచ్చుకొని దాటిపోయినారు - వచనాదిప్రమాణములేని కేవలయుక్తికుత ర్కమనుపించుకొనును ఆరీతిని తర్కబలమున్నుచాలదేలాగంటె। అకృతకత్వహేతువునబట్టి ఘటమువలెనే శబ్దముచాక్షుషము న్నుగావలెనని ప్రయోగించినట్టువలెనే అసదుత్తరముగనకఇది గాక రాక్షసబాధవచ్చినకాలమున చక్రముమూల విగ్రహము న్నుండగా నతడెఅవతారమైకావలసెనా మూలమూర్తిని।భజిం చిపుచ్చుకొనక నింతప్రయాసపడి నేత్రముదివిచి పూజించిశివుని వలన చక్రముగ్రహింపవలసిననిమిత్తమేమి మోహనార్థవరదాన పాలనార్థములంటె నవి మనుష్యావతారకార్యములుగనక నన్య థాసిద్ధములాయెను అయితే విశ్వకర్మసూర్యుని సానబట్టినరాపొ డితొచక్రాదులుచేసి యింద్రాదులకిచ్చెనని భారతాదులందు వ ర్ణించియున్నదిగనక చక్రజననము విరోధించెగదాఅంటే విరోధించదు. [illegible] ప్రభువులశస్త్రాస్త్రధారణాదులు

బహువిధచమత్కారవస్తు నిర్మాణకర్తలైన శిల్పికారులొకానొక సమయమున తమశిల్పినై పుణ్యమునెరపేనిమిత్తమువారు ధరించి కొన్న వస్తువులవంటి వైనాగానీనిర్మించి తెచ్చికానుకయిత్తురు గనక అటువలెనే విశ్వకర్మనిర్మాణప్రసంగమున్ను భారతాదులందు జెప్పుటగాని అనేకపురాణేతిహాసప్రసిద్ధమైన కథఅపలపింపశక్యముగాదు । ఇకనొకప్రతిబంది విరోధమూహించినా రేమనిన। రుద్రునిసంహారకార్యమునకు నియోగించితె నతడునిరాయుధుడనై యేలాగుసంహారముచేసెదనని వేడుకొనగా విష్ణువుకరుణించి అప్పుడేమాసుదర్శనముచేత నొకఆయుధమడిగి పుచ్చుకొమ్మంటె ఆలాగే చక్రమునుగూర్చి తపంబుజేసి ఒకశూలవరము వరముగాపుచ్చుకొని సంహారకర్తఆయెను । అందుకుప్రమాణమనివచనము।శూలమునువేడి రుద్రుడు॥ శ్లో॥శస్త్రిరాజంసమారాధ్యసంహృత్యజన తాంస్వయం । సపవదత్తవాక్ఛూలం కృపయాసహితోమను । అనియున్నదనిద్రావాసికొన్నారు । యిదిన్నిపూర్వమందు॥శ్లో॥గాయత్రీవల్లభత్వాద్ద శరథతనయస్థాపితారాధితత్వాచ్చొరెః కైలాసయాత్రావ్రతముదిత తయాభీష్టసంతానదానాన్నేత్రేణ స్వేనసాకందశశతకమలై ర్విష్ణునాపూజితత్వాత్తస్మై చక్రప్రదానాదపిచ పశుపతిస్సర్వదేవప్రకృష్టః। అనెచోటిప్రశ్నకు । రుద్రుడునిత్యమున్ను శ్రీహరినిగూర్చి శూలమునిమిత్తమైవేయేసి సంపంగిపువ్వులచేత భక్తియుక్తుడై పూజసేయగా నొకపువ్వుతక్కువైతె నందుకుసమానముగా తనకన్నుగోసి విష్ణువునుపూజచేసి శూలమడిగిపుచ్చుకొన్నాడని,కూరత్తాళ్వారు॥శ్లో॥శూలాభిలాషాద్రుద్రో వైపూజయామాస కేశవం। తస్మైముద్రాయకృపయాదదౌ శూలంచశార్ఙభృత్। అనిశ్లోకము

ఖమునను త్తరమునిచ్చి నాడని ఆధునికులున్ను శుంఠలు నైనశృంగు లుఃష్ణునేత్రపూజకున్ను చక్రదానమునకున్ను ప్రతిగల్పించికొని వాదించుచున్నారు । అదిఅప్రసిద్ధస్వకల్పితవచనముగాని శాస్త్రి శ్రుతిశిద్ధముగాదు । ఆకల్పితవచనప్రకారముననైనా కొదువశే మ। తారుదాహరించిన వచనములందే । తస్యైవాజ్ఞాంపురస్కృ త్యచరాచరగురోర్హరేః। కల్పాంతెసంహరిష్యామి।అనివుండుట చేత విష్ణువునడిగిచక్రమునుగూర్చి తపముసేయుట సంహారకర్తృ కాలాగ్ని రుద్రవిషయము గనుక పరమశివ నేత్రత్రయసముద్భూ తమైన చక్రమునుపాసించి శూలము సంపాదించుకొనుట నిక ర్షసంపాదకనుగాదు. ఇక, ఆదివిష్ణువైన మూలమూర్తినా టనుంచి అనుస్యూతమైన సంప్రదాయ సిద్ధముగా నుపాసనో పాసకత్వతత్ఫలశ్రవణము సాంగముగా నేక ప్రకరణమందే వ్యక్తమైయున్నది. అదిగనుక ఆదివిష్ణువునకు తదవతారములందలి ఉపాసకత్వము స్వాభావికమేగాని మరొకవిధముగాదు. వరదా నపాలనమోహకత్వ ప్రతిపాదకవచనములు విప్రలంభములున్ను అయుక్తములున్ను అప్రసిద్ధములున్ను కుతర్కములన్ననేకశ్రు తిపురాణేతిహాసాదివిరుద్ధములుగనుకనున్ను, ‹‹భూయసాంస్యాత్స ధర్మః›› అని, జైమినిసూత్రమందు ననేక శ్రుతిస్మృతిసిద్ధమేప్ర మాణమనె గనుక వరదానకాలమందు. హరివంశవచనము ॥ దే వెమమపూజార్థం త్వయాకృతమిదంతథా । అద్యమేమహ టారూఢంత్వత్ప్రదాబ్జయుగంహరె । అని, హరివంశము ‹‹కఇతి బ్రహ్మణోనామ ఈశోహంసర్వదేహినాం । ఆవాంతవాంగసం భూతౌతస్మాత్కేశవనామవాన్ ›› అని, ఉపాస్యుడైనరుద్రుడు ఉపాసకుడైన కృష్ణుని ప్రార్థింప నిమిత్తమేమంటె చెప్పెదము.

ఈశానసంహితయందు॥ శ్లో॥ ఏవ విష్ణుశ్చ వివిధైర్మానవైశ్చాపి మానద । పూజాంలప్స్యసి వైత్వంచ మత్ప్రసాదాన్న సంశయః। దేవానామసురాణాంచ యక్షరాక్షసపక్షిణాం । అనిన్ని, కూర్మపురాణము॥ అర్చనీయోనమస్కార్యోమత్ప్రీతిజననాయహి। అనిన్ని వరమిచ్చినాడు గనుక స్వప్రతిష్ఠిత సర్వపూజ్యత్వోత్కర్షార్థమై కృష్ణుని గౌరవము చేసినాడు నచ్చినభక్తుడు గనుక నభేద ప్రకటనార్థమై యుపచరించుట. ఆలాగుననే అనేకప్రస్తాపములయందున భేదముగా గౌరవము సేయుటగలదు. విష్ణువునుగూర్చి। శ్లో॥ నావయోర్విద్యతేభేదో మచ్ఛక్తిస్త్వంనసంశయః । త్వన్మయంమన్మయం సర్వమవ్యక్తపురుషాత్మకం । అని, వ్యాసగీతలందు ॥ మమైషాపరమామూర్తిర్నారాయణసమాహ్వయా। సర్వభూతాత్మభూతస్థా శాంతాచాక్షరసంజ్ఞితా । యేత్వన్యథాతుపశ్యంతి తేసంసారేపతంతిచ । యేభక్తిహీనాశ్చహరౌజాయంతేచపునఃపునః । యేత్వేమంవిష్ణుమవ్యక్తంమాంచదేవంమహేశ్వరం। ఏకీభావేనపశ్యంతి నతేషాంపునరుద్భవః । తస్మాదనాదినిధనంవిష్ణుంమామేవభావయేత్ । యోన్యథాసంప్రపశ్యంతిమామేకం దేవతాంతరం । తేయాంతినరకాన్ ఘోరాన్ నాహంతేషువ్యవస్థితః । అని, ఇత్యాద్యౌపచారిక ప్రసంగములుగలవు గనుకనుపాస్యోపాసకులున్ను సోహంభావ నిరంతర ధ్యానయోగములవల్లనుండి చేసిన అభేదప్రకటనోప జీవకమైన ఉపచారములుగా దెలిసికొనేది. యీలాగుననే హరివంశమందుననున్ను వరదానకాలమందే అభేదముగా నుపచరించినాడు.॥శ్లో॥ త్వత్తస్సమభవద్విశ్వంత్వయిసర్వంప్రలీయతే । అహంత్వంసర్వగోదేవత్వమేవాహంజనార్దన । అనిగనుక నత్యుత్కటభక్తిచేత శివదీక్షితుడై

తనభక్తుడైనందువలనను భక్తపరవశానందము వెల్లి విరియగానా
పలేక. నీపాదములు నాశిరమెక్కెనని, లోకమందు శైశవచేష్ట
లచేత ముద్దుమిక్కుటమై నప్పుడెంతవారైనా అన్నట్టుంవలెనే,
యీలాగంటి భక్తవాత్సల్య లక్షణములుపరమకారుణికోత్తము
డైన పరమేశ్వరునివలన తరుచుగాగలవు. అర్జునునిచేత వింటి
పెట్లబడితా సతనిశత్రుక్షయము చేసుటయును, బాణాసురునివాకి
టకావలి యుండుటయును ఇత్యాదులు ప్రసిద్ధములై యున్నవి గను
కను, హరివంశమందలి రుద్రవాక్యములున్ను. నీనామములు ప
రమాత్ముడనైన నాకువాచకముగానె అంగీకరించెదమని తానుప్ర
ధానముగానున్ను శ్రీకృష్ణుని నప్రధానముగానున్ను దెలిపె గను
కను భక్తప్రకటన ప్రకరణములుగా దెలిసికొనేది. అయితేనీ
లాగున నెంతభక్తునినైనా నీపాదయుగ్మము నామకుటమెక్కెన
నికొనియాడేది గలదా? అంటే, నిటువంటివాదములు సర్వత్రసు
లభములు ॥ "సఆత్మనావపాముదఃఖిదత్" అనె, శ్రుత్యర్థార్థ
వాదములువలెనే ఆయాప్రసంగములందుగలవు. ఇదిగాకతనున
మ్మికొలిచినభక్తుని వెంబడినితానుతిరుగుట యేమినిమిత్తమంటే,
నతని పాదధూళిచేత తాను పవిత్రుడనయ్యెనని వెంబడింతునని
శ్రీమన్మహాదేవుని ప్రతిజ్ఞావచనమొకటిగలదు, సూతసంహితయం
దలి జ్ఞానయోగఖండమందు॥ శ్లో॥ నిరపేక్షంమునింశాంతంనిర్వై
రంసమదర్శినం । అనువ్రజామ్యహంనిత్యం పూయయేత్వంఘ్రి
రేణుభిః । అని, యీలాగుననే ఏకాదశస్కంధమందు శ్రీకృష్ణ
వాక్యమున్నుకలదు చూచికొనేది, అదెక్కడిమాటంటిరా? మరిన్ని
తృతీయస్కంధమందలిపదియారో అధ్యాయము,॥ శ్లో॥ తద్వః ప్రసా
దంయామ్యద్య బ్రహ్మదైవంపరంహిమే । అని [illegible]ంచి, య

ష్ఛేవయాచరణపద్మపవిత్ర రేణుంసద్యఃక్షతాఖిలమలం ప్రతిలబ్ధశీలం।
న శ్రీర్విరక్త మపిమాంవిజహాతియస్యాః ప్రేక్షాలవార్థ మితరేని
యమాభజంతె। అని, సనకాదులగూర్చి వైకుంఠమందు నాదివిష్ణువు
చేసిన స్తుతిన్ని, స్వాభావికమెఅవును, వారిగడవ నికృష్టుడున్న
గును, ఇదిగాక నిక నొకశివనిక్షేపాంతరము సంపాదించినారే
మనిన, యీలాగు నీచరణములు నాశిరమెక్కెనని వాఙ్మాత్రమే
నా ప్రత్యక్షమేమైనాకలదాఅని తామేశంకించికొనిసైంధవవధా
ర్థమర్జునుడు ప్రతిజ్ఞచేసినతర్వాత శ్రీకృష్ణునిపాదములుపూజిం
చితె ఆపూజగంగాధరుడైన రుద్రుని శిరముననుండగా నర్జును
డుచూచి ఆశ్చర్యపడి శివునికి ధ్యేయమైన బ్రహ్మమని తెలసిశ్రీకృ
ష్ణునికె ప్రపన్నుడాయెనని సంతోషించికొని అక్కడి ప్రమాణ
మని యొకశ్లోకము వ్రాసికొన్నారు॥శ్లో॥పార్థోపనీతంమధుసూ
దనస్యపాదారవిందార్పితచిత్రపుష్పం । దదర్శగంగాధరమౌ
ళిమధ్యేబభూవవీరఃకృతనిశ్చితాత్మా । అని, యీశ్లోకమాద్రో
ణపర్వమందు నాప్రకరణమందు లేదు గనుక కల్పితముగా తెలియ
బడెను, ఇందుకక్కడి పూర్వోత్తర ప్రసంగములున్న వచనము
లున్న డెలిపేము, అర్జును డెప్పుడున్ను నిత్యశివపూజాపరుడు,
అభిమన్యువధదినమందు శోకవ్యాకులత్వముచేత నెప్పుడున్ను చే
సె శివపూజసేయ మరచియుండగా మహానిశియందు శ్రీకృష్ణుడ
ర్జునునిజూచినీవు నిత్యమున్నుచేసేత్ర్యంబకపూజయింతకమునుపు
సేయవైతని తెలపించితే నాకృష్ణునండె శివపూజాక్రమమంతా స
మర్పించె నాపూజమర్యేవేశివునందుజూచెనని యన్నదిగాని కృష్ణ
నిగూర్చే పూజించెననికాని కృష్ణపాదమందని కానిశివుని శిరమం

దని కాని యీలాగంటి కల్పిత ప్రసంగములు లేవు, ద్రోణపర్వ మందలి డెబ్బదియారో అధ్యాయమందు॥శ్లో॥తతోనిత్యంమహాత్మా నమపశ్యద్వానరధ్వజః । సహస్రమివసూర్యాణాం దీప్యమానం స్వతేజసం । ఇత్యాది, వాసుదేవస్తుతంధృష్ట్వాజగానుశిరసాక్షి తిం । పార్థేనసహధర్మాత్మాగృణన్‌బ్రహ్మసనాతనం। ఇత్యాది, తతఃపార్థఃప్రసన్నాత్మాప్రాంజలిర్వృషభధ్వజం । దదర్శోత్ఫు ల్లనయనఃసమస్తంతపసాంనిధిం-। పంచోపహారంశనకైర్నైశంవె త్తికమాత్మనః । దదర్శత్ర్యంబకాభ్యాశే వాసుదెవేనివేదితం। అని, అదిగనుక వారుదాహరించిన, పార్థోపనీతం। అనే, శ్లో కమెక్కడిదో తెలియదు, యిందుచేత వారిపాలింటికాకల్పిత శ్లో కముశోకప్రాయమాయె గనుక నిందుచేతనే వారుదాహరించెవ చనములున్ను వారిపాడింత్యము న్నీలాగే కల్పితబలమని తెలియ బడెను. అయితె నైనైనాగాని కృష్ణునందుజేసినపూజ శివునందు గనుపించెగదా కృష్ణుడె అధికుడగునంటే నాలాగుకానేరదు, యే లాగంటే, అర్జునుడె ఇంద్రకీలాద్రియందు స్థండిలమందుశివపూ జచేసితె నాపూజ కిరాతరూపుడైన పరమేశ్వరుని శిరమందుకని పించెనని అరణ్యపర్వమందు ముప్పదియేడో అధ్యాయమందు కిరా తార్జునియ్య ప్రస్తాపమందు॥శ్లో॥శరణ్యంశరణంగత్వా భగవం తంపినాకినం । మృణ్మయంస్థండిలంకృత్వామాల్యేనాపూజయద్భ వం । ఇత్యాది, తచ్చమాల్యంతథాపార్థఃకిరాతసిరసిస్థితం।అప శ్యత్పాండవశ్రేష్ఠోహర్షేణప్రకృతింగతః। పపాతపాదయోస్తస్య తతఃప్రీతోభవద్భవః । అని, ఉన్నదిగనుక నీమృణ్మయస్థండిలము న్నుశివునికి ధ్యేయమైన బ్రహ్మ...

* గంగోత్పత్తి. *

ఇంతమాత్రమే కాదు శివుడుశిరమున విష్ణుపాదోదకముధరిం చికొనియుంట సకలప్రసిద్ధమైయున్నదనిన్ని అందుకనేకపురాణ ములందు బ్రహ్మఋషివాక్యములుగల వదిగాకనాధరించికొన్న శివునివాక్యములే తెలిపెదమనిన్ని వచనములు। పద్మపురాణమందు పార్వతినిగూర్చి॥శ్లో॥సర్వేశ్వరోహరిర్విష్ణుర్ద్వి లీయ్యంపరముత్త మం। ఊర్ధ్వంప్రసారయామాస బ్రహ్మలోకాంతమచ్యుతః। అని వర్ణించి। తాందృష్ట్వా మేరుమధ్యాత్తు ప్రవహంతీంశుభాననే। ఆత్మనఃపావనార్థాయ సిరసాతామధారయన్।అని।యిటువలె నే।విష్ణుపదీగంగా । అన్నందుకు శ్రీనరసింహోత్తర తాపనీ ఇత్యాదులందునున్నవి చూచికొనేదనిన్ని భాగవతమందు—య చ్ఛౌచనిస్సృతసరిత్ప్రవరోదకేన తీర్థేనమూర్ధ్న్యధికృతేనశివః శివాభూత్ । ఇత్యాదులుగలవని ఉదాహరించినారు । యిందు కు।సమాధానముచేసెదము । ఇటువంటివాక్యములెన్నిగలిగి నా స్తుతిప్రకరణస్థములుగనుకనుపురాణాంతరవిరోధముగలిగియున్నవి గనకను గుణవాదములుగాని యథార్థకథనములుగావు। అథ వాగంగమొదటికి విష్ణువలనబుట్టుటేదబ్బర । అయినా। విష్ణుపదో ద్భవమైఅవుగాక శివుడదిధరించుగాకనీచతలేదు। యెటువలెనం టె యోనివలనబుట్టిన అవతారములకుసగా నీచత్వములేదు బ్రహ్మపాదాంగుష్ఠాదులబుట్టిన దక్షాదులవలెనే విష్ణుపాదమున బుట్టినమాత్రముననేమినీచత్వము । అటువంటిగంగనుధరించిన శివునికి నాధిక్యహానిలేదు స్వభక్తానుగ్రహహేతువుగనక।అదెక్క డనూటంటె॥శ్లో॥అగ్నిర్ముఖంతేఖిలదేవతాత్మాక్షి తిర్వేదుదేవత

వాంఘ్రిపంకజం । అని, అష్టమస్కంధ సప్తమో౽ధ్యాయమందు। భూమిశివునిపాదమనివర్ణించెను । అటువంటిభూమి నెత్తిబెట్టికొని మోచికొనియున్న విష్ణువుకున్నటువలెనే నైచ్యప్రాప్తమగును। అయితేనిదిలోకరక్షణార్థముగదా । అంటెశివుడున్ను భగీరథతపః ప్రీతుడైఅతనిమీది అనుగ్రహముచేత ధరించినాడుగానీ పాదోదకబుద్ధినిగాదు । అందుకుప్రమాణము। రామాయణబాలకాండము । దేవదేవగతేతస్మిన్ సాంగుష్ఠాగ్రనిపీడితాం। కృత్వావసువతీంరామ సంవత్సరముపాసత । అథసంవత్సరేపూర్ణే సర్వలోకనమస్కృతః। ఉమాపతిఃపశుపతీ రాజానమిదమబ్రవీత్। ప్రీతోస్మ్యహం నరశ్రేష్ఠకరిష్యామితవప్రియం । సిరసాధారయిష్యామిశైలరాజసుతామహం । అనిన్ని। భాగవతనవమస్కంధనవమాధ్యాయము। తథేతిరాజ్ఞాభిహితంసర్వలోకహితఃశివః। తథారావయుతాంగంగాం । అనిన్ని, అదిగనుక ననంతకల్యాణగుణాకరుడున్ను పరమదయామూర్తిన్ని భక్తవత్సలుడునైనన భగవంతుడు భక్తానుగ్రహార్థమై ధరించె గనుక ఆధిక్యహానిలేదు. యీ గంగాధారణకర్మమే సకలదేవతాధిక్య సూచకమైయున్నది. ఇతరదేవతలుధరింప శక్తులుగారనె గనుక అటువలెనె, రామాయణమందు ॥ గంగాయాఃపతనంరాజన్ పృథివీనసహిష్యతే। తాంవైధారయితుంవీరనాన్యం పశ్యామిశూలినః । రక్షసర్వానిమాన్ లోకానలోకాన్ కర్తుమర్హసి । దేవానాంచవచఃశ్రుత్వాసర్వలోకమహేశ్వరః।సఓమిత్యబ్రవీత్సర్వాన్ పునశ్చేదమువాచహ । అని,నవమస్కంధము, గంగావాక్యము॥ కశ్చధారయితా గం[illegible]త్యామమహీతలే । భగీరథః ॥ ధారయి

వృతితె వెగంరుద్రస్త్వాత్మాశరీరిణాం। యస్మింతతమిదంప్రోతంవిశ్వంశాటీవతంతుషు । అనిన్ని, ఇదిగాక గంగ కతిశయపావనత్వమున్ను శివదేహ సంపర్కముచేతనే సభవించినది గాని, స్వతఃసిద్ధముగాని విష్ణుసాంగత్యము చేతగాని కాదు, అటువలెనె, బాలకాండము॥ తైతత్రిఋషిగంధర్వావసుధాతలవాసినః భవాంగపతితంతోయం పవిత్రమితిపస్పృశుః । అని, యీలాగే విష్ణుపురాణం ॥ శంభోర్జటాకలాపాత్సా వినిష్క్రాంతాస్థిశర్కరాన్ ప్లావయిత్వాదివంనిన్యేయాపాపాన్ సగరాత్మజాన్ । అని, యీలాగున గంగాధారణము భగీరథానుగ్రహార్థమగుటనందునను శివునికాధిక్యసూచకమగుటాయెను శివుడుధరించుటవలనగంగకు పవిత్రతగలుగుటాయెను విష్ణుపురాణభాగవతరామాయణ భారతాది పురాణేతిహాసాదులందు ఘంటాఘోషముగా విస్తరించి వర్ణించియున్నది. గనుకనే తద్విరుద్ధమైన పాదోదక బుద్ధిచేత ధరించినాడన్న ప్రసక్తి. విరోధేగుణవాదస్స్యాత్, అన్నారు గనుక గుణవాదముగా దెలిసికొనేది. అయితే నెటువలెనైనానేమి ప్రథమము విష్ణుపాదమునబుట్టిన గంగనే తర్వాత శివుడు ధరించెగదా అది పాదోదకము ధరించుటగాదా అంటె, ఆగంగ, విష్ణు పాదోద్భవ అనే సంవాదము యుక్తియుక్తమున్ను ప్రమాణసిద్ధమున్నుగాదు, యెటువలెనంటె, విష్ణుపాదోదకమని వర్ణించె గుణవాద వాక్యములందున్ను, వామనునిఅంగుష్ఠనఖముదాకి ఊర్ధ్వాండ కటాహము భిన్నమైతే నందువలన బహిరావరణోదకమువచ్చి లోనప్రవహించి గంగ అనిపించికొనెననిన్ని. బ్రహ్మ తనకమండలూదకముచేత వామనుని పాదప్ర

క్షాళనముచేసితే నాసలిల మభివృద్ధినొంది గంగ ఆయెననిన్ని కేవలము వామనుని పాదమందే జన్మించెననిన్ని, యీలాగు బహువిధములుగా వర్ణించె గనుక ఆపురాణ ప్రసంగములు గుణవాదమందువినాగా ప్రమాణములుగావు, వామనావతారమందె గంగజన్మించెననుట యుక్తియుక్తము గాదాయెను. అటకు మునుపె మత్స్య కూర్మవరాహ నారసింహావతారములందున్ను అవతలిమన్వంతరములందున్ను గంగ లేకపోయినదవును, ఆలాగే అవుననగూడదు, ఆకాలములందు గంగాది వర్ణనము బహుపురాణప్రసిద్ధము గనుక అయితే గంగకు స్వాభావికమైన ప్రథమజన్మ మెటువంటిదంటె. బాలకాండము, రామవాక్యం ॥ దుహితుః శైలరాజస్య జ్యేష్ఠాయావక్తుమర్హసి త్రివిధాహేతునాకేన ప్లావయెల్లోకపావనీ । కథంగంగాత్రిపథగావిశ్రుతాసరిదుత్తమా। త్రిషులోకేషు ధర్మార్థకర్మభిః కైఃసమన్వితా । తథాబ్రువతికాకుత్స్థే। అని, ప్రశ్నవాక్యము, ఉత్తరము బ్రహ్మవాక్యము॥ ఇయంహైమవతీగంగా జ్యేష్ఠాహిమవతస్సుతా। అని, అందుననే వైనతేయవాక్యము ॥ గంగాహిమవతో జ్యేష్ఠా దుహితాపురుషర్షభ। తస్యాంకురుమహాబాహో పితౄణాంసలిలక్రియాం। అనిన్ని, వామనపురాణము ॥ ఇత్యేవంబ్రహ్మణాశప్తా హిమవద్దుహితా మునే। ఆపోమయీబ్రహ్మలోకం ప్లావయామాసయోగినీ। అని, యీలాగుననే పురాణములందు గంగ హిమవంతుని పెద్దకూతురనిన్ని, బ్రహ్మశాపముచేత నుదకరూపమై బ్రహ్మలోకాద్యూర్ధ్వలోకముల ముంచుకొనిపారెననిన్ని విస్తరించియున్నది గనుక సామాన్యవిధేర్విశేషవిధిర్బలవాన్ అనే న్యాయముచేతనుహి

మవద్దుహితయగుట సిద్ధము. అయితే నికనొకశంక ॥ తతఃప్రవ హతిబ్రహ్మన్ సర్వపాపహరాసరిత్ । గంగాదేవాంగనాంగా నామను లేపనపింజరా । విష్ణుపాదవినిష్క్రాంతా ప్లావయిత్వేం దుమండలం । సమంతాద్బ్రహ్మణః పుర్యాంగంగాపతతివైదివః। వామపాదాంబుజాంగుష్ఠ నఖస్రోతోవినిర్గతా విష్ణోర్బిభర్తియాం భక్త్యాశిరసాహర్నిశంశివః । అనే, పురాణ కథనానబట్టి విష్ణు పాదమునబుట్టెనని ప్రమాణ సిద్ధమైయున్నది గనుక నిందుకు విరోధముగాకుండా మునుపు విష్ణుపదమందుబుట్టిన గంగనే పిదప భగీరథునికొరకు యిచ్చేటప్పుడు హిమవత్పర్వతమందు ప్రవ హించిన మాత్రమున. జహ్నుకన్య అన్నట్టువలెనే, హిమవంతుని బిడ్డనుటయునున్నగౌణమగుట. జహ్నునివలెనె హిమవంతుడున్న మార్గవశమున ప్రాప్తమగుటనంటే నిదిస్నియుక్తిగాదు. యెటువ లెనంటే, ప్రథమముహిమవంతునివలన నతనిభార్యయైన మేనకయం దుబుట్టెననిమాతృపితృవర్ణనమున్ను గర్భజననమున్ను చెప్పినదిగ నుకజహ్నుకన్యాత్వమువలెనేగౌణమనగూడదు. అదిగాక హిమవం తునికిబుట్టినతర్వాత మరినదీత్వము ప్రాప్తమైతే దేవతలుతమ లోకాన ప్రవహింపవరించినతర్వాత భగీరథునినిమిత్తమై భూలో కమునకు వచ్చెననన్నియథాక్రమముగా వర్ణించినారుగనక భగీ రథానుగ్రహార్థమై భూలోకావతరణము గడవమున్నేహిమవం తునికిజన్మించెనని యున్నదిగనక మార్గవశప్రాప్తమనగూడదు। ఆలాగె।బాలకాండముమహితా శైలరాజస్యేత్యాది।తథాబ్రువతి కాకుత్స్థేకృత్యంతం చోదితారామవాక్యే । విశ్వామిత్రోమహాము నిః।వృద్ధింజన్మచగంగాయా వక్తుమేవోపచక్రమే । శైలేంద్రో

హిమవన్నామ ధాతూనామాకరో మహాన్। తస్యకన్యాద్వయం రామ రూపేణప్రతిమంభువి । యా మేరుదుహితా మేనా తయో ర్మాతా సుమధ్యమా । నామ్నా మనోరమా నామ పత్నీ హిమవతః ప్రియా । అథ జ్యేష్ఠాం సురాస్సర్వే దేవతార్థచికీర్షయా। శైలేంద్రవరయామాసు గంగాం త్రిపథగానదీం । దదాధర్మేణ తనయాం హిమవాన్ లోకపావనీం । గంగామాదాయ తెగచ్ఛన్ కృతార్థేనాంతరాత్మనా । ఖంగత్వాప్రమం రామ గతింగతిమతాంవర । సురలోకం సమారూఢా విపాపాజలవాహినీ। అని। యీలాగున ప్రశ్నోత్తరరూపకమైన జన్మకర్మప్రసంగమందు విష్ణుపాదోద్భవత్వ ప్రసంగ వాసనామాత్రమున్నులేదు । యీరామాయణకథనవిరుద్ధములైన పద్మపురాణాదివర్ణిత విష్ణుపదోత్పన్నత్వమె గౌణముగా జూచికొనేది । రామాయణమున్నెటువలెనైనా నేమి భాగవత పద్మపురాణోత్తరాదులవలెనే నారాయణప్రభావ ప్రశంసాపరమవును । అయినా గాని। నతెవాగస్తెకావ్యేకా చిదత్రభవిష్యతి। అని। వాల్మీకికి బ్రహ్మదేవునివరముగలదుగనక నబద్ధము రాకుండా అర్థవాదపరమైన విష్ణుపదోత్పన్నత్వ కథనమె తెలిపెను । అదిగనక సజాతీయ్య విరోధ పరిహారముదుష్కరము రెండుపక్షములవచనములున్ను వైష్ణవపురాణేతిహాససంబంధము లేకనకనయితె నీలాగునవిష్ణుపదోద్భవ గానిదిన్ని అవునని ఉత్కర్షింంచేటందుకైనా నేమిసంబంధమంటెకలదు వామనావతారసమయోర్ధ్వ ప్రసారితవిష్ణుపాదాంగుష్ఠనఖవినిర్భిన్న బ్రహ్మాండోర్ధ్వకటాహారంధ్రద్వారాలోపలికిప్రవహించిన కుటిలాఖ్యబాహ్యజల ప్రవాహమువచ్చి గగనగంగయందు

గలిసెగనక నదిగారణమైన పాదాంగుష్ఠ ప్రభవత్వము గంగయం దారోపించి విష్ణుపాదోదకమనిన్ని యేదైనానొకనిమిత్తమున రుద్రుడుధరించుటగలదు గనకభక్తిచేతనే శివుడుధరించినాడనిన్ని ఆయాస్తుతి ప్రకరణములందులవర్ణించినారాలాగె । వామనపురాణము । విష్ణ్వంఘ్రినాప్రసరతాకటాహే భేదితేంబరాత్ ।కుటిలాతస్య పాదాగ్రాత్సాంకుటిలాతతః । అనిఅయితేనింతమాత్రమున రథ్యాజలయోగముచేత గోదావర్యాదినదులు రథ్యాజలములన్నట్టుంబకానె విష్ణుపాదనఖమువలన వచ్చినబహిరావరణజలయోగముచేత గంగ విష్ణుపాదోదకముగానేరదు। ఇదిగాక బ్రహ్మాండకటాహ సమీపమునసాచిన పాదమువలనబుట్టి। గగన అనుపించికొన్న గంగనుతిరగా హిమవంతునినడిగి దేవతలు తమ లోకమునకు దివుచుకొనిపోయిరనిన రామాయణకథనము వ్యర్థమైపోవును, అయితె గంగావిష్ణుపదీజహ్నుతనయాసురనిమ్నగా అని, నిఘంటుప్రసిద్ధమైన యోగరూఢులచేత విష్ణుపదీ అని, ఉన్నది అందుచేత విష్ణుపదోత్పత్తి తెలుపుడవుచున్నదిగదా అంటె విష్ణుపదశబ్దముచేత ధ్రువలోకముగడవమీదైన లోకమువివక్షింపబడుచున్నది. ఆలాగె. విష్ణుపురాణమందు, గంగావతరణప్రకరణమందు, పూర్వవాక్యం। యావన్మాత్రేప్రదేశేతుమైత్రేయావస్థితోధ్రువః।క్షయమాయాంతితావత్తుభూమావాభూతసంప్లవాత్ ।ఊర్ధ్వోత్తరమృషిభ్యస్తుధ్రువోయత్రవ్యవస్థితః।ఏతద్విష్ణుపదందివ్యం తృతీయంవ్యోమ్నిభాస్వరం।అపుణ్యపుణ్యోపరమెక్షీణాశేషార్తిహేతవః। యత్రగత్వానశోచంతి తద్విష్ణోఃపరమంపదం।అని.యీప్రకరణముభూరాదిలోకవర్ణనపరమగుటను ధ్రువునికంటెనుపరి

లోకమువర్ణించి ఆలోకమందే విష్ణుపదమని ప్రతిష్ఠించి, అస్మిన్ ప్రతిష్ఠితో భాస్వాన్ మేఢీభూత స్త్వయాధ్రువః । ఇత్యాదివచనములచేత నావిష్ణుపదాఖ్యలోకమే జ్యోతిశ్చక్ర మేఘమండలానకుఆధారముగావర్ణించి, ఏవమేతత్పదం విష్ణో స్తృతీయమమలాత్మకం । ఇత్యాదివచనములచేత విష్ణుపదస్వరూపము ప్రతిపాదించి, తతః ప్రవహతిబ్రహ్మన్ । అని, ఆవిష్ణుపదమనే లోకానను౦చి గంగానిర్గమనవర్ణనము చెప్పబడెగనుక విష్ణుపదము శరీరావయవపరముగాదు, మరేమంటే, వియద్విష్ణుపదంవాతుఅనే ఆకాశపరము, విష్ణోఃపదంవిష్ణుపదం । అనే యోగముకంటే రూఢిబలవంతముగనుక, రూఢిర్యోగమపహరతి। అన్నారు, రూఢి బలవంతమైనందుకు, రథకారోగ్నినాదధతే। అనే వ్యాఖ్యానమందు నిర్ణయింపబడ్డది చూచికొనేది- యీలాగైతే, వామపాదాంబుజాంగుష్ఠనఖస్రోతోవినిర్గతాం । అని, యున్నదిగనుక నచేతనమైనఆకాశమునకు వామపాదాంగుష్ఠనఖాదివర్ణనము యుక్తముగాదుగదాఅంటే, ప్రకరణవశాన హిమవదుత్పత్తి ప్రతిపాదకవచనవిరోధపరిహారార్థమై విష్ణుపదవాచ్యాకాశమునకయ్యే వేమనోహరపాదాంబుజత్వమున్ను అందువలన గంగవెడలెననిన్ని ఉత్ప్రేక్షచేతస్తుతించుటగాదెలిసికొనేది, యీలాగున నచేతనముల నవయవనిరూపణోత్ప్రేక్షగలుగవు, ప్రాణావుపరమాహానూఅధిషవణేజిహ్వాచర్మగ్రావాణోదంతాముఖమాహవనియ్యో నాసికోత్తరవేదీ। అనేచోటను ప్రమాణాంతరవిరోధముచేత గుణవాదము చెప్పబడెను, ఇదిగాక గంగాజననమున్ను తద్ధారణమున్ను అనాదిన్ని నిరుపాధికమున్నని వాయుపురాణమందు చెప్పియున్నది చూచికొనేది. ఈరుద్రుడు కాలకూటము మ్రింగి లోకములను రక్షించె

కాలకూటభక్షణము.

